

Acc. No. 3651

మహతి మంజరి

వాఙ్మయ - యోగ - పరిశోధన పత్రిక

శ్రీ ప్రభాకర వర్ధంతి సంచిక

సంపుటి : 3. సంచిక 2

ఆగస్టు 1983

గ్రంథ సంపాదకులు

డా॥ వేటూరి ఆనందమూర్తి

సంపాదక సలహా మండలి

శ్రీ తిరుమల రామచంద్ర
డా॥ పోచిరాజు శేషగిరిరావు
శ్రీ రావి రామమూర్తి

శ్రీ కొత్త రామకోటయ్య
డా॥ విస్సా రామచంద్రరావు
శ్రీ వేటూరి గురుప్రసాద్

శ్రీ వేటూరి ఆంజనేయులు
డా॥ వేటూరి సుందరమూర్తి.

UNIVERSITY ORIENTAL RESEARCH INSTITUTE LIBRARY
TIRUPATI
No. ... ...
Date ... ...

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు

'శ్రీనివాస్' 6/2 ఆర్. టి. (న్యూ)
విజయనగర్ కాలనీ, హైదరాబాదు-500 457
ఆంధ్రప్రదేశ్

వాఙ్మయ - యోగ - పరిశోధన షాణ్మాసిక
మణిమంజరి
శ్రీ ప్రభాకర వర్ధంతి సంచిక
ఆగస్టు-1988

వార్షిక చందా : ఇరవై అయిదు రూపాయలు
విడిప్రతి : పదిహేను రూపాయలు
వెనుకటి సంచిక : పదిహేను రూపాయలు



ప్రకాశకులు :
వేటూరి ఆనందమూర్తి
వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు
హైదరాబాదు-500 457.

ముద్రణ :
దక్షిణ భారత ప్రెస్
ఖైరతాబాద్, హైదరాబాదు-500 004.

సంపాదకీయం

మా యీ 'మణిమంజరి'ని ఆరంభించి ఈ యేడుతో మూడేండ్లు నిండుతున్నవి. నేటికి ఆరు సంచికలు వెలువడినవి. 'మంచిపని చేస్తున్నా'రని మణిమంజరి నందుకొని చదివి ఆనందించిన పెద్దలంటున్నారు. మధ్యలో ఆపకుండా పట్టున పత్రికను నడుపుకొస్తున్నందుకు సహృదయులు అభినందిస్తున్నారు. ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు కూడా మాయీ కృషిని మన్నించి రాష్ట్రంలోని కేంద్ర, నగర, శాఖా గ్రంథాలయాలు కొనుగోలు చేయవలసినదిగా ఉత్తరువు లిచ్చినారు.

మా విజ్ఞప్తులతోపాటు పత్రికలను మేమూ పదుగురకూ పంపుతునేవున్నాము. కాని మా కోర్కెను మన్నించి కొన్నవారు కొంటున్నారు. లేనివారు లేదు. ఇప్పటికీ, ఆచ్చువేయడం ఒక యెత్తుగాను, ఆమ్ముకోవడం ఒక యెత్తుగాను వున్నది. చెల్లు పడవలసిన బిల్లు బకాయీ లెన్నో వున్నవి మేము మాత్రమే కాదు గ్రంథ ప్రచురణ కర్తలందరూ ఎదుర్కొంటున్న పరిస్థితులే ఇవి.

ప్రజలు మంచి పుస్తకాలను చదువుకోవాలన్నా, రచయితలకు ప్రచురణ కర్తలకు తగినంత ప్రోత్సాహం లభించాలన్నా ఈ పరిస్థితులిలా కొనసాగరాదు. మంచి పుస్తకాలను ఎన్నికచేసి ప్రభుత్వ యంత్రాంగమే గ్రంథాలయాల నిమిత్తం తగిన న్ని ప్రతులను కొనుగోలుచేసి వినియోగ దారులకందుబాటులోనికి తెచ్చే విధానాన్ని ఆలోచించవలసి వున్నది. ఈ విషయంలో ప్రస్తుత పరిస్థితులు మన రాష్ట్రంలోకన్నా పొరుగు రాష్ట్రాలలోనే కాస్త మెరుగుగా కనిపిస్తున్నవి. పరిశీలించి మేలైన వాటిని మనమూ అనుసరించటం తగును.

మణిమంజరిని అరేసి మాసాల కొకసారి వెలువడే పత్రికగా కాకుండా మూడు మాసాలకో నాలుగు మాసాలకో ఒకటి చొప్పున వరుస సంఖ్యలో వెలువడే సంపుటాలుగా వెలువరిస్తే బాగుండునని కొందరు మిత్రులు సూచిస్తున్నారు.

మాకున్న వనరులను, పరిమితులను దృష్టిలో పెట్టుకొని ఉచితము చేయగలమని మనవి చేస్తున్నాము.

— సంపాదకులు

స్వవిషయము

"రవికి దీపమున నర్చ లిచ్చు పగిదివోలె"

(నన్నిచోడుని కుమారసంభవము 1-49)

ఇంతకుముందు శ్రీ ప్రభాకర పరిశోధక మండలి (హైదరాబాదు) వారు ప్రచురిస్తుండిన ఈ షాణ్మాసిక 'మణిమంజరి' వాఙ్మయ-యోగ-పరిశోధన పత్రికగా రూపుదిద్దుకొన్నది. అదే ఇప్పుడు వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు పక్షాన వెలువడుతున్నది. గురుదేవులు స్వర్గీయ శ్రీ ప్రభాకరశాస్త్రిగారి దివ్యస్మృతి కంకితమైన యీ 'మణిమంజరి' శ్రీవారి జయంతి-వర్ధంతి సందర్భాలను పురస్కరించుకొని ఏడాదికి రెండు సార్లు యథాపూర్వం ఫిబ్రవరిలోను-ఆగస్టులోను వెలువడుతున్నది. గురుదేవుల శివైక్య వర్ధంతిని పురస్కరించుకొని 'ప్రభాకర వర్ధంతి సంచిక' ప్రస్తుతం మీ ముందున్నది.

విడిపత్రిక-వెనుకటి సంచిక-వెల (స్వదేశంలో) రూ. 15/- (పోస్టేజి ఉచితం.

రిజిస్ట్రేషను ఖర్చులు అదనము)

సంవత్సరచందా.. రూ. 25/-(,)

సంత్సరచందా (విదేశాలకు) 8 డాలర్లు (,)

వలసినవారు ముందుగానే సొమ్మును మనియార్డరు ద్వారాగాని, డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగాని క్రింది చిరునామకు పంపి చందాదారులు కావచ్చును. "మణిమంజరి - హైదరాబాదు" పేరున చెక్కులు పంపగోరే వారు బ్యాంకుచార్జీల నిమిత్తం అదనంగా రూ. 3/-పంపవలెను.

'మణిమంజరి' కొత్త శీర్షికలను సంతరించుకొంటున్నది. గురుదేవుల మౌలిక రచనలెన్నో పరంపరగ వెలువడుతున్నవి.

సంపాదకులు

మణిమంజరి

6/2RT (NEW) విజయనగర్ కాలనీ,

హైదరాబాదు-500457. ఆంధ్రప్రదేశ్.

MESSAGE

My Salutation

How low are our ethical standards to-day! During the past three or four decades we as a nation became utterly mean, crassly sychophantic, unashamedly lying, awfully selfish, terribly greedy and we stop at nothing to woo and win that nasty bitch-wordly success. It can be said that since independence we have progressed not from darkness to light but in the reverse direction. In the present encircling darkness the late Sri Veturi Prabhakara Sastri shines with greater brightness. Indeed true to his name he is a source of effulgence to those who are not still dead to all the higher values of life.

A linguist and a researcher, a poet and scholar, a literary critic and social historian--Sri Prabhakara Sastri was a multisplendoured man. But what attracted me most to him was his moral fervour, his zeal to consume himself in the service of others. His love of his follow-men knew no bounds and he died, even as he lived trying to wipe the tears from the eyes of the sick, the suffering and the sorrowing. Whenever I was privileged to spend some time with him I felt uplifted, ennobled.

The main function of the Prabhakara Sastri Memorial Trust should, I think, be to revive in how-so-ever small a measure the moral fervour of that great humanist

Though a confirmed atheist, I salute his memory as a source of all that is true, noble and beautiful in man and man's life

August, 15, 1983. V R. NARLA

కళాప్రపూర్ణ
డాక్టర్ దాశరథి, డి. లిట్.

హైదరాబాదు
5-9-89

ప్రభాకర దర్శనం

"గాంధీ మహాత్ముణ్ణి నేను చూశాను" అని గర్వంగా చెప్పుకున్నట్లే, ప్రముఖ విద్వాంసులు, పరిశోధన పరమేశ్వరులైన ప్రభాకర శాస్త్రిగారిని నేను దర్శించుకున్నాను- అని గర్వంగా చెప్పుకునే వారిలో నేనొకణ్ణి.

1949 అనుకుంటాను సంయుక్త మద్రాసు రాష్ట్ర, ఆస్థాన కవిగా శతావధాని చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రిగారి పదవీ స్వీకార మహోత్సవం విజయవాడలో జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి కీ॥ శే॥ పూసపాటి కుమార స్వామి రాజాగారు ఆ సభకు హాజరైనారు. అధ్యక్షులు డాక్టర్ కట్టమంచి రామలింగా రెడ్డిగారు. విశ్వనాధవారు యెందుకో ఆలిగారు ఆ రోజు. "రా! నాయనా! సత్యనారాయణా! ఇది మన గురువు గారిని గౌరవించే సభ. అభిప్రాయభేదాలు వదిలేసి అందరం ఈ పండుగ జరుపుకోవాలి. కనుక నీవు వేదిక మీదికి రావాలి" అన్నారు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు. మొరదోపు పోట్ల గిత్తవంటి కవిసమ్రాట్ విశ్వనాధ వారు మెత్తపడి పోయి వేదిక మీదికివచ్చి ప్రసంగించారు.

తెలంగాణా నుండి దేవులపల్లి రామానుజరావుగారు, కాళోజీ నారాయణ రావుగారు, వెల్దుర్తి మాణిక్య రావుగారు, బూర్గుల రామకృష్ణరావుగారు, నేను, ఇంకా కొందరం ఆ సభలకు హాజరు కాగా, నేను "పూజాపంచకము" అనే పేరుతో చెళ్ళపిళ్ళ వారిపై పద్యాలు ఆశువుగా చెప్పాను. ఎవరీ పిల్లవాడు? అని చెళ్ళపిళ్ళ వారు అడిగారు. నా గురించి. పింగళి లక్ష్మీకాంతంగారు వివరించగా ప్రభాకర శాస్త్రిగారూ విన్నారు.

ఆ సాయంత్రం ఉభయప్రాంతాల రచయితల పరిచయం మళ్ళీ జరిగింది రామానుజ రావుగారు తెలంగాణా రచయితలను, లక్ష్మీకాంతంగారు ఆంధ్ర ప్రాంత రచయితలను పరిచయం చేశారు. ప్రభాకరశాస్త్రిగారు నా తలనిమిరి "నాయనా! ఇంత చిన్నతనంలో నిజాం జైళ్ళలో నానా యాతనా పడ్డావట! కవి కార్యశీలి కావాలయ్యా! ప్రాణాంతో బయట పడ్డావు. సంతోషం" అన్నారు. "అతని పద్యధార మీరు విన లేదింకా. గంగా ప్రవాహ సదృశంగా వుంటుంది" అన్నారు విశ్వనాధవారు నా గురించి ప్రభాకర శాస్త్రిగారితో.

కరీంనగరం వెండి ఫిలిగ్రీతో చేసింది—స్మూత్ తిప్పితే విచ్చుకునేలా శతపత్రాలతో పెద్ద కమలాన్ని తెలంగాణా తరపున శతావధాని చెళ్ళపిళ్ళ వారికి బహూకరించారు బూర్గుల వారు. పచ్చిన బహుమానాలన్నిటిలో ఇది తలమానికమని అడివి బాపిరాజుగారు ప్రశంసించారు. పూసపాటి కుమారస్వామి రాజా (ముఖ్యమంత్రి) తమిళ లిపిలో వ్రాసుకొని వచ్చి తెలుగు ప్రసంగం చదివి వినిపించారు.

అప్పుడు ప్రభాకరశాస్త్రిగారి దర్శనం అయింది. బ్రహ్మతేజస్సు ముఖంలో. ఆ మూర్తిని ఈనాటికీ మరువలేను.

వారి కుమారులు, శిష్యులు, అభిమానులు, "మణిమంజరి" షాణ్మాసిక వెలువరించడం ముదావహం.

డా॥ ఆనందమూర్తిగారు శ్రీ ప్రభాకర జయంతి సంచిక (ఫిబ్రవరి-1989) నాకు ప్రసాదించారు. ఈ కృషి అత్యంత ప్రశంసనీయమైనది.

భారతిలో నలభై యేండ్లనాడు నేను చదివిన ప్రభాకరశాస్త్రిగారి పద్యాలు-"సీతాఫలము"పై వ్రాసినవి- ఇందులో కనిపించి ఆనందపడ్డాను. ఆయన అభ్యుదయపథగామి. శిష్టవ్యావహారికంలో వ్రాసేవారు.

"సీతాఫలము చాల శీతళిస్తుంది
జలుబు చేస్తుందిరా! జ్వరము వస్తుంది"

ఎంత ఆధునికంగా వున్నాయి పద్యాలు! వారి వచనం కడు మనోహరం. సవ్యసాచి ఆయన.

ఈ సంచికలో నాడీశాస్త్రం గురించిన వ్యాసం అద్భుతంగా వుంది. తమిళంలోనే ఈ నాడీగ్రంథాలు ఎక్కువ వున్నాయి. నా తమిళ మిత్రుడు "సోము" రాజాజీ శిష్యుడు- ఈ నాడీల వెంటపడి తిరుగుతూ వుండేవాడు. అతడు తమిళంలో మంచి రచయిత. పూర్తిపేరు మి ప సోమ సుందరం ప్రభాకరశాస్త్రిగారిని గురించి అడిగాడు. ఒక్కసారే దర్శనం చేసుకున్నాననీ మళ్ళీ కలుసుకోలేదనీ, వారి కుమారులకు ఈ నాడీ వ్యవహారంతో పరిచయమేమో తెలుసుకుంటా అన్నాను. అతను నాతో ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో పనిచేసేవాడు. అతను, నేను ఆ తరువాత ఆకాశవాణి నుంచి బయట పడ్డాం.

ఈ షాణ్మాసికను వెలువరించడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని, కాని పూజ్యులు ప్రభాకర శాస్త్రి గారి ఆశేష ప్రతిభ, వజ్రసంకల్పం ఈ సంపాదకులను ఆవహించి, నిరాటంకంగా పత్రిక వెలువడ డానికి తోడ్పడ గలదని విశ్వసిస్తున్నాను.

ఇంతసర్వాంగ సుందరమైన సంచిక వెలువరించుతూ వుండడం ఆంధ్ర వాఙ్మయానికి అమూల్యమైన సేవ.

మా ఆనందమూర్తినీ అన్యమిత్రులనూ హార్దికంగా అభినందిస్తున్నాను. అర్థికంగా అభినందించే శక్తిలేని వాణ్ణి! మన్నించండి. భద్రమస్తు!

— దాశరథి

విషయసూచిక

1. సాహిత్యక జిజ్ఞాస-వేటూరి వారి యోగ జీవిత పరిణామము	1	ముదివేడు ప్రభాకరరావు
2. ప్రజ్ఞా ప్రభాకరము	11	కొత్త రామకోటయ్య
3 ఆశీర్వచన నవరత్నములు	16	వేటూరి ప్రభాకరశాస్త్రి
4. బాలకుల పలుకులు	19	వేటూరి ప్రభాకరశాస్త్రి
5. ముద్దుల బిడ్డడు	20	వేటూరి ప్రభాకరశాస్త్రి
6. కృతార్థుడు; బుద్ధదేవుడు	21	వేటూరి ప్రభాకరశాస్త్రి
7. సమీక్ష	23	వేటూరి ప్రభాకరశాస్త్రి
8. సప్తపదులు	35	బులుసు వెంకట రమణయ్య
9. తిరుప్పావై -సప్తపదులు: పీఠిక	43	వేటూరి ప్రభాకరశాస్త్రి
10. తిరుప్పావై -సప్తపదులు	45	వేటూరి ప్రభాకరశాస్త్రి
11. లవంగి	53	వేటూరి ప్రభాకరశాస్త్రి
12. తంజావూరి రాజుల విగ్రహములు	55	వేటూరి ప్రభాకరశాస్త్రి
13 నాకు తోచిన మాట	57	వేటూరి ఆంజనేయులు
14. లేఖ (చల్లా వారికి)	64	వేటూరి ప్రభాకరశాస్త్రి
15. యోగవిషయము (ఉపన్యాసము)	65	వేటూరి ప్రభాకరశాస్త్రి
16. Childhood Adventures-Custard Apple	69	Veturi Prabhakara Sastri
17. నాచన సోమనాథుని ఉత్తర హరివంశము-సవ్యాఖ్యానము	75	వేటూరి ప్రభాకరశాస్త్రి
18. చాటుపద్య-మణిమంజరి (సంకలనము)	86	వేటూరి ప్రభాకరశాస్త్రి
19. కృష్ణలీల	87	వేటూరి సుందరశాస్త్రి
20. తక్రానందస్వామి (కథానిక)	89	గౌతముడు
21. New yoga	95	
22. గురుదేవుల డైరీనుండి ఒకపుట	103	

23	గాంధిరామాయణం	104 సంకలనం
24.	నా ఎరుకలో	106 డా॥ వేటూరి సుందరమూర్తి
25.	ఉదారుడు, ఉత్తమ పురుషుడు స్వర్గీయ విస్సా అప్పారావు పంతులుగారు	111 శ్రద్ధాంజలి
26.	Obituary note	113 P. Balakrishna murthy
27.	Pragna Prabhakaram	116 V. Prabhakara sastri
28.	Some ailments and certain case sheets	120 Vissa AppaRao
29.	Songs of Annamayya	124
30.	వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్	125
31.	వార్తలు-విశేషాలు	132
32.	Our Contributors in Manimanjari 1988	134

With the Best Compliments from

State Bank of India

REGIONAL OFFICE

HYDERABAD.

Andhra Pradesh strives to rekindle its past glory

Andhra Pradhesh has a glorious past. The area was rich and prosperous and its People brave and courageous.

Arts and crafts flourished. During the reign of the great Satavahana, Ikshawaku, Kakatiya and Vijayanagara kings, the splendour of the Telugus spread to all corners of the country.

The new Government, under the stewardship of Sri N. T. Rama Rao, pledges to regain that prosperity and to revive the past glory.

Towards this end within a very short period of three months the new Government have taken various farreaching decisions.

Subsidy of Rs. 20/- per quintal of paddy benefitting farmers all over the State.

Construction of 2.2 lakh houses for Weaker Sections.

Supply of rice at Rs. 2/- per kilo to the poor.

Resolution passed in Assembly bestowing equal property rights on women.

Women's University at Tirupati from next academic year.

Integrated mid-day meal progromme benefitting 62-lakh School children.

Resolutions passed in Assembly abolishing Legislative Council, preventing political defections and ending pensions to former legislators.

Retirement age of Government employees lowered from 58 to 55 providing increased employment opportunities to unemployed.

Number of State-run Corporations reduced.

Office of 'Dharma Mahamatra' established to eradicate corruption in public life.

Telugu as official language upto Secretariat level.

For the prosperity of the people and allround development of the State, a 15-point programme has been formulated.

It is a blue - print for progress with special emphasis on drinking water supply, welfare of weaker sections, housing for the poor, rural electrification, land reforms and the like.

These measures are proof of the earnestness of a Government wedded to fulfill the hopes and aspirations of its people.

DIRECTOR
INFORMATION AND PUBLIC RELATIONS
ANDHRA PRADESH

సాహిత్యక* జిజ్ఞాస – వేటూరి వారి యోగజీవిత పరిణామము

—ముదివేడు ప్రభాకరరావు

ఉపక్రమం :

22-6-1916వ తేదీ వేటూరివారు యోగ జీవితంలో ప్రవేశించాడు. తత్పూర్వంలో వారు గడిపిన సాహిత్యజీవితం మార్గానికి కొంతకాలంవరకూ ప్రతి బంధంగా నిలిచి ఎలా తొలగిపోయిందో ఈ వ్యాసంలో సాహిత్యక్షేత్రంలో ప్రసిద్ధుడైన పదకవి క్షేత్రయ్యను అనుసంధించి పరిశీలింపబడుతుంది.

జిజ్ఞాస జీవుని స్వభావం. వట్టి సాహిత్యపరిశోధ కునికి సాహితీ పరమైన జిజ్ఞాస ఉండడంలో తప్పు లేదు కాని బతుకుపై నిరాశ చెంది ప్రాణపరిత్యాగం చేయాలని సంకల్పించిన వానికి జీవితాశ కల్పించి అమృతతుల్యమైన యోగాన్ని ప్రసాదించిన గురువుల దివ్యబోధానంతరంకూడా సాహితీసంబంధమైన జిజ్ఞాసలకూ-వివాదాలకూ జీవితంలో తావియ్యడం సరికాదు. కాబట్టి, వేటూరివారి గురుదేవులు యోగ జీవిత ప్రవేశానంతరం సాహితీ జిజ్ఞాస వదలి యోగ జీవిత జిజ్ఞాస నలవరచుకొమ్మని హెచ్చరించారు. ఈ హెచ్చరిక వెంటనే కార్యరూపం ధరించలేదు. ఆ 'దివ్యాజ్ఞ' కొంతకాలం విస్మృతి పథంలో పడిపోయి నిజ జీవితానుభవ పరంపరలచే క్షుబ్ధమై పైకి తేలి చేతికి అందివచ్చుటకు కొంతకాలము పట్టినది.

కాబట్టి వేటూరివారి జీవితమే యోగసాధనకు ఒక హెచ్చరిక. సర్వసామాన్య జీవికి ఏ రకమైన జిజ్ఞాస వున్నా చింతలేదు. ఒక నిర్దిష్ట ధ్యేయానికి లగించిన యోగజీవితంలో ప్రవేశించిన పిమ్మట నీ జిజ్ఞాస యోగపరంగానే వుండాలి కాని తదితర విషయ వ్యామోహవర్తితం కాకూడదు. ఇది ప్రధానంగా యోగసాధకుడు గుర్తించి అనుష్ఠింపవలసిన ప్రథమ సూత్రం.

సాహితీజిజ్ఞాస– అదృశ్యమైన అడ్డంకులు:

క్రొత్తగా మదరాసు పాఠ్యలిఖిత పుస్తక భాండా గారమున ఉద్యోగములో ప్రవేశించిన రోజుల్లో తమ సాహితీ జిజ్ఞాసకు ఏదోతెలియరాని ప్రతిబంధకములు ఎలా ఏర్పడినవో శ్రీవారే తమ స్వీయచరిత్రయైన "ప్రజ్ఞా ప్రభాకరము"లో యిలా అభివర్ణించారు.

".....నాకు వాఙ్మయ రంగమున క్రీడావినోద మనుభవింపవలెనని కొండంతకోరిక చెలరేగుచున్నను, ఆదినుండి కూడ దాని కభ్యంతరములు, ప్రతిషేధములు తరచుగా నడ్డుదగులుచు నిరుత్సాహము గొల్పుచున్న వని తెల్పుటకు. ఆ నాళ్ళలో ప్రతివాదోత్సాహము నాలో కొంత దూకులాడుచునే యుండెడిది, అయిన నేమి? స్వర్ణకారుడు సువర్ణ రజతములను గరఁగించు టకై తనముందు నిప్పుల కుంపటిని నడుమ నంగార ములుచేర్చి, దానిపై కుండమూకుటిని నెలకొల్పి, కుంపటినిండ నుముక నించి యుంచుకొనును. వలసి నప్పు డంగారముల గొట్టముతో నూఁది యగ్ని ప్రజ్వలనము కలిగించుకొనును.. ఆ యగ్ని కుండ

---

* 'సాహిత్యక' మనడంలో, "యోగం" ముందు "సాహిత్యం" అల్పం కావడంవల్ల, అల్పార్థకమైన "క" ప్రత్యయం వాడబడింది-రచయిత.

మూకుటి మాటకు లోబడియే మండనిచ్చును గాని పైకి ముఖలోని కెగబ్రాకనియ్యడు.అది నలువైపు ముఖలోనికి వ్యాపింపజొచ్చి నప్పుడు చుట్టును నీరు వోసి చల్లార్చును. ఆదినుండి నాస్థితి యించుమించుగా నట్లేసాగినది. బ్రతుకు సాగించుకొనుటకు వాజ్మయ సేవ సాధనముగా నాకేర్పడినది గాన, అందులో అటకుడుపు సాగునట్లు పనిచేయుటకే నా యంతర్యామి నన్ను మెసలనిచ్చినదిగాని యంత కెక్కువగ పని చేయుటకుగాని, యంత కెక్కువగా సాధించుటకుగాని నాకు చోటియ్యకే పోయెను."

సాహిత్యజీవితంలో ఆదినుండియే ఈ అంతర్యామి అదృశ్య హస్తంతో యోగజీవితం వైపుకు లాక్కొని వెళతుండగా, అదృశ్యంగా వుండి ఆభ్యంతరాలు కల్పిస్తూ ఈసాహిత్య జిజ్ఞాసువు యొక్క మనశ్శరీరాలమ బాహ్యాభ్యంతరంగా యోగానుష్ఠానానికి ఆయత్త పరచుచుండగా తానెటు పోవుచున్నాడో తెలియని పరిస్థితిలో వేటూరివారు సాహిత్యాన్వే - చిననాటినుండి తనను వెన్నంటివస్తున్న మాతృభాషా సాహిత్యాన్వే- జీవిత సర్వస్వంగా భావించడంలో తప్పులేదు. అంతర్యామి ఆలీష్టం తెలియని అమాయిక జీవుడు, కేవలం తనకు సంభవించిన శారీరక వైక్లబ్యానికి పరిష్కారం తోచక ప్రాణపరిత్యాగానికి పాల్పడడంలో ఆశ్చర్యం అంతకంటేలేదు. ఇలాంటి ఒక క్లిష్టజీవిత ఘట్టంలో పరీక్షింపబడే. మహాపురుషులైన యోగులందరూ చివరికి గుర్వనుగ్రహ పాత్రులై యోగమార్గంచేత రక్షింపబడ్డారు. జీవునిలో ఆంతరంగా గురువుకోసం సాగిన అన్వేషణే బాహ్యంగా శారీరక రుగ్మతగా రూపుదాల్చి ప్రాణపరిత్యాగ సమయానికి గురువుగా సాక్షాత్కరించింది

అలాగ సాహితీ రంగంలోనే వారు స్థిరపడి పరిశోధనలు సాగించివుంటే ఎలా వుండేదో శ్రీవారి తమ్ములైన శ్రీ చంద్రశేఖరశాస్త్రిగారు. "నేను-మా చిన్నన్నయ్య" అనే వ్యాసంలో యిలా అన్నారు.

"ఈ యోగాభ్యాసమందు, నిరంతర చికిత్సా కలాపమందు నిమగ్నుడై యుండడంచేత అంతకు పూర్వం ఆయనకున్న సాహిత్యాభినివేశం సన్నగిల్లి యోగానుభవాల ముందు సాహిత్య వ్యాసంగం 'ఉప్పన చప్పనగా' దోచిది.అట్లు కాండినచో సారస్వత చరిత్ర పరిశోధన రంగాలలో ఆయన కీర్తిమూర్తి ఇప్పటికంటె ఎన్నో రెట్లు ఉజ్వలంగా ప్రకాశించేది." అని 'మణిమంజరి' ప్రథమసంచిక పుట-22లో చెప్పినమాటల్లో ఎంతో సత్యముంది.

తత్త్వజిజ్ఞాసువు:

ఈ సాహిత్య సత్యాన్వేషణకంటె నిత్యసత్యాత్మకుని అన్వేషణమే "జిజ్ఞాసు"వైన వేటూరివారిని వరించిందనడం మున్ముందికి సత్యం.

ఉ॥ చూచెదఁ జూచెదన్ వెలికి శూన్యమనంత మహాంతరాళమే
గోచరమౌను దానికొక గొప్పమహావరణమ్ము ప్రగ్గు లో
జూచెదఁ జూచెదన్‌బరమ సూక్ష్మముగాఁ బర మాణుబిందువే
గోచరమౌను దానికిని కొండుక యావరణమ్మొ క్రమ్మెడున్.

శా॥ అజ్ఞానావరణంబు దీని నెటు పాయఁ ద్రోయగా నేర్తునో
జిజ్ఞాసైకరసంబుగా నెవుడు నా చిత్తంబు వర్తించునో
సుజ్ఞానర్త సుఖస్వరూపుఁడగునిన్ జూడంగ నెట్లబ్బునో
ఓజ్ఞానాత్మక! ఓ సుఖాత్మక! విభూ! ఓనిత్య సత్యాత్మకా!

ఈ పైపద్యాలు 'జిజ్ఞాసువు' అనే ఖండికలోనివి. 'నలుబదియేండ్లునిండె జననంబును దొట్టి..."అని ఈ ఖండిక ప్రారంభం కావడంచేత 1928లో ఈ పద్యాలు వ్రాసినట్లు ఊహించవచ్చు ఇలాంటి భావ పరంపర 'వదేండ్ల వయసు రాకముందే..." తమలో కలుగుతుండినవైనాన్ని "ప్రజ్ఞా పథకరం"- బాల్య స్మృతులు- ప్రకరణంలో శ్రీవారు యిలా వివరించి వున్నారు.

అస్తినాస్తి విచికిత్స:

"మరణమును గూర్చి, మరణానంతర స్థితినిగూర్చి పుట్టుకనుగూర్చి, పుట్టుకకు పూర్వస్థితిని గూర్చి, దేవతలను గూర్చి నిరంతర చింత నాకు రేగెను పెద్దల నడుగ జాలనైతిని. తోడి వయసు వారికి నాగోడు తెలుపుట వ్యర్థమయ్యెను. వీని యాధార్థ్యము తెలియ వలెనని రాత్రులందు భగవంతునికి మొక్కి కనులు మూసికొని సమాధానము ప్రతీక్షింప సాగితిని. కనులు మూసికొని చూడసాగగా చిమచిమ చిమ్ము చీకటి నన్ను చుట్టుముట్టి మహాసముద్రమువలె గోచరింపసాగెను. దాని మధ్యభాగమున నేనున్నట్టు తెలియును. అనంత ముగా నన్ను చుట్టుముట్టి యున్నట్టి యా యంధకా రము పొడుగుగా నున్నదా? చతురస్రముగా నున్నదా? అని కూడ జూడదొరకిత్తి...ది యేదో గోళాకారముగా నున్నట్టు తోచును. దానినడుమ, 'నేను ఉన్నాను ఉన్నా' నన్న ప్రజ్ఞామాత్రము మినుకుమినుకు మనుచు గజిబిజి పాటుతో దోచుచుండెను"

"జిజ్ఞాసైకరసంబుగా నపుడు నా చిత్తంబు వర్తించునో" అనడంలో సాహిత్యజిజ్ఞాస నుండి యోగ జిజ్ఞాస వైపుకు శ్రీవారి జీవితం మళ్లడం గమనించ వచ్చు. 'జిజ్ఞాసువు'లో చివరి చరణాలు యిలా వున్నాయి.

—"వలతును సత్యమున్ సుఖము వాంఛ యొనర్తును
దెల్విం గోరుదున్ ఫల మొకింతయు లేద
యిదేమి యీశ్వరా!"

"...అట్లు కనులు మూసికొని బైటకు జూచుచున్నట్లు చూచుటే కాని యప్పుడు నా దేహములోనికి జూచుకొనుట యన్నది నే నెఱుగను? అట్లు చూడ లేదు. బైటి యంధకార గోళమున నుండి నా ప్రశ్న లకు సమాధానములు దొరకలేదు...నే నున్నానని మినుకు మినుకు మను అణు మాత్రపు వెల్తురే యున్నది. ఇది ప్రజలెల్లరాదా? ఈ చింత పెచ్చి నది." (ప్రజ్ఞా ప్రభాకరము-పుట-10)

విద్యా వ్యాసంగము :

"చెళ్ళపిళ్ల వెంకటశాస్త్రి దగ్గఱ పుస్తకము పట్టి చదివిన దానికంటె వారి ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చినది చాలా ఆధ్యాత్మిక విషయమున బందరు వాసమునఁగాని శ్రీ శాస్త్రిగారి సన్నిధిని గాని నాకు కలిగిన యుద్బోధమేమియు లేదనియె యనవలెను. అంతేకాదు శ్రీ శాస్త్రిగారి సన్నిధిని అవధాన ధార ణలు, పద్యరచనలు, ఉపన్యాస వినోదములు, కవితా కల్పనములు, వాద ప్రతివాదములు, అహంతలు, మమతలు బలసి ఆధ్యాత్మ చింత యంతర్ధాన మందిన దనవలెను." అని ప్రజ్ఞా ప్రభాకరంలో చెప్పికొన్నారు శాస్త్రిగారు.

ఈ విద్యా వినోదములకు తోడు స్వగ్రామంలో వేశ్యా వినోదములు శాస్త్రిగారికి సాహిత్య విముఖతకు దారి తీసినది సాహిత్య వ్యాసంగపు ప్రథమ దశలో వారు కూడా కట్టుకథలు (కథానికలు) అల్లసాగిన వారే ఉదాహరణకు కలికి-చిలుక, కరుణకము సీత పరాభవము, పల్లెటూరి బావ, మా మేనత్త, కాకి పగ వంటి కథలు.

ఇందులో ప్రకృతము 'కరుణకము' అనే కథ నుండి క్షేత్రయ్యను గురించి వ్రాసిన కొన్ని పంక్తు లలో ఆ సుప్రసిద్ధ పదకవిని గురించి వారి అభిప్రా యాలను క్రోడీకరించి, ఆనాటి సమాజంలో క్షేత్రయ్య పదాలకుండే గానాభినయ రసికత వేశ్యలతో ఎలా ముడిపడి వుండేదో, ఆలాంటి ఒకటి రెండు ప్రదర్శన లకు ఉపేక్షకుడుగా పాల్గొన్న తమ కెలాంటి అను భూతులు కల్గాయో చివరికి తామటువంటి ప్రదర్శనలలో పాల్గొన కూడదని ఎలా నిర్ణయించుకొన్నారో తెలిపే వివిధ జీవిత ఘట్టాలను వరుసగా పరామర్శిద్దాము.

క్షేత్రయ్య :

'కృష్ణా జిల్లాలో మొవ్వ అని ఒక గ్రామమున్నది. ఆంధ్ర దేశమందు మువ్వ గోపాల పదాలు వినని, విని ఆనందించని రసికులు అరుదుగా ఉంటారు ఆ పదములను రచించిన కవి ఆ వూరి వాడే నంటారు సంగీత సాహిత్యములు ఆ వూరి నీరు తాగితే పట్టుపడునని పూర్వము పెద్దలు చెప్పుకొనేవారు. ఇప్పుడట్టి దేమీ తెలిసినదాము. కృష్ణకాలవ వచ్చి ఆ భూమి మాగాణి కావడము చేత నీటి గుణము మారినదని అక్కడి వారంటారు కాబోలును! పూర్వకాల మక్కడ సంగీత విద్వాంసులనేకులు ఉండేవారట!

ఆ వూరికి చేరువనే కూచిపూడి అని ఒక గ్రామమున్నది. ఆ వూరి వారందరు భాగవతము లాడుదురు .....పయి రెండు గ్రామములు చేరువగా ఉండడము చేత ఆ వూరివారివిద్య ఈ వూరివారికి, ఈ వూరివారివిద్య ఆవూరివారికి అంటుతూ కూడా ఉండేవట! పూర్వ కాలమున, నేనిప్పుడు చెప్పబోయే కథలోనివారు హరి రామయ్యగా రొక్కరు తప్ప ఈ మధ్య కాలములో మొవ్వలో సంగీత విద్వాంసులు మరెవ్వరూ లేరు.

రామయ్యగారు 1860 ప్రాంతముల జన్మించి యుందురు. ఆయన పసితనము నాటికి త్యాగరాజ కృతులంతగా వ్యాపించలేదట! హరి రామయ్యగారు బాల్యములో బహుప్రఖ్యాతిగా వీణ వాయించే వారని, పాడేవారని, ఎరిగినవారిచేత్ల విన్నాను.

మైసూరు వీణ సాంబన్నగారు మొవ్వలో హరి మయ్యగారి వీణాగానమును విని ఆనంద పరవశులై మైసూరుకు పిలుచుకొని పోయి మహారాజు దర్బారులో పాడించి గొప్ప సత్కారము చేయించిరట[1]!'

"క్షేత్రయ్య పదముల" గ్రంథ సంపాదకులు, ఆంధ్ర గాన కళాపరిషత్తు మద్రాసు కమిటీ కన్వీనరు శ్రీ విస్సా అప్పారావుగారు "విజ్ఞప్తి"లో ప్రభాకరుల గురించి యీ క్రింది విధంగా వ్రాశారు.

"ఏడెనిమిది సంవత్సరముల క్రిందట ప్రాచ్య లిఖిత పుస్తకాలయములో "క్షేత్రయ్య పదములు" అనే వ్రాతపతి కలదు. అది చాలా ముఖ్యమైనదని నా యభిప్రాయము. దానిని పరిశీలించి వెలువరించండి' అని ఈ మధ్యనే దివంగతులైన శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు నాతో చెప్పియుండిరి. వారి ఆదేశ ప్రకారము మా కమిటీవారు నేటి కి గ్రంథమును వెలువరించగలిగిరి.'

'ఈ మధ్యన ప్రభాకరశాస్త్రిగారు చాల జబ్బుగా ఉండగా నేను వెళ్ళియుంటిని. కొంతవారికి తెరిపిగా ఉన్న సమయములో ఈ క్షేత్రయ్య పదముల సంపుటమును, పీఠిక వగైరాలు, త్రివర్ణ చిత్రములు సహా వారికి చూపించే భాగ్యము గలిగినది. వారు సావకాశముగా వాటిని చదివి చూచి 'చాలా పనిచేసియున్నారే' అని అన్నారు. అంతకంటె వారియొక్క పరిశీలనా ఫలితములు పొంద వీలుకలుగలేదు. రక్తాక్షి సం॥ శ్రావణ మాసములోని 'భారతి'లో వ్రాసిన 'కరుణకము' అనే కథలో క్షేత్రయ్య ప్రశంసచేసి అతను మువ్వ కాపురస్థుడని వ్రాసినట్లు అప్పుడు వారు నాకు చెప్పియున్నారు. ఆ కథలో కొంత విషయమును యిందచ్చువేయుటకు అనుజ్ఞ ఇచ్చిరి.[2] (పుట-iii)

---

1. కరుణకము (కథానిక)—వేటూరి ప్రభాకరశాస్త్రి 'భారతి' — రక్తాక్షి-శ్రావణమాసము.
2. క్షేత్రయ్య పదములు (శృంగార మంజరి) - సంపా. విస్సా అప్పారావు. ఆంధ్రగాన కళాపరిషత్తు, రాజమహేంద్రవరము, 1950

"కరుణకము" కథలోని విషయమే అప్పారావుగారు స్మరించారుగాని, "స్మృతిపథంలో" అన్నవ్యాసంలో ప్రజ్ఞాప్రభాకరంలో వేటూరివారు క్షేత్రయ్యనుగురించి చెప్పారు.

సీతారామాచార్యులు–క్షేత్రయ్య

ప్రామాణికత :

క్షేత్రయ్యను గూర్చి వేటూరివారు మరొక వ్యాసంలో యిలా పేర్కొన్నారు. "ఒకనాడు శబ్ద రత్నాకర కారులను కొక్కొండ వేంకట రత్నము పంతులుగారు క్షేత్రయ పదములను గూడ ప్రమాణముగా గ్రహించిరి. రాతాయ (ఆయె (అనుటకు) పోయఁపోయెన్ అనుటకు) అని యాతని పదములలో ప్రయోగములుకూడ మీకు పరిగ్రాహ్యము లయినపుడు మీ నిఘంటువునకు ప్రామాణ్యము సిద్ధించదు" అని. సీతారామాచార్యులుగారు వేశ్యాభిరుచి హెచ్చుగాగలవారట! క్షేత్రయ పదములను వేశ్యలభినయించుట, వారభినందించుట పరిపాటియట! "క్షేత్రయ ప్రామాణికుడైన సత్కవి కాకపోతే, ఆంధ్రమున నిక సత్కవి యుండడు. క్షేత్రయ రచనము అక్షరాక్షరమును పరమ ప్రమాణమే! పోయ, ఆయ ఇత్యాదులు పంచతంత్రకారుడును ప్రయోగించినాడు. మీకు క్షేత్రయ రచనము గ్రాహ్యము కాకపోవచ్చును. లోకమున సహృదయత యంతరించిపోదు. నా నిఘంటువు నాదరించువారుండకపోరు" అనిరట! (పుటలు 113-114)

. . . . . .

క్షేత్రయ్య పదాలు - వేశ్యాభినయం :

"1907 సంవత్సరమున మదరాసులో నేను శ్రీ పనప్పాకం అనంతాచార్యులుగారి వాత్సల్యమునకు పాత్రుడినాను. పండిత గోపాలాచార్లుగారు నన్ను వారికెరుకపఱిచినారు. వారికి శ్రీనివాసాచార్యులుగారని బి ఏ.బి.యల్. కుమారుడు. ఆయన తెల్గు కవిత నేర్చినవాడు. తండ్రి అనంతాచార్యులుగారు విద్యా వినోద, విశారద బిరుదాంకితుడు . . . . . అనంతాచార్లుగారికి తెలుగువారంటే చాలా ప్రీతి . . . . . అనంతాచార్యులుగా రెప్పుడూ ఆంధ్ర పండిత గోష్ఠిలో ఉండేవారు. నేను మద్రాసు వెళ్ళిన తర్వాత వారు వైకుంఠ వాసులయ్యేటంత వఱకూ వారానికి నాలుగైదు రోజులయినా నేను వారి యింటికి వెళ్ళేవాడను. . . . . అనంతాచార్యులు గారును వేశ్యాభినయ రసికులు. వారెందఱనో వేశ్యలను క్షేత్రయ పదముల నభినయించు వారినిగా జేసిరట! పండిత గోపాలాచార్యులగారి మేడ మీద నా యేడు నవరాత్రులలో గాన సభలు జరిగినవి. ఆ సభలకు అనంతాచార్యులు గారు ప్రసిడెంటు-తొమ్మిది నాళ్ళును స్త్రీలే గాయనులు. పురుషుల పాటలందులేవు. ఆ కచ్చేరీలకు, పొన్నూరి నుండి ఆంధ్ర గాయకరత్నము రామసుబ్బయ్యగారును వచ్చియుండిరి. కాని వారి పాట కచ్చేరీ లేదు. అనంతాచార్యులుగారు నన్ను, రామసుబ్బయ్య గారిని, తమ కుమారుని, ఆ కచ్చేరీలకు తోడ్కొని పోయెడి వారు మాకు టిక్కెట్టులేదు. తొమ్మిది రోజుల పాట కచ్చేరీలలోనూ, క్షేత్రయ్య పదములను కొందఱు వేశ్యలచేఁ బాడించిరి. ఒక వేశ్య క్షేత్రయ పదమును సాభినయముగా పాడెను. నాకు క్షేత్రయ పదముల గానాభినయ ఘనత నాటికి నేటికి కూడ నపరిచితమే. కాని కొన్ని నెలల క్రింద, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు సీతారామాచార్యులు గారు ప్రస్తుతించినట్టుగానే, క్షేత్రయను ప్రస్తుతించిరి. సీతారామాచార్యులు గారన్న విషయమును శర్మగా రెఱిగి యుండ రనుకొంటాను. క్షేత్రయ ఘనతను తార్కాణించుటకై యిది పేర్కొన్నాను."

(పుట-112 మరియు 114)

ఈ పైన వివరించిన వాక్యాలు వేటూరివారు 1944 సంవత్సరం మార్చి 5, ఆదివారం ఆంధ్రపత్రికలో ప్రకటించిన 'స్మృతిపథంలో' అన్న వ్యాసంలోనివి ఈ వ్యాసం యథాతథంగా 'మ జి మ ం జ రి వాఙ్మయ-యోగ-పరిశోధన పత్రిక సంపుటం-1, సంచిక-2 ఆగస్టు 1981 లో పునర్ముద్రితమైంది. ఈ వ్యాసంలో గురుదేవులు తాము మద్రాసు చేరిన తొలి

దినాలలో అక్కడుండిన సాంస్కృతికవాతావరణాన్ని తామనుభవించిన సాహిత్యగోష్ఠిని విశదీకరించారు.

పండిట్‌జీ-ప్రభాకరశాస్త్రి

ఇక్కడ మరొక ముఖ్యవిషయం గమనించాలి. శ్రీ పనప్పాకం అనంతాచార్యులుగారితో వేటూరి వారిని పరిచయం చేసింది పండిత గోపాచార్యులుగారని వేటూరివారే చెప్పారు "పండిట్‌జీ" అని ప్రఖ్యాతి గడించిన పండిత దీవి గోపాలాచార్యులే వీరు పైగా అనంతాచార్యులు గారు "అనంతాచార్డ్" అని తెలుగు పలుకుబడి గుర్తుగా దస్కతు చేస్తే తాను "గోపాలాచార్లు" అని సంతకం చేసేవారట! ఈ విషయం కూడా వేటూరి వారే వ్రాశారు. ఇంకా పండిత గోపాలాచార్యుల గారి మేదమీద నవరాత్రులలో గానసభలు ప్రతియేడు జరిగేవని దానికి ప్రెసిడెంటు అనంతాచార్యులుగారని ఆ కచ్చేరీలకు తాము తప్పక హాజరైనట్లు పై వ్యాసంలో పేర్కొన్నారు.

ఇంతగా పండిత డి. గోపాలాచార్యులు గారితో సన్నిహిత పరిచయం గల్గిన వేటూరివారిని డా. నారాయణం కేశవాచార్యులు గారిచే సేకరించబడి డా. డి. వి ఏ ఆచార్యగారిచే రచింపబడి శ్రీ విఖనస గ్రంథమండలి, పొన్నూరు వారిచే, జూలై 1958 లో ఠీవ పుష్పముగా ప్రకటింపబడిన "పండిత గోపాలాచార్య జీవిత చరిత్రము"లో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారిని గురించి ఒక్కముక్కలేకపోవడం ఆశ్చర్యంగా వుంది. ఆది గ్రంథకర్త లోపం అయివుండదు కాని గ్రంథసేకరణకర్త లోపం అని చెప్పాలి.

21 వ అధ్యాయంలో 130 పుట తర్వాత "బాల్యమిత్రుడు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారితో పండిట్‌జీ" తీయించుకున్న ఫోటో ప్రచురింపబడింది. ఆదే పుటలో ఈ క్రిందివిధంగా వ్రాయబడింది. '1910 సంవత్సరం వచ్చింది. ఒకరోజు పండిట్‌జీ ఉత్సాహంతో పడక కుర్చీలో కూర్చున్నారు. ఇంతలో పండిట్‌జీ బాల్యస్నేహితులైన కాశీనాథ నాగేశ్వరరావు పంతులు గారు విచ్చేశారు కొంత సంభాషణ జరిగిన తరువాత పంతులుగారు తానొక తొందరపని మీద నగరాంతరం పోవాలనిపలికారు. పండిట్‌జీ గద్గదంగా అన్నారు. 'నాగేశ్వరరావు! వెళ్ళవద్దు. నీవు తిరిగివచ్చే సరికి నేను కనబడను' అని. పంతులుగారు కంటతడి పెట్టి పండిట్‌జీని ఓదార్చారు. వారా మాటలను సర్వసామాన్యమైన ఆస్వస్థునిదీనాలాపములుగా మొదట వ్యాఖ్యానించుకున్నారు.నగరాంతరంవెళ్ళడంతప్పనిసరి అయింది పండిట్‌జీ పలుకుల్లోని అంతరార్థం తరువాతగానీ పంతులుగారికి బోధపడలేదు. రౌద్రి సంవత్సర భాద్రపద బహుళ పాద్యమీ బుధవారం (29-9-1920) పండిట్‌జీ నిర్యాణదినం."

ప్రథమ ప్రతిజ్ఞ

శ్రీ వేంకటశాస్త్రి గారికడ విద్యావినోదములతో కాలము వెళ్ళబుచ్చుచున్న ప్రభాకరశాస్త్రి గారు వారి యన్నగారి వివాహసందర్భమున వేశ్యా వినోదములు చూచి రోతపుట్టిన సంగతిని తమ 'ప్రజ్ఞాప్రభాకరము' లో నీ క్రింది విధముగా వివరించినారు.

"... మా యన్నగారికి వివాహము జరిగినది. ఆ వివాహము జరపినవారు నా పెదతండ్రి గారి బావ మఱఁది. సంగీత సాహిత్య విద్వాంసులకులు, దివిసీమలోని చోడవర గ్రామమున నెలకొన్నవారు, శ్రీలంక నాగేశ్వరశాస్త్రి గారు వారికి నామీఁద చాల వాత్సల్యము. ఆయన విధురులు. సంతతి లేదు. విద్యావినోదులే కాక వేశ్యావినోదులును. మా యన్నగారి వివాహము తర్వాతఁ గొన్నాళ్ల కొక పుత్రస్వీకారముకూడ వారు చేసికొనిరి. ఆ కుఱ్ఱవాని కుపనయనము చేసిరి ఆ వివాహమునకు నుపనయనమునకును గొప్పగా బోగపు మేళములు ప్రాతస్సాయంకాలములందు, రాత్రులందుఁ గూడ జరుగసాగినవి. వానినిఁ జూచుట కుద్యోగులు పలువురువచ్చుట జరగెను. ఉపనయనము జరగిన తర్వాత కొన్నాళ్ళు నన్నక్కడ నిర్బంధించి వారు నిలుపుకొనిరి. సంస్కృత నాటక కథలు, కాదం

బరీ కథ నన్ను మా మేనమామ గారు వేశ్యా పరివారితులయి చెప్పగోరుచుండిరి. నేనును చెప్పుచుంటిని. ఎన్నాళ్లకన్నడుండుట? పదినాళ్లయిన తర్వాత ఆయూర నుండి మా యూరికి వచ్చివేసితిని."

"ఆ వేశ్యల శృంగారములు, ఆటపాటలు, నేను కథలు చెప్పుచున్నప్పుడు వారు నెఱపిన సౌహార్దము, వారి హాస్యగాడు బ్రాహ్మణవృద్ధుడు, సంగీతసాహిత్య రసికుడు నన్ను మెచ్చు చుండుట, మా మేనమామ గారు ప్రతివత్సరము వేసగి సెలవులలో—శ్రీవెంకట శాస్త్రిగారు బందరు విడిచి వెళ్ళుదురుగాన— తమ యూరికి వచ్చి యుండుమని కోరుట నన్ను ముగ్ధుని జేసివైచినవి. మాయూరు విడిచి బందరుకేగి వారపు మెదుకులు తినుచు చదువుకొనుట వెగటు గొల్పసాగినది. ఇల్లువిడిచి పదునాఱుమైళ్ళు నడిచివెళ్ళుట యెప్పుడును పరిపాటియే యైనను నాకప్పుడది చాల బాధ గొల్పినది. ఒకటి రెండు ఫర్లాంగులు వెళ్ళుదే నాకు చాల కష్టమయ్యేను. ఆక్కడ నొక బురదకాల్వ దాట వలెను. వెనుకకు తిరిగి పోవుమనా యని తోచెను. బట్టలు సర్దుకొనుచు కొంచెముసేపు కూర్చుండి యోచించితిని. ఎన్నో చీకాకులు రేగినవి. శ్రీవీరేశలింగము పంతులుగారి ప్రహసనములు, ఉపన్యాసములు నంతకు ముందు చదివి యుంటిని. వేశ్యల గూర్చి వారు వ్రాసిన వెల్ల తలంపునం బాఱినవి. ఇక నిట్టి గోష్ఠుల కెన్నడుగాని పోరాదని శపథము చేసికొంటిని. క్రీ. 1904 ప్రాంతముల మాటయిది. అటు తర్వాత నే నెన్నఁడును వేశ్యాభినయ దర్శనమునకు బోయి నట్టెఱుక లేదు"

(పుటలు 33-35)

పైవిధంగా వేటూరివారు అన్నప్పటికి 1907లో వనస్థాకం ఆనంతాచార్యులు గారి మేడమీద ప్రతియేట జరుగు నవరాత్రి సందర్భంలో జరుగు గానసభలలో పాల్గొన్నట్లును, ఆ తొమ్మిది రోజుల పాట కచ్చేరీలలోను క్షేత్రయపదములు వేశ్యలు పాడినట్లును, ఒకవేశ్య క్షేత్రయ పదమును సాభినయముగా పాడినట్లును, శ్రీవారు తమ "స్మృతిపథంలో...." అన్న వ్యాసం (ఆంధ్రపత్రిక 5-3-1944) మరియు చూ॥ మణిమంజరి, పుట-114, VOL. 1.NO. 2 ఆగష్టు 1981)లో వ్రాశారు. 1948 నాటి ప్రజ్ఞాప్రభాకర రచనా సమయానికి పై ఘట్టం స్మృతిపథంనుండి తప్పి వుండవచ్చు.

పైవ్యాసంలోనే వేటూరి వారిలా అన్నారు. "నాకు క్షేత్రయ పదముల గానాభినయఘనత నాటికి నేటికి కూడ నపరిచితమే. కాని కొన్ని నెలల క్రింద శ్రీరాళ్ళపల్లి ఆనంతకృష్ణ శర్మగారు సీతారామాచార్యులుగారు ప్రస్తుతించినట్లుగానే క్షేత్రయను ప్రస్తుతించిరి."

వేటూరివారి వియ్యంకులైన విస్సా అప్పారావు గారు క్షేత్రయ్యపదములను పరిష్కరించి విపులపీఠికాదుల సమకూర్చి ప్రచురించినవారు. వీరు11-8-68లో విజయవాడలో క్షేత్రయ్య పదసాహిత్యముపై జరిగిన ఉపన్యాసములలో పాల్గొని "క్షేత్రయ్య పదముల నాట్యానుకూలత" పై ప్రసంగించిరి. ఈ ఉపన్యాసపాఠం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి హైదరాబాద్ వారు సాహిత్యోపన్యాసములు-8వసంపుటముగా 1968లో ముద్రించి వెలువరించిరి. అదే సదస్సులో "క్షేత్రయ్య పద కవిత్వము"పై రాళ్ళపల్లి ఆనంతకృష్ణ శర్మగారు ప్రసంగించిరి

క్షేత్రయ్యపదాలు-ఆధునికుల విమర్శ :-

అప్రస్తుతమైనా యిక్కడ ఒక్క విషయం మనవి చేస్తాను. ఎవరినీ విమర్శించడంకాదు. ఈకాలంలోకూడా కొందఱు క్షేత్రయ్య పదాలు శృంగార భూయిష్ఠమని ఏవగించు కొంటున్నారు అలాంటి వారికి శ్రీ పాకల వెంకట రాజమన్నారుగారు క్షేత్రయ్య పదములకు "తొలిపలుకు"లో యిలా అన్నారు.

"ఈ కాలవారు కొందరు ఈ పదాలలో పచ్చి శృంగారం చాలా ఉందని ఆపించేచవచ్చును. ఆ

తప్పు (ఆది తప్పయితే) అయినది కాదు, బాహిరమైన ఈకాలం వారిదే. ఆజీర్ణ వ్యాధిగస్తునకుపనసకూర అపథ్యమైతే తప్పు పనసకూరదా? మనతాతలుతిన్నంత మనం తినగలుగుతున్నామా? మన జీర్ణశక్తి తగ్గిపోయింది. జీర్ణశక్తితోపాటు రసాస్వాదన శక్తికూడా మనకు తగ్గిపోయింది. అంతే!

కొన్ని పదాలు విని కొందరు చెవులు మూసుకోవచ్చును. ఏ పదంగాని రసవంతమైతే అశ్లీలం ఎలాగవుతుంది. ఇదీ నా సమాధానం.

(వుట—vii)

క్షేత్రయ్యప్రశంస-రాళ్లపల్లి – బహుజనపల్లి :—

ఇక రాళ్ళపల్లివారుకూడా బహుజనపల్లివారివలె క్షేత్రయ్యను ప్రస్తుతించారని తాళ్ళపాక వారి వాఙ్మయాన్నంతటినీ ప్రత్వి తీసిన వేటూరివారు పేర్కొన్నారు. రాళ్ళపల్లివారే బహుజనపల్లివారిని పేర్కొన్న సందర్భం ఒకటి మనవి చేస్తాను.

"శకకర్త శాలివాహన చక్రవర్తి తనకాలంలో కోట్లకొలదిగా వుండిన జానపద ప్రాకృత గాథలలో ఏర్చి సప్తశతిని కూర్చినాడు. తరువాత వాటిని ఉదాహరించి దీవించి చర్చింపని ఆలంకారికుడు లేడు తెలుగులో బహుజనపల్లి సీతారామాచార్యులు క్షేత్రయ్య పదాలకు ఇట్టిస్థానం సంపాదించే ప్రయత్నం మహాభయంతో కొంత చేసినాడు. కాని ఆప్పటి ఆంగ్ల సంప్రదాయప్రవాహంలో ఆయన యెత్తిక చేయి యెవరికంటికీ పడలేదు. ఇటీవల త్యాగయ్యగారి రచనలగూర్చి కూడా ఇటువంటి ప్రయత్నం కొంత జరుగుతూవుంది."అని "కన్నడ జానపదసాహిత్యం" అనే వ్యాసంలో (విజయవాణి-3-1-51) రాళ్ళపల్లి వారు పేర్కొన్నారు.

ఈ విధంగా క్షేత్రయ్య పదములపై బహుజనపల్లి వారికృషిని గురించి వేటూరివారు,కొకొండ వెంకట రత్నం పంతులతో సీతారామాచార్యుల వివాదాన్ని స్మరించడం పై రాళపల్లివారి స్మరణకు ఉపబలక మౌతోంది.వేటూరివారి వ్యాసం 1944 నాటిది కాగా రాళపల్లివారిది 1951 నాటిది.

యోగజిజ్ఞాసువు:

చివరగా ఒక్కమాట ఆనాదృతమైన విస్మృత మైన తాళ్ళపాకవారి వాఙ్మయాన్ని పునరుద్ధరించిన వేటూరివారు క్షేత్రయ్యను గురించి అంతగా పట్టించుకోక పోవడంలో కారణమేమై వుంటుంది ఆని ఆలోచిస్తే నాకు ఒక్కటే సమాధానం లభించింది. అది నుండి గంభీర ఉదాత్త మనస్కులై యోగమార్గాభిలాషులైన వేటూరివారు గీతలో భగవంతుడు చెప్పినట్లుగా-

ధ్యాయతో విషయాన్‌పుంసః
సంగ స్తేషూప జాయతే
సంగాత్సంజాయతే కామః
కామాత్క్రోధోభి జాయతే

మనుజుడు శబ్దాది విషయములను చింతించుచుండుట వలన ఆ విషయములం దాసక్తి జనించుచున్నది ఆట్టి యాసక్తివే దానియందాతనికి కోరిక ఉదయించుచున్నది. ఆ కోరికవలన కోపము పుట్టుచున్నది.

విషయా వినివర్తంతే
నిరాహారిస్య దేహినః
రసవర్జం రసోఒప్యస్య
పరందృష్ట్వా నివర్తతే

శబ్దాది విషయములను స్వీకరింపనట్టి జీవునకు, ఆ విషయములు తొలుగుచున్నవేకాని వానిఁగూర్చిన వాసన పోవుటలేదు. పరమాత్మను దర్శించినచో ఆ వాసనయు విషయములతోబాటు తొలగి పోవుచున్నది.

తాని సర్వాణి సంయమ్య
యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేంద్రియాణి
తస్య ప్రజ్ఞాప్రతిష్ఠితా.

బలవత్తరములగు అట్టి యింద్రియములన్నిటిని చక్కగా వశపఱచుకొని సాధకుడు మనఃస్థిరత్వము (సమాధి) గలవాడై నాయందే (ఆత్మయందే) ఆసక్తమైన మనస్సు గల్గియుండవలెను. ఏల యనగా ఎవని యింద్రియములు స్వాధీనము నందుండునో, అతని జ్ఞానమే సుస్థిరమై వెలయగలదు.

ఆజ్ఞ-ప్రతిజ్ఞ-ప్రజ్ఞ

ఈ విధంగా భగవంతుడు 'స్థితప్రజ్ఞస్తదోచ్యతే' "స్థితధీర్మునిరుచ్యతే" "తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా" అని సాంఖ్యయోగంలో ఐదు శ్లోకాలు చెప్పినది వేజ్ఞూరివారి పట్ల సార్థకమౌతున్నాయి. 'ప్రజ్ఞాప్రభాకరం' నుండి యితఃపూర్వం ఉదాహరించిన వేశ్యాభినయ ఘట్టం— తర్వాత వారు తీసుకొన్న శపథం— రెండూ పునరాలోచిస్తే 'ప్రజ్ఞ' వైపుగా వారి జీవితపథం ఎలా పయనించిందీ మనకు అవగతమౌతుంది.

దీనికితోడు శ్రీవారి యోగగురువులైన సి.వి.వి. గారి మందలింపు, తీవ్రమైన హెచ్చరికను గురించి ముక్త్యాలలో జరిగిన నవ్యసాహిత్య పరిషత్తు, అధ్యక్షోపన్యాసము (1948) లో వేటూరి వారే యిలా అభివర్ణించారు.

గుర్వాజ్ఞ

"గ్రంథార్జనము మీదా, సాహిత్య వినోదముమీదా నా బుద్ధి వుండేది. కాని నా ఆధ్యాత్మికసాధన సాగుతూనే ఉండేది. ఏటేటా రెండు తూర్లు కుంభకోణము వెళ్ళడము మామూలు. 1921 లో కాబోలు నేను మరికొందరము మిత్రులమూ కుంభకోణము వెళ్ళినపుడు భాషలను గూర్చి సైలాలజీని గూర్చీ తీవ్రముగా చర్చించుకొంటున్నాము. గురుదేవు లది విని నన్ను మందలించినారు. "అస్పష్టముగా ఉన్న యెఱుకతో లోకసామాన్యముతో పాటుగా ఈ వాదాభినివేశములు నీకు ఉండరాదు. వీనిని విడనాడుము'అని.[1] అప్పుడు ఝంకొట్టి ఊరకొంటిని. పదకొండు గంటల వేళ మరల అక్కడకు వచ్చి ఆ చర్చను గుర్తించి నవ్వి వెళ్ళిపోయిరి. సాయంకాలము దివ్యోపన్యాసమున ప్రత్యేకముగా అందరిముందూ నా పేరెత్తి 'ఈతడు వాఙ్మయ విషయములందు తీవ్రాభినివేశముతో నున్నాడు. ఇది యీతనిని చాలా చిక్కుల లోనికి దింపగలదు. చాలా ఇబ్బందులు పడగలడు. అటు తరువాత గాని, గుర్తింపవలసిన విషయముల గుర్తింపబూనడు'[2] ఇత్యాదిగా ఇంకా మరికొన్ని విషయములు కూడా అనిరి. తలవంచుకొంటిని. దేశాటనమూ, పుస్తకార్జనమూ జరుపుతూ అటుపై ఐదారేండ్ల దాకా నేను మామూలుస్థితిలోనే ఉన్నాను. గురుదేవుల ఆనాటి "దివ్యాజ్ఞ" నాలో ఎక్కడ అడగి ఉన్నదో గాని ఆ స్మరణమే నాకు మరల కలుగలేదు. కాని యోగసాధన జరుపుతూనే ఉన్నాను. కొన్నాళ్ళకు గ్రంథార్జన పర్యటనోద్యమము ముగిసినది. వాఙ్మయాది పరిశ్రమములలో నేను అనేక విధములయిన తగాయిదాలలో తగుల్కొన్నాను. ఆ తగాయిదా లనేకులతో. అవి శ్రుతి మించినవి."

ద్వితీయప్రతిజ్ఞ-యోగప్రజ్ఞ

"ఒకనాడు మదరాసు తంబుచెట్టి వీధిలో నేను వెళుతూ నాతో వివదిస్తూ ఉన్న మిత్రులిద్దరు ఎదురుగా వస్తూ ఉండగా చూచితిని. ఆకస్మికముగా ఆనాటి

---

1 'విడనాడుము' అన్న గురుదేవుల వాక్యం గీతలో భగవంతుడు చెప్పిన 'శబ్దాది విషయచింతన నుండి త్యక్త సంగత్వము'నే చెప్పుచున్నది.

2 నిజముగా గుర్తింపవలసినది 'ఆంతర ప్రజ్ఞ' అని గురుదేవుల ఆజ్ఞ. దివ్యమైన ఈ ఆజ్ఞ మోగమార్గమందలి ఆజ్ఞాచక్రమే. భ్రుకుటి మధ్యగల ఆజ్ఞాచక్రమందే ప్రజ్ఞప్రతిష్ఠమై యున్నది. దీనినే క్రియదార్థముగా గుర్తించాలి. అన్నారు గురుదేవులు.

గురుదేవుల గంభీరాదేశము మెఱుపు మెఱసినట్లు నాకు గోచరించినది.

"త్రికరణశుద్ధిగా భవదధీనుఁడనై యితరప్రవృత్తిపి
డికొని పరార్థలాభ మొకటే గమనించెద నింకమీద'

నని శపథము అప్పుడే చేసికొంటిని. నాటితోనే వాఙ్మయవిషయ చర్చలనుండి నేను నివృత్తిమించితిని. నాటినుండి *శ్రీగురుదేవులఅజ్ఞ* చొప్పున శత్రువులను కూడా మిత్రీకరించుకొనుటకే, గాఢముగా ప్రేమించుటకే సాధన సాగించితిని....ఇది మొదలుగా ఎన్నేని లోనికోశముల వింతయనుభూతులు తీవ్రముగా నాకు లభింపసాగినవి....ఈ స్వీయకథ నేనిప్పుడు ప్రధానముగా రెండుప్రయోజనములకై వెల్లడించితిని. వాఙ్మయ విషయములంటించు కొనక పరాఙ్ముఖుడనై నేనుండుట వానియెడల వైరస్యముచేగాదని విన్నవించుకొనుట ఒక ప్రయోజనము. మిత్రులయిన మీయెడుట నే ననుభవించిన ప్రేమను మహాత్మ్యానుభవములను సూచనగానైనా విన్నవించుకొనుట రెండవ ప్రయోజనము" అని చెప్పారు శాస్త్రిగారు.

1904 నాటి శపథాన్ని, 1927 నాటి రెండవ శపథాన్నిపర్యాలోచిస్తే మొదటిది సాహిత్యా జిజ్ఞాసనుండి బయట పడడానికి చేసిన ప్రతిజ్ఞఅనీ, రెండవది అంతర్ముఖీనమైన ప్రజ్ఞాప్రతిష్టకోసం చేసిన యోగ ప్రతిజ్ఞ అనీ తేటతెల్ల మవుతుంది. ఇవి రెండూ సాహిత్యాన్ని ఆనుసంధించిన జీవితానుభవ పరంపరా పరిణామాలుగా మనం గుర్తించాలి. కాబట్టి ఈ వ్యాసానికి 'సాహిత్యక జిజ్ఞాస- వేటూరివారి యోగజీవిత పరిణామము' అనే శీర్షిక సార్థక మవుతోంది.

సాహిత్యపరమైన జిజ్ఞాస యథార్థ యోగజీవితాదర్శంకాదని చెప్పిన గురుదేవుల దివ్యాజ్ఞతో జీవితానుభవ పరంపరనుండి ప్రతిజ్ఞ ఏర్పడి ఆది 'ప్రజ్ఞా ప్రతిష్ఠిత' మవడంతో వేటూరివారి యోగజీవితం పుష్పించి ఫలోన్ముఖమైందని నా నిర్ణయం.

వేటూరివారి వాఙ్మయ తపస్సాధనే- యోగజీవిత సాధనగా పరిణమించిందని నా ఉద్దేశ్యం. ఈ వ్యాసానికి సారాంశ రూపంగా, కీలకంగా నిల్చిన శ్రీవారి రెండు పద్యాలు ఉదాహరించి దీన్ని యింతటితో ముగిస్తాను.

కవితా శిల్పము సల్పఁగాఁ దొలుత వేడ్కల్ రేగె నాకున్, గృతుల్
చివురెత్తెన్, వెస మోము మొత్తె, నిఁక నాచేఁజెల్ల వీకల్ల బొ
ల్లివినోదంబు, లవే జరామరణముల్ చీడల్ హతం బార్చి పు
ట్టవు చెట్టున్ సఫలీకరించుకొని యంటుల్ గట్టెదన్ మాలినై

సీ. పీ. వీ. కరుణాకటాక్షములు రక్షించున్ సదా తన్మయం
బై వర్ధిల్లెడు భక్తి యున్న యెడ నిత్యానంద మారోగ్య మా
హా వుట్టించెడు ప్రజ్ఞ యీత్రయము లభ్యంబౌను;తార్కాణ నే
నే! వేయేటికి? మీర లిందఱును దీనిం జక్కఁ గుర్తింపరో!

* * *

ప్రజ్ఞా ప్రభాకరము

—కొత్త రామకోటయ్య

["గులాబిమొగ్గను గడుపునబెట్టుకొని దానిగ్రమ్ముకొని కఱకునూగుతొడిమజేకే తొలుత గాన వచ్చినట్టుగా ఉపక్రమమున నిందు ప్రభాకరనామకుడనగు నేనే కానవత్తునుగాని, నాలోని దివ్యతత్త్వపు బూవు వికాసము చెందిన పిదప, నది సువాసనను సౌకుమార్యమును వన్నెలను వేలార్పజొచ్చిన పిదప దానిగొని యానందింప గోరువారికి నేను తత్ప్రదర్శకుడనుగానే యంగుళిగ్రాహ్యమగు తొడిమనుగానే యడుగునఁబడి యుండి కానవత్తును. అప్పుడిది ప్రజ్ఞాచరిత్రమేగాని ప్రభాకరచరిత్రముగాదు. ప్రభాకరచరిత్ర మయినను ఆ ప్రభాకరుడు తొల్లింటి నేనుగాక వేఱొకడనే."

ఈ వాక్యములు గురుదేవుల ప్రజ్ఞా పరిభాకరము-ఉపక్రమమునందలివి. ఈ రచనను వారానాడు తమకు గలిగిన యోగానుభూతుల నొక వేయిపుటల గ్రంథముగాను; పరిజ్ఞావికాసము పనిసేయగా శిష్యులయు యోగ మిత్రులయు అనుభవములను మరియొక వేయిపుటల గ్రంథముగాను నిర్వహింప సంకల్పించిరి.

అట్టి ఆత్మ సంకల్ప కిరణ మొక్కటి మున్ను "పరిజ్ఞా పరిభాకరము"న పొడసూపినది. ఆ తేజోరాశి యందలిదే మరొక్క కిరణ మిప్పుడీ "పరిజ్ఞా పరిభాకరము"న వెలుగులు నింపుచున్నది- సం॥]

1

వరము

మన యందరిలో వెలిగెడి ప్రభాకరుల యొక్క దివ్య ప్రజ్ఞలకు నమస్కారములు.

శ్రీ ప్రభాకరులయొక్క దివ్యప్రబోదయము నాజీవితమునకు నిత్యమగు నుషస్సుగా రాజిల్లుచున్నది. అట్టి ప్రభాకర ఉషోదయము మనలో బ్రహ్మవర్చస్సును వెలార్చును. అలాటి వర్చస్సు యొక్క చిన్ని చిన్ని తళుకులే ఈ రచనారూప మంకొంటున్నవి.

శ్రీ ప్రభాకర శాస్త్రిగారిని నేను మొట్ట మొదట దర్శించే భాగ్యము 13-12-48లో లభించెను. ఆ రోజు నా జీవితమునకు నిజమగు ప్రభాకరోదయము. ఇప్పటికి ముప్పది సంవత్సరములు పైబడి గడచిననూ చెరగని ముద్రగా ఆ దివ్య సంఘటనము నా మనస్సుపై ముద్రింపబడినది. అది యొక వెలుగుబాట. ఆ బాట నాలో విచ్చుకొని సరికొత్త కాంతులను నింపినది, నింపుచున్నది. ఇంకనూ నింపగలదు. అలా కాంతుల నెల్లెడలను నింపగల నిండుదనమే శ్రీ ప్రభాకర శాస్త్రిగారు.

నేను కొన్ని యేండ్లుగా అనారోగ్యముతో జీవితమును గడపితిని, విసిగి వేసారితిని, ఎలాటి మందులు పని చేయనట్టి చిట్ట చివరి స్థితిలో నేను శ్రీ శాస్త్రిగారిని దర్శించుట జరిగినది. కటిక చీకటి అలముకొన్న అర్ధరాత్రివేళ నాలో ప్రభాకరోదయమైనది. హఠాత్తుగా నా జీవిత మంతయుకాంతిమయ మైనది. అదీ క్రమంగా మెట్టు మెట్టుగాకాదు. ఒకే ఒక చూపుతోనే నాలోని చీకటులన్నీ విచ్చి పోయినవి.

ఏమిది యెంతటి వింతయొ
పో! మముపీడి యనినంత పోయెను బాధల్,
ఈ మహిమ యెందు గలదొకా
భూమి సురులు వీరనంగ బోలునొ ఏమో!

భూమిన్ సుర లుండు రటం
చీ మాదిరిగాగ నాకు నెరుకపరచగా
భూమిసురు శ్రీ ప్రభాకరు
స్వామిన్ కనుగొంటి నిచట సద్గురు మూర్తిన్!

స్వామి యన్న పేరుగల స్వాములవారలం నెంద రనో నేనెరుగుదును. వారెవరికి తమ శరీరముల మీదనే స్వామిత్వము లేదు. ఇక వీరిలో నిజమగు స్వామిత్వమును దర్శించితిని, వారి శరీరము మీద స్వామిగా నుండుటేగాదు శ్రీవారి చుట్టూ ఉండేవారి శరీరాలపైన గూడ శ్రీవారు స్వామిగానే యుండేవారు. ఇప్పటికిన్నీ అలానే ఉంటున్నవారు వారె!

పట్టుతప్పి శిథిలమై నావశముగాక దిగజారిన నా శరీర వ్యవస్థను కేవల మొకచూపుతోనే చక్కబరచి వేసిన స్వామి-శ్రీ ప్రభాకర శాస్త్రిగారు.

నా శరీరము బాగాలేదని చెప్పగనే గురువుగారు ఈ క్రింది యమృత వాక్కులను నాకనుగ్రహించిరి.

"ఇక్కడ నుండి నీవు బాగా ఉంటావు." అని

నా శరీరములోనున్న లోపమేమిటని యడుగకయే నీ వ్యాధి ఏమిటని విచారింపకయే, అలవోకగా, ఎంతో తేలికగా "నీ విక్కడ నుండి బాగా ఉంటావు" అని వరమిచ్చిరి. ఆ వర మాక్షణము నుండి యీ క్షణము వరకు నా చుట్టూరా ఆ వరించి యున్నది. నన్ను సదా కంటికి రెప్పవలె కాపాడుచున్నది. లోపల లోలోపల పూర్ణజ్యోతివలె ఆ వాక్యము, వరమై వెలుగు చున్నది నా చుట్టూ ఉన్న యోగ మిత్రులనూ వెలి గించుచున్నది. గురుదేవుల వరమును గురించి యాలో చించినపుడెల్ల శ్రీ Master C. V. V వారు తమ శిష్యుల కనుగ్రహించిన మంత్ర రాజము గుర్తుకు వచ్చుచుండును.

2

జాగరీ తైర్సు

తియ్యని కవచముగా శ్రీ శాస్త్రిగారి వరము వర్షిల్లు చునే యున్నది. ఆ తీయదనాన్ని వెలుగుదనాన్ని చుట్టూరా వెదజల్లుచునే యున్నది. ఇది జరిగి ఇప్పటికి ముప్పది నాలుగు సంవత్సరములు జరిగినప్పటికిన్నీ నిత్యమగు నూతనమగు నుషస్సువలె ఈ వరము నాయెదలో ప్రకాశించుచునే యున్నది. నాపై పడు చున్న ముప్పదేండ్ల వయసు భారము నా వరమే భరించుచున్నది.

భారంబంతయు నిట శ్రీ
వారే! భరియించుచుండి వారించిరి నా
రీరములైన బాధల
తీరికయగు తిన్నదనము తీర్చిరి మదికిన్।

ఆ వరము నా మనసులోని కురుచలను చక్కబరచి తిన్నదనము నిచ్చుచున్నది. సన్మార్గమున ఇతరుల కుపయోగించునట్టి జీవిత మార్గమున నన్ను నడుపు చున్నది. ఆ ప్రభాకర వర ప్రభావమును వివరించి చెప్పెదను.

నా శరీరమును మనస్సును ఆలోచనా విధానమును తీర్చిదిద్దుచున్న ఆ దివ్యతేజపు సొబగును వర్ణించెదను.

ఇది 1978సం॥.ఈరోజు ఫిబ్రవరి పదమూడవతేదీ. ఫిబ్రవరి నెలయన్న నా కత్యంత గౌరవము ఈ ఫిబ్రవరిమాసమే గురుదేవులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిలవారు జన్మించిన పుణ్యమాసము. పదమూడవ తేదీన నేను తిరుపతి వెళ్ళి శ్రీ శాస్త్రిగారిని దర్శించిన పుణ్యదినము. "శ్రీ గురుదేవులు పుట్టిన మాసము ఫిబ్రవరి. పదమూడవ తేదీ గురుదేవులు నాలో పుట్టిన దినము" ఇట్టి యీ శుభసమయమున నా మన స్సానందముతో ఉరకలువేయుచున్నది. శ్రీ శాస్త్రిగారిని గూర్చి ఎన్నోవిషయాలు చెప్పవలె ననిపించును. నా జీవితములో ఎన్నో పారిజాతములు వికసించినవి. ప్రభాకర సంస్పర్శవలన నా హృదయ కమలమెంతో వికసించినది. మనస్సున నెన్నో మందా రములు వెల్లి విరిసినవి. కన్నుల కఱవుదీర శ్రీ గురు మూర్తుల నెన్నోసారులు దర్శించితిని. శ్రీ వారి దివ్య

బోధల నెన్నోమారులు చెవులార విన్న విందు లభించెను. ఆవి యన్నియు నా మనస్సున ముసురుకొంటున్నవి. అందేమి ప్రాయటో తెలియుట లేదు. ఎక్కడ నారంభింపవలెనో తోచుటలేదు. నా మనస్సానందంలో మునుకలువేయుచున్నది. అయినా యీ రోజు జరిగిన యోగ విశేషాలతోనే ఈ రచన నారంభించి వెనకకూ వెళ్ళివద్దాము. ఇది యొక రచనా విధానపు నొగసు-చివరి నుండి యారంభించుట.

"తమసోమా జ్యోతిర్గమయ" అన్న వేదమంత్రపు ప్రయోగానుభవ మీరోజున నడచినది. ఉదయమంతయు నిరుత్సాహముగా నున్నది. అంతా చిరు చీకటి చీదరింపుగానే యున్నది. మనస్సు మందకొడిగా నున్నది. శరీరమంతకన్నను నీరసముగా నున్నది. 11, 12, తేదీలలో నేనునూ, యోగ మిత్రులు శ్రీ శేషగిరి రావు గారున్నూ కలసి కాజీపాలెము కేంద్రమునకు వెళ్ళితిమి. శని, ఆదివారముల ప్రాంతములో ప్రార్థన సమావేశములలో పాల్గొంటిమి ఆక్కడ నుండి తిరిగి యింటికి ఈ ఉదయమే వచ్చి చేరితిని.

కాని యేదో ఆశాంతి. ఈ యోగసాధన చేయుచున్నట్టి యోగ మిత్రులలో చాలా మంది సుఖంగా లేరు. శరీరములయం దనారోగ్యము. అందువలన నిరుత్సాహముతో చీకాకుపడుచుండిరి. ఇవియన్నియు కలసి నన్ను కలవరపరుప సాగినవి. మన చుట్టూరా ఈ చీకటి ఏమిటో అని యాలోచింప సాగితిని. సాయంకాలము 5.30గంటల సమయము. చీకాకధికముగానే యుండెను. అంతలో మెరపు మెరసెను. కనులు మూసికొని పరిశీలించితిని.

—అది తిరుపతిలో శ్రీ శాస్త్రిగారున్న యిల్లు. ప్రార్థనలకు కూరుచుండు గది. ఆ గదిలో శ్రీ గురు దేవులవారు వారి స్థానములో కూర్చుండి యుండిరి. నేను భక్తితో నమస్కరించితిని శ్రీ వారిలా శలవిచ్చిరి.

"ఆనందముతో నుండుము. ప్రశాంతముగా ఉండుము, నీవేమియు చీకాకు పడకుము. నన్ను చూడ వచ్చిన రోజున చెప్పిన మాటలు స్మరింపుము. నీ ప్రక్కవారందరూ బాగుండవలెనని తలపోయుము. అందుకు కృషిచేయుము. ఇతరుల క్షేమము కోరుటలోనే నీ క్షేమము ఇమిడి యున్నది. ఎలాంటి భయము లేకుండ నీవు నీ కార్యక్రమములను కొనసాగింపుము. అన్నియు నేను చూచుచుండెదను. తనివితో నుండుము. ముప్పది సంవత్సరములకు పూర్వం నీకు నేను చెప్పిన మాటలనే తిరిగి ఇప్పుడూ చెప్పు చున్నాను.

"ఇక్కడ నుండి నీవు బాగా ఉంటావు"

ఆ వాక్యములు విన్న తరువాత శరీర మానంద ముతో మునిగి తేలుచున్నటులయ్యెను. ఒడలు పులకరించెను. ఎంతోహాయి, విశ్రాంతి, నా చుట్టూరా తిరుగాడెను. అంతకు పూర్వం ఉన్న, చీకాకులన్నియు తొలగిపోయెను. మబ్బులు విచ్చిపోయిన తరువాత సూర్యుని దర్శనము లభించినటు లుండెను. లోపల కొత్త వెల్గు రేకలు నల్లడల విస్తరించి చీకటిని పారద్రోలు చుండెను. అప్పుడు నేనిట్లంటిని. 'అయ్యా యోగకేంద్రము లన్నింటియందు ఏదో కొంత అలజడి వచ్చుచునే యున్నది. దానిని గురించి ఆలోచించినపుడు మనస్సు ప్రశాంతముగాను ప్రసన్నముగాను ఉండుటలేదు.'

శాస్త్రిగారు :

'ప్రసన్నముగానే ఉండవలయును, ఇలాంటికొలది పాటి చీకాకులు వస్తూ ఉంటాయి. పోతూ ఉంటాయి. సాధ వలన చీకాకులు చాలా అరుదుగా మాత్రమే రాగలవు వచ్చినను వెంటనే సర్దుకొని పోగలవు. దానికి తగిన కుదురుబాటు వస్తుంది.

నేను :

ప్రస్తుతము ఉన్నటువంటి చిక్కులన్నీ తొలగి అంతటా మంచి శాంతి కుదురుకునే లాగున ఆశీర్వదించండి.

శాస్త్రిగారు :

నా ఆశర్వచనము ఎల్లప్పుడు సిద్ధముగానే ఉండును మీరు గ్రహించగల కుశలతను, అలవరచుకొన

వలెను. పరోపకారకములైన మంచి పనులను మీరు కుశలతతో, ప్రేమ నిండిన హృదయముతో చేయ యత్నింపుడు. ఆపైన మాస్టరుగా రున్నారు. ఇప్పుడు జరుగుచున్న యోగసాధనమును గురించి వివరించి చెప్పెదను వినుము. ఇటు చూడుము.

నేను శాస్త్రిగారివైపు చూచితిని. వారికొక ప్రక్క నుండి సాధకులు వచ్చి వారికి నమస్కరించు చుండిరి. నమస్కరించి వేరొక ప్రక్కకు వెళ్ళి పోవుచుండిరి. ఆ నమస్కరించు వారిని గురించి శాస్త్రిగారిలా శలవిచ్చిరి. మొదట వచ్చినవారు డాక్టరు ప్రసాదు, డాక్టరు ఇందిర దంపతులు. శాస్త్రిగారు ఇలా ప్రసంగించిరి. 'ఈ డాక్టరు దంపతులు మాష్టరు యోగ కార్యక్రమము లకు బాగ ఉపయోగపడగలరు. వీరి వలన చాలా మంచి పనులు జరుగును. వీరిని శ్రద్ధగా చూడుము. తరువాత సంగమేశ్వరరావు దంపతుల యొక్క ఆరోగ్యమును గురించి శ్రద్ధ తీసికొనుము. ఆ తరువాత చౌదరి, రాఘవమ్మయును కనిపించిరి. శాస్త్రిగారు: చౌదరి దంపతులు సఫల మనోరథులయ్యెదరు, వీరిని గురించి తగిన జాగ్రత్త తీసికొనుము. తరువాత వైజాగ్ కేంద్రములోని యోగసాధకులైన డాక్టరు పేషెంట్లు కనిపించి నమస్కరించిరి. శాస్త్రిగారు; వీరందరి యొక్క ఆరోగ్య విధానము వెంటనే చక్కబడును. ఆ తరువాత గుంటూరు కేంద్రము వెంకటేశ్వర శర్మ దంపతులు కనుపించి నమస్కరించిరి. నేను: తమ ఆనారోగ్యమును గురించి శర్మగారు చాలా ఆందోళన చెందుచున్నారు. కొంత బాధపడుచున్నారు.

శాస్త్రిగారు :

ఎంత మాత్రము ఆందోళన పడనక్కరలేదు. బాధ లన్నియు వెంటనే తొలగి పోగలవు. శర్మగారివలె బాధపడుచున్న వారు ఇంకా కొందరున్నారు. వారందరకూ వెంటనే రిలీఫ్ కలుగుతుంది. బండి మరల సరిగా నడచుచున్నది. గుంటూరు ప్రాంతమున యోగసాధన విధానము తిన్నగా నడచుటకు శర్మగారి వంటివారి ఉత్సాహము చాలా అవసరము. వీరిలో శక్తి ఉత్సాహములు బాగా పెంపొందునటుల చూడుము. ఆ కేంద్రము చక్కగా వృద్ధిచెంది అందరకు ఉపయోగపడవలయును. మాస్టరు యొక్క ప్రేమ యోగమునకు చక్కని గుర్తుగా పెంపొందవలయును. నాగమణి, శకుంతలమ్మగారల యోగసాధన గురించి :—

శ్రీ నాగమణిగారి ఇంటిలోని కేంద్రములో పాల్గొనే వారందరూ వచ్చి నమస్కరించిరి.

శాస్త్రిగారు :

బాలబాలికలలో నీ ప్రేమ తత్వమును మాస్టరుగారి యోగానుష్ఠానమును, చక్కగా వ్యాప్తి చేయవచ్చును. ఈ కేంద్రమును ముందుకు తీసికొని రమ్ము.

విద్యార్థుల నీ ప్రేమ మార్గమున నడచునట్లుగా తీరిచి దిద్దండి, ఆ తరువాత శకుంతలమ్మగారు వారి ఇంటికడ నడచు నట్టి ప్రార్థనా కేంద్రములో పాల్గొనే యోగమిత్రులు నమస్కరించిరి.

శాస్త్రిగారు :

వీరందరూ భగవద్భక్తికలవారే. వీరి ప్రేమ యోగమును సులువుగా గ్రహింపగలరు. వీరినీ మార్గమున నడుపుము.

ఆ తరువాత కాజీపాలెం యోగసెంటరు శ్రీ దశరధరాజు దంపతులు కనుపించిరి. వారి నమస్కారము లందుకొంటూ శాస్త్రిగారిలా చెప్పిరి. ఈ సెంటరు బాగా విస్తరించ వలసియున్నది. వారు అందుకు తగిన భక్తివిశ్వాసములు కలవారు. వీరు మంచి శక్తి సంపన్నులుగా నుండ గలరు. ఇచ్చటి కార్యక్రమము లను బాగా నడప గలరు.

నేను :

వీరి ఇంట్లో నడవలేని ఒకబాబు ఉన్నాడు. ఆబాబు యొక్క కాళ్ళు రెండూ పనిచేయుట లేదు.

శాస్త్రిగారు :

ఆ బాబు నడుస్తాడు. ఆ కేంద్రమూ చక్కగా నడుస్తుంది.

నేను :

ఆ బాబు నడచుట అన్నది సామాన్య విషయము కాదుసార్, ఆ బాబు తన కాళ్ళపై తాను నడచుట అనగా అది ఒక గొప్ప యోగ విశేషము.

శాస్త్రిగారు :

కాదు, ఇచ్చట జరిగేవి ఏవీ యోగ విశేషములు కావు. మాస్టరుగారి యొక్క దివ్య ప్రేమ యొక్క వికాసముగా మాత్రమే ఈ యోగ కేంద్రములు నడచును. ఈ యోగము ప్రదర్శనమునకు ఎంత మాత్రము కాదు. మీకు మీ ప్రక్కవారి యందు కల ప్రేమ, ఆదరము, ఆపేక్ష, మొదలగు మంచి భావములకు గుర్తుగా, ఈ యోగ కేంద్రములు నడవ వలయును, కరుణామయులగు మాస్టరుగారి యొక్క ప్రేమతత్వము మీలో నిలువ వలయును. అదియే మీకు దారి చూప వలయును.

నేను :

నా అభిప్రాయము తప్పు. తమరు శలవిచ్చినదియే సరియైన మార్గము- అని నమస్కరించితిని, కాజీపాలెం కేంద్రములోని ఇతర యోగ మిత్రులు, కనుపించి నమస్కరించిరి. శాస్త్రిగారు వారందరను ఆశీర్వదించిరి. 'మీరందరు చెడును తొలగించండి, మంచినిపెంచి అందరకు పంచి పెట్టండి' అని శలవిచ్చిరి. చినకాకాని కేంద్రములో సాధన చేయు వారందరు కనుపించిరి. భక్తితో నమస్కరించిరి.

శాస్త్రిగారు :

మీరందరూ నా యందు భక్తి విశ్వాసములు కలిగి యున్నారు. మీరందరూ నా గుర్తుగా ఉండగలరని ఆశించు చున్నాను. మిమ్ములను చూచిన వారలకు నేను గుర్తుకు రావలయును, అట్టి వారందరూ నాకు దగ్గర వారే అని శలవిచ్చిరి.

ఆ తరువాత కనులు తెరపిన పడినవి. శరీరములోని అలజడి, కదలికల పొంగు క్రమముగా తగ్గినది. ప్రశాంతమైన స్థితి శరీరమునకు లభించినది. మనస్సు తేరుకున్నది. శ్రీ గురుదేవులను గురించి ఆది వరకు వ్రాసిన పద్యము అప్పుడు గుర్తునకు వచ్చినది.

కం: మాకేమి భయము శ్రీ ప్రా
భాకర మంత్రంబు మమ్ము పరిరక్షించున్
కైకొన మ వెట్టి బాధలు!
కైకొందుము పరహితంబు కర్తవ్యముగా!

ఆ పద్యమే అప్పటి యోగాను భవమునకు చక్కగా నతికినది. నాలో ఉన్న అశాంతి సీరసభావము వెంటనే తొలగిపోయెను. మంచి ఉత్సాహము వచ్చి మనస్సును శరీరమును నింపి వైచెను.

(సశేషము)

—o—

ఆశీర్వచన నవరత్నములు

—వేటూరి ప్రభాకర శాస్త్రి

[ఇవి శ్రీ చల్లపల్లి సంస్థానాధీశ్వరులగు శ్రీమంతు రాజా ఏర్లగడ్డ శివరామకృష్ణ ప్రసాద బహద్దరు జమీందారుగారి వివాహ మహోత్సవము సందర్భమున(1929) గురుదేవులు సమర్పించిన ఆశీర్వచన నవరత్నములు. అట్లగుట నీ పద్యములగొన్నిట 'భూవరా!' 'నృపవరేణ్య' అను సంబుద్ధులున్న వంతెకాని, వాస్తవమున కివి గార్హస్థ్య ధర్మము నుగ్గడించు మేలుబంతులు. దంపతులెల్లరు తలలొగ్గి గ్రహింపదగిన దీవెనలు-సం]

1

ఉ. శ్రీయగుతన్; పరస్పరము చెన్నల రారుత మైకమత్య; మా
ప్యాయిత మౌత బంధుహిత వర్గము; పేర్గల సంతతిన్ కులం
బాయతమౌత; బుద్ధి పరమార్థమునం బ్రసరించుఁగాత; శ్వ
శ్రేయస నిత్య సక్త చిరజీవిత మబ్బుత, మీకు దంపతుల్!

2

ఉ. సీతయు రామచం|దుఁడు సుశీలము నేర్పఁగ వాగ్వధూటియున్
ధాతయు విద్యలందు సమతన్ గృపసేయ, నుమామహేశ్వరుల్
బ్రాతిగ నైకమత్య మిడ, భర్తృపితామహి పుణ్యరేఖయున్
తాత యదృష్టరేఖయును దొర్కొన వర్ధిలుఁడయ్య దంపతుల్!

3

ఉ. పువ్వుల పండ్ల తోఁట యనఁ బొల్చుగృహస్థ మహాశ్రమంబునన్
జవ్వన మన్న జీవిత వసంతము వింతలుగొల్పువేళ మీ
రివ్విధిఁ జేరుచుండి రిపు; డిందు నమందసుఖావహంబులౌ
మవ్వపుఁ గాన్పులం గని సుమానుషసంపద పెంపు నింపుఁడీ

4

క. పతి పత్నీ|వ్రతుఁడుగ, సతి- పతి|వ్రతగ, నుండుటకు శపథ మల్ల యరుం-
ధతి సాక్షిగ జరపుదు; రా- |ప్రతిజ్ఞ మీయందు సత్యబద్ధం బగుతన్,

5

చ. సుదతులు మేలుబంతివలెఁ జూచుచు నిత్యము సత్పథ్రనన్
గుదురుచుకొంఁదుగా కనియునో, "కనుచుండుమ దంపతివతా
భ్యుదయ"మటన్న యీశ్వరనియోగముకల్మినొ, సత్పథంబునం
దదిగొ యరుంధతమ్మ కన నయ్యెడు దంపతులార! మ్రొక్కఁడీ!

6

చ. ఒకపలు కేవచింతు నిది యొప్పిదమంచుఁ దలంపుమయ్య, పెం
డ్లికొడుక! భారతోర్వికిఁ జలింపని వైభవ మొక్కఁ జేసుమా
అకలుష వర్తనల్ పతిసుతానుమతల్ కులధర్మమూలముల్
సుకృతమయస్వభావ లనసూయలు నైన సతీమతల్లికల్!

7

సీ. ప్రేమభాండారంపుఁబెట్టె తెఱచిచూడ,
యజమానభర్తృ మధిగమింప,
స్వాదుసౌహార్దవాసన లాఘ్రాణింప,
సకలకలాప్రశంసల రహింప,
ఐహికానందంబు లవియెల్లఁ జవిగొన,
హృదయసుక్షేత్రంబు పదనుపఱుప,
దృష్టాంతముఖమున సృష్టి సిద్ధాంతంబు
గురుతింపఁ, గడకు నీశ్వరుని నరయ,
ప్రకృతిపురుష మాయేశ్వరభావ కలిత
తత్త్వసంగహరూపమై తనరునట్టి
గార్హపత్యమే యర్హతఁ గలుగఁజేయు,
నెఱుఁగు మిద్దానిమహిమంబు నృపవరేణ్య!

8

సీ. అర్ధాంగలక్ష్మి, నేత్రానందనజోత్స్న,
సత్కార్యరచన కుత్సాహశక్తి
అక్షయోదయవంశవృక్షాలవాలంబు,
మనసు మర్మము దాచుకొనెడు నెలవు,
మానుషానంద సంపదలపంటకొటారు,
పుణ్యావగాహంపుఁ బొడుపుదేరు,

తోడుపీడగలేనినీడ, యందమ్ముల
పొట్లంబు, సౌభాగ్యభోగ్యరాశి,
ఇహమునందె కాక సహధర్మచారిణి
పరమునందుఁ గూడ భద్రహేతు;
వివ్విధము నెఱింగి పువ్వారుఁబోణితో
గార్హపత్యసుఖము గనుము నృపతి!

9

ఉ. పుట్టువుఁదొట్టి మానవులు పొందెడు సౌఖ్యములందు ముఖ్యమై
నట్టిది పెండ్లిముచ్చట; క్షణక్షణ మిందలివిందు లన్నియున్
గట్టిగ నాస్వదింపఁగల కాలము సంస్మరియింపఁదగ్గ; వి
ప్పట్టున నేర్పుమీర రసభావవివేకివి గమ్ముభూవరా!

10

ఉ. ఉన్నతరాజ్యవైభవము నొందినమిమ్ము నిజప్రజాళి వే
గన్నులఁగాంచుమందు, రనుకారమొనర్తురు, ధర్మరక్ష మీ
మన్ననఁబట్టి యున్నది; సమస్తబుధస్తవనీయ మైన వై
యెన్నిక కేక్కఁగావలెఁ జుమీ యిఁక మీగృహిణీగృహస్థతల్

—o—

కొన్ని లఘుకృతులు:

బాలకుల పలుకులు

—వేటూరి ప్రభాకరశాస్త్రి

తీవ్రజ్వరముచే తికమకలు పడుచున్నాను. రాత్రి రెండుగంటలవేళ నిద్రావికారములో, కలలో, నీక్రింది సంభాషణము నేను జరపితిని. బడినుండి వచ్చుచున్న బాలకులు పదుగురు నా కగపడిరి ఒక్కొక్కరితోను నేను వేర్వేరుగా సంభాషించితిని. అది యంతయు వింతగా నుండెను. మర్నాటి ప్రొద్దుట స్మరింపగా నలుగురితోడి సంభాషణమే జ్ఞప్తికివచ్చెను.

1

పసిబాలునితో: నాయనా! నీవు గుంట ఓనమాలు దిద్ది నావా?

బాలుడు : ఉత్త ఓనమాలు వచ్చినవి ; ఇంకా గుంట ఓనమాలు మొదలు పెట్టలేదు.

2

ఇంకొక పసిబాలునితో: నాన్నా ఇటురా! దగ్గరకురా! ఒక ముద్దుపెట్టు ఒక ముద్దు!

బాలుడు ; ఊహు, నేనురాను ముద్దు పెట్టను.

నేను : ఇదిగో మామిడిపండు. ముక్కలు కోసి పెట్టుతాను రా నాయనా రా!ఒక్క ముద్దుపెట్టుదూ!

బాలుడు : ఊహు' రాను, నాకు నీముద్దు వద్దు, ముక్కలూవద్దు. మూతి అంతా గుచ్చుకొంటుంది నీ గడ్డము. పండు పండుగానే ఇట్టా పడవేయి మామిడిపండు.

3

వేరొక బాలునితో: మీ పంతులు మంచి వాడేనా నాయనా!

బాలుడు : మా నాన్న మంచివాడు.

నేను : పంతులు మంచివాడు కాడా!

బాలుడు:పంతు లెక్కడైనా మంచివాడౌతాడాయేమిటి?

నేను : కాడూ?

బాలుడు : అబ్బే!

నేను : అట్టా అంటావేమి నాయనా!

బాలుడు : అట్టా అంటావేమి అంటావేమయ్యా! ఊరికే కొట్టుతూ ఉంటాడు పంతులు. అమ్మతో చెప్పి ఇంకా కొట్టిస్తాడు కూడాను.

నేను : నాన్నమాత్రము కొట్టడా నాయనా?

బాలుడు : ఎప్పుడయినా కొడతాడుగాని, కొడితే నేమి, కొట్టిన తర్వాత ఏమయినా కొని తెచ్చి పెడతాడు తినడానికి; పంతులేమి కొనితెచ్చి పెడతాడు? చదువుకోమని చంపడమేగాని.

4

మరి ఒక బాలునితో: మా యింటికి తీసుకొని వెళ్ళు తాను వస్తావా నాయనా!

బాలుడు : రాను!

నేను : ఎందుచేత?

బాలుడు : మానాన్న ఎవరిళ్లకి వెళవద్దన్నాడు.

నేను : మీ నాన్న అంటే ఏమిలే, నేను రమ్మంటున్నాను గదా!

బాలుడు : మానాన్న చెప్పినమాట వినవలెను-

నేను : నా మాటో!

బాలుడు : నీమాట కేమిలే, మా నాన్నమాటే వినవలెను. మా నాన్న నేను వెళ్ళగానే ముద్దు పెట్టుకొని ఎత్తుకొంటాడు. నాకోసం ఎదురుచూస్తూ ఉంటాడు. వేళకు నేను వెళ్లకపోతే దిగులుపడి ఊరంతా వెదకడం మొదలు పెడతాడు-నీవేమిటి?

['సాహితి' సంపుటి-4 సంచిక-2
రుధిరోద్గారి- భాద్రపదము- 1923
శారదాభండార ముద్రాశాల,బెజవాడ,పుటలు541-42]

ముద్దుల బిడ్డడు

—వేటూరి ప్రభాకరశాస్త్రి

సీ॥ చిన్నారి పొన్నారి చిరుత కుఱ్ఱుడ రార!
ఆయ్యా రారా! చక్కనయ్యా రార!
అల్లారుముద్దుల పిల్లవాడా రార!
అప్పరారా! కూర్మికుప్ప రార!
రత్నాల చిటిముల్లె రార! నవ్వుంబువ్వు
తోట రారా! ముద్దు మూట రార!
ముత్యాలక్రోవి రా! ముచ్చట్ల దీవి రా
పల్కువన్నెల చిన్ని చిల్క రార!

గీ॥ కన్నకాచి రార! గారాలకూచి రా!
నాన్నరార! చిన్ని యన్న రార!
అడ రార! నవ్వులాడ రారా! పల్కు
లాడరార!కుల్కులాడ రార?

శా॥ దూరానం దిలకించి చిర్నగవుతో దోతెంచి పాదమ్ములం
దారోహించి మొగమ్ముగాంచి కయిదో యల్లార్చి తాటించు చి
ర్నోరన్ గోరికలూర "నెత్తికొను" మంచుం దొక్కుపల్కాడు న
ల్లారుంబెల్లముఁ బుత్రుఁజేకొననివా డానంద మేమందునో!

—"భారతి" జులై 1924
సంపుటం- 1 సంచిక-7
రక్తాక్షి సంవత్సరం- ఆషాడమాసం

పై పద్యాలు చదివిన తర్వాత శ్రీనాథుడు హర హిమధామ! రారా వికస్వరాంభోరుహాక్ష... అని విలాసంలో సిరియాళుని చరిత్ర వర్ణించే ఘట్టంలో పిలచిన నప్పటి సీసపద్యం జ్ఞప్తికొచ్చింది. శాస్త్రి సిరియాళునితల్లి కుమారుని "రారా వణిగ్వంశ వారాసి గారికి శ్రీనాథునిపైగల అభిమానం విదితమైనదేకదా!

— సేకరణ- వివరణ- ముదివేడు ప్రభాకర రావు

o o o o

కృతార్థుడు

—వేటూరి ప్రభాకరశాస్త్రి

సీ॥ కనువిందుగూర్చు చక్కఁదనమ్ము, పొంగారు పాలఁబోలిన వయఃప్రాభవమ్ము
శీలవిద్యారూప శాలిని కులకాంత, సంతానమిత్ర బాంధవ సమృద్ధి
విజ్ఞాన సంపత్తి వెలయించు వైదుష్య, మిష్టభోగార్హమీహితధనమ్ము
ఉద్యత్పరిజ్ఞాన- యోగసామర్థ్యమ్ము, పరమార్థనిశ్చయాభయవినోద

గీ॥ మెసఁగి పొసఁగి పొంపిరివోవ నెల్లవేళ, నల్ల నుల్లాసజలధి నోలాడువాఁడు
వాఁడువో వాడువోవని వన్నెవాఁడు, సర్వసంర్ణ పురుషార్థ సార్థవహుఁడు.

— "భారతి", ఏప్రిల్, 1924 పుట–92

బుద్ధదేవుడు

అజంతా చిత్రము [కీ॥ పూ॥ 1వ శతాబ్దము.

శ్లో॥ ఆచార్యం స్వస్తికాసీనం జ్ఞానముద్రాంచ పుస్తకమ్
బిభ్రంతం బుద్ధియోగాఢ్యం వందేహం కరుణానిధిమ్॥

చ॥ ప్రియయువతిం ప్రభుత్వమును వీడి యరణ్యముఁజేరెం దత్త్వని
శ్చయమునకై మహాతపములల్పి కృతార్థతఁగాంచె నెల్లెడన్
దయము నహింసయున్ బరమ ధర్మములన్ నెలకొల్పె నమ్మహో
దయుఁడగు బుద్ధదేవుని పదంబుల కేను నమస్కరించెదన్.

— భారతి- మార్చి- 1924

ఎవడు కృతార్థుఁడు? బుద్ధదేవుడా? కృతార్థునిగా వర్ణింపబడిన గృహస్థుడా? ఈ రెండూ భిన్నమైన మార్గములు, ఒకటి గృహస్థాశ్రమము రెండవది సన్యాసాశ్రమము. పాండురంగ మహాత్మ్యంలో అయుతనియుతోపాఖ్యాన మున్నది అక్కడ తెనాలి రామకృష్ణుడు అటు గృహస్థాశ్రమాన్ని యిటు సన్యాసాశ్రమాన్నీ వ్యతిరేక సంవిధానక శిల్పంలో వర్ణించాడు. "కీలారమున్నుండి పాలించికేతేర బహుధాన్యములు చేలబండి యొరుగ" యిత్యాది సీసపద్యం గృహస్థాశ్రమ వైభవాన్ని వర్ణిస్తే. "ఊర్వీధరంబుల నెక్కి యురుకనే కుచకుంభ యుగళితా నూల్లనినన" యిత్యాది సీసపద్యం సన్యాసికి కావలసిన మనస్తత్వ చిత్రీకరణ.

గృహస్థుడై పురుషార్థముల సాధించిన వాడొక రకముగా కృతార్థుడు. మహాతపము చేసి తత్త్వనిశ్చయము చేసి సర్వసంగ పరిత్యాగియైన సన్యాసి మహోదాత్తుడైన కృతార్థుడు కృతార్థత. జన్మ సార్థక్యత ఈ స్థాయిలో సమచీన మౌతోంది. లౌకిక భోగ సాధనలోకాదు. ఆనవచ్చు కాని, దీనికి సమాధానం మనుచరిత్రలో మనకు తటస్థ పడుతుంది. సిద్ధునితో సంభాషిస్తున్న ప్రవరుడు తాను తీర్థయాత్రలు చేయలేక పోయానే అని బాధపడితే సిద్ధుడంటాడు– "కెలకుల నున్న తంగెటిజున్ను గృహమేధి యజమాను డంక స్థితార్థపేటి" యిత్యాది సీసపద్యంలో గృహస్థాశ్రమ వైభవాన్ని సార్థక్యాన్ని వర్ణించి–

బధిర పంగ్వంధ భిక్షుక బ్రహ్మచారి
జటిపరివ్రాజ కాతిథి క్షపణకావ
ధూతకాపాలి కాధినాథులకుగాన
భూసురో త్తమ గార్హస్థ్యమునకు సరియె!

అని. కాబట్టి గృహస్థాశ్రమంలో వుంటూనే మనం ఆధ్యాత్మిక చింతన చేయవచ్చు. 'గీత'లో భగవంతుడుపదేశించిన 'కర్మయోగం' యిదే. శాస్త్రిగారిలో 1923-24 ప్రాంతాలలోనే ఈ మీమాంస బయలు దేరింది. తత్పూర్వమే వారు యోగ విధానంలో ప్రవేశించి వున్నారు. (22-6-1916) కాబట్టి అతిథి అభ్యాగత సేవకు పెట్టినది. పేరైన గృహస్థాశ్రమ జీవితంలో కృతార్థులై - తాము నమ్మిన యోగ జీవితంలోనూ కృతార్థులైన ప్రభాకరులు సార్థకనామధేయులు.

సేకరణ-వివరణ
ముదివేడు ప్రభాకరరావు

సమీక్ష

—వేటూరి ప్రభాకరశాస్త్రి

"ప్రతాప చరిత్రము" నాకు వచ్చిన కొ ది ల నాళ్ళకే- వారి యూరనుండియే శ్రీ శేషశాస్త్రిగారు- సుకవివర్యు లింకొకరు తాము రచియించిన "శివ భారతము"ను గూడ సమీక్షార్థము నాకుఁ బంపిరి. వీరిర్వురు నొక యూరనే వర్తిల్లి, యొకపేరనే కవితలు రచించుచు శతావధానములు చేయుచు కొంతకాలమైక్యముతో వర్తిల్లిరట. కావున నీ రెండు గ్రంథములు నొక కొమ్మనే పూచిన రెండు పూవు లనఁదగినవి. కవితా రచనలో నీ యిర్వురును గలసిన నొక్కడైన సవ్యసాచి. ఒకరు కుడిచేయి. ఇంకొక రెడమ చేయి. సవ్యసాచి రెండు చేతులు సమవాటముగలవే యటకదా! కుడిచేయికంటె నెడమచేయి మఱీవాటము గలదనియు నొక భారతపాఠమున్నది. వీరిర్వురు గలసిన నొక సవ్యసాచి యగుట వింతకాదు. వీరిర్వురు వేర్వేరుగా నున్నను గూడ సవ్యసాచులే! యగుటను వేఱ్వేఱ రచియించిన యీ రెండు గ్రంథములును సమర్థించుచున్నవి. వీరిరువును గుడి యెడమ చేతుల వ్రేళ్మిడితో వడివడిగా బొంగరములఁ బోలెఁ బద్యముల విసరగలరు వీరి పద్యముల నడక బొంగరములవోలె వాలువాటములు కలది. మఱొకమాఱ్రిగా నుల్లేఖించుచో వీరి పద్యములెల్ల నాస్వాద్యములో నుత్తరదేశపు రసగోళములు (రసగుల్లాలు). శ్రీరాజశేఖర కవిగారి రచన అచ్చము బమ్మెర పోతరాజుగారి సరస రచనపుఁ గమ్మఁదనవు సారాంశము. శ్రీ శేషశాస్త్రిగారి రచనము చిదిమి పుచ్చుకున్న శ్రీనాథుని రచనపు జిగిబిగి. పోతరాజుగారికి శ్రీకృష్ణదేవుని వర్ణనమందెంత ముచ్చటో రాజశేఖర కవిగారికి ప్రతాపదేవుని వర్ణనమందంత ముచ్చట. రామాయణమున శ్రీరామునితో సమశ్రేణిలో నిలుచు ధీరోదాత్తనాయకుడు ప్రతాపసింహ చరిత్రమున ప్రతాపసింహుడు.

పదునైదేండ్ల కింకను బైపడినకాలమే యయి యుండును. రవీంద్రనాథ ఠాగోరు కవీశ్వరు లాంధ్రదేశమున కరుగుదేరగా వారికి గాను- ప్రొద్దుటూరి శ్రీ రాజశేఖర శతావధానిగారు రచించిన సచ్చూన పత్రమని "ఆంధ్రపత్రిక"లో నొక వచన రచనము ప్రకటితముకాగాఁ జదివితిని. ఆదియు మహాకవి కర్పించుట జరుగలేదేమో? అది చిన్న వచనపుఁ గూర్పే; అయినను భావోన్మేషము మహనీయమై- వినియుండినచో "టాగోరు కవి" తనిసి తన్నుఁ బోలిన వాడవని తద్రచయిత నభినందించి యుండును సుమా యని యనిపించినది. ఎన్నేండ్లో కడచెను. నాటికినాడు మరలా కవియే రచించిన "రాణా ప్రతాపసింహ చరిత్ర"మను నిర్వచన మహాకావ్యమును దిజవితిని. ఆది చదువునపుడు కవిగారికి, అవకాశము కలిగించుకొని విపులముగాఁ దద్గ్రంథ సమీక్షఁ గావింపఁగలవాఁడనని మాటయిచ్చితిని. ఆ గ్రంథమును గూర్చి యంతకుఁ బూర్వమే, నాకు గురువర్యులగు శ్రీ చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రిగారును, మిత్రులగు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారును రచించి ప్రకటించిన సమీక్షల నటుతర్వాతనే చూచితిని. ఆచ్చముగా నేను వారి యభిప్రాయముల ననుమతించువాడనే యని వ్రాయవచ్చు ననుకొంటిని గాని యా మాట సహృదయులెల్లరు నైకికంఠ్యముగా నంగీకరించునదే కాన యది వ్రాయుట యేలని, గుణవంతమైన సత్కృతిని గొండాడుట మేలని, కవికది యింకను సత్కావ్య రచనకు సముత్సాహ జనకముకాఁగలదని, చర్విత చర్వణము కాకుండ నెందఱేని కావింపఁదగినంత ప్రశంసా సామాగ్రి కలదియే కదా గ్రంథమని, యిచ్చినమాట చెల్లించుకొననే పూనితిని. ఇక్కడ నింకొక్కమాట.

రామాయణమున కుత్తరరామాయణమువలె పీరిద్వర రచనములును మొత్తమున భారతమున కుత్తర భారతములు. రాణా ప్రతాపసింహ చరిత్రము, శివభారతము రెండును గలసినచో ఐదువాలు పదునేడు శతాబ్దుల దాక నుత్తర భారతవర్ష చరిత్రమేర్పడును. రాజపుత్ర వంశమున పీఠాధిపతియై వెలసిన రాణాప్రతాప సింహుని చరిత్రమొక గ్రంథమునను, పురాణములు కవియుగము కడతేర్చు నవతారముగా ప్రశంసించిన కల్కిమూర్తియే యనఁదగిన శివాజీ చరిత్రము వేఱొక గ్రంథమునను, వర్ణితములయినవి. శివాజీ యభ్యుదోహణము, యవన నిగ్రహము మొదలగు యోగ్యతలు పోల్చిచూచుచో నాకతడు కల్కిమూర్తియే కాఁదగుననుపించును. ఈ రెండు గ్రంథములు గలసియుత్తర భారతమగుననుచో నుత్తరదేశపు భారత మనియు నర్థాంతరము. ఏలన దక్షిణదేశపు మహా వీరుల చరితమింతఁ జేరలేదు. ఇర్వుర రచనల మొత్తమగు నీయుత్తరభారత మీయిరువదవ శతాబ్దిలో వెలసిన యాంధ్ర మహాకావ్యములలో నగ్రగణ్యమని చెప్పుట ప్రస్తుత గ్రంథము నుత్కర్షించుటకాదు.

ఏకతన్నివిద్వాయము, ఈ నడుమ వేఱు వాసియీ రెండు గ్రంథములును బరస్పర నిస్సహాయముగానే రచియించిరి. అయినను రెండు గ్రంథములును వారి ఏకీభావమునే సమర్థించుచున్నవి. కాన యేకీకరించియే నేనింతదాక వ్యవహరించినాను తథ్యముగా మరల వారిఁకమీదఁగూడ నట్లనరఁ గల్గుదురు గాక ! ఇందు మున్ముందు ప్రతాప చరిత్రమును పృథక్కరించి సమీక్షింతును.

ప్రతాపచరిత్రము

రాణా ప్రతాపసింహుడు ఉత్తర హిందూదేశమున రాజపుత్ర స్థానపు ముదయపురమున రాజ్యాభిషిక్తుడై, యక్బరు సామ్రాజ్య చ్ఛత్రచ్ఛాయ ।కింద నడఁగి యుండినొల్లకయిర్వదియైదేండ్లరణ్యములపాలై కడగండ్ల గుడుచుచు,గడ్డికొట్టెలు తినుచు, స్వాతంత్ర్య తపస్సు గావించి కడకు కాంక్షితసిద్ధి నందిన రవివంశపు రాజర్షి. ఏతచ్చరిత్రము నభివర్ణించిన శ్రీరాజశేఖర కవిగారు దక్షిణ హిందూదేశపు పశ్చిమాంధ్ర భాగమున నుదయపురమునకుఁ దెలుఁగుపేరగు 'ప్రౌద్ధటూర' నుత్తమ బ్రాహ్మణ వంశమున జనించి పదునైదేండ్ల కాలమట!— ప్రతాపసింహునే లక్షీకరించుకొని, యనుధ్యానించి తజ్జీవితచర్యలఁదనలో జీర్ణించుకొని తన్మయీభవించి, యతడే తానై కవితాతపస్సు గావించి, కావ్య రూపతపఃఫలమును బడసిన బ్రహ్మర్షి. 'నా నృషిఃకురుతే కావ్యమ్' అని కదా యార్యోక్తి.

"రాణా ప్రతాపచరిత్రము" సర్వలక్షణ సంపన్నమయిన సత్కావ్యము. ఆష్టాదశ వర్ణనల యాచారపుఁజాదస్తు (చాందసత్వ) మిందు గానరాదు. ఆత్మస్వాతంత్ర్యమర్థించువారు- స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు నెల్లరు నుల్లాసముతో నుద్బోధలాభముతో ఱువఁదగిన దివ్యకావ్యమిది. ఇందు ప్రథమాశ్వాసమునఁ దొలి యిన్నూరు పద్యముల కావ్యభాగమున (అంత కింటను కథానాయక చరిత్రోపక్రమము కాలేదు) సంయుక్త, పద్మిని, హమీరసింహుడు, మీరాబాయి, కుంభరాణా, చిత్తూరు యుద్ధము, పున్నా, హమీదా, ఆగ్బరు, పుత్ర— ఇత్యాదుల వీరకథాంశములు వజ్రకందళములు వోలె దివ్యజ్వాలలతోఁ దేజరిల్లుచున్నవి. పయి గ్రంథభాగ మనేక సత్కావ్య వస్తువులు కూటపట్టి ఉత్తమగుణ నాయక రత్నభూషితమైన దివ్యహారము. ఇఁక కథాప్రధాన నాయకుఁడగు ప్రతాపసింహుని చరితాంశమునకు వత్తును.

రాణా ప్రతాపుఁడు నేటికి నన్నూరేండ్లకు ముందు వర్తిల్లిన వాడగుటచేఁ దచ్చరిత్ర రచనమునఁ గవి పౌరాణికులగు రామాదుల చరిత్రములందు వోలె రస పుష్టికై యిచ్చ చొప్పునఁ గథా కల్పనము గావింప ననువు పడదు. వాల్మీకి వ్యాసాదులు రచించిన పురాణములను, అందలి యుపాఖ్యానములను, దెలిగించుచో బ్రఖండీకరించుచోఁ గథాంశములందు నన్నయ పెద్ద

నాదులు, కొంతకుఁ గొంతగా నింకనెంతైనఁ గూడ స్వాతంత్ర్యము సాగించుకొనిరి. ఆయాకథలు కూడఁ బురాణ భేఁమలచే వైవిధ్యముతో నున్నవి గాన వారి స్వాతంత్ర్యము కొంత సమర్థనీయ మయ్యెను. ఇఁక నితివృత్తము కల్పితమే యగుచోఁ గవి సర్వస్వతంత్రుడే యగును గాన దానఁ జిక్కుండదు. ఇతివృత్తము వాస్తవ చరిత్రాంశమయి, మఱియు నాతి చిరకాల ప్రవృత్తమయి విస్పష్టముగా, విస్తృతముగాఁ జరిత్ర గ్రంథ నిరూపితమయి యుండునప్పుడు కవి దానిని విచ్చలవిడిగా నిచ్చకు వచ్చినట్లు మార్చివేయఁగూడదు. ఏవో పరమార్థములు గర్భితము లయియున్నను, గవితాపరికరములు ప్రాయికముగాఁ గవి స్వేచ్ఛా కల్పితముల గావించుట సత్యచరిత్రార్థములందు సముచితము కాదు. అట్లగునేని దాని చరిత్ర ప్రాధాన్యము చెడును. ఉన్నది యున్నట్టు చెప్పటయిన నది కవిత యనిపించుకొనదన్న వెఱపు చేతఁ గాబోలును నేఁటి సత్కవు లధికముగా నర్వాచీనుల చరిత్రములనుగావ్య వస్తువులుగా గయికొనకున్నారు. కవి తానూహించి చక్కదిద్దనక్కఱలేని తీరున- సచ్చరిత్ర సంవిధాన సౌభాగ్యముగల చరిత్ర పురుషులను-బుద్ధుఁడు, జీససు గాంధి వంటి వారిని నాయకులుగాఁ గయికొన్నచోఁ గవికందు తథ్యానుకరణమే, రచన ప్రతి కలసినయనురణనమే కర్తవ్యమగును. అసలు వస్తువే కవితా శిల్ప పరాకాష్ఠలో వెలసినపుడు, కవి, కవితా కల్పన లల్లబోవుచో నెందేని దాని సౌందర్యమును జెడఁగొట్టువాఁడు కూడ కావచ్చును.

సరి యయిన స్పష్టమయిన ఫోటోగల చరిత్ర ప్రసిద్ధ పురుషునిఁ జిత్రించుచోఁ జిత్రకారునికెంతో కవికి నంతే స్వాతంత్ర్య ముండును. చిత్రకారు డా చిత్రమూర్తికి విగ్రహ పరివేషమును వింతగాఁ గొంత సంతనపఱుపవచ్చును. శయ్యాసన గమనాదులలో ననుగుణమైన యెయ్యారము గూర్చవచ్చును. కవియు వర్ణ్యుని జీవిత కథాంశముల తత్త్వమును గమనించి తార్మాటు కాకుండఁ బూర్వోత్తరముల సరిపఱిచి సందర్భింపఁ జేయవచ్చును. వాని కనుగుణమైన పరిసరములఁ బొసగింపవచ్చును. అంతేకాని వానిచరిత్ర శరీరమునే తార్మారు చేయ వీలుపడదు. మఱియు నతడు తన కాలపువి, తన తలపులోనివియునగు వాని నాచార వ్యవహారములను, గుణదోష నిర్ణయములను వర్ణ్యునిలో నసందర్భముగా ననుగతపఱుపఁగూడదు. జీససు రూపచిత్ర రచనలో భ్రష్టానర్ఘ్య వస్త్రకల్పనమును, శిరోజముల క్రాపు తీర్పును దూష్యములని హెచ్ జి వెల్స్ పరిహసించెనట. ప్రతాపుని జీవిత చర్యయను బంగారు నగను తననాటి యుక్తాయుక్త వివేక కల్పనపుఁ డంకపుఁ బొళ్ళతో నదికి వన్నె మార్పక కవి తానును దన్మయుడగుటచే నదుకులు లేని యచ్చ బంగారుననే నిర్మించె ననుకొందును. పూర్వమెప్పుడో చదివిన శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవి గారి "రాజస్థాన కథావళి" నిప్పుడు మరలఁ జూచితిని గాని దానిలోని విషయమున కంటె నిందెంతో అధికముగాఁ గథావస్తువున్నది. ఇది సన్మూలకమేయగుట కెడనెడ కవిగారు ఫుట్‌నోట్‌తో ఇంగ్లీషు గ్రంథప్రమాణములఁ గూడ నుదాహరించుచు వచ్చిరి. శ్రీలక్ష్మీ నరసింహకవిగారి గ్రంథము టాడ్‌దొరగారి గ్రంథము నకే సంగ్రహానువాదము కాబోలును. కవి యిందేవేవి కొనిపట్టులఁ గథావస్తువును గూడ మార్చెనేమో యిద మిత్థమని నిరూపింపఁజాలను.

పట్టాభిషేకానంతరము ప్రతాపసింహుని వేఁటలో నొక వనవరాహము ప్రతాప సూక్త సింహుల యేటులకుఁ బడుటయు, అది నాదెబ్బకే, నా దెబ్బకేయనియా యన్నదమ్ము లిద్దరును దగవులాడెనుకొని ద్వంద్వ యుద్ధమున కుపక్రమించుటయు, దాని నెవ్వరు నాపఁ జాలకుండుటయు, వేటఁజూడ వెంటవచ్చిన పురోహితుడు హరభట్టారకుడు హితముపదేశించుచు

"మంచియు చెడ్డయుం దెలుపు మాన్యులులేరు,
గతించెఁ దండ్రి; ప్రా

పంచక పద్ధతుల్ తెలియు ప్రాయముగాదిఁక
రాజ్యమెంతో భా
రాంచితమో; రిపుల్ బలియు;రాహవమర్హముగాదు,
మిమ్ముఁ ప్రా
ర్థించెదఁ బండ్రులార! వినరే!
గురువాక్యను మీఱనాదనన్.

సూక్తసింహుని ప్రత్యుక్తి —

అపజయమొ లేక జయమొ యిష్టందఁగోరి
చావు బ్రతుకుల నున్నాము మీవచించు
చప్పనగు మాట లూఁకొట్ట మొప్పఁబోవ
మేమిటికిఁ గష్టపడగ! నింకేల వగవ.
తవదౌ శక్తికి మీఱు కార్యములకున్
దార్కొన్నచో ముప్పు వ
చ్చును; మా యిర్వురలోన నొక్కఁడు
రణక్షోణిన్ మృతిన్ గన్న మీ
రును రావచ్చును నేడ్వవచ్చు మఱిఁ
బౌరోహిత్యమున్ జేయవ
చ్చును! లబ్ధిన్ గొనవచ్చు, నిష్ఠచనవచ్చున్
దాఁటి దూరమ్ముగన్.,,

అనినంత గత్యంతరముగానరాక హరభట్టారకుడు ఖడ్గముతోఁ దనబొమ్మ చీల్చుకొని మృతుఁడగుటయు నంతలోఁ దగవు తీరుటయుఁ గల కథాఘట్టముఁ జదువునపుడు నేను చాల వెన్నడితిని ధీరోదాత్తుడగు నాయకుఁడుగా నుండవలసిన ప్రతాపునకింత మూర్ఖపుఁ బట్టుదలయేల ! పందినేసినవాఁడు తమ్ముడే యేల కాఁగూడదు. క్షణికమైన యీయుద్రిక్త వ్యవహృతిలో స్పష్టపరిజ్ఞానము దుర్ఘటముగదా! తాకిన దెవరిదో! తప్పినదెవరిదో! తనయంత పట్టుదఁ తోను దమ్ముఁ డును వాదాడుచున్నాఁడుకదా వ్యవహారౌచితి నేని చూడవలదా! మహనీయుఁడైన పురోహితునిఁ జంపు కొనుట, పరాక్రమశాలియయిన తమ్ముని తెగఁదెంచు కొని శత్రుపక్షమునఁ జేరఁనడచుట; ఇదియేమినేరిమి. ఇస్సీ! యమకొంటిని. అన్నను విడనాడి వెడలి పోయిన సూక్తసింహుఁడు తన యన్న మరలఁ గొన్ని యేండ్లకు అక్బరు సైన్యము తోడి మహాయుద్ధమున శత్రువులఁ జెక్కుముక్కలుచేసియు, యుద్ధ పరాజ్ముఖుఁడై యశ్వైకసహాయుఁడై పరుగువాఱుచుండగా వెంబడించి చేరఁబోయి శరణాగతుఁడై యానాడు వేటఁలో వంచకుఁడై తాను వాదనపుఁ జొచ్చుటను, పందినేసినది తానుగాక పోవుటను వ్యక్తపఱచిన ఘట్టము చదువునపుడు నేను బులకిత శరీరుఁడనై కన్నుల నశ్రుకణములు దొరుగగా విస్మయము చెందితిని. ఈ పరిణామమును దొలుతనే కవి సూచించినచో నీయద్భుతరస నిర్వాహము పొసగదుగదా! ప్రతాపుని సత్యదీక్ష తెలియరాదుగదా! ఇట్లు నాటకమునందుఁ బోలె నద్భుత రసనిర్వాహ మీగ్రంథమునఁ బెక్కుపట్టులఁ గలదు ఇట్టిపట్టుల సమకూర్చుటలోఁ గవి కల్పనా కౌశలము చాలఁగా పనిగొని యుండవచ్చును. ప్రతాపసింహుఁడు దౌర్భాగ్యమయుఁడై విజయాళి పీడి, యనుచరులతోఁ గూడి, పిడికెడు మాతృదేశపు మృత్తికను దలమీద ధరించి దేశాంతరములకుఁ బయనము సాగింపఁబూనినప్పుడుపర్షియానుండి భామాసాహి యను ప్రాచీన మంత్రి వచ్చి పర్యాప్తమైన ధన మొసఁగి, యుద్ధమునకు మరల నుపక్రమింపఁ జేయుటయుఁ దదాదిగా సర్వము జయమే యగుటయుఁ దటస్థించినది. ఇట భామాసాహి సంఘటన స్వన్నివేశ మద్భుత రసావహము. మహాభారతమును మించియే గ్రంథమున నలౌకిక మాహాత్మ్య సందర్భములు లేకయే యద్భుత కథార్థములిట్టివి మఱి యెన్నో గలవు. భామాసాహియే కథానాయకుని యశశ్శరీరమునకుఁ బ్రాణము వోసిన మహాత్యాగి. ఈ క్రింది కథాఘట్టములీ గ్రంథమునఁ గండపట్టు లనఁ దగినవి.

రాజపుత్ర స్థానపు క్షత్రియులకు మేవాడ క్షత్రియాన్వయము వారు రాజాధిరాజులును, గురురాజ పట్టభద్రులు నట? అట్టి వంగడపు చేలికయగు ప్రతాపసింహుని తలపై రాజపుత్రస్థాన క్షత్రియ సంప్రదాయ సంరక్షణ భారము, కిరీటముతోఁ బాటు నెలకొన్నది. అందు కర్హుఁడనియే సలుంబా కృష్ణుఁడు తాను మాటఁ

దప్పిన వాఁడన్న సడికిఁ బాల్పడి యాతనిఁ బట్టాభిషిక్తునిఁ జేసినాఁడు. ఇక్కడ కుటుంబ కలహములు రేగినవి. సోదరులే శత్రువగు నగ్బరు పక్ష మాశ్రయించిరి. రాజ్యారంభముననే యంతకలవరము- అయినను రాజపుత్ర స్థాన సామంత మండలమెల్ల, నిర్వికల్ప నిశ్చయముతోఁ ప్రతాపసింహు ననువర్తించుట, వారికి ధైర్యోత్సాహ దీప్తి నాతఁడు కలిగించుట అబ్బురము గొల్పును. ప్రతాపసింహుఁ డనుచరులతోఁ గర్తవ్యము నాలోచించుట మొదలుగా మేవాడపాడు పఱచుదాఁక గల నూఱు పద్యముల గ్రంథభాగమున, పలువు రొక ధర్మనిర్ణయమునే పలు దెఱఁగుల నుల్లేఖించుటను, గర్తవ్యమునకు దూఁకుటను, నేర్పుతో గంభీర నిర్భరముగాఁ గవి గారు నిర్వహించిరి. స్వామిభక్తి, దేశభక్తి, రాజగురురాయని సేవానందము నిక్కడ నఖండముగాఁ దాండవించినది. నాయకుని, సమరోల్లాస సందర్భముల నిట్లు రసోదాత్తముగా వర్ణించి, తోడనే ప్రతినాయకుఁడగు నగ్బరు నాస్థానిని, తదీయుల నిర్ణయములను, గూఢత్రాసు తూకమున నెగుడుదిగుడుగా నూగులాడించి యక్కడనుండిరాయబారిగా వచ్చిన మానసింహుని, అక్బరు తోడి బాంధవము నెఱపినందుకనియి యవమానించి పంపుటతో ద్వితీయాశ్వాసమును ముగించినారు. ఇట 281, 282, 283 పద్యములలో మానసింహుఁడు ప్రతిపాదించిన సంధిషరతుల నభిమానసింహుఁడై ప్రతాపసింహుఁడు ధిక్కరించినాడు. ఉభయ పక్షముల వారి చిత్తవృత్తులకుగూడ నింతటితో నాశ్వాసము ముగిసినది. తృతీయాశ్వాసమెల్ల దారుణయుద్ధము. అందులో నూఱు పద్యములపట్టునే నేనుద్యోగపర్వరచనా మహత్తుకు మిక్కిలి చేయి యనఁదగినఁ దానిఁ జదివి నీరయినాను. భీమచందు గంభీరోక్తులు. ప్రతాపసింహుని విషాదము చంద్రభట్టారకుని ధర్మోద్బోధము నర్జున విషాదయోగ సారాంశములు! మఱి వీర కరుణ శాంతరసముల సుడిగుండములు- అట కవితా ప్రవాహము నంటుకొన్నచోఁ పాఠకుఁడిందు మునిగిపోవును. వీర భయానక బీభత్స సంక్షోభమయ మయిన భాగమును మనసారఁ జదువ నాకు శక్యము కాలేదు. దూరముదూరముగా పయింబయిన చదివితిని. నాకట్టి పట్టులు దుష్పథములు. ఏ వాఙ్మయమునందుఁ గాని, యే సత్యచరిత్రమునందుఁగాని, యిట్టిపట్ట మహారూపమే యనదగినది. ఖండేరాయని వీరనిర్యాణము, సూక్తిసింహ ప్రతాపసింహ సౌదర్య సౌహార్దముల పునరనుసంధానము; వైతళికాశ్వపు స్వర్గప్రస్థానమును, రాజనీతి రీతిని జూచితిమేని, వీనిలో సూక్తిసింహుని ప్రవర్తనము దూషితమనవలెను. అక్బరు సేనలో సేనానియై యుండి యాతని యుప్పఁదినుచు నాతని పక్షమున యుద్ధము సేయుచు దొంగచాటుగా స్వపక్షీయులను జంపి ప్రతిపక్షమునఁ జేరినాడు. తాను జేరవచ్చుటకు ముందు అక్బరు పక్షమును వీడివచ్చుట యక్కడ వ్యక్తపరుపలేదు. అన్నడగ్గరనుండి మర్నాడు వెడలి అబ్దుల్ రహీమాను ప్రభృతులతోఁ దనమార్పును దెలుపుకొన్నాడు. అప్పుడు అబ్దుల్ రహీమానుడు మానసింహుని మాట వినక సూక్తుని విడిచిపుచ్చుటయు రాజద్రోహమే. రాజనీతిలో- అనఁగా దయాదాక్షిణ్యములు వీడనాడి యుద్ధమొనర్చి శత్రువులను జంపుటకే పూనిన క్రూర తంత్రములో- మెలఁగుచుఁ దద్విరుద్ధముగా సూక్తసింహుని దయదలఁచి ప్రతిపక్షమునఁ జేరవిడుచు స్వామిద్రోహము కదా! సూక్తిసింహుడును, రహీమానుఁడును నాడట్లు ద్రోహము చేయకుండినచో —? కవిగారిందు సత్యచరిత్రమును సంరక్షించిరి! వీరాధివీరుఁడయిన సూక్తసింహుని హృదయమును చిదిమివైచినది భ్రాతృగౌరవము ! ధీరోదాత్తుఁడయిన ప్రతాపసింహుని నా దశలోఁ జూచి యాతఁడు నీరయినాడు. యుద్ధమిక్కడ నొక్కనాటిదే. ఆయినను నింమెండులక్షలతురుష్కవీరులను నిర్వదివేలరాజపుత్రవీరులును దలపడి యుద్ధముజరపిరి. పది గంటలలోఁ బదునాల్గువేల రాజపుత్ర వీరులు, తొంబదివేల తురుష్కవీరులును వీరస్వర్గమందిరి ఉభయపక్ష వీరులలో తేజసింహుడు. అబ్దుల్ రహీమానుఁడు ఖండేరావు (ఈతడు పసుపుబట్టలతోడి పెండ్లికొడుకు, ఈతని పెండ్లి మాతురు,) మానసింహుడు, భీమచందు, ప్రభృతుల వీరవిహారములు మహనీయములు. శ్రీరామునకు హనుమంతు

డెట్లో ప్రతాపునకు భీమచాందను భిల్లుఁజేడట్లు. రాము నకు సుమంత్రుఁడు- లక్ష్మణుఁడు ఎట్లో ప్రతాపునకు సలుంబా కృష్ణసింహుఁడట్లు. పిరిద్దర నైరంతర్యపు తోడ్పాటునకును, మఱి తక్కిన రాజపుత్ర రాజ మండలపు సౌమనస్య సహకారములకును, ప్రతాప దేవుని త్యాగ సాహస సత్యధర్మ దీక్షలు సంరక్షకము లైనవి. తృతీయాశ్వాసపు యుద్ధవర్ణనమునఁ గవియు శరపరంపరగా దివ్యధారగాఁ గవితను సాగించెను. ఈ బీభత్స వర్ణనమునఁ గవి ప్రామాణికమైన కథావస్తు పరికరమును బడసియే కవిత నెఱపెనని విశ్వసించు చున్నాను. చతుర్థాశ్వాసమునఁ గూడ మరల యుద్ధ ములు, పరాజయములు, నిప్పచ్చరములు, నిర్వేద ములు, ప్రతాపసింహునిఁ జుట్టుముట్టుటయే! దుర్భర ముగా దుఃఖము గొల్పు సంఘటన మిందొకటి! "దేవేరి యుద్ధావసానమున ఘోర వర్షము. శైలగుహలో దేవేరియు, బిడ్డలును దడిసి, ముప్పందుచుండిరి. తిండి లేదు. పాచేళ్ళరీదేవి గడ్డిరొట్టెలు గాల్చి బిడ్డలకు శర్కఱ బెట్టెను ధ్యాననిమగ్నుఁడై ప్రతాపుఁ డుండగా గండుబిల్లి పసిబిడ్డలపైకి దూకి, మేను రక్కి రొట్టెముక్కల నెత్తుకొనిపోయెను. ఆహారము లేదు. నెత్తురు గీఱలతో బిడ్డని యేడ్పు. ప్రతాపుఁడు క్రుంగి పోయినాడు. మనసు చెదిరినది. భిల్లభృత్యుని ద్వార మున అక్బరునకు యుద్ధవిరామపు లేఖమంపినాడు. పప్పుడు పాచేళ్ళరీదేవి ప్రతాపునకుఁ గారోత్సా హముఁ గొల్పినట్లు కవి చేసిన వర్ణనము ఉత్సాహ నందరసాయనము! సంగ్రామ రక్ష!

ఒక్క పద్యమే ఉదాహరింతును—

సీ॥ నేనెఱుంగకయున్న నిరతంబు ననుఁగాచి
నాకోప ముపశమనంబు చేసి
మధుర స్వభావ సంపదచే నుడుకుఁ దీర్చి
యలఘు శాంతతఁ గూర్చి కలత దేర్చి
యూరించి లాలించి యుపచరించి కఱించి
యలరించి మించి ధైర్యంబునించి
మదిహరించెడు గుణమాధుర్యమును రూప
మాధుర్యమును బెంచి మమతనుంచి

గీ॥ యండఁబాయక నీవుండునంచ దాఁక
వనిత! కోటానఁగోటు లాపదలు వచ్చి
తలఁబడిన నంగుళంబు ప్రతాప విభుఁడు
దారి తప్పునె స్వాతంత్ర్య ధర్మనిరతి —

(4 ఆ. 164. ప)

అక్బరు నాస్థానికి భిల్లుఁడు వెళ్ళినాఁడు. ఢిల్లీ వర్ణ నము, అక్బరు సందర్శన వర్ణనము, అక్బరు నాస్థాన వర్ణనము, సభ్యుల వర్ణనము, అందు సభ్యుల సచ్చరిత్ర సంకలనమునఁ గవి జాగ్రత్త - ఇట్టివి ఆంధ్ర కావ్య ములలో ననన్యతదృష్టములు, విస్పష్టములు, మనోజ్ఞ ములు, మహనీయములు ! అక్బరు సభ్యులలోనివారు, అబ్దుల్ రహీమానుపృథ్వీరాజులు, భీష్మద్రోణుల మాఱువారు !అబ్దుల్ రహీమానుఁడు ప్రతావునెంతో కొండాడునట్లు కవివర్ణన మున్నది. కాని నిజమునకుఁ జూడ రహీమానుఁడు గూడఁ బ్రతాపుని నిత్యప్రస్తుతికి బాత్రుఁడేయనవలెను. కవిగారును దీని గణుతించినారు. కావ్యములోనికెల్ల నక్బరు సభలో భిల్లుని లేఖము చదు వుట, దానిపై పృథ్వీరాజు, అబ్దుల్ రహీమానుఁడు, మానసింగు ప్రభృతులు అక్బరు చక్రవర్తితో జరిపిన చర్చలును, మర్నాడు భిల్లుడు పృథ్వీరాజు నింట నుండగా నబ్దుల్ రహీమానుఁడు వచ్చి ప్రతిలేఖము వినుచుట, దివ్యకావ్య ధోరణిలో రసభరితములై యున్నవి. తిక్కన భారతోద్యోగపర్వ రచన కిది ప్రతిరచనము! ఈ పట్టు ప్రతాపుని మహనీయతను ప్రకటించు నొక వస్తుధ్వని మహాకావ్యము!

ఈ కావ్యమున నాకుఁ జాల సంభ్రమము గొల్పినది. అక్బరునేర్పు కూర్పు. రహీమాను, పృథ్వీరాజు, మానసింహుఁడు, పలుతెఱఁగుల కర్తవ్యములను నిరూ పించునపుడు వానినెల్ల సమరసపఱిచి; తుచ్ఛనీతిదున కార్యనిర్వాహము గావించుటలో అక్బరు మెలకువ మెచ్చఁదగినది. అక్బరు నేర్పెట్టిదో కవిగారి నేర్పు

నట్లేమెచ్చదగినది. ఇందుమానసింహుడు కర్ణునంత వాఁడు. ఈతనిఁదేలికవానిగానేను దృణీకరింపఁజాలను. ఒకతీరున స్వామిభక్తిలో పృథ్వీరాజునుఅబ్దుల్‌రహిమానును మీఱిన వాడేమో! రాజనీతిరీతిని జూడఁగా అబ్దుల్ రహిమానులేఖ యాక్షేపార్హము కావచ్చును. ఇటభారతమున భీష్మద్రోణులకెట్టి సడివెట్ట వచ్చునో యట్టిసడినే యిర్వురపయిఁగూడఁబెట్టవచ్చును. దాని నెట్లు సమర్థింపవచ్చునో దీనినట్లే సమర్థింపవచ్చును. ఇందుఁ గర్ణునట్లే మానసింహుఁడు వర్తిల్లెను. స్థలాంతరమందలి యీపద్యమిక్కడ చదువఁదగినది.

ప్రమదోద్యానముఁ బోలు నీయవన
సామ్రాజ్యంబునన్ గంటకో
గ్రమహీజంబులు నెవ్వగన్ బెనిచె
నీరాణా ప్రతాపుండు; త
త్సమదౌద్ధత్య మడంపరాని యెడ
సీదర్పంబు నేనొల్ల ఖ
డ్గము నేనొల్ల; నటంచునేలవిసరెన్
గాలాహినా రోజుచున్ (6 ఆ. 320ప)

కవిగారు పయికథా పాత్రముల నా యాతీరుల వివిధమనోవికాసములతో గుర్తించి విభిన్నలక్షణములతో విమర్శింపఁదగినట్టు కట్టదిట్టముగాఁ గల్పించినారు చరిత్ర గంథములలోనేవేనికొంతస్థూలరూపముగా నాయావిషయము లుండబోలునేమో ! కాని యిందు గవిచిత్రణము చాలఁగౌశలముతో నాయాపాత్రముల మనోభావలేశాతిలేశాంశ వివేచనముతో సువిపులముగా సురుచిరముగా నున్నది. ప్రతిపక్షము వారు గూడఁ పరమానందముతోఁ బ్రస్తుతింపఁదగినది ప్రతాపుని మహనీయత. నిజమెంతోగాని కవిగారు దానినంత చక్కఁగా నద్భుతావహముగా నారాధనీయముగాఁ గల్పించినారు. శత్రుముఖమునఁ బ్రతాపుని సౌగుణ్యమును సన్నుతించుటలోఁ గవిగారు గొప్పనేరిమి నెరపినారు. ప్రతాపుని దూతయైన భిల్లునికి అక్బరునాస్థానిలో జరిగిన సత్కారము రసచమత్కారకలితము. అక్బరు తన పట్టాభిషేకము నాడయిన భిల్లలేఖ ప్రకటనము నాటి మహోత్సవమునను భవించెనో లేదో యనదగినట్లు కవితా విలాస మక్కడ వెలసినది.

అక్బరు ప్రతాపసింహుని లేఖఁగొనివచ్చిన భిల్లుని యునికి సభలో

గీ॥ దుద్దుఁగఁబడి బుజముల దుడ్డుకట్టి
కరమున నెసంగు గంభీర కాలమూర్తి!
భిల్లుడు వసించెనొక దొడ్డపీఠపైన
వేదికాంతమందక్బరు విభుఁడుచూప (4ఆ 209ప)
ఆతడు వెడలునపుడు.

ఆ॥ అల్ల వాఁడె భిల్లుడంట యక్బరు శాహి
యోలగమునఁ గూరుచుండెనంట
నా ప్రతాపు దూతయట యితండనిమేడ
లెక్కనిక్కిచూచి రింతులెల్ల- (4ఆ. 297 ప.)
అబ్దుల్ రహిమాను లేఖలోని ముక్కలు రెండు —

గీ॥ బరువుపడ కిన్నియేండ్లు కాపాడినాఁడ
వనఘ స్వాతంత్ర్య కనక గర్భాలయమునఁ
బ్రజ్వరిల్లు నఖండ దీపమ్మునిపుడు
కొండ యెక్కింతువే కనుగూర్కిదేవ!
(4ఆ. 328 ప.)

గీ॥ సంగర తరంగ సంక్షుభితాంగమగుచు
నలముకొనియున్న బహుపదబ్ధియఁడఁ
జెక్కుచెదరక చిక్కక సేమమునను
నడచెదును గాక యుష్మదానందనౌక॥
(4ఆ. 334 ప.)

చతుర్థాశ్వాసము ముగిసినది. పంచమాశ్వాసము మరల యుద్ధమే. పరాజయములే ధనములేదు. ధాన్యము లేదు స్వాతంత్ర్యముతో నిలువ నీడలేదు. దేశభ్రష్టుడ నగుదునుగాకని ప్రతాపుఁడు తలఁచెను. తోడివారు సలుంబ్రా కృష్ణసింహాదులెల్లరు వెంటవత్తుమనిరి. ఈ ఘట్టమున కవిగారు తమ కవితలోఁ గరుణరస వర్షము కురిపించినారు.

సీ॥ వేనవేల్ రిపుల నొప్పించు పట్టునఁగర్ణ
పేయమై విందునీ వీరగర్జ
దలద్రుంచు బహుళాపదలుచుట్టినప్పుడు
చెవియొగ్గి హుంకారరవమువిందుఁ
దిండిలేకతపించు దినముల విధిఁజూచి
పెడబొబ్బవెట్టు చప్పుడుల విందు
స్వాతంత్ర్య సమరదీక్షకుఁ బూన్చునీయప
న్యాసంబులను జెవులారవిందుఁ

గీ॥ గాని కొండంత నొప్పితోఁ గాసిపడుచుఁ
బిడుగుపడినట్లు హృదయముల్ ప్రిలఁజేసి
విన్ననై దీనమగు వాక్కువిని యెఱుంగ
ననలమున వేల్చినట్లు నా మనసు పొగిలె.
(ఏఅ. 94ప.)

గీ॥ నీ హృదయ పద్మపీఠ నిర్వ్యూహమెక్కి
యలరి స్వాతంత్ర్యలక్ష్మి సహస్రభాను
కాంతులను వెల్గెఁదన్మహాఖండదీప్తి
కడలుకొని ధిల్లిమొగలుల కనులుగుట్టె. (ఏ-95)

సీ॥ పురము రాజ్యము మాని మూఁడేండ్లు శ్రీహరి
శ్చంద్రుండు పడిన కష్టములనెఱిగి
పదునాలుగబ్దముల్ వనవాసమున రామ
చంద్రుండు పడిన కష్టములనెఱిగి
పదియు మూడేండ్లుగాఁ బాండవుల్ గహనాంత
రములలోఁ బడిన కష్టములనెఱిగి
యిరువదిమూడేడు లీవీ వనులఁ గుటుం
బముతోడఁ బడిన కష్టములనెఱిఁగి

గీ॥ తారతమ్యంబుఁ దూచిన వారియిడుమ
లత్యగాధా పదావర్తమైననీదు
చరితమున నొక్క-పుట కొక్క-చరణమునకు
సాటిగావని గొంతెత్తి చాటనేర్తు! (ఏఅ. 96ప.)

గీ॥ వీరు లాత్మీయులాప్తులు పృథ్వివరులు
బంధువులు సీగిరీంద్ర గర్భముల నొఱుగ
బిరికి దొంగనుగా నిన్ను దొఱగి జాఱ
వాసె నాతల ధాత! మేవాడమాత! (ఏ.అ.116ప.)

గీ॥ తలఁదఱుగ నోపు బహు విపద్భళలనైనఁ
గాంతి యించుక చెడని నాకన్నుదోయి
నశ్రుకణములు వొడమె; నీ యడుగుదోయి
నమ్మ! ముక్తాభిషేకంబు నాచరింతు.(ఏఅ 117ప.)

సీ॥ హారావళిశైల మనుపమ స్వాతంత్ర్య
వీర దుందుభుల శబ్దించుఁ గాక;
గుట్టలు పుట్టలు గుహలు స్వధర్మత
త్పరుల యశంబు మార్పులుకుఁ గాక;
వేవాడ రాజ్యలక్ష్మి పరాకనుమెల్ల
వేళల భువిఁ దాండవించుఁ గాక;
త్యాగైకధనుల సత్యస్వరూపులచేర
హించి నీకడుపు వలించుఁ గాక;

గీ॥ భానుకుల గౌరవంబు నిల్వంగ నోడి
త్యాగమునఁగుంటువడి నీ పదముల గొఱచు
పున్నెములులేక దూరభూములకు నేగు
మమ్ము మాపేళ్ళ లోకంబు మఱచుఁ గాక?
(ఏఅ. 119 ప.)

గీ॥ అనుచు భక్తినిఁ జూపి వందనమొనర్చి
మరువఁజాలక చేరెడు మట్టిదీసి
కనులనద్ది రుమాలునఁ గట్టి యూర్చి
యాప్రతాపుఁ "దంకారు" పైఁ గరిచసించె.
(ఏఅ. 120ప.)

కం॥ ఆ రీతి నెల్లవారలు
చేరెడు చేరెడుఁగ మట్టి చేకొని తలలన్
జేరిచి మ్రొక్కుచుఁ బయనం
బారంభించిరి ప్రతాపుఁ డందఱ నడుపన్.
(ఏఅ. 121 ప.)

ఇట్టి యిక్కట్టు పట్టుననే భామాసాహి యను ప్రాంత మంత్రి వెదకికొని వచ్చి విపుల ధన మిచ్చి నాడు! పునర్యుద్ధోద్యోగము! దీనికిఁ బ్రతిగా నక్కడ నగ్గరు దౌర్బల్యము! ప్రతాపుని జయములు విజయ ములు, పునారాజ్య లాభములు! ప్రతాపుని పట్టు గండు

జీమ పట్టు.తలతెగినఁ దెగుగాక! పట్టు విడువడు! తల త్రెగలేదు. పట్టు నెగ్గినది. ఇర్వదియైదేండ్ల ప్రచండ ప్రయత్నమున సంకటములు, సంక్షయములు ఎన్నో? అయిన నేమి! మంగళాంతముగా కథ ముగిసినది.

పెక్కు సంవత్సరములు ప్రతాపుని చరిత్రము పఠించి పరవశత్వమున మైమఱచుచు రసమయ హృదయముతో, సత్కవితా దీక్షతోఁ గవిగా రేకధారగా నొక్కయూపున నొక్క యావేశమున నీ కావ్యమెల్ల ముగియ రచించినాడు. గ్రంథమెల్లఁ జదివితిని. ఈ గ్రంథమును జదువుచున్నపుడు నాకు మఱీ! ముచ్చట గొల్పిన పద్యములను, గూర్పుపొంకములను గొన్నింటి నిక్కడ పరిగణించుచున్నాను.

పూర్వపీఠిక

42 48 50 51 57 59.

ప్రథమాశ్వాసము

1 34 43 44 48 49 51 79 84 95 114 124 125 128 130 132 133 134 139 145 146 147 151 153 154 156 175 181 183 184 191 195 196 198 199 202 204 211 212 213 254 270 296 304 343.

ద్వితీయాశ్వాసము

48 52 69 71 72 79 80 84 88 93 94 97 98 103 105 106 108 109 110 111 115 117 118 119 135 140 141 142 145 146 148 149 154 160 164 165 168 169 171 172 177 178 179 182 184 188 195 213 220 222 247 248 252 255 258 261 264 265 268 275 276 284 285 290 291 301 312 316 318;

తృతీయాశ్వాసము

26 28 30 32 33 52 61 71 73 74 82 86 90 101 121 144 149 158 160 161 162 168 169 174 176 182 209 212 219 220 224 228 230 313 314 316 317 321 322 323 324 325 329 331 333 335 336 337 338 339 340 342 343 346 352 353 355 356 359 363 365 366 372;

చతుర్థాశ్వాసము

4 21 23 27 29 55 67 81 82 83 94 105 128 129 130 135 144 157 162 165 196 224 230 231 232 233 248 250 256 260 272 277 283 297 303 328 334 357:

పంచమాశ్వాసము

22 29 61 62 71 77 78 79 82 84 91 94 97 116 117 119 130 130 145 147 158 173 181 275 289 290 300 307 309 314 315 317 324 342 346 352 353 356 366 368 372 378 376 381 383 384:

ధారాపాతపు రచనా ధోరణిలో నక్కడక్కడ నెఱసులు గొన్ని దొరలినవి. కవిగారు వానిని బునర్ముద్రణమున సరిపఱుచుకొందురని వానిని వ్రాసి వారికి నేఱుగాఁ బంపితిని. అవి గణింపఁదగినవి కావు. కవిగారు ఉహ్యాని యూది తొలగింపఁగలరు.

'కావ్యమునా జలరాశి యందులో
పల నెఱసుల్ గణింతురె
యపారములై మణులెల్ల నుండఁగన్'—

కావ్యము ముగిసినది. కావ్య నాయక కవీశ్వరుల యైక్యము గుర్తించి వారి వెన్నాడి నేను నానాఁటి వాఁడనై యేదో కొంత కావ్య సమీక్ష చేసినాఁడను. ఇక నేను నేనై నేఁటి వాడనై స్వతంత్రుఁడనయి ఱేపుక యుగ్గడింతును.

రాణా ప్రతాపసింహుఁడు భారత దేశముపై పొంగి పొరలి పాఱువాఱుచున్న తురుష్కనదీ ప్రవాహమునకి కట్టుటకును, భారత ధర్మమును నిల్పరించుటకును,

నని యిర్వది యైదేండ్లపాటు (నేటి గవర్నమెంటు సర్వీసు కాలము!) పాటుపడి కృతార్థతను ముట్టి కొన్నా డనిపించుకొన్నాడేమో! అందుఁబ్రతి నాయకుఁ డగు నగ్గురును నిందుకుఁబ్రతిగాఁదలపులున్నవాఁడుగా వచ్చును గదా! ఏకముఖమైన యేల్బడిలేక చెడుచున్న భారత దేశమును దన యేకచ్ఛత్రాధిపత్యమునకు లోఁబఱచుకొని యేక రాజ్యముగా నేలవలెనని యతని తలపుగావచ్చును. అందాతఁడును గొంత వఱకు కృతార్థుఁడయ్యెననిపించుకొనెనేమో! ఇం దు పై యిర్వురు నిర్వదియైదేండ్ల పాటు దారుణ మహామారణ తంత్రమునడపినారు. ఎందఱో మహనీయు లీమహాగ్ని జ్వాలలో ప్రమగ్గినారు. యుద్ధమనఁగానే దయాదాక్షిణ్య ములులేని క్రూరమారణ కర్మమన్నమాటే. కంబళిలో నంబలి పోసికొని త్రాగువాని నోర వెండ్రుకలేరఁ జూచుట వంటిది యుద్ధతంత్ర నిర్వాహకులలో ధర్మా ధర్మముల వివేచనము చేయఁజూచుట. దేవాసుర యుద్ధమాదిగా నేఁటిదాఁక జరుగుచున్న యుద్ధ కర్మ ములలో సర్వత్ర సత్యదయా ధర్మ దాక్షిణ్యముల విధ్వంసమే కానవచ్చుచున్నది గదా! మాకారోగ్యా యుశ్రైశ్వర్యములవృద్ధి; మా ప్రత్యార్థికిఁదిత్రప్తికూల ములసిద్ధి ఇదికదా యుద్ధనీతి. ఇట్టి యుద్ధ తంత్ర మునఁగూడ నేవో కొన్ని ధర్మ నిర్ణయములున్నవి. అవి కూడ నన్ని యుద్ధ కథలలోను నవకతవకయినట్టే కన్పట్టును. దేవాసుర యుద్ధమున, రామ రావణ యుద్ధ మున, భారత యుద్ధమున, తెఱచియెఱిఁగింపఁబనిలేదు; సువ్యక్తములే. అట్టి లోపము లీయుద్ధకథనము నందుఁగూడనున్నవి. అవి తప్పనివే. యుద్ధమన్న ప్పుడు కవిగారు వానిని దిద్దఁగల్గుదురుగాక. దిద్దలేదు. దిద్దఁగూడదు కూడ. నిజమున కీయుద్ధసందర్భము నిప్పటిమనము వెనుకకుఁదిరిగి చూచితిమేని నైరా శ్యమే పొడచూపును. ప్రతాపుని సంకల్పము లాతని యసుఱుతోనే ఉడిగిపోయినవి. అగ్గురు నాశయు నాశమేయయినది. ఏమేమో జరిగినది. ఏమి లాభము? ఏనాఁడో ముట్టుకొన్న హైందవ తురుష్క వైరాగ్ని రావణాసురుని కాష్ఠమున్నట్టు నేటికిని ఆరకుండ మండుననే యున్నది! ఏమి పరమార్థము లభించినట్టు. గ్రంథము రచించుచో శ్రీ రాజశేఖర కవిగారిని ప్రతాప సింహుఁ డాత్మసాత్కరించుకొన్నట్టే యీ సమీక్ష రచించుటలో ప్రహ్లాద బుద్ధ జీసస్ టాల్‌స్టాయ్ గం ధులు నన్నాత్మసాత్కరించుకొన్నట్లయినది. సమీక్ష చేయుటలో నడుగడుగునకును నడ్డంకులే! సాగక పోవుటే! మనస్సవశమగుటే. తలఁపుకుదురదు. ప్రాత పొసఁగదు. నేటి నన్ను దిగ్రద్రొక్కొని పదునాఱవ శతాబ్ది కాలమున కుఁబంపించి ప్రతాపుని సంకల్పము లకు వెన్నాడింపఁజాలక పోయితిని. ఉరికఁబము నెక్కించు వారినిఁ గూడ—"తండ్రీ! యెఱుక మాలి యిట్టు చేయుచున్న యజ్ఞానుల రక్షింపు'మని భగవం తుని వేడిన క్రీస్తునంతఃకరణమున, "జనరల్ డయరు ఉద్రిక్తుడై నన్నుఁ గాల్చుటకు రివాల్వరు గురిపెట్టి దూకి వచ్చు చున్నచో నపమార్గమునఁ జూటుగా వచ్చు చున్న యాతని కాలఁ ద్రాచుపాము చుట్టుకొని కాట్లు వేయుచున్నచోఁ జూచితినేని వెంటనే చేరఁబోయి త్రాచును దప్పించి విషము నోటఁబీల్చి యుమిసి యతని రక్షించుట నా యహింసా సిద్ధాంతపుఁ బరమ పరిష్కార"మన్న గంధి హృదయమును, నా హృద యమునఁ దొణికిసలాడఁ జొచ్చినవి ఉత్తర ధ్రువ మున నుండి దక్షిణ ధ్రువముదాఁక, ఇండియా నుండి అమెరికాదాక, భూగోళమునఁ గల మానవత యెల్ల నైక్యముతో ననురాగముతో వర్ధిల్లుటే పరమలక్ష్యమని, అహింసా సత్య ప్రేమ సామ్యములే దానికిఁబ్రధమ సాధ

నములని, ఆధర్మముల గానమున శక్యమయినంత వఱకు ప్రతిఁగలుపుకొనుచే, యునురున్నంత దాఁక నా కర్తవ్యమని నిశ్చయించుకొని యుండుఁచే నట్టి కలవరము నాకుఁ జెలరేగినది. కాని; క్రీస్తు మాత్ర మేమి చేయఁగలిగెను. గంధి యేమి చేయగలిగెను. అని ప్రశ్నము రావచ్చును. ఏమి చేయఁగలుగక పోయినను సరియే. ఆదివ్యత త్త్వములలో జీర్ణించుచే నాయాత్మకు శాంతి. నా బ్రదుకునకుఁ దెరువు. కాల గర్భమున నేమున్నదో. ఇది యెందుకుఁ జెప్పితిననగా నిట్టి వైక్లబ్యము నాకుఁగలుగకుండినచో నీ సమీక్ష నింతకంటె సంతనగాఁజక్కఁగా సాగింపఁగల్గియుండెడి వాఁడనేమో కదాయని.ఇటీవల బుద్ధుని జీవిత విశేషము లెన్నేని గుర్తింపఁబడినవి. విపులముగా బుద్ధ చరిత్ర మునుగాని, క్రీస్తు చరిత్రమునుగాని కొని శ్రీరాజ శేఖర కవిగారు గ్రంథము రచించినచో నాకెంతేని సంతోషము గల్గును. ఇది నా కోరిక.

"సర్వత్ర సంపదస్సంతు సర్వేసంతు నిరామయాఃసర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిద్దుఃఖ మాప్నుయాత్"—

[మహాకవిశేఖరా, మహాపురుషా, గురుపాదుల సన్నిధికి— ఇత్యాది సంబుద్ధులతో రాజశేఖర శతావధాని గారు వేటూరివారికి వ్రాసిన లేఖలు కొన్ని ఉన్నవి. ఆ ఉత్తర ప్రత్యుత్తరాలలో ఆ పవిత్ర కవితాత్మల అనుబంధము ఈ జన్మపరిచయాన్ని అధిగమించిన రీతిని వ్యక్తం చేస్తున్నది. శతావధాని గారి 'ప్రతాప' గ్రంథం మీది పై సమీక్ష కూడా ఆ అంశాన్ని వ్యక్తీకరిస్తున్నది. 'రేపు సభ జరుగు'ననియు నందు మీరు సమీక్ష చదివి యాశీర్వదింతురనియుసౌ॥ కామేశ్వరీదేవి తెలిపియున్నది.' (18-1-1944)అని ఒకలేఖలోకలదు.

ఇది యీ సమీక్ష రచనా కాలమని తెలియుచున్నది. మఱ్ఱు కిక్కఁడి మరి రెండు లేఖలలోని విషయ ముట్టంకింతుము. —సం॥]

"మహాపురుషా! నిన్న 5 గంటలకు సౌ॥ మా తల్లియు, శ్రీ చిదంబరశాస్త్రి గారు వచ్చినప్పటి నుండి మీ పవిత్ర హృదయము గూర్చియు మీ ఆదరాతిశయము గూర్చియు వేయివిధముల ముచ్చటించిరి. ఆనందహర్షముల కెడతెరపి లేక పులకిత శరీరుడనై నిలిచిపోతిని. నన్ను గూర్చి మీరెంతయో పరిశ్రమ చేసి మనోమయలోకమున నెన్నియో జనిశతములో వెళ్ళి పరిచయించితిరి. చూడగా (మిమ్ము) గురుపరంపరలో జేర్చుకొనవలెనని తోచినది. మీరు నిబిడకార్య నిమగ్నులరు. ఎపుడో దినమున నొక శుభక్షణము నాకై వినియోగించిన నా కారోగ్యము మఱల జేకూరగలదని నమ్మకము కలుగుచున్నది. దూరమున నున్న లోపము తోపలేదు. మహోదాత్తమైన మీ మనోబల తరంగ మాలిక ప్రాపున 100 మైళ్ళ దూర మొక లెక్కకు వచ్చునది కాదు. పరమాద్భుతము, ఎన్ని నిగూఢ విషయములు! ఎన్ని పోలికలు! ఎంతటి ప్రతిభా పరిణతి! మా దొడ్డతల్లి యవి యన్నియు నుత్సాహముతో జెప్పుచుండినపుడు బ్రహ్మతేజః పరిపూర్ణమైన మీ జాగన్మంగళ విగ్రహము నాకు సాక్షాత్కారమైనట్లు తోచినది. మీ ప్రేమ వాత్సల్యములకు ముందుగ 'నవ్యాజ' శబ్దమున కన్న దృఢతరమైనది మఱియొండు సృజింపనేరని నా భాషా పరిణతి యే పాటిది?.... సౌ॥ తల్లి కామేశ్వరి నావెంట పూజ్యులగు మీకును మాతృశ్రీ గారికిని నమస్కారములర్పించు చున్నది. సమీక్ష రాత్రి మాతల్లి చదివినది. అందు మీ మహానుభవత్వ మెల్ల యెడం గోచరమై తాండవించి నది. ఎల్లప్పుడు మిమ్ము మరువక స్మరించుచుండు- రాజశేఖర. ప్రొద్దుటూరు"— (28-1-1944).

"శ్రీ శ్రీగురుపాదులకు వందనములు. వాత్సల్యపూర్వకమైన మీ లేఖ కనుల కద్దుకొంటిని. తమ యారోగ్యము చక్కగ నున్నందు కెంతయేని సంతోషము మీ అవ్యాజప్రేమ వాత్సల్యముల మఱువక స్మరించుచుందు. మీ గ్రంథములు పారాయణ మొనర్పవలెనని మీ మూర్తి యిట్టిదని స్థూలనేత్రముల దర్శింపవలెనని నాకు గొండంత కోరిక యుండుట ధర్మమే. కాని యది యెన్నడు సఫలమగునో వేచి యుండక నే జేయగలదేమి? నేను దినదినమును ఉ. 8.00 కిని సా. 7 10 కిని అత్యంత నియతితో వ్రతము చేయుచున్నాను. అప్పుడు మన్మనః కల్పితమైన మీ మూర్తి యెదర సాక్షాత్కృతమైయుండును. ఈపని ఈ నెలనుండి జరుపుచున్నాను. దీనిలో విసుగుగాని యిష్టము లేమిగాని లేవు. మీరు చూడచూడ వెన్నెతు మహోపకారులు. లేకున్న నాయెడ నింతటి దయ యేటికి- తిరుపతిలో మిమ్ము సేవించి కప్ప గంతం లక్ష్మణశాస్త్రి నా యొద్దకు వచ్చియుండెను. మీ యుదారహృదయము గూర్చి చాలసేపు ముచ్చ టించు కొంటిమి. మాతృశ్రీ గారికి వందనములు. చిరంజీవుల కాశీస్సులు. తప్పక వారములో 2 లేఖలు వ్రాయుచుందును.

ఇట్లు

డి. రాజశేఖర

ప్రొద్దుటూరు 18-3-44

సప్తపదులు

—బులుసు వెంకటరమణయ్య

[ఆండాళ్ తిరుప్పావై రచనకుపూర్వము శ్రీనివాస్ గురుని అనువాదమొక పది పాశురములకు మాత్రమే లభింపగా తక్కిన ఇర్వదింటిని ప్రభాకరులు పూరించి "సప్తపదు"లను పేర 1925లో ప్రచురించిరి. దరి మిలా శ్రీనివాసగురుని అనువాదము సంపూర్ణముగా లభ్యమైనది. అదియే తొలుత పూర్ణముగా లభ్యమై యుండెనేని శాస్త్రిగారి యిరువది పాశురములనైన తెనిగించుటకు పూనుకొని యుండరు. మనకు వారి యనువాద మాధుర్యము నరయను, పండితులకు ప్రభాకర శ్రీనివాస గురుల అనువాద పటిమను తుల నాత్మకముగా పరికింపను వలను కల్గియుండెడిదియు కాదు.

ఈ పట్టున సప్తపదులకు శాస్త్రిగారు వెలయించిన పీఠికను, ప్రసంగవశమున బులుసువారు ప్రకటించిన వ్యాసమును పునర్ముద్రించుచున్నాము - సం॥]

ద్రావిడ భాషలో శ్రీ గోదాదేవి (అండాళమ్మ) రచించిన 'తిరుప్పావై' అను ముప్పది 'పాశురము'లకు "సప్తపదులు" గేయరూపమగు తెలుగుసేత. మూలములోని ఒక్కొక్క "పాశురము" ఇందు ఏడేసి చరణములు గల పాటగా కూర్పబడినది. ఇది సుప్రసిద్ధాంధ్ర కవయిత్రియగు ముద్దుపళనిచే రచింపబడిన దని ప్రతీతి. ఆ ప్రతీతి ననుసరించియే మచిలీపట్టణము నందలి 'శృంగార కావ్యగ్రంథ మండలి' వారు పళనికృతమగు 'రాధికా సాంత్వనము'తోబాటు దీనిని చేర్చి, శ్రీ వెంపటి నాగభూషణం, ఎం.ఏ. గారి 'రస సమీక్ష' తోగూడ ప్రకటించియున్నారు.

'రస సమీక్షకులు' గ్రంథమండలి వారి ముద్రణమున కాధారమును, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిలు గారిచే ప్రకటిత పూర్వము నగు గ్రంథమును గూర్చి క్రింది విధమున వ్రాసియున్నారు—

"శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిలు గారు- ఈ విషయంలో, తాము చేయగల్గిన సాహాయ్యము...తెలుగు తల్లికి... సాహసించే చేశారు. ఉపలబ్ధములైన- ముద్దుపళని 'సప్తపదుల'లో నెరసులను- పూర్వలేఖక ప్రమాదవశములైన వాటిని- మాతృకతో సరిపోల్చి నవరించి, మిగిలిన ఇరవై పాశురములకున్నూ 'వాక్కులందు భక్తిరసము వాకలూరగా'- తెలుగుసాయించి చక్కని పీఠికతో, 'సప్తపదుల'ను- ఒక 'పుష్కరం'కింద ప్రచురించారు. శ్రీ శాస్త్రిలవారు .... ముద్దుపళని పద్ధతిని అనుసరించి, 'సప్తపదు'ల మిగతా గ్రంథమును పూరించకుండా, ద్రావిడ గాధలకు వివరణం వ్రాసి ఊరుకున్నా- ప్రమాదమేమీ ఉండేది కాదు.....

అతుకు అతుకుగానే ఉన్నందువల్ల... రసవ్యత్యస్తమునకు ఏమికాని- గ్రంథమునకు, ఛందోరీత్యా ఏకరూప మిచ్చిన శ్రమకు- శ్రీ శాస్త్రిలవారు— వంద్యులు.

ముద్దుపళని- ఒకవేళ- పది 'పాశురము' లకు మాత్రమే తెలుగు గీతములు కూర్చినదేమో అనిపిస్తున్నది. గ్రంథమంతా ఆమె రచించినదని వినికిడి అయినా ఎక్కడా లేనందువల్ల పైగా, మొదటి పదే-

ముప్పది గాథలలోనూ...రసవంతములు, ఆనర్ఘ భోగ ములకే అలవడిన ముద్దుపళని ఆలా చేసి ఉన్న దన డంలోనూ....ఆనౌచిత్యము ఏమీలేదూ...''

పయి వ్రాతలోని విషయములు కొన్ని సంతృప్తి కరములు కావు[1]. కావున 'సప్తపదు'ల తత్త్వమును ఎఱుఁగఁగోరి శ్రీ ప్రభాకర శాస్త్రులు గారితో ఈ విష యముం గూర్చి ప్రస్తావించితిని.

వారు పూరించి ప్రకటించిన 'సప్తపదుల' ప్రతి వారి యొద్దను లేదు; అది 1925 సం॥ న శ్రీ కను పర్తి మార్కండేయ శర్మగారు ప్రచురించుచుండిన 'స్వధర్మ ప్రకాశిని'లో ప్రకటింపబడినది. ప్రత్యేకించి తీయబడిన ప్రతు లత్యల్పసంఖ్యాకములగుటచే అచిర కాలముననే చెల్లిపోయినవి. ఈ యంశమును దెలుపుచు శ్రీ శాస్త్రులుగారు 'సప్తపదుల' కర్తృత్వ విషయమున తమకును సందేహము కలిగిన దనియు, తాళపత్ర గ్రంథము శిథిలమై యున్నదనియు, శిథిల భాగములను పూరించి, తొలి పది పాటలను సరిచేసిన శ్రీ పంటా గ్నుల దక్షిణామూర్తి శాస్త్రులుగారు (అప్పటి తాత్కాలికాంధ్ర పండితులు, మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము) సప్తపదులు ముద్దుపళని కృత ముని చెప్పుట ఉచితమని సూచించి రనియు చెప్పి యున్నారు.

ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని వ్రాత ప్రతిని పరిశీలింపగా నందు సంస్కర్తలు చేసిన సవ రణలు చాల కానవచ్చినవి. అందలి మొదటి పాటలోని సవరణయే గ్రంథ కర్తృత్వమునే తారుమారు చేసినది. అందలి మొదటి బంతి—

"శ్రీనివాసగురుడువి...చిత్తమును ముద్దుపడి..." అని యున్నది. సంస్కర్తలు 'గురుడు'ను 'గురుల'గా మార్చి, 'డ'ని తోసిపుచ్చి, 'చిత్తమును' 'చిత్తము నన'గా మార్చి 'ముద్దుపడి'ని 'ముద్దుపళని'గా సాహ సించి పరిణమింపఁజేసిరి. కాఁగా వారి పాఠము 'శ్రీని వాస గురుల (దలచి) చిత్తమునను ముద్దుపళని' అను రీతిని ఏర్పడినది విషయ మిట్లుండఁగా 'సప్తపదులు ముద్దు పళనికృతములుకా' వనుటకు వేఱు సాధనము లభింపమిచే ఆ వ్యవహారమే తెలుగునాట చెల్లుబడిలో నున్నది; శ్రీ ప్రభాకర శాస్త్రులుగారును తమ పీఠికలో పయి పద్ధతినే అనుసరింపవలసి వచ్చినది. వ్యవహార ప్రవర్తకులుశ్రీ దక్షిణామూర్తి శాస్త్రులుగారు.[2]

పరిష్కర్తల దిద్దుబాటు నటుంచి, ఉప లబ్ధ ప్రథ మగేయ చరణమును పరిశీలించినచో. మూలము 'శ్రీని వాస గురుడు విష్ణుచిత్తమునల ముద్దుపట్టి' అని యూహించుట కవకాశమున్నది. 'టి', 'డి'లు వ్రాతలో నొకచేరీతి నుండుట వింతకాదు. 'ట' ద్విత్వాభావము లేఖక ప్రమాద జనితము. ఇట్టి ప్రమా దములు సర్వ సాధారణములు.

పయిరీతిని నిర్ణయించుటకును ప్రమాణాంతరములు కావలసియున్నది. 'సప్తపదుల'ను గూర్చి పెక్కేండ్ల

---

1. ఈ 'యంశమును రాధికా సాంత్వనము- సప్తపదులు' అనుగ్రంథవిమర్శమున సూచించి యుంటిని. చూ. భారతి, సం. 14 సంచిక.

2. ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని 'ఆర్. సెం. 221' అను సంఖ్యగల తాగితపు ప్రతిలోనే ఈ అసమగ్రపు 'సప్తపదులు' 10 పాటలు ఉన్నవి ఆ ప్రతిలో వరుసగ 'గోపాలశతకము, నరసింహ శతకము, సప్తపదులు, (సప్తపదాలు?) రుక్మిణీగోపాల సంవాదము, ఆంధ్ర ప్రకరణము' అనుగ్రంథము లున్నవి. లేఖకుడు 'J. కాశీపతిరావు; ప్రతి గ్రంథము చివర 'కంపేరు అయినది; P. దక్షిణామూర్తి శాస్త్రి' ఒక లిఖింపఁబడి యున్నది.

క్రిందట శ్రీ శేషాద్రిరమణ కవులొక వ్యాసమును వ్రాసినట్లు జ్ఞప్తి అని శ్రీప్రభాకరశాస్త్రులుగారుతెలుపు టచే నేను శ్రీ చూపాటి. వెంకటరమణాచార్యులు గారి కొక జాబు వ్రాసితిని. వారు 'శ్రీనివాస దేశికులు రచించిన 'సప్తపదులు' ముద్రితము లయియున్న వనియు, ప్రస్తుతము ప్రతులు అలభ్యము లనియు తెలుపుచు పరిచయము లేకున్నను నన్ను నమ్మి వారి యొద్దనున్న ఏకైకప్రతిని పంపిరి. శ్రీ పురాణం సూర్యనారాయణ తీర్థులు గారు వాత్సల్యము చూపుచు ప్రతినెరువిచ్చిరి. వీనిసాయమననే "సప్తపదుల" శ్రీ ప్రభాకరశాస్త్రిలు గారు వెలువఱిచిన 'సప్తపదుల ఉన్నరూపు నెఱుకపఱచుటకు వీలు కలిగినది. నా కీ యవకాశము గల్గించిన పయి పండితత్రయమునకును ధన్యవాదములు.

శ్రీ వేంకటరమణాచార్యులు గారు పంపిన గ్రంథము పేరు "తిరుప్పావై". దానిని నైజాము రాజ్యములోని 'గార్ల' నగరమున నుండిన "వేంకటేశ్వర గ్రంథ మాల" వారు ప్రకటించిరి. క్రౌను 1/8 సైజున 82 పుటల పరిమితి గలది. దానిని రచించినవారు శ్రీనివాస దేశికులు.

"శ్రీనివాస దేశికులు పాశురముల లోని భావముల జక్కగ నొక్కటియు వీడకుండ నన్నటచ్చట విశే షార్థ సూచకముగ సైకత మాంధ్రీకరించిరి. ఆంధ్రీ కరణము పద్యములుగను, సప్తపదియను పాటలు గను నున్నది." అంతియ కాక గ్రంథసంపాదకులగు శ్రీ చిలకూరు శ్రీరాములుగారు కూర్చిన టీకతో కూడిన ద్రవిడ పాశురములును (మూలమును) ఇందు జేర్పఁబడినవి. ఆ 'సప్తపదుల' తొలిని—

"శ్రీనివాస గురుడు విష్ణు
చిత్తుకూర్మి ముద్దుపట్టి
పూనిచేయు ద్రవిడపాట
లోని భావమూ,
చెలగి తెలియగాను నాదు
జిహ్వకొనను నిలచి యిటుల
పలికె తిరుప్పావు సప్త
పది పదంబుగా"

అనియును, చివరి పాటలో—

"వావిరిలగ నిటుల శ్రీని
వాసదేశికుండు తిరు
ప్పావుభావ మెల్ల సప్త
పదులు గూర్చిరీ"

అనియు కలదు. కాఁగా గ్రంథము శ్రీనివాస దేశికులు రచించినదే ఆనుటకు సందేహము లేదు. ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారపు ప్రతియును ఈ విషయమున విరుద్ధము కాదు.

* * *

శ్రీ ప్రభాకరశాస్త్రిలు గారు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని ప్రతియందలి తప్పులను, శైథిల్యములను ఎన్నిటినో సవరించిరి; "విచిత్ర కవితా ధానీత్యాది బిరుదాంకితులును, అతిలోక సామాన్య ప్రతిభాశాలులును, అఖండ విద్వాంసులు నగు శ్రీ పండిత టి. లక్ష్మణాచార్యులవారి యుపన్యాసముల ననుసరించి వ్రాయఁబడిన "తిరుప్పావై" తెలుగుటీక సాహాయ్యమున మిగిలిన 20 పాశురములను రసవంత ములగ ననువదించిరి

శ్రీ వేంకటేశ్వర గ్రంథమాలవారు (గార్ల) ముద్రిం చిన ప్రతిలోని పాఠములును, ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారపు ప్రతిలోని పాఠములును, చాలవఱకు సరిపోవుచున్నవి. కాని శ్రీ శాస్త్రిలుగా రొనర్చిన సంస్కరణమే మూలాభిప్రాయమున కనువుగనున్నది. మచ్చునకు మూఁడుదాహృతులు—

1. మొదటిపాటలోని 5 వ పాదము-

గ్రంథమాల వారి ప్రతిపాఠము
'న్యాయశాలియైన నంద
నందనుండు శ్రీయలోద
తోయజాక్షి సింహశిశువు
తో సమానుడే?

ప్రాచ్యలిఖిత పుస్తకాలయములోని పాఠము నిట్లేయున్నది.

'న్యాయకారియైన నంద
నందనుండు తోయజాక్షి
ప్రియురాలి కనిన సింహ
శిశువు గాడదే?

అనునది శ్రీశాస్త్రులుగారి సంస్కరణము. ఇదియే అచ్చయమున కనుగుణము. వెనుకటి వనన్వితములు. ఇచట మూలమున-

'యశోదై యిళాక్ష్వీజమ్"

అని యున్నది. 'యశోదాదేవికి సింహకిశోరము వంటి కుమారుడు' అనిదాని తాత్పర్యము. ఈమూలము శ్రీ శాస్త్రులు గారి సంస్కరణమునకే అనుగుణమయినది.

3. రెండవపాట 2వ చరణము :

గ్రంథమాలవారి ప్రతి-
'పాలవెల్లిపిడ చిల్వ
పాన్పుగొన్న పరుని పాద
మూలములను బాడి నెయ్యి
ముట్టుకుందమా.'

వ్రాతప్రతి యందును ఇట్లేయున్నది. శ్రీశాస్త్రులు గారి సంస్కరణము-

'పాలవెల్లిఁ బాపసెజ్జఁ
బండుకొన్న పరునియడుగు
లోఁగొల్చి నేయి, పాలఁ
గ్రోలఁగూడదూ.'

దీని మూలము—

'పాల్కడలిలో పైయ త్రయిన్న
పరమనది పాడి
నెయ్యొల్లోమ్ పాలొల్లోమ్'.

'పాలసముద్రము పయి యోగనిద్రఁ గొన్న పరమ పురుషుని పదములఁ గొల్చి, నేతిని, పాలను ముట్టకయుండ' మని మీఁది మూలమునకు అభిప్రాయము.

3. మూడవపాట మూడవ చరణము గ్రంథాలయ ప్రతి-

"ప్రేమమీరగాను మనము
నోమునంటి నీరులాడ
క్షేమమలర నెలకు మూఁడు
క్షితిని వానలూ"

ప్రాచ్యలిఖిత పుస్తకాలయ ప్రతిలోని పాఠమునిట్లేయున్నది.

శ్రీ శాస్త్రులుగారు దీనిని-

"ప్రేమమీఱగాను మనము
నోముపట్టి నీఱులాడ,
భూమిమీఁదఁ గురియు నెలకు
మూఁడు వానలూ.

అని సంస్కరించిరి.

ఇంటి మూలము—

'నాజ్గళ్! నమ్బాయ్క్కు చ్చాత్తి
నీరాడినాళ్,
తీజ్గిట్టి నాడెల్లామ్ తిజ్గళ్
ముమ్మారిపెయ్దు '

'మనము వ్రత మొనర్చుటకు చేరి స్నానమాడ దేశమున నెలకు మూఁడువానలు కురియు'నని తాత్పర్యము 'వ్రతము పట్టుట'కు 'వ్రతమునంటుట' సరియగుననువాదము కాదు.

ఇట్టి వింకను చాల కలవు.

పయివిషయములఁబట్టి సంస్కరణపు ప్రాశస్త్యము వెల్లడికాఁగలదు.

శ్రీ శాస్త్రులుగారు స్వతంత్రించి యొనర్చిన ఇరువది పాశురముల అనువాదమును మూలమున కత్యంతము ననుగుణమయి శ్రీ శ్రీనివాసగురుల యనువాదము కంటె మిన్నయై యున్నది. మచ్చునకు రెండుదాహరణములు—

28వ పాశురము (మూలము)—

'కఱవైకళ్ పిన్ శెన్ఱు
కానమ్ శేర్న్దుణ్బోమ్,

అఱివొన్నమిల్లాద
వాయ్‌క్కుల త్తున్నన్నై
పిఱవి పిఱన్దనై
పుణ్ణియమ్ నాముడైయోమ్
కుఱై వొన్రు మిల్లాద
గోవిన్దా వున్నోన్నై
డుఱువేల్ నమక్కిఙ్గో
శిక్క వొళియాదు
అఱియాద పిళ్ళైగళో
మన్బినా లున్నన్నై
చ్చిఱుపే రళైత్తనవుమ్
శీఱియదళాదే
యిఱైవా నీతారాయ్
పఱై యేలో రెమ్బావాయ్.

ఇది గోపికలు శ్రీకృష్ణుని గూర్చి చేయు ప్రార్థనము.

'ఆవుల వెంట వంటి యడవులఁబడిపోయి జీవించు వారము; వెట్టిగొల్లల కులమున దేవర పుట్టుటచే ఆ కులమున పుట్టిన భాగ్యమునకు సంతోషించువారము; కొదువ కొంచెమైననులేని గోవిందా నీతో మాకుఁగల సంబంధము ప్రెంపఁదలఁచినను తెగునది కాదు. తెలివి లేని ఆఁడుబిడ్డలము. చనవుచే మిమ్ములను కొంచెపు మాటలచే కించపఱిచినా మేమో? మా తప్పులను క్షమించి కోపింపక ఓ స్వామీ! నీ సాన్నిధ్యమును దయచేయుము' అని పయి పాశురము యొక్క భావము.

దీనికి శ్రీ శ్రీనివాసగురుల యనువాద మీ క్రింది విధముగ నున్నది.

'పాపఁదగిన పాపముల క్ష
మాపణంబు చేసుకొనుచు
శ్రీపతిని యిటుల ప్రాప్య
సిద్ధికోరగా-
చంచలాత్ములెల్ల తమ య
కించనత్వమెల్ల తెలుపు
కొంచు మించి వాని పలుక
రించి రెలమిని-
కొంచెమైన తెలివిలేని
గొల్లకులమువార మేము
మంచి పుణ్య మనుచు ని న్ను
తించినారము -
మొదవకదుపువెంట నంటి
పొదలనొదలు నడవి చేరి
కుదిరి చెదిరి నడుచుకొంచు
కూడు తిందుము -
కొరతలేని కలిమి గలుగు
గోవింద నీదు పురుడు
ఎరగగూడ దిందు నెంత
వెదకి చూచినా-
ఎఱుగనట్టి చిన్నతనము
మరుగుగొన్న ప్రేమ నీదు
బిరుదు కొరత పేరు పెట్టి
పిలిచినామని-
కోపమునకు నోపదగిన
రూపు లేదు వినుము గొప్ప
ప్రాపకంబు నీవు మాకు
ప్రాప్య మొసగవే—

ఇందు మొదటి రెండు చరణముల భావము మూలమున లేదు. శ్రీ శాస్త్రిలుగారి అనువాదము.

'గోవుల వెంబడిఁబడి పెనుఁ
గోనలందుఁ గానలందు
దేవుళ్ళాడెడు గోప
స్త్రీలము దేవా!
దేవర మా కులమునందు
నా ఏర్పావముఁ గాంచుట
చే వన్నెయు, వాసియు వ
చ్చినది మాకునూ.
దేవరతోఁ గలసి మెలసి
తిరగఁగల్గె నొకకుల మ్మని

'తెల్ల వాఁకముందే మేమందఱము దేవరను సేవించి, పాదారవిందములను గొలువ కోరికపడు వారము. పశువుల మేపి బ్రతుకు గొల్లకులమందు పుట్టిన నీవు నీ దాస్యమును కోరు మమ్ము ఆంగీకరింపవలెను. గోవిందా! సర్వకాలములందును ఏడేడు జన్మములకును దేవరవారితో అవినాభావమును పొందియుండఁగలవారము. దేవరకే మేము దాస్యము చేయఁగలవారము. ఇంత కంటె మాకు వేఱు కోరికలు లేకుండునట్లు చేయుము' అని తాత్పర్యము.

శ్రీ శ్రీనివాసగురుల అనువాదము—

'ప్రాప్యమనుచు జనులు కామ
రూప్యమనుచు సర్వదేవ
గోప్యమైన ప్రాప్యము మది
గోరుకొనుచును-
రుచిరరుచిరమైన దాని
ప్రచురిలంగ జేయుటయును
విచికిలాంగు లెల్ల త్వరగ
విశదపరచిరి-
పొద్దు పొద్దు మేము లేచి
పొలుసు నీదు పదము కనుల
నద్ది నీదునుతుల బాడి
యరసినవలెన్-
పొట్ట నిండ పసుల కసవు
పొనగ మేపిగాని కూడు
ముట్టనట్టి కులమునందు
బుట్టిమమ్ములన్-
బట్టి నీకు వంసినట్టి
గుట్టుపనుల నెల్ల చుట్ట
బెట్టుకొనుము పరగ నాన
బెట్టలేదులే;-
ఎన్ని జన్ములకునైన
నిన్నె తలపవలయు కృష్ణ
చెన్ను మీర నీకె పనులు
చేయుచుందుము.

వేరెమేము గోరు కోర్కె-
వేరు చేసి నీచు మనసు
దీర మముల నెల్ల నీవె
దిద్దుకోవలెన్-'

ఇందు మొదటి రెండు చరణముల భావమును మూలమున లేదు. శ్రీ శాస్త్రిలుగారి తెనిఁగింపు—

'తెలతెలవాఱకముందే
చెలియల మెల్లరము వచ్చి
దేవర పదకమలయుగము
సేవ చేయఁగాఁ-
గోరిక యిది చిత్తగింపఁ
గోరెదమో కమలాక్షా!
కూడదు కాదనఁదగదో
గోపవల్లభా!
దాస భావమునను వచ్చి
రీ సతు లో సర్వేశ్వర!
ఆసాసలఁ బఱతు రంచు
నరయఁబోకుమా.
పీడక యీ కాలచక్రక
మాడుచుండుదాఁక నేఁడు
నేడు జన్మములకు నిన్ను
పీడఁజాలమూ.
అవినాభావమున నన
న్యార్హలమై యుండెదమో
యఖిలేశా! యనుమతింపు
మనునయింపుమా.
దాసవృత్తి నెఱపుదు నీ
తో సంతోషమున నుందు
మీ సంపద మాకు నెప్పు
డెసఁగఁజేయుమా!
చింత లింతకంటె వేఱె
చేరకుండఁ జేసి మమ్ముఁ
జేరఁదీసి యేలుకొమ్ము
శ్రీమనోహరా!'

పయి రెండిటి యందును శ్రీ శాస్త్రిలు గారి యను వాదమే మిన్నయని మూలానువాదముల తత్త్వము నెఱిఁగినవారి కెఱుకపడక పోదు. ఈ విశేషము లించుమించుగ ప్రతి పాటయందును గాననగును.

కావున గ్రంథమాలవారు ప్రకటించిన 'తిరుప్పా వై కి' విజ్ఞప్తిని కూర్చిన శ్రీ చిలుకూరు శ్రీ రాములు గారు "కేవల వైష్ణవ సంబంధము లేని శాస్త్రిగారి యాంధ్రీకరణము కన్న గురు పరంపరయం దొకరై వైష్ణవులకు తలమానికమువంటి శ్రీనివాస దేశికుల పద్యములు పాటలని వారి భావమేమో సమంజస ములుగను, సముచిత భావభరితములుగ నుండునని తలంపఁబడుట సరికాదని చెప్పవలసి వచ్చుచున్నది.

భాషాంతరీకరణపాటవము ప్రతిభా ధీనము; కాని ప్రత్యేకమతాధీనము కాదు. 'తిరుప్పావై'ని సరసముగ నాంధ్రీకరించుటకు 'వైష్ణవ సంబంధ' మక్కఱలేదు. 'గురుపరంపరయం దొకరై' యుండుటయు నావశ్యకము కాదు.

ం ం ం

శృంగార కావ్య గ్రంథ మండలివారు పళని రచించిన రాధికాసాంత్వనముతోఁజేర్చి ప్రకటించిన 'స ప్త పదుల'కు పీఠిక రచించిన శ్రీ వెంపటి నాగభూషణం గారు శ్రీ ప్రభాకర శాస్త్రిలుగారి కవిత్వమును విమర్శించుచు 'శ్రీ శాస్త్రిలుగారు—...మిగతా గ్రంథం పూరించకుండా ద్రావిడగాధలకి వివరణం వ్రాసి ఊరుకున్న — ప్రమాదమేమీ ఉండేది కాదు' అని వ్రాయుట సరికాదు. శ్రీ శాస్త్రిలుగారు శేష రూపమున నైనను 'స ప్తపదు'లను రచింపఁబట్టియే సరసమును మూలానుసారియు నగు ననువాదము తిరుప్పావునకు కొంతవఱకయినను లభించినది!

శ్రీనాగభూషణంగారు 'అతుకు అతుకుగానే ఉన్నం దువల్ల...రసవ్యత్యస్తమునకు(?)ఏమీ కాని—గ్రంథమునకు ఛందోరీత్యా—ఏకరూపమిచ్చిన శ్రమకు—శ్రీ శాస్త్రిలవారు వంద్యులు' అని వ్రాయుట ఉచితము

కాదు. 'సప్తపదులు' కేవలము శృంగార గ్రంథమని తలంచి శ్రీ నాగభూషణంగారు 'కాస్త్రీలుగారు రసమును భక్తిగ వ్యత్యస్తము చేసినట్లు' అభిప్రాయపడినారని తెలియుచున్నది. ఇది కేవలము శృంగార గ్రంథమను తలంపుతోనే గ్రంథ మందలివారును రాధికా స్వాంత్వనముతోబాటు ముద్రింప దొరకొని యుపేక్షించిరి. ఇందు భక్తి ప్రధానము; ప్రాపాన్యము భగవత్సాన్నిధ్యము. భక్తి శృంగారములు రెండిటికిని రతియే స్థాయి యగుటచే భక్తురాంధ్రకు భగవంతుని యెడగం 'రతి' శృంగారమని విమర్శకులు తలంచిన తలంచియుండవచ్చును. దేవ గుర్వాది విషయకరతి 'భావ' మగును. అదే 'భక్తి' కాన శ్రీ కాస్త్రీలుగారేమియు వ్యత్యస్తము చేయలేదని తెలియవలెను. శ్రీ కాస్త్రీలుగారి రచన 'ఛందోరీత్యా' మాత్రమే కాక 'భావరీత్యా' కూడ అన్ని విధముల అనువాదమునకు మెఱుగు పెట్టి మేలనిపించుచున్నదని సహృదయు లెఱుగకపోరు.

శ్రీ నాగభూషణం గారు అంతటితో తృప్తిపడక 'పళని పది పాశురములకు మాత్రమే తెలుగుగీతలు కూర్చినదేమో అనిపిస్తూన్నది.... మొదటి పదీ ముప్పది గాథలలోనూ రసజీవములు. అనర్ఘ్యభోగములకే అలవడిన ముద్దుపళని ఆలా చేసి ఉన్న దనడంలోనూ అనౌచిత్యము ఏమీలేదూ' అని కేవలము ఊహాలపయి ఆధారపడి సిద్ధాంతీకరింపసాగిరి. కాని యీ వ్యాసమునఁ జర్చింపఁబడిన విషయములఁబట్టియు, తొలి పాటలకన్న వెనుకటిపాటలే భక్త్యనుగుణము లగుటం జేసి ప్రధానములని చెప్పవీలగుటంబట్టియు, వారి యూహలు నిరాధారములని స్పష్టపడకపోదు.

—భారతి- మార్చి 1939

—o—

తిరుప్పావై - సప్తపదులు

పీఠిక

—వేటూరి ప్రభాకరశాస్త్రి

ద్రవిడ వైష్ణవులు వేదకల్పముగా నధ్యయనము చేయు నాలాయిర (చతుస్సహస్రి) మను ద్రావిడ భాషాప్రబంధమునందు ప్రథమసహస్రిలో నీ "తిరుప్పావై" యను ముప్పది పాశురముల గ్రంథ మున్నది. అది ద్రవిడ దేశమందేకాక యాంధ్రదేశ మందునుగూడ వైష్ణవులకు వాచోవిధేయమైయుండును. అనుదినము గీతోపనిషత్కల్పముగా దీనిని వా రనుసంధానము చేయుచుందురు. అందును ధను (మార్గళి)ర్మాసమున నతిప్రధానముగా జేయుదురు. విష్ణ్వాలయములందునుగూడ ధనుర్మాసమున దినమున కొకపాశురము (సీసపద్యమువంటి పద్యము) చొప్పున ముప్పది దినములు ముప్పది పాశురములను దెలతెల వారకముందే యనుసంధించి స్వామి యారాధనము గావింతురు. చక్కెరపొంగళ్ళు, దధ్యోదనములు నారగింపులు పెట్టుదురు. పెరియాళ్వారని పేరొందిన విష్ణుచిత్తుల పుత్రియగు నాండాళ్ (గోదా) దేవి ఈ కృతికి గర్త్రి. ఈమెచరిత్రము ప్రఖ్యాతాంధ్ర ప్రబంధమగు నాముక్తమాల్యదలో గొంత చూడ దగును ఆమె శ్రీరంగనాధస్వామినే వివాహమాడినదట భగవద్గుణానుభవానందపరవశయై యామె తనభర్త శ్రీరంగనాధస్వామియే యని వినోదించుచు లౌకికరీతిచే నవివాహితగానే యాయుష్కాలము గడపి యుండ వచ్చును.

గ్రంథార్థము

ఈ గ్రంథమునకు ద్రవిడభాషలో బెక్కు వ్యాఖ్యా నము లున్నవి. "పెరియావాచ్చాం బిళ్ళై" యను వ్యాఖ్యాత యిట్లు చెప్పినాడు. "సర్వేశ్వరుడు లోకము నుద్ధరించుటకై గోకులమున శ్రీకృష్ణుడై యవతరించి పంచలక్ష కుటుంబముల నున్న గోపస్త్రీలను సౌందర్య గుణకర్మములచేత వశపరచుకొని ప్రాప్త యౌవనుడై యానందమునం దేలుచుండెను. అట్లు యౌవన విలాస ముల నందుచున్న యువతులను శ్రీకృష్ణునిఁజూచి గోపవృద్ధు లందరును గూడి "ధూర్తుండగు శ్రీకృష్ణుని కడకు పోఁగూడ"దని ప్రతిషేధించి స్త్రీలనిండ్ల నడంచి పెట్టిరి. వారి కృత్యమువల్ల వర్షములేదయ్యెను. అప్పుడు "గోధనులగు గోపకు లీయెద్దడికిఁ దాళఁజాలక పర్షార్థమై వ్రత మాచరింపను మనల నియోగిఁతురు. శ్రీకృష్ణుఁడు ఘటకుండు కాఁగలఁ'డని గోపకాంతలు సంతసించిరి, అపాయము తప్పుటకై గోపవృద్ధులట్లే శ్రీకృష్ణుని ఘటకునిఁగాఁ గోరిరి. గోపవృద్ధులు వెడలి పోయిన తర్వాత శ్రీకృష్ణుఁడు గోపికలచే నారాధితుడై "యిండ్లకుఁబోయి ఈరాత్రి నిద్దించి వేగుజామున వచ్చి నన్ను నిద్రలేపవలసిన'దని వారి ననిపెను. శ్రీకృష్ణుఁడు నా విరహము నోర్వఁజాలక నీలాదేవి సౌధమున కరిగెను. ఆ స్త్రీలును పరస్పర సంశ్లేష ముతో నిండ్లకేఁగి యట నిదురపట్టకపోఁగా శ్రీకృష్ణుని స్మరించుచు మిగిలిన గోపికలఁగూడ నిదుర లేపుకొని వచ్చిరి. శ్రీకృష్ణుని దర్శించిరి....."ఇత్యాదిగా.

శ్రీ భాగవతము దశమస్కంధమున హేమంత ర్తువులో గోపికలు కాత్యాయనీవ్రతమును చేయఁబూని నట్టును, తొలినాఁడు వారు నదీస్నానముకుఁబోయి వలువలు దరి నుంచి నీరాడుచుండఁగా శ్రీకృష్ణుఁడు వానిని హరించినట్టును గోపికావస్త్రాపహరణ కథా ఘట్టమునఁ జెప్పఁబడినదో మాకాత్యాయనీవ్రతము కావచ్చును. తిరుప్పావై పాశురములలో మకుటముగాఁ గానవచ్చు "ఏలో రెంబావాయ్" అనుపదము బొమ్మ రూపుననున్న స్త్రీదేవతను జెప్పుచున్నదట! వైష్ణవులకు శ్రీకృష్ణైకశరణ్యత బలసిన తర్వాత కాత్యాయనీ

వ్రత ప్రస్తావము జారవిడువఁబడి యుండవచ్చును. కావుననే 'పెరియవాచ్చాంబిళ్ళై' ప్రభృతులు దాని బేర్కొనలేదయిరి. వైష్ణవులకు వేదకల్పమగు నాలాయిరమున 'తిరుప్పావై' యున్నట్టు ద్రవిడదేశమున శైవులకును వేదకల్పమగు తిరువాచకమున (మాణిక్యవాచకర్ రచించినది) తిరువెంబావై యని యొక లఘుగ్రంథ మున్నది. వారును బరమశివునిఁ బడయుటకై ధనుర్మాసమున వేకువజాముననే నిద్రలేచి దాని ననుసంధానము చేయుదురట! "మార్గళి నీరాడేలో రెంబావాయ్" అని యందున్నది. ఇది తిరుప్పావైలో గూడ నున్నది రెండు గ్రంథములందును విషయ సామ్య మున్నది. కావున నీవ్రతము శైవ వైష్ణవ విభేదములు సాగక పూర్వముననుండియు నాచారముగా ధనుర్మాసమున ననుష్ఠింపఁబడు వ్రతముగాఁ దలఁపఁ దగిన దగుచున్నది. దక్షిణభారత దేశమందెల్ల నీవ్రతము కొన్నిమార్పులతో నివ్వటికిని గలదని నే ననుకొనుచున్నాను. ధనుర్మాసమునఁ దెలుఁగు దేశమున బాలికలు, తెల్లవారుజాముననే నిద్రలేచి గొబ్బెమ్మ లనుపేర గోమయముతో బొమ్మలు (ముద్దలు)గాఁ జేసి ముంగిళ్ళ ముగ్గులతోఁ బెట్టి పూలతో నలంకరించి పూజింతురు

సుబ్బీగొబ్బెమ్మా సుఖములియ్యావే
తామరపూవంటి తమ్ముణ్ణియ్యావే
చేమంతి పూవంటి చెల్లెల్నియ్యావే

ఇత్యాదిగాఁ బాటపాడుచుఁ ప్రార్థింతురు. ఇట్టి ప్రార్థనము తిరుప్పావైలోనుఁ గొంతగలదు దక్షిణభారతమం దంతటను సామాన్యమయిన యొక వ్రతము ననుసరించి ద్రావిడ వైష్ణవులు విష్ణు సంప్రార్థనార్థకమగు తిరుప్పావైనిఁ; ద్రావిడశైవులు శివ సంప్రార్థనార్థకమగు తిరువెంబావైని గ్రహించుకొనియుందురు. 'గొబ్బెమ్మ' పదము, గోపెమ్మ పదభవము. ఆరవమున 'గొబ్బియళో' "గోపిగళ్" పదభవము.

తెలుఁగుచేత

మద్రాసు ఓరియింటల్ లైబ్రరిలోనున్న సప్తపదులు పదింటినిగొని నేను కడమ యిర్వదింటిని మూలముఁజూచి పూర్తిచేసితిని. తొలి పదిపాటలకు గర్త శ్రీనివాసగురుఁడు. కడమ యిర్వది నేను రచించినవి. [శ్రీ కె. వెంకటస్వామి నాయుఁడుగారు (దేవస్థానం కమిటీ ప్రసిడెంట్) పూర్వమెప్పుడో నేను ప్రకటించిన యీ సప్తపదు లొక్క ప్రతియే యుండఁగా జూచి యిట్లు వారై పునర్ముద్రణము గావింపించిరి. ఇందు వారిశక్తి ప్రపత్తులు వందనీయములు].

[1950 సం॥లో శ్రీప్రభాకరులు తిరుప్పావై - సప్తపదుల అనువాదమును రెండవ కూర్పుగా పునర్ముద్రించిన తి. తి దేవస్థానమువారి సౌజన్యము నీ పట్టున స్మరించుచున్నాము-సం॥]

—o—

తిరుప్పావై -సప్తపదులు

—శ్రీనివాస గురుడు (1-10)

1

*మార్గళి...

శ్రీనివాస గురుఁడు విష్ణు చిత్తమునుల ముద్దుపట్టి
పూనిచేయు ద్రవిడపాట లోని భావమూ
చెలఁగి తెలియ వాణి తనదు
జిహ్వాకొనను నిలిచి యిటులు
పలికెఁ దిరుప్పావు స ప్తపది పదంబుగా
మాసములకు నెల్ల మంచి మార్గశిరము పౌర్ణమాసి
యాస గలిగినట్టి చెలుఁ డాసిరారే
మంచి నగల మించి కులము నెంచి యవతరించినట్టి
చంచలాక్షు లెల్లఁగూడఁ జనఁగరారే
న్యాయశాలియైన నంద నందనుండు తోయజాక్షి
శ్రీయశోద కసిన సింహ- శిశువుగాఁడటే
నల్లనీటి మబ్బు చాయఁ జెల్లు- మేనివాఁడు ర క్త
పుల్లపద్మ నయనుఁడైన- పురుషచర్యుఁడే!
కీరవాణులార! హరిని గోరి- చేరి తేరి సకల
పురుషార్థములను- ధృప్తి పొందరారే!

2

వైయత్తువాళ...

వారిజాక్షులార! నంద వ్రజనివాసులార! మనము
కోరునోము క్రియలు వినుఁడి కూరి మలరనూ
తెల్లవారకుండ నీటఁ జల్లులాడి మనము పెద్ద
లెల్లఁజేయ నట్టిపనుల నొల్లఁగూడదూ
పాలవెల్లిఁ బాఁప సెజ్జఁ బండుకొన్న పరునియడుగు
లోలిఁగొల్చి నేయిపాలు క్రోలఁగూడదూ
కనులఁ గొనలుదీర ననుపు కాటు కుంచరాదు విరుల
ననలఁ దురుమరాదు కురుల ననువుమీఱఁగా
వికచకమలనేత్రునెదుట నొకరి కొకరుపల్కు పలుకు
ప్రకట మొప్పఁగాను బలుకఁ బడఁగఁ గూడదూ
బాగుమీర మనకుఁ దెలుపఁబడినతీరు జనులకెల్ల
వేగతెలిపి బ్రదుకుతీరు వెదకిముదమునా
సారెసారె విభుని మనము సన్నుతించి సంతసించి
వారిజారిముఖుల మెల్ల వ్రతముచేతమూ.

—వేటూరి ప్రభాకరశాస్త్రి (11-30)

3

*ఓజ్జి యులగళన్గ...

నోము నోఁచువారు నోఁచు నోముతీరు తెలిపె గోప
కామినులకు విష్ణుచిత్త కన్యకామణి
వడుకచిన్ని పెఁడ్లికొడుకు
పొడవుఁదొడరి పుడమిని మూఁ
డడుగు లడుగువానిపేరు నుడువు కొనుచునూ
ప్రేమమీరఁగాను మనము నోమువట్టి నీళులాడ
భూమిమీఁదఁ గురియు నెలకు మూఁడువానలూ
పెరుగునీటి వరులనడుమఁ దిరుగుమీలు దూటఁగాన
కడుల తెరలుపొరలు గదలి కలువ లూఁగఁగా
నెమ్మిమీఱఁ దేనెఁద్రావి సొమ్మసిల్లి నట్టియాఁడుఁ
దుమ్మెదలును రేగి మగల దూఱి పలుకఁగా
చెలఁగి పిదుకఁగలుగువారు చెయ్యివేసి తియ్యఁగాను
నిలువు కడవలెల్లఁ బాల విండి పొరలఁగా
కుదురుకొదమ మొదవుగుంపు పదులునూర్లు పెరుగసం
పదలఁ బొదలి గొల్లపల్లె బాగుమీఱునూ.

4

ఆశిమళక్కఱ్ఱా!...

గోపవృద్ధు లెల్లఁగోడు కోర్కిఁ గురియువర్షదేవు
నేపుఁజూచి చేయుక్రియలరూపుఁ దెలిపిరీ!
ఓ గభీరభావ! మేఘ! ఓ గుణాఢ్య! దాసధుర్య!
బాగుగ నీచేయవలయు పనులు వింటివా?
జలధికేఁగి నడిమిజలము కొలఁదిమీఱఁ ద్రావి యుఱిమి
వెలయఁ గలయ మిన్ను ముట్టి యలముకోఁగదే
జలధిశాయి మేనిడాలు గలుగునట్టి మేనుదాల్చి
చక్రకాంతిసరణి దెలియఁజక్క మెఱయుమా
పాంచజన్యమనెడు సంకు పగిది క్రోసి శార్ఙ్గమట్లు
మించి యంబు లొక్క మొగిని నించి కురియుమా
నోమునోమ మేము మేని గాము డీఱ జేపకడను
క్షేమ మలర నీటనాడి చెలఁగియుందుమూ
నందసుతునిఁగూడి గోప సుందరాంగులెల్ల ముదము
చెందుకొరకుఁ గురిసె మేఘుఁ డందు నెందునూ.

5

బాబ్బా మన్నా...

కోమలాంగులారా! మనసు కోర్కి లెల్లఁదీర మనము
నోము నోఁచగాను వాన భూమిఁ గురిసెనూ
ఆనిన నొక్కి చెలియ పలుకు నతివలార! మాయవాని
మనుని సుత్రధారు మధురఁ గాచువానినీ!
గొల్లపిల్లలు గలసి జల్లులాడి కొల్లలాడి
నమ్మునిల్చి యమున చెంత చన్నవానినీ
యమకుల ప్రపీప మనఁగ నుదయమంది కన్నతల్లి
యుదరోక మెల్లఁబాపి యిచ్చినాతనీ
కాంతలార! మనము శ్రీకాంతుఁగూడి చెంత వాని
వింత నోది నిఁదఁబాడి వినుతిచేసినా
చేతులున్న ఫలము పూజసేయ శుద్ధభావమునను
భ్రాంతి మీఱ వానితోడఁగలయఁ గల్గినా
తొందిపాపఁడాం మెల్ల మంటఁబడిన దూదివోలె
నంటు లేక చెడును నోము పంటపండునూ.

6

పన్నాల...

ముందు వేఁకువజాము సుందరాంగు లొక్కముగ్ధ
మందయాన నిటుల నిదుర మలుపవచ్చిరీ
పక్షిఘాం మెల్ల దెసల పీషఁణములు గొలిపి వేగ
కుక్కులకయి కూఁతలిడుచు గూళ్ళు వదలెను
పంకజాప్తుసేవ జ్ఞప్తి పటుచుకొఁజుకుఁ దెలుపు తెల్ల
సంకుపిలుపు నీమకర్ష సరజీఁ జొరదచే!
బాం బేఁవాఁవె నందబాలుఁడు దాఁ బాతనభనుఁ
బాలు బ్రాఁ దాని యమునిపాలు చేసెనూ
రక్కసుండు బండిరూపు చక్కుమిగిలి రాఁగ సంధు
లొక్క మొగిని ప్రక్కలుగాఁ ద్రొక్కెముచమునా
ముకులు యోగిజనులు నీటు మునిఁగి వేడ్క హరిహరీ
యనెడునాద మిసుమడించె వినఁగరాదచే!
మెల్లమెల్ల చల్లచల్లఁ బల్లవించి చెల్ల సంత
సిల్లి చేఁవాఁ మిటుల మళ్ళ లేఁగదే!

7

కీఱుకీశెన్ను...

విరివిమీఱ హరినిగలయ నెటిఁగి మఱచికనుమొగుడ్చు
సరసిజాక్షి నిదురలేప సఖులు వచ్చిరీ
కుటిలనీలకుంత లొకతె చటులసూక్తిపటిమఁ బల్కు
నటన దెలియకుండ నొక్కనాతి పలికెనూ
కీచుకీచు మనుచుఁ బక్షు లేచి లేచి కూయుచుండె
లేచిరావె పెరుగుతరువఁ దోచె మిన్ననా
గల్లుగల్లు మనెడినగల కలరవంబు చెల్ల దమ్మి
కనులవానిమీఁది పాటఁ గలసి మ్రోసెనూ
వినఁగఁబడదె వెట్టిపిల్ల విడిచి నిన్ను వెడలలేక
కనుఁగొనంగ నున్నమమ్ముఁ గనవె నాయికా
హరి దయాభిపరవశుండు పరుఁ డటన్న మొరలు చెపి
దరికి రాఁగ నిదుర చెందఁ దగునె నాయికా
తేజమొప్పఁ గన్నువిప్పి తెప్పరిల్లి లేచి వచ్చి
రాజసమునఁ దలుపుఁదీయ రావె నాయికా.

8

కీర్తనమ్...

బాలలెల్ల నందగోపబాలునకును వలపు గొలుపు
లీంగలిగినట్టి సఖిని లేపవచ్చిరీ
ఇదుగొ తూర్పు తెల్లవాఱె నదిగో బజ్జెలెల్ల మెల్లఁ
బొదలె మళ్ళలోని మంచు పూరి మేయనూ
నిన్నులేపకుండ మున్న కన్నెలా ర్తితోడ నేఁగ
నున్నమాట విన్నవించి నిన్ను లేపఁగా
వచ్చినార మట్లుగాన మెచ్చి ముదము హెచ్చి యోసి!
మచ్చెకంటి మిన్నలేచి మములఁ గలయవే
మల్లవరులయల్ల మెల్లఁ బెల్లగిల్ల కొల్లలాడి
వెల్లివిరిసి యల్లసిల్లు విష్ణుమూ ర్తినీ
పాడుకొనుచు నేఁగి చిగురు టీడువచ్చునడుగుఁ దమ్మి
జోడుసోక మ్రొక్కి సరగ వేడుకొంటిమా
ఎంతవింత కాంత లంత కంత కింత కింత యనుచుఁ
జింతచేయ మనలఁ గరుణ చెలఁగి ప్రోచునే.

9

తూమణి మాడత్తు...

వాఁడెపచ్చి పిలువ లేచి వత్త మనుచుఁ బండుకొన్న
చేడె నిదుర లేపఁగాను జెలులు వచ్చిరీ
మణివిచిత్రసౌధమందు మంగళార్థమైన దీప
కణికలుల్లసిల్ల బొగలు గమ్ము మనఁగనూ
కులుకుతపుకుశయ్య నిద్రఁ గూరినట్టి మేనమామ
కూర్మి బిడ్డ! గడియతలుపు గొలుసు మలువవే
అత్త! పూంగుత్తి నీదు ముత్తయంపు బిడ్డ మెల్ల
నొత్తిగించి నిదురలేప నెత్తరాదటో!
మూఁగచెవుడు గలదొ లేక రాఁగనీక మత్తునిదుర
సాఁగితూఁగి నెవరు మందు చల్లినారలో
మాధవుండు మాయలాఁడు వేధకైన బోధలేని
గాథవాని వెయివిధాల గణనచేతుమూ
అమ్మ! తోడి కొమ్మ లిరుగొ లెమ్మనం గదమ్మముద్దు
గుమ్మ నీదుతపుకుఁగులుకు బొమ్మ నిప్పుడూ!

10

నోత్తుచ్చువర్క్కమ్....

నందనందనుఁ డన నానంద మొందువార లొక్క
కుందరదన నిదుర లేపఁ గోరివచ్చిరీ
నోఁచు నోము స్వర్గ మిచ్చు నోచెలీ! యిదేల తల్పు
వైచి పండుకొంటి విట్లు వడిగ రాఁగదే
నీటుమీఱ బల్క వున్న చోటనుండి మాటి కొక్క
నోటిమాట కైన మేము నోఁచలేదటే
వలసినట్టిచోటఁ గలసి మెలసి సిరుల వెలసి శ్రీ
తులసిదండఁ గురులనిండఁ దుఱుమువాఁడటే
పొంగి మంగళంబు లొసఁగి పొగడినంత మనకు నంత
రంగవాంఛ లిచ్చుపుణ్యరాశి గాఁడటే
ముందు నిదురయందుఁ బేరు నొందినట్టి కుంభకర్ణు
డిందు నోడి నీకు నిద్ర యిచ్చినాఁడటే
తత్తరమ్ము మాని నిద్ర మత్తు వీడి వచ్చి చెల్మి
కత్తెతోడ నిపుడు నీవు పొత్తుగూడవే.

—o—

—వేటూరి ప్రభాకరశాస్త్రి

11

కత్తుక్కఱవై క్కణజ్కళ్ ...

మించుఁబోడు లెల్లఁ గలిమిమించి చక్కఁదనపుఁబేర్మి
గాంచు చెలి నొకర్తె మేలుకనుప వచ్చిరీ!
కండగలిగి చాలఁబాలఁ బిండునాలతండమున్న
దండిగోపవంశపుంబసిండి తీగవే!
పుట్టవెడలు త్రాచుపడిగ బోలిన జఘనంబు గల్గు
నట్టి మవ్వమైనమేని యందగత్తెవే.
నెమలిపించియమ్మువోలె నిమరి మార్దవంబు పొడుగు
నెఱులు గల్గినట్టి మంచి కురులదానవే
చేరినారు నీవు తక్కఁ జెలియ లెల్ల నీగృహ
ద్వారమందు నిద్రలేచి త్వరగ రాఁగదే!
సరసిజాక్షు లెల్ల మబ్బుచాయ మేని వానిమీఁద
తిరుప్పాట పాడుచుండఁ దెలియరాదటే!
మేలుకొన్న గుర్తు తెలుపవేల మాట లాడవేల
శ్రీలుగల్గు నీవు పాలుమాలఁ దగుననటే,

12

కనైత్తిళ జ్కత్తిరుమై...

వెన్నుని చెలికాఁడును సంపన్నుఁడు నగునొకనిచెలియ
లిన్నెలంతలెల్ల నిద్రలేపవచ్చిరీ
కట్టిపెట్టినట్టి దూడకదుపుమీఁది కూర్మి నఱుపు
వెట్టిచేఁపువచ్చి చనులు నిట్టవొడువనూ
పాలునేలఁ గార్చునట్టిఱ జ్జెలెన్నో గల్గుభాగ్య
శీలుఁడైనవాని కీవు చెలియ లౌదువే!
మంచుగురియఁ దడియలేక మండువాను జొచ్చి సీగ్ర
హించలమునఁ జెలులమెల్లఁ బొంచియుంటిమి.
చేరరావె లంక నేలు చెడుగుఁ జంపినట్టిదిట్ట
దారుకీర్తి రామమూర్తి సన్నుతింతము
రూపగుణాధిక్యముగలయాపృథివీపతి కుమారు
నేపుసన్నుతింపుచుండ నేటినిద్దురే!
చెలియలెల్లఁ గూడి గేలి చేయనట్లు నిద్రపోవ
ఫలదులేచి రమ్ము తలిరుఁబోణిరో!

13

[illegible]...

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

14

[illegible]...

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

15

ఎల్లే! ఇళద్భిళియే!...

ఓసి! ఓసి! ముద్దుఁబలుకు లొలుకుచిలుకకూన నిద్ర
దాసిదాఁవదేమె? యేలె ప్రొలుమాలెమా?
ఓసి! ఓసి! యనుచు బిగ్గ గూసి నన్నుఁజేసుంచిని
ద్రాసుఖమున నున్నదానిఁ దడవకుందురే?
అమ్మ! నీవు మీటిపోతి వౌనె- నేనుగాచు మీరె
మీటిపోతి రిపుడు మిమ్ముఁ జేరుకుందునూ
ఎంచ నింక ననృకార్య మేమినీకు? లేచిరావె
మ చిది మీ రెల్ల రరుగుదెంచినారఁటే
వచ్చినార మెల్లరమును మచ్చికంటి నమ్మవేని
చిచ్చిరెక్కఁ పెట్టుకొనుము వరుస నందఱిన్
ముదముమీఱ మదపుదేన్గు నుదుటుమాన్పినట్టి వాని
ఐదింఐదిగ నెల్లరమును బాడుకొందమూ
కంసుఁడు మొదలయినరిపుల హింసించినవాని మనము
కలసిమెలసి కొలుత మింకఁ గదలి రాఁగదే.

16

నాయగ నాయ్ నిన్న...

గోపవల్లభుండు నందగోపరాజు సౌధమునకుఁ
గాఁపువాఁడ మేము లోని కరుగవలయునూ
పదగలు తోరణము లున్న ద్వారము కాపాడువాఁడ!
వడిగా రత్నాలతలుపు గడియ తెఱవుమా
కల్లకపట మెఱుఁగమేము గొల్లపిల్లలము గదోయి
నల్లనితిరుమేనివాని నరయ వస్తిమీ!
మాయలాఁ డతండు మాకు మాటయిచ్చినాఁడు 'మీకు
మంచివార్త మొకటి యిత్తు' నంచు నిన్ననూ!
చిత్తశుద్ధి నెల్లరమును మొత్తముగాఁ గూడి లోని
కిత్తఱిజని వేడుక నాయత్తమో త్తమున్
మేలుకొల్పుపాట లల్ల మెల్లమెల్లఁ బాడి నిద్ర
మెలఁకువగొనఁ జేయుకొఱకు మేము పోవలెన్
తొలిఁదొలి నోయన్న! నీవు వలవ దనుచు నడ్డుఁజెప్ప
వలదు వేగ మూసియున్న తలుపు దెఱవుమా.

17

అమ్బరమే తణ్ణీరే...

లలిగతిని లోని కరిగి చెలియలెల్ల జెలఁగిమెల్ల
మెలగ నందగోపముఖుల మేలుకొలిపిరీ
అన్నవస్త్రముల నొసంగి యాదరించు ధర్మచింత
నన్నుతిగను నందగోపస్వామి మేలుకో!
పుట్టినిల్లు మెట్టినిల్లు పుణ్యమున వెలుంగఁజేసి
నట్టికొమ్మనెమ్మి యశోదమ్మ మేలుకో!
సర్వలోకములను మించి నిర్వాణము గాంచి సర్వ
నీర్వాణుల నేలుదేవ! కృష్ణ! మేలుకో!
పాదమందుఁ బొడవుదొట్టి పసిఁడి పెండెకమ్ము వెట్టి
ప్రబలకీర్తి గాంచిన బలభద్ర! మేలుకో!
మేలుకొనుము నందదేవ! మేలుకొను యశోదదేవి
మేలుకొనుఁడు మేలుకొనుఁడు మీర లిర్వురున్
మేలుకొందు మేము కామపాల! మేలుకొమ్ము గో
పాల! మేలుకొమ్ము భక్తపాల మేలుకో.

18

ఉన్దు మదగళిత్తన్...

కరిబలమ్ము నుఱుమఁజాలు ఘనబలమ్ము గలుగువాని
కరిబలమ్ము మాల్చు శక్తు లలరువానికీ
నందగోపదేవునకు నమందముదము వెంచునుగుణ
బృందముగల కోడలవును సుందరాంగివీ
పొంది వలచు కమ్మపూవులం దుఱుమునఁదుఱిమినిద్ర
చెందుచుంటి వమ్మ లెమ్ము మంచగమనరో!
తీయవమ్మ తల్పు కోళ్ళు కూయుచున్న వింకఁజేయి-
దోయిఁ బూల చెండ్లుదాల్చి తొంగియుంటివీ!
దళితమాధవీలతా వితానమందు నిద్రచెందు
చిలుకలు గోర్వంక లెగిచి పలుకుచున్నవీ!
నీమనోభిరాముఁడు మహనీయ కీర్తి కృష్ణమూర్తి
నామకీర్తనమ్ము మే మొనర్చుచుంటిమీ
కంకణ నిక్వణము తాళగతి ఘటింపనెట్టఁదమ్మి
కరణి నొప్పు కేలఁ దల్పుగడియ తెఱవుమా!

19

కుత్తు విళక్కెరియ...

నలుప్రక్కల రత్నదీపములు వెలుంగ నేస్గుదంత
ములవెలగల పట్టెమంచమునను హాయిగా
నున్నపీఱు నంచగఱుల పాన్పుమీఁద నెక్కి కురులఁ
దన్పువెలయ విరులఁదాల్చి తనరునువిదతో
నీలతోడఁ గుచయుగమునఁ గేలుసేర్చి నిద్రచెందు
లీలావిగ్రహ ఐదు ల్పలికిన దోసమా
నిమిషమయిన మోహనాంగునిన్ నప్పిన్నప్పిరాట్టి
నీవు విడిచి నిలువరింప నేరవోగదే!
కాటుకకళ లొలుకు వెడఁద కన్నుదోయి శెలకుఁజూపు
వీటున నాఁకట్టిచెంత నిలుపుకొందువో!
లెదుర లేపకుండునటులు నిర్బంధించితి గదమ్మ
నిబ్బరంపుఁ గౌగిలింపు నెఱతనంబునా
జగన్మోహనాంగు దివ్యసందర్శన మాసఫడెడు
సకియలదయఁజూడుమ! నాయకుని వీడుమా!

20

ముప్పత్తు మూవర్....

ముందునిల్చి ముప్పదియమును మూఁడుగోట్ల ధేవతలకు
ముప్పుదీర్చు శౌర్యధైర్యమూర్తి మేలుకో
ఆశ్రయించి నట్టివారి నాదరించి ప్రోచుదైవ!
ప్రశ్రయస్వభావ! సుప్రభావ మేలుకో!
దొండపండు వంటితీపు తోపుమోవితోడ రాగి
కుండఱంట వంటి గబ్బిగుబ్బదోయితో
తూఁగులాడు సన్ననడుముతో హొయల్ రహించుదేవి
తూఁగుచుంటి వింకమమ్ముఁ దొలంగఁ ద్రోచెదో
కనుము కనులువిచ్చి మేలు కను నప్పిన్నప్పిరాట్టి
ఘనాఘనశ్యాము మేలుకనుపస్తిమీ!
ఆదర్శము నాలవట్ట మాదియైన వస్తువులను
నీ దయితుఁడు నిద్రలేవ నీవాసంగవో!
చెలియలెల్ల మేమువచ్చి చేరియుంటిమమ్మ మమ్ము
ఱలకమార్చ నీవుగూడఁ గలసిరావటో!

60

21

[illegible]...

[illegible] పాలసుంద లెప్పు [illegible]
[illegible] గల్గు నాల తండ [illegible]
[illegible] [illegible] దనయ
అవన్యాత్రిహార చ్ప్రభూప! మేలుకో!
[illegible] విని చూచిలోకమునన్ నెలకొని యతి
[illegible] సుక్లోక! మేలుకో!
ప్రవృద్ధులు సిమంత పూర్వక్రమముల్ కోర్వలేక
[illegible] కరణ మనుచు వచ్చిరీ
[illegible] సేవింపగ నగరిముందు
[illegible] విభూ!
మేముగూడ [illegible] వాచకరములన్ భజింప
[illegible] కరు హెచ్చు సంతసమున వస్తిమీ!
నిద్రలెమ్ము నిద్రలెమ్ము నిద్రలెమ్ము భద్రమూర్తి!
[illegible] యతిదాయకా!

22

అబ్జజ మూలాల....

[illegible] లెమ్మ లందువెలయు శత్రురాజు
[illegible] దిక్ [illegible] యనము చెంగటా
గుంపు [illegible] కొచ్చి గోరుచుండి రట్టి
[illegible] నేమునూ
అరవిచ్చె [illegible] యుగళ్జయలట్లు మజీయు
నరవిచ్చె [illegible] లట్లు మెఱయు కమ్మలన్
[illegible] సుధాసమ్మోహమంత్ర మనుచయించినట్టు
లందు నీ విశాలనేత్రయుగము చూడ్కిచే
[illegible] పాపకుంభమెల్ల
మిహిరకాంతిచేత మంచు తుహిన మట్లుగా
[illegible] విలసిత వర్తనల మగుచు
[illegible] మాధవా!

23

మారి మల్లె మరజోల్...

వర్షాకాలమ్మునఁ బర్వతగుహలోఁ గూర్చు సింహ
వర్యము కొంచెము మెలఁకువ వచ్చికూడనూ
లేపక శౌర్యాగ్ని రగులఁ దీవరించి కనులుదెఱచి
మై వాంగ గగుర్పు గదురఁగా విదల్చుచున్
జాడించుచు సటలు మేను సాగమూచి గర్జించుచు
వేడెమువాఱుచు వెల్వడు విధము దోఁపఁగా
అగసిపుపులవలెను నల్లనై మృదువై యలరుమేని
నిగనిగగల వేల్ప! నీవునిద్ర వీడ్కొనీ
శయనాగారమువిడి యాస్థానమంటపమ్మునకు వి
జయంచేయఁదగవె సర్వజగన్నాయకా!
బాసమానబహురత్న స్వర్ణవర్ణ మిహపరసు
శ్రీసంధాయకమగు సింహాసనమ్మునా.
ఆరూఢుఁడవై దేవా? యనుగ్రహము వెలయఁగ మా
యరుదెంచిన కార్య మరసి యాదరింపుమా!

24

అన్ను ఇవ్వులగ మళన్దా....

వేలుపులెల్లరు వేఁడఁ ద్రివిక్రమావతార మెత్తి
వెలయునీపదమ్మునకును విజయమంగళం
పొంగి లంక రాక్షసులను ద్రుంగఁజేసినట్టి విజయ
సంగత! నీ భుజములకును సర్వమంగళం.
శకటాసురు బాల్యమందె సంహారము చేసిన నీ
ప్రకటకీర్తి విస్ఫూర్తికి భవ్యమంగళం.
వత్సాసురు నెగురఁదన్ని వైచినట్టి నీ పదముల
సత్సౌభాగ్యమునకుఁ బ్రశస్తమంగళం.
గోవర్ధన పర్వతమును గొడుగువోలె నెత్తినట్టి
దేవరకారుణ్యమునకు దివ్యమంగళం.
స్వామికరాబ్జమ్ములందు నవదరించు దివ్యాయుధ
రామణీయకమ్మునకును భూమమంగళం.
భవ్యభవ ద్వ్యభవ మిటు ప్రణుతించుచు వచ్చినవ
బంధము లెడఁబాపి దేవ! భద్ర మొసఁగుమా!

25

ఒరుత్తి మగనాయ్...

దేవకిదేవికి బిడ్డఁడవై వెలసియు నొక్కరాత్రి
లోవెల్వడి యయ్యశోద కివు సుతుఁడవై
దొంగతనమ్మున నచటఁ జెలంగుట నారదునిచే నె
ఱింగి దురాగ్రహము పెల్లుపొంగి పౌరలఁగా
కంసుడు దుశ్చిత్తుఁడు నిను హింసింపఁగఁ బూన వాని
కణఁకయెల్ల నణఁగ మేన వణఁకు గదురఁగా
కడుపున నిప్పంటినట్టు లెడపక తోఁచితివి వాని
కడఁకువగల వారిఁజల్ల నరయు వేల్పవు!
ఆశ్రితరక్షాదీక్షుఁడ వగు ని న్నభ్యర్థింపఁగ
నరుగుదెంచియుంటిమి మ మ్మరసి కావవే!
ఇష్టార్థము పూర్తిచేసి యేలుకొమ్ము మమ్మును బరి
తుష్టిమీఱ నిను శ్రీమహితుని నుతింతుమూ!
నీవాల్లభ్యసుఖంబును సేవించుచు భావించుచు
నే వేళను ఖేద మెఱుఁగ కెసఁగుచుందుమూ!

26

మాలే! మణివణ్ణా!...

సాంద్రకృపారసమనోజ్ఞ: సంశ్రితసంరక్షణజ్ఞ!
ఇంద్రనీలమణిచ్ఛాయ సుందరకాయా!

మార్గశిరస్నానమునకు మాకు వలయునట్టి వస్తు
వర్గ మిదే యవధరింతువా మహాప్రభూ!

భూమండల మెల్ల వణకు వొందునట్టు శబ్దించెడు
స్వామి పాంచజన్యమునకు సాటి యైనపీ

పాలవన్నెఁ బ్రకాశించు మేలిశంఖములును మఱియుఁ
బ్రబలమైన ప్రోతగల్గు పటహవర్గమున్

మంగళ మణిఖచితదీప మాలికలును హారతిచ్చు
శృంగారపుఁ బళ్ళెరమ్ములుఁ గలంతెలూ

ధ్వజపటములు మేల్కట్టులు ద్వారతోరణమ్ములు మీ
విజయములను బాడు గాయకజనసంఘమున్

స్వామీ! కరుణించి మాకు సమకూర్చితివేని యిపుడు
మేము నోఁచుకొనదలంచు నోములాఁగునూ.

27

కూడారై వెల్లుమ్‌శీర్....

ప్రతిఘటించు విరోధులను భగ్నపఱుచుశక్తి గల్గు
స్వామీ! సర్వజ్ఞ మీ ప్రశస్తగుణములూ
ప్రస్తుతించి పటహాదులఁ బడయుట చాలదు దేవా!
బహుతరసమ్మాన మింకఁ బడయవలయునూ
అది జగమెల్ల న్నుతించు నదిగనుండవలయు మఱియు
నదిగా కివి గూడను మే మడిగికొందుమూ
సూడిగములు భుజకీర్తులు పాడగములు తమ్మంటులు
వేడుకతో మేము దాల్చు విధము కావలెన్
పలువన్నెల చీరలు కంచెలలున్ ధరియింపవలయు
జలజాక్షా! పాయసాన్న మలరఁ గావలెన్
నేయును వెన్నయుమీఁగడ చేయి ముసుఁగునట్లు కలుగఁ
జేయవలయు నెల్లరమును జేరి కూరిమిన్
దేవరతో నారగింపఁ గావలయును దానఁజేసి
జీవితసౌభాగ్య మేము చెందఁగందుమూ!

28

కఱవైగళ్ పిన్ శెన్ఱు...

గోవుల వెంబడిఁబడి పెనుగోనలందుఁ గానలందు
దేవుళ్ళాడెడు గోపస్త్రీలము దేవా!
దేవర మాకులమునందు నావిర్భావము గాంచుట
చే వన్నెయు వాసియు వచ్చినది మాకునూ
దేవరతోఁ గలసిమెలసి తిరుగఁగల్గె నొకకులమని
తెలుపఁగల్గె మాభాగ్యము తలఁపఁ దరమటే!
గోవిందా! యెప్పుడు నే కొఱతలేని మహనీయా!
దేవరతో చెలిమి మాకు స్థిరము కావలెన్
వేర్పాటిక్కడ మాకు నొనర్పకుమా వెఱ్ఱిగొల్ల
వెలఁదుల మిట నిన్నువీడి వెడలఁజాలమూ
తెలిసీ తెలియని పిలుపులఁ బిలిచితిమో కలఁచితిమో
జలజాక్షా! మా తప్పులు క్షమియింపఁగదే!
కరుణింపుము పరమపదము కనికరింపు మోస్వామీ
శరణములే దన్యము నీ చరణము దక్కన్.

29

ఉత్తమ ఫాల్గుణాలే....

తెలతెలవాఱకముందే తెలియం మెల్లరము వచ్చి
మేలుకొలుపులయుగము సేవచేయఁగా

కోరిక యిది చిత్తగింపఁ గోరెద మోక్షమలాసా!
హరిపద కాచరణద్వయ దాసోహమన్నదా!

వాల్మీకిమునీంద్రు వచ్చి రీసతు లోసర్వేశ్వర!
ఎపుడు భజింతు రంచు నరయఁ బోకుమా!

వీరక యూరాలచక్ర మాతుచుండుదాఁక నేడు
నీపుణ్యములకు నిన్ను వీడఁజాలమూ

ఆవిరాకాశమున నరనార్ద్రలమై యుండెదమో
యఖిలేశా! యరుమతింపు మనునయింపుమా!

బాహ్యత్రి నెఱపుచు నీతో సంతోషమున నుందు
మీసంపద మాకు నెప్పు డెసఁగఁజేయుమా!

చింత చింతకంపె వేఱె చేరకుండఁజేసి మమ్మఁ
బోషించి యేలుకొమ్ము శ్రీమనోహరా!

30

వజ్ర కుండల్ కడైన్ద....

నిండుఁజందమామతీరు పండునెమ్మొగమ్ము గల్గు
నెలఁత లరుగుదెంచి దయానిధిని మాధవున్

జలధిఁ జిలికినట్టి పరునిఁ బలువిధములఁ బస్తుతించి
కొలిచి పరమపదము గన్న పొలుపుదోఁపఁగా

క్షితికి నలంకారమైన శ్రీవిలుపుత్తూరిలోపఁ
నుతిగను పెరియాళువారి సుత రచించెనూ

ముప్పది పాశురము లరవమునను బూలసరమువోలెఁ
దప్పకుంద వానిఁజదువు ధన్యచరితులూ

ఆర క్తవిలాశనయను క్షీరాంబుధి శేషశయను
నారాధితుఁ జేసి సుఖ మిహమునఁ బరమునా

పడయఁగలరు తత్పలంబు పడయఁగోరి పాటలు పది
తొడఁగి శ్రీనివాసగురుఁడు నొడివె నెన్నఁడో

చేకొని పై యిర్వదిం బ్రభాకరుండు పూర్తిచేసె
వాకులందు భక్తిరసము వాఁక లూరఁగా
సప్తపదులు ముగిసెను.

—o—

లవంగి

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[లవంగి అనే యవనకన్య వృత్తాంతము పండితరాయలకు ప్రసక్తించినదికాదనీ, ప్రౌఢదేవరాయల కాలమందున్న శోణగిరినాథుడనే డిండిమ భట్టారకునకు ప్రసక్తించినదనీ వేటూరివారు 1918 లో కృష్ణా పత్రికలో వెల్లడించినారు. దీనికి ఆధారము విభాగరత్నమాల అనే సంస్కృత గ్రంథమని వారు ఇందులో పేర్కొన్నారు- సం॥]

జగన్నాథపండితరాయల వింతచరితలు తెల్గుదేశపు బండితులకు జిరపరిజ్ఞాతములు. ఈ యుద్దండ పండితుడు ఢిల్లీనగరమున కరిగి, తన ప్రతిభావైభవముచే నక్కడి పాదుషాహా నబ్బురపుచ్చి తత్పుత్రికయగు లవంగిని బెండ్లి యాడినట్లును, దానిచే బహిష్కృతుడైనట్లును, ఎల్లరును జెప్పుకొనుచున్నారు. ఈ విషయమునే యాధారపరచుకొని యస్మద్గురులు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులు, 'పండిత రాయ చరిత్ర' మను నాటకమును రచియించినారు. బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనృసింహ కవిగారు నావెలును రచియించుచున్నట్లు తెలియుచున్నది. ఈ విషయమున నొకవింత మార్పు వెల్లడి చేయవలసియున్నది. కవిసార్వభౌముడు శ్రీనాథునిచే నోడగొట్టబడిన డిండిమ భట్టారకుని వంశచరిత్ర మిప్పుడు, శ్రీమాన్, రంగస్వామి సరస్వతిగారి మూలమున ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునకు జేకుటినది. దీనిపేరు విభాగ రత్నమాల. సంస్కృత గ్రంథము. అనర్ఘమనదగినది. ఆ వంశమందే జనించిన కవీశ్వరుడొకడు తనవంశ్యుల యశఃపటములు కాలక్రమమున జినిగిపోవునను సందేహముతో నీగ్రంథమును రచించినాడు. ప్రౌఢ దేవరాయల కాలమందున్న శోణగిరి నాథుడను పేరి యీ వంశపు గవీశ్వరుడు ఢిల్లీ పట్టణమునకు వెళ్ళినట్టును అక్కడి పండితులతో వివదించి యోడించినట్టును, అప్పుడు లవంగియను పేరుగల యా ఢిల్లీశ్వరుని కుమార్తె యీ యరుణగిరినాథుని పక్షమున ప్రవర్తించినట్టును, అప్పుడే యీతనికి, డిండిమ, కవిసార్వభౌమాది బిరుదములును, గజాందోళికాది రాజార్హ సమ్మానములును జరుపబడినట్లు పై గ్రంథమున బేర్కొబడినది. కొన్ని యాశ్లోకము లుదాహరింతును.

శ్లో॥ సురత్రాణరాజం జగత్రాణదక్షం
ద్విజత్రాణదీక్షం నిజత్రాణశక్తం
ద్విజేభ్యో విదిత్వా నిజేభ్యోఽవదిత్వా
జగామద్విజాగ్యః పురం హస్తినాఖ్యం॥

అక్కడ నుపద్వార దేశమున నీ కవీశ్వరు డొక శ్లోకార్థమును వ్రాసి వెల్లడించెనట! ఆక్కడి పండితులసూయాళువులై దాక్షిణాత్య కవియొక్కడు దురర్థమగు శ్లోకార్థమును ద్వారమున వ్రాసెనని జెనితో దగవులు సెప్పిరట!

శ్లో॥ సురత్రాణే తతః కుర్విద్దే విచార యతిమానసే
లవంగీతనయాతస్య తాతమాహుభాంగిరం
విద్వానర్థీచ భూత్వాకః స్ఫుటమేవం రచిష్యతి
ఆనధైవ భవేదర్థ ఆనేయ ఇతివై కవిః॥

రాజసమ్ముఖమున నీకవీశ్వరు డాశ్లోకార్థము నిట్లు పూరించెనట!

ఇందు లవంగి పిచ్చిగట్టులేదు. కాని యితరదాటువు లిక్కడ సందర్భించుకొనవచ్చును. ఆప్రస్తుతమహామంత్రి తర్కగ్రంథకర్త యావిషయమును విడచెనేమో! ఏమయినను లవంగీగాథ డిండిమభట్టారకునకు ప్రసక్తించినదనుట కాధారమేర్పడినది. పండితరాయలకు ప్రసక్తించిన చనుటకు దగిన యాధారములేదు.

—కృష్ణాపత్రిక-అక్టోబరు 14, 1916.

తంజావూరి రాజుల విగ్రహములు

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[ఈ వ్యాసమును వేటూరివారు 10-9-1919 నాటి ఆంధ్రపత్రికలో ప్రకటించిరి. తంజావూరు నేలిన తెలుగునాయక రాజగు రఘునాథరాయల విగ్రహములు కుంభకోణము నందలి రామస్వామి దేవళమున నుండుటను గుర్తించి లోకమున కెరుకపరచినవారును, తంజావూరు ఆంధ్రరాజుల చరిత్రను విపుల మైన పీఠికతో సవిశేషముగా వెల్లడించినవారును వేటూరివారే! ఇట్లే తాళ్ళపాక పదకవుల విగ్రహముల నుద్ధరించి అన్నమాచార్య చరిత్రను విపుల పీఠికతో వెలయించి (1948) జగద్విదితము కావించిన వారును వేటూరివారే యగుట ఆంధ్రజాతి కృతజ్ఞతతో స్మరించి కీర్తింపదగిన విశేషము కదా!—సం॥]

నేను తంజావూరి యాంధ్రరాజుల చరిత్రను ప్రకటించు కాలమునను, తర్వాతను గూడఁ దంజావూరి యాంధ్ర నాయకరాజుల విగ్రహములు శిలానిర్మితములుగాని లోహనిర్మితములుగాని యెక్కడనేని యగపడునేమోయని మిక్కిలి విచారించితిని. కాని నాకప్పుడెక్కడనున్నట్టు తెలియరాలేదు. నాయకరాజుల యనంతరమా చోళరాజ్య మాక్రమించుకొన్న మహారాష్ట్రరాజు లట్టివిగ్రహములుండినను నాశపఱిచి యుండరు యప్పుడు భావించితిని. తంజావూరి యాంధ్రరాజులచరిత్రమునఁ గూడనట్లే వ్రాసియుంటిని. కొంతవఱకదియు సత్యమే కాఁదగును. ఇటీవల నేను తంజావూరిలో రాచనగరికి సమీపమున నున్న రాజగోపాలస్వామి దేవళమున లోహనిర్మితము లయిన రెండు విగ్రహములను చూచితిని. రూపవేషవిన్యాసమును బట్టి యవి యాంధ్రనాయకరాజుల విగ్రహములే యని స్పష్టముగాఁ జెప్పఁదగియున్నను, అందు నామాంకము కనఁబడకపోవుటచే నెట్లును నిర్ణయింప రాదయ్యెను. తంజావూరి సీమ లోనేయున్న మన్నారుగుడి యను గ్రామమున రాజమన్నారు దేవునిదేవళమందు మన్నారు దాసుఁడని నామాంతరము గల విజయరాఘవ నాయకుని (రఘునాథ రాయల కొడుకు) లోహ విగ్రహమున్నట్టు వింటిని. కాని యది జూడఁ దటస్థించినది కాదు ఈ నడుమ నేను కుంభకోణము వెళ్ళినప్పుడక్కడి నా మిత్రులతో నీ విషయము ముచ్చటించితిని. వారికిఁ "గుంభకోణమందున్న మహోన్నతమగు రామస్వామి దేవళము తెలుగునాయకరాజగు రఘునాథరాయలు కట్టించినదే యన్న విషయము" తెలియఁజెప్పితిని. ఆ రామస్వామి దేవళమునఁ నొక స్తంభముపై నా దేవళమును గట్టించిన రాజకుటుంబము విగ్రహములు చెక్కఁబడి యున్నవనియు నుత్సవకాలమందు ముందావిగ్రహముల దగ్గఱకు స్వామి వచ్చునపుడు నా మిత్రుల వలన విని, నాఁడే యక్కడికరిగి యా విగ్రహములను జూచితిని. కాని అందును నామాంకము గానరాలేదు. దేవాలయాధికృతులఁ నడిగితిని. పేళ్ళు మాకుఁ దెలియ వనియు, నీ దేవళమును గట్టించిన తెలుఁగురాజుల విగ్రహము లగుట వాస్తవమనియు నాదినుండియు స్వామి యుత్సవారంభములందిక్కడకు వచ్చుట, పుష్పహారములు గొనుట మొద

లగు మర్యాదలు జరుగుచున్నవనియును చెప్పిరి. ఆ దేవళమును [illegible] రఘునాథరాయలగుట స్పష్టపడుటచే నా విగ్రహ సూచనచేయని విశ్వసించి తిని. రూపవేష విన్యాసము గూడ నీ విషయమును స్పష్టపరిచెను: భార్యావ్రత సహితముగా నా రాజ విగ్రహ మంజలిబంధముతో భక్తిప్రహ్వముగా జెక్కఁ బడినది. బాలుఁడుగా నున్న పుత్రుఁడు విజయరాఘవ నాయకుఁడు కాఁదగును. ఆ దేవాలయ మాకుమారుఁ డయిదాఱేండ్ల ప్రాయమువాడయి యుండగాఁ గట్టింప బడి యుండును. రఘునాథరాయల కాతఁడు లేకలేక కల్గిన సంతానము. మధుర శ్రీరంగము మొదలగు స్థలములందు తిరుమల నాయకుఁడు విజయరంగ చొక్కనాథ నాయకుఁడు మొదలగు మధుర తెలుఁగు నాయకుల విగ్రహములు ప్రసిద్ధముగాఁ గానవచ్చు చున్నవి. ఆ విగ్రహముల ప్రతిబింబము లింతవఱకు దెలుగు దేశమున వెల్లడింపఁబడకుండ తోఁపదు. మీఁద నేను బేర్కొన్న తంజావూరి నాయకరాజ విగ్రహము కల ప్రతిబింబములును తప్పక యాంధ్రలోకముకన్ను లకు గోచరింపవలసినవి. మధుర శ్రీరంగము తంజా వూరు కుంభకోణము మన్నారుగుడి [illegible] గౌరీమాయూరము మొదలగు ప్రసిద్ధ పుణ్యక్షేత్రము లందు, మన తెలుఁగునాయకరాజులు చేసిన ధర్మప్రతి ష్ఠాపనము లనేకములుగలవు. ఆయాదేవాలయములందు వా రొసఁగిన యనర్ఘ రత్నాభరణాదులు నేఁటికిని కలవని వినికిడి. కొన్నింటియందు దాతల నామాంక ములు గూడఁ గలవట! అట్టి వానినెల్ల పరిశీలించినచో జరిత్రోపయోగములగు నపూర్వ విషయము లెన్నో బయటపడగలవు. దక్షిణదేశ దేవాలయముల కిప్పు డున్న వైభవమంతయు నానాఁడు మన తెలుఁగు నాయకరాజులు వెలయించినవే.

నాకుతోచినమాట్లు

— వేటూరి ఆంజనేయులు

శ్రీ కట్టమంచివారు, శ్రీ ప్రభాకరశాస్త్రిగారికి, రంగనాధరామాయణ పరిష్కరణ విషయములో వ్రాయించిన, వారు వ్రాసిన జాబుల తీరు 'మణిమంజరి' (ఫిబ్రవరి 1989)లో చదివినంతనే, వాటిలో నేను కట్టమంచివారిని గురించి యూహించుకొన్న విశాల హృదయము, పండిత పక్షపాతము, నిష్పాక్షికమైన విమర్శనాదృష్టి, భావౌదార్యము లోపించినట్లు తోచి విషణ్ణుడనైనాను.

o o o

ఆంగ్లభాషలో కట్టమంచివారి వక్తృత్వము నన్నెక్కువగా ఆకర్షించెడిది. విద్యార్థి దశలో నేను వారి యుపన్యాసములను నాలుగైదుసార్లు వినడము; మద్రాసు రాష్ట్ర శాసనసభలలో వారు 1921-1939 మధ్య చేసిన ఉపన్యాసములను, చర్చలను చదవడము తటస్థించింది. సుప్రసిద్ధులైన శ్రీనివాసశాస్త్రి, శ్రీనివాస అయ్యంగార్, సి. పి. రామస్వామి అయ్యర్, భూలాభాయ్ దేశాయ్, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్ర బోస్, ఆచార్య కృప్లానీ, సత్యమూర్తి, రాధాకృష్ణన్, డా॥ పట్టాభి సీతారామయ్య, కోలవెన్ను రామకోటేశ్వరరావు, డా॥ లంక సుందరముల వక్తృత్వము కన్న, రెడ్డిగారి వాక్చాతురి మరింత సరళమై, పదలాలిత్యము, అర్థగాంభీర్యము, వ్యంగ్యవిన్యాసము, ప్రవాహప్రౌఢిమ, సమయస్ఫూర్తి, పలుకుబళ్ళు, చమత్కారాలతో శ్రోతలకు కర్ణపేయంగా వుండేవి. కొంతవరకు శ్రీ కట్టమంచివారి వాక్ప్రవాహము, నిశిత విమర్శనము కృష్ణమీనన్‌గారి ఉపన్యాస సరళితో పోల్చదగునేమో! కట్టమంచివారికి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయములో వారి సమకాలికులైన ప్రముఖ అర్థశాస్త్రవేత్త జె. యమ్ కీన్స్ ప్రభువు రెడ్డిగారి షష్టిపూర్తి సందర్భమున పంపిన సందేశము నాకు కట్టమంచివారి యెడల గల గౌరవాన్ని ఇనుమడింప చేసింది.

శ్రీ రెడ్డిగారు రెండవసారి కాబోలును, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవికి, శ్రీ వేపా-రామేశం పంతులుగారితో పోటి పడవలసి వచ్చినట్లు జ్ఞాపకం, ఆ సందర్భంలో శ్రీమతి-సరోజినీనాయుడు వాల్తేరులో ఉపన్యసిస్తూ "I prefer a bachelor Vice-Chancellor to a birth-Control Vice-Chancellor" అని రెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని, చమత్కారయుతంగా సమర్థించారు.

కొన్నాళ్ళు రెడ్డిగారు కాంగ్రెస్ నభ్యులుగా నుండి మద్రాసు రాష్ట్రంలో ప్రప్రథమంగా కాంగ్రెస్ మంత్రివర్గము 1937లో పదవీస్వీకారము నేసినప్పుడు వారికి విద్యామంత్రిత్వము లభించనందున, మచిలీపట్నం, హిందూ కాలేజీ ఆవరణలో జరిగిన సభలో తాము కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించారు

తదుపరి, కాంగ్రెస్ పార్టీ యెడల వారు వైషమ్యం పెంచుకొన్నారు. మద్రాసు విశ్వవిద్యాలయపు ఎగ్జామినేషన్ హాలులో అప్పటి ముస్లిమ్‌లీగ్‌కు అనుకూలంగా రెండుమూడుపన్యాసాలు వారిచ్చినట్లు నాకు జ్ఞాపకం.

వారు ఆంధ్రవిశ్వవిద్యాలయములో నిపుస్తక భాండాగారం నుంచి, విద్యార్థులు సామ్యవాద గ్రంథాలు చదివి చెడిపోతున్నారని, అట్టి సామ్యవాద సిద్ధాంతానికి చెందిన గ్రంథాలను తీసివేయించారు. ఈ చర్యను గర్హిస్తూ అప్పట్లో అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శియైన, ఆచార్యకృప్లానీ "King Canerte of the Andhra University" అనే శీర్షిక

గల వ్యాసంలో రెడ్డిగారి చర్యను నిశితంగా విమర్శించారు.

శ్రీ రెడ్డిగారొకసారి 1986లో కాబోలును, నోబెల్ కళాశాలలో (మచిలీపట్నం) ఉపన్యసించారు. కళాశాలాధ్యక్షులైన రివరెండ్ షటిల్ వర్త్ గారు వారి ఆధ్యక్షోపన్యాసంలో, కళాశాల ఆర్థిక దుస్థితిలో నున్నట్లు వివరించారు. తర్వాత శ్రీ రెడ్డిగారు మాట్లాడుతూ, ఆ కళాశాల ఆర్థిక దుస్థితికి కారణము "ఛోటాఛోటా" కాళాశాలలను నెలకొల్పుటకు ఆంధ్ర విశ్వవిద్యాలయము వాతిచ్చిన తోడ్పాటేనని వివరించారు. ఆప్పట్లో, విజయవాడలోను, గుంటూరులోను, హిందూకాలేజీలు క్రొత్తగా నెలకొల్పబడినవి. బందరులో హిందీకాలేజి సుప్రతిష్ఠితమై యుండనేయున్నది. వ్యంగ్యంగా శ్రీ రెడ్డిగారు తమకుపూర్వము ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులైన శ్రీ రాధాకృష్ణన్ గారిపై విసిరినవిసుర్లివి. ఆ తరువాత కళాశాల ఆర్థిక దుస్థితిని గురించి తామేమీ చేయలేమని చెపుతూ; 'Though my heart is with you, my finances are not" అన్నారు. పైపెచ్చు, 'ఫోనిక్సు' పక్షివలె నోబెల్ కళాశాల తన బుగ్గినుంచి తానే మరల ఆవిర్భవించగలదని ఆశ్వాసించారు. ఇది జరిగిన రెండేండ్లకే నోబెల్ కళాశాల, గుంటూరులోని ఎ. సి. కళాశాలలో లీనమైపోయింది.

సహజంగా శ్రీ రెడ్డిగారిలో ఆహమిక, సౌందరపాటు వాక్పారుష్యం, కొన్నికొన్నిపట్ల వైమనస్యం కన్పడుతున్నా, ఆయన ప్రజ్ఞాశాలిత్వానికి, వక్తృత్వానికి చాలమంది ముగ్ధులయేవారు. ఇట్టిలోపాలను ఆయన సవరించుకొని, సమరస భావాలతో నల్గురినీ కూడగట్టుకొనే దూరదృష్టికల్గి వ్యవహరించి యున్నచో ఆయన బోటి విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి జాతీయ స్థాయిలో పరిపాలననెరపుతున్న కాంగ్రెస్ప్రభుత్వంలో యిమిడియుండేవాడే.

o o o

శ్రీ రెడ్డిగారికి, ప్రభాకరులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో, కట్టమంచివారి పోకడ కొంతవ్యక్తమౌతున్నది. ఆంధ్రవిశ్వ విద్యాలయమువారు శ్రీ శాస్త్రిగారికి 8-9-1988 తేదీన వ్రాసినలేఖలో పరిష్కరణ పాటవాన్ని గురించి క్రిందివిధంగా వ్రాయబడింది.

"I am to inform you that the University expects you to pepare a masterly edition embodying portions omitted so that a scholarly edition may bemade available."

విస్మరింపబడిన వృత్తాంతాలను చేర్చినంత మాత్రాననే పరిష్కరింపబడినగ్రంథము 'Scholarly edition" కాజాలదు. గ్రంధపరిష్కరణతోపాటు సవిమర్శకంగా విపులమైన, పరిశోధనాత్మకమైన పీఠిక కలదే "Mastely"Scholarly edition.మరియు పాఠాంతరాలను సూచించుటతో గ్రంధపరిష్కరణము పూర్తికాదు. శ్రీ శాస్త్రిగారికి చెందదగు పారితోషికాన్ని గుర్తించి మాత్ర మీలేఖలో ఎట్టి సూచనలేదు.

ఒకనెల తర్వాత, 7-10-1988 తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు శ్రీ శాస్త్రిగారి కొకజాబు వ్రాశారు- దానితో పి. పి.యస్. శాస్త్రి; (క్యూరేటర్) గారికి కట్టమంచివారికి జరిగిన సంభాషణవలననసండి, ఒప్పందంప్రకారం అనండి, ఓరియంటల్ లైబ్రరీలో అప్పటికి పశిచేస్తున్న శ్రీ ప్రభాకరశాస్త్రిగారు ఎట్టి కట్టుబాట్లక్రింద రంగనాధరామాయణ సంస్కరణచేయవలసివచ్చింది సంగ్రహంగా వివరింపబడింది. పి. పి. యస్. శాస్త్రిగారు ప్రతిపాదించిన షరతులు ఆక్రమమైనవి. ఆవేవనగా, శ్రీ వే॥ ప్ర॥ గారు రంగనాధరామాయణానికి పరిష్కర్తలుగా నుండుటకు ప్రభుత్వము అంగీకరించుట దుష్కరమనీ కాబట్టి జరగతగిన పరిష్కరణ పరిశ్రమ నిగూఢంగాను. ఆనధికారరీత్యాను జరుగవలెననిన్నీ; శ్రీ శాస్త్రిగారు గన్నవరపు సుబ్బరామయ్యగారితో సహకరించా

S. V. UNIVERSITY * LIBRARY
No ... ...
Date ... ...

లనిన్నీ; కాని, విశ్వవిద్యాలయమువారిచే నియమింప బడిన గన్నవరపువారు, శ్రీ శాస్త్రిగారికి సహకారిగా నిర్ణయింపబడినట్లు తెలియకూడదనిన్నీ శ్రీ ప్రభాకర శాస్త్రిగారిపేరు ఆంధ్రవిశ్వవిద్యాలయము వారిచే నియమింపబడిన సంపాదకులుగా ప్రచురితము కాగూడదనిన్నీ; విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు పరిష్కరింపబడిన గ్రంథానికి ఉపోద్ఘాతము వ్రాస్తారు గనుక, దానిలో శ్రీ శాస్త్రిగారి సహకారాన్ని సూచించ వచ్చుననిన్నీ.

ఋజుమార్గవర్తి, నిష్కపటియైనవారెవరూ పైనుదాహరించిన షరతులను పెట్టరు. అట్టి కట్టుదిట్టాలను కార్యకర్తకు తెల్పుటకుగూడ ముఖము చెల్లడుకష్టమే. పైనుదహరించిన కట్టుబాట్లకు శ్రీ శాస్త్రిగారంగీకరించడం కూడా ఆశ్చర్యకరమైనదే. దానికి కారణం నిరుద్యోగిగానున్న శ్రీ గన్నవరపు సుబ్బరామయ్యగారికి ఉపాధికల్పించడం కాబట్టి ఆయన నిష్కామకర్మ చేశారు.

ప్రభాకరులు పండితప్రకాండులేకాని, ధనాభావముచే వారెల్లో కాలమునెట్టుచుండిరి. విశ్వనాథవారు వారిని ప్రస్తుతిస్తూ 'వేటురివారి వ్యాఖ్యలును పీఠికలుం దెలుగుం బొలంతికిన్ బేటులురేగు గందవొడిపెట్టిన పూతలు; అట్టిదయ్యో వారేటికొ వట్టి పేదతనమే భజియింపరు' అని 'భారతి' సంచికలో వ్రాశారు. ఆర్థికముగా సామాన్యస్థితిలోనున్నా సాహిత్య ప్రజ్ఞా పాటవమును దాని నావరించిన ఆత్మాభిమానమును గల శాస్త్రిగారిని సహృదయముతో ఆకళించుకొని సాహిత్యాభిమానులుగాను భాషాపోషకులుగాను రాణించతగిన పదవిలో నున్నవారైన కట్టమంచివారు, తామెన్నికచేసి రంగనాథరామాయణ పరిష్కరణ భారమును శాస్త్రిగారిపైనుంచిరి గనుక, అట్టిపరిశ్రమకు వచ్చిన అంతరాయములను నిర్మూలించి, శాస్త్రిగారి వైదుష్యానికి తగినంత ప్రోత్సాహమిచ్చి, వారికి చేయ తగిన సత్కారము నేర్పాటుచేయుట వారిబాధ్యతకాగా దానిని వారు విస్మరించుట విచారకరమైన విషయము.

ఓరియంటల్ లైబ్రరీ క్యూరేటర్, పి. పి. యస్. శాస్త్రిగారికి, ఆయన వద్ద పనిచేస్తున్న శ్రీ ప్రభాకర శాస్త్రిగారికి పొసగుబాటులేకపోవడం, ఆ క్యూరేటరు శాస్త్రిగారిని సైదాపేట టీచర్స్ కాలేజీలోని మాడెల్ స్కూలుకు బదిలీ చేయడం, శ్రీ శాస్త్రిగారు డీర్ఘ కాలము శలవు పెట్టి, తదుపరి ఉద్యోగ విరమణ చేయడాన్ని గురించి శ్రీ బులుసు వెంకటరమణయ్యగారు వారి వ్యాసంలో పేర్కొన్నారు. (మణిమంజరి ఆగస్టు 1982 పుట 193). ఎంత మందబుద్ధికైనా క్యూరేటరు శ్రీ శాస్త్రిగారి యెడల స్పర్థతో అక్రమమైన షరతులను పెట్టుచున్నాడని తెల్లము కాదగును. రంగనాథరామాయణ పరిష్కరణముమీద మిక్కిలి మక్కువ గల్గి, విద్యాసంస్థల నిర్వహణలో ఆరితేరిన మేధావంతులైన కట్టమంచివారికి పి. పి. యస్ శాస్త్రికి ప్రభాకరుల యెడ గల వైరబుద్ధి స్పష్టమైనప్పటికీ వారుదాసీనతనే వహించిరి. దీనికి కారణమేమో? వారు తలచుకుంటే క్యూరేటర్ కన్న ఉన్నత స్థానములోనున్న యుద్యోగితోగాని, విద్యామంత్రితోగాని యీ విషయము ప్రస్తావించి, శ్రీ శాస్త్రిగారిని డెప్యుటేషన్ మీద ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పరిమితకాలము తీసుకొనుట కేర్పాటు చేయదగిన దక్షత వారికి లేక పోయెనా? ఆ రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వము నెరపుచున్నందున అట్టి ఏర్పాటు సులభసాధ్యమే కదా!

శ్రీ శాస్త్రిగారికి వారి పరిశ్రమకు తగిన ప్రతిఫలము లేకపోగా, పైపెచ్చు పరిష్కరింపబడిన రంగనాథరామాయణాని కుపోద్ఘాతము కట్టమంచివారే వ్రాయుదురన్న కట్టడి యొకటి; అట్టియుపోద్ఘాతానికి తగిన వస్తుసేకరణ చేసి కట్టమంచివారికి కైంకర్యము చేయవలయునను కోరిక వేరొకటి! (లేఖ 28-9-41)

ప్రభాకరులు కట్టమంచివారుపోద్ఘాతము వ్రాయుట కామోదించినను, వారి 30-10-1938 లేఖలో విమర్శనాత్మకమైన వ్యాసమును వ్రాయదలచుకొన్నట్లు సూచీకరించిరి. (మణిమంజరి: ఫిబ్రవరి 1983- పుటలు

31-32) తమ 11-9-1941 లేఖలో దీనిని క్లుప్తముగా పునరుద్ఘాటించిరి. శ్రీ రెడ్డిగారు వారి 28-9-1941 లేఖలో పీఠిక, ఉపోద్ఘాతము — ఈ రెండు అవసరము లేదనియు, తాముపోద్ఘాతము వ్రాసెదమనియు, అందు శ్రీ శాస్త్రిగారి తోడ్పాటును స్మరించెదమనియు వ్రాసిరి వారి లేఖనుంచి యొక తునక. (28-9-41)

"Please let me have brief notes on the textual improvements made in the present edition. I shall write the introduction in two parts: one based on the information supplied by you and it will practically (be) your own— and the other the literary criticism which will be mine mainly. Though(?) if you send me your notes. I shall in corporate them giving credt of course to you"

అంతా దీనికి భిన్నంగానే జరిగింది. ఈ లేఖ వ్రాయుటకు పూర్వమో, పిదపనో జరిగిన యుదంతమును శ్రీ ప్రభాకరశాస్త్రిగారి కనిష్ఠ సోదరులైన శ్రీ శంకరశాస్త్రిగారు వారి వ్యాసములో (మణిమంజరి-ఆగస్టు 1982) యీ క్రిందివిధంగా వ్రాసిరి.

"అందుకు (పీఠికారచనకు) కావలసిన చరిత్రాంశము లన్నిటిని సమకూర్చుకొని పీఠిక చిత్తుప్రతి తయారు చేయుచున్న సమయంలో శాస్త్రిగారికి మిత్రులైన యూనివర్సిటి (ఆంధ్ర) పండితు లొకరు తమ వద్దకు వచ్చి పీఠికా విషయములను చర్చిస్తూ ఇందును గూర్చి శ్రీ రెడ్డిగారికి కొన్ని నిశ్చితాభిప్రాయములు కలవనియూ, అవి ఇట్టివనియూ ముఖాముఖి చర్చలలో తెలిపిరి. అందుకు అనుగుణముగా మీ పీఠిక ఉండుట సమంజసమని సలహా చెప్పిరి ఆవన్నియు సావధానంగా విని 'గ్రంథావిష్కరణ కార్యము ముగిసినది. పరిష్కర్త తాను సత్యములని నమ్మిన విషయములను పీఠికలో వ్రాయుట సమంజసము. పీఠికలోని విషయములకు నేను బాధ్యత వహించవలెను గదా! ఇతరుల అభిప్రాయములను అందు చొప్పించుట తగనిపని. నా అంతరాత్మ ప్రబోధమునకు విరుద్ధముగా నేనేమీ వ్రాయజాలను.' అని తెలిపిరి."

పీఠిక, ఉపోద్ఘాతము — రెండును వేర్వేరుగా నవసరము లేదన్న రెడ్డిగారు, వేటూరివారిచే పరిష్కరింపబడి, ఆంధ్ర విశ్వవిద్యాలయమువారిచే ప్రకటింపబడిన రంగనాధరామాయణములో శ్రీ లక్ష్మీకాంతముగారి పీఠికతో తమ 'అనుబంధ పీఠికను' జోడించిరి. ప్రభాకరుల విపులమైన, విమర్శాత్మకమైన పీఠికను వీటితో ఆనుసంధానించి యుండినచో వేర్వేరు దృక్కోణాలనుంచి సవిమర్శకంగాను, పాఠికదృష్టితో కాకుండాను గ్రంథరచనను సమీక్షించుట జరిగెడిది. వాటి గుణదోషాలను ప్రాజ్ఞులే నిర్ణయించేవారు.

ఇక రెడ్డిగారు కోరికపై శ్రీ శాస్త్రిగారు పంపిన నోట్స్ విషయం శాస్త్రిగారే యీ క్రింది విధంగా వ్రాసిరి.

"గ్రంథ ముద్రణ ముగిసిన కాలమున నేను గొన్నాళ్ళు ఆనారోగ్యముగా నుంటిని. అయినను, తత్పసక్తముగా పీఠికా గ్రంథమును గొంత పడుక మీదనుండియే శ్రీ రెడ్డిగారి కోరికపై వ్రాసిపంపితిని. దాని ప్రత్యంతరము నాదగ్గఱలేదు- ఆది వారు ప్రకటింపనులేదు; నాకు బంపనులేదు. ఇప్పుడు వారికి జాబు వ్రాయుచున్నాను - త్రిప్పి పంపగోరి. పంపినచో దానిని ముగించి ప్రకటింపగలనేమో!" (మణిమంజరి. ఫిబ్రవరి 1983 పుట 88).

శ్రీ రెడ్డిగారు వారి లేఖలో వ్రాసినట్లు చేయలేక పోయిరి. కారణము వారి ఆనారోగ్యము కావచ్చును. ప్రభాకరులకు వారు పంపిన నోట్సు త్రిప్పి పంపినట్లు గూడ కన్పడదు.

o o o

ఆంధ్రాంగ్లాలలో నాకున్న సాహిత్యజ్ఞానం చాలా స్వల్పం. కాని, ఈ రెండు భాషలయెడ గల ఆసక్తి మెండు. రంగనాధరామాయణం చదువగా నా స్వల్ప బుద్ధికి తోచిన సందేహాలు క్రింద వివరించబడినవి.

గోనబుద్ధారెడ్డి రచించినది. రంగనాథుడనే కవి రచించినది, రంగనాధరామాయణము, హృద్యము, ప్రౌఢమునైన ద్విపదకావ్యము. కృత్యవతరణికలో బుద్ధారెడ్డి యొక బృహత్కావ్యాన్ని రచింప నుత్సుకుడై యుండగా,అతని తండ్రియైన విఠలభూవిభుడొకనాడు కొలువుదీర్చి, శాస్త్రజ్ఞులు, పురాణవిదులు, కావ్యనాటక కర్తలు, బహుశ్రుతులు పరివేష్టించియున్నపుడు తెనుగురామాయణము రమణీయముగా, కావ్యపటిమతో చెప్పగలవారెవరని ప్రశ్నించెనట. అప్పుడా విబుధ లావిభుని కుమారుడైన బుద్ధడేయబ్టి బృహద్రచన చేయగలవాడని చెప్పిరట. అప్పుడాయన తనపేర రామాయణము పురాణమార్గమున రచింపుమని తనయు నాదేశించెనట.

బుద్ధుని గుణగణాలను వారీ క్రిందివిధముగా విఠలునకు చెప్పినట్లు రచింపబడినది.

"సీతనూజన్ముండు నిపుణమానసుడు
ధూతకల్మషుడు బంధుర నీతిధనుడు
కమనీయబహుకావ్యాగమవిచక్షణుడు
సుమనీషిపోషణోత్సుకసుభోన్నతుడు
కవిసార్వభౌముండు కవికల్పతరువు
కవిలోకభోజుండు కవిపురందరుడు
ప్రత్యర్థిరాజన్య బలవ్రజపాణి
పత్యర్థినృపదావ పావకోజ్వలుడు
భీకరనిజఖడ్గ బింబితస్వర్గ
లోకానురక్తారి లోకదుర్దముడు
సరసార్థిజలజాత జలజాతహితుడు
పురుషచింతామణి బుద్ధయాహ్వయుడు
నీకతిభక్తుండు నిఖిలశబ్దార్థ
పాకజ్ఞు డత్యంత పాండిత్యఘనుడు
మరియురామాయణ మర్మమాతండ
యెరుగుమాతని బంపమీకధజెప్ప"

(రంగనాధరామాయణము. పుట-4)

పై నుదాహరించిన పద్యభాగము వలన నాకుగల్గిన సందేహములు.

1. రాజాశ్రితులై, కావ్యరచనే జీవికగా నున్నపండితులు, రామాయణ రచన తాముచేయగలమని ముందుకు వత్తురేతప్ప, ఆరచనోద్యోగము ప్రౌఢపాండిత్యముగల సీకుమారుకే నివ్వశక్యమని చేకూర్చుమని ననరేమో!

2. కుమారుని పాండిత్యప్రతిభ తండ్రియగు విఠలునికి ఆస్థానపండితుల వలననే తెలియవచ్చుట అసంగతముగా నున్నది.

3. ఎంతపాండిత్యకౌశీర్యమున్నా తన్నుగురించి ఇతరులు పొగిడినట్లుగానైన చెప్పికొనుచో రాజాశ్రయమున కెదురుచూచు అట్టికవులు లేకపోలేదు కాని, రామాయణకావ్యములో వేరొకచోట "కులజుండు తనుదానె కొనియాడు కొనునె" (అరణ్యకాండ-పుట 190) యనిన రాజవంశజుడైన బుద్ధుడు అట్టి ప్రౌఢత్వను చేసికొనుటగాని సందేహాస్పదము.

4. కొన్ని విశేషణాలనుబట్టి (సుమనీషి పోషణోత్సుకసుభోన్నతుడు;కవికల్పతరువు;కవిలోకభోజుండు; సరసార్థి జలజాత జలజాతహితుడు; పురుష చింతామణి) ఆశ్రితుడైనకవి ఈ కావ్యమును బుద్ధునిపేర రచించెనాయను సందేహము కల్గును.

5. అసమానమైన పాండిత్యము కల్గియున్నను, శత్రువిచ్ఛేదనచే (ప్రత్యర్థిరాజన్య బలవ్రజపాణి-ప్రత్యర్థి నృపదావ పావకోజ్వలుడు- భీకరనిజఖడ్గ బింబిత స్వర్గలోకాను రక్తారిలోక దుర్దముడు) రాజ్యరక్షణ ముఖ్యముగనుక, రాచరికపు బాధ్యతలలో తలమున్కలగుచున్న విఠలపుత్రునకు- బుద్ధునకె- ఇట్టి గొప్పకావ్యరచన ఏకాగ్రతతో పెద్దకాలము నిర్వహించే వ్యవధి యుండెనా?

6. "కవి సార్వభౌముడు" "కవి పురందరుడు" [illegible] ఘనుడుగా నెన్నికగన్న వాడి రామాయణకావ్యము పూర్వము కొన్నికావ్యములు [illegible]. అందువలననే శాస్త్రజ్ఞులు, పండితులు బుద్ధునే రామాయణ కావ్యరచనకు పూనుమనిరిగదా! ఆజ్ఞాపకై బుద్ధోక్తిపేర (రంగనాథుని పేర [illegible]?

పై ఉపోద్ఘాతమంతటికి వేరొక చిన్నసందేహము క్రింది పద్యమువల్ల కల్గుచున్నది.

ఘనుడు రామరాయబారిగా సుగ్రీవుని వద్దకు పోవుచు సుగ్రీవుకోపించి ఈ విధముగా పల్కినట్లు రచన.

"పటువాడ్బలకంజ యూపంబుగానిలిపి
చటులాశ్వమును పశోత్తరముల్‌చేసి
పటగాత్రమూపులు ప్రథలుగావించి
తరుమ్రుక్‌స్రువ తతులుచేపట్టి
సమరభూదేవికా స్థంముననుండి
యమమంత్రిన్ ప్రియంబెక్కుచుండ
గనియొప్పు వీరాంగకంబులదెల్లు
కొరుగుమనున్న నెత్తుటనేయిగాగ
మహితగుణధ్వనుల్ మంత్రముల్‌గాగ
బహుదానపశ్రేణి పశుకోటిగాగ
వనరిపుసింహనాదప్రముల్ పేర్చి
యనిమిషావళికి నాహ్వానంబుగాగ
విమలనిశాత విశిఖుల్‌మోత
కమనింపుగా సామగానంబుగాగ
ఘనులై రామలక్ష్మణులు కోపములు
మానుగొనంబోక మనుజావభృథ్వి
యాచమ్మ తేతాగ్ని లెయుండనందు
దనుమప్రాణంబుల త్రిదశనాథులుగ
రణమునదనుజేశ్వరు లనమమంచుటయె
ప్రణుతింపగ సోమపానంబుగాగ
ప్రకటరాక్షసవీర పశుపలంబుల
సకలభూతవ్రాత సంతృప్తిగాగ
విభువకసంగ్రామ విపులయజ్ఞంబు
గడునొప్పజేయురాఘవ సోమయాజి.!

(యుద్ధకాండము పుట 858)

ఇంతగా సాగదీసి రాబోవు రావణయుద్ధమును యజ్ఞముతో నుపమించుట యజన యాజనానిరతుడైన కవియొక్క వైదికనిష్ఠా ప్రలోభమేమో! వాల్మీకి రామాయణములో గూడ నిట్టిపోలిక వింతగా నేర్పరించినచో అనువాదాను క్రమణమే కాగలదు.

మాయాసీత తలద్రెటునువిన్న రాఘవుడు మూర్ఛిల్లగా, లక్ష్మణుడు పరితపించుచూ నిర్ధనులుచేయయత్నాలన్నీ విఫలమగుటనుగూర్చి, తమ కడగండ్లన్నీ రాజ్యమునువీడుటవలన కల్గిన లేమిడివల్ల నన్నట్లుగా పలవించును. చాలవిపులంగా ఆర్ధసార్థక్యము, నిర్ధనుల నిరర్ధకత్వము ఇందు నిరూపించబడింది. (యుద్ధ కాండము- పుటలు 523-524) ఇది ఎంతవరకు మూలానుగుణమో! (ధనమార్జయ కాకుత్స్థ! ధనమూలమిదంజగత్! అంతరం నాభిజానామి నిర్ధనస్య మృతస్యచ), సంస్కృత మూలానికి అనువాదమైనా, సీతారాముల సేవలో నిమగ్నుడై, మితభాషియైన లక్ష్మణుడు, రాముడు మూర్ఛిల్లినంత మాత్రమున ఆర్థ నిరర్థకతల పర్యవసానాన్ని గురించి ఉపన్యసించుట సహజంగా లేదు. రాజ్యమును పితృవాక్యాన్ని పాలించుటకై త్యజించినముని నిస్వార్థంతో, సేవానిరతితో వెంబడించిన ఇక్ష్వాకు వంశజుడైనలక్ష్మణుని నోటినుండి పేలవమైన యిట్టి బీదఅరుపులు వెల్వడునా?

రంగనాథరామాయణములో ప్రతిమించిన శృంగార వర్ణన లేవీలేవు. కాని, నాగపాశబద్ధులైన రాఘవులను చూచి సీత శోకించునపుడు, సాముద్రికరీత్యా తన అంగసౌభాగ్యాన్ని, సులక్షణాల నెన్నికజేసి, లాక్షణికులైదువై యుండుటన్న విషయాన్ని విస్తరించి, దానికి భిన్నంగా పరిస్థితులున్నందుకు వాపోవును. ఈ సందర్భంలో తనకు దానుగా తనకచకుచాది వర్ణనము

లాక్షణికులు నిర్ధారించిన రీతినైనా, కవి సీతచే స్మరింపజేయడం ఒప్పుగాలేదు. (యుద్ధ కాండము-పుట 506) మూలానుగుణమైనను ఇట్టి వర్ణన యుచితముగా తోపదు.

ఒకరి రచనమునకు వేరొకరు తమ పేరు పెట్టించుకొనుట నేడు సర్వసాధారణముగా జరుగుచున్నది. జె. బి. యస్. హాల్డేన్ ఇండియాలో పెద్దపెద్ద సైన్టిస్టులు తమవద్ద కృషిచేస్తూ మేధావంతులైన సన్నకారు సైన్టిస్టులను వారి ప్రయోగాలను స్వప్రయోజనమునకై వినియోగించి తాము పేరు ప్రతిష్ఠలు సంపాదించుటను గర్హించెను. అనేకమంది రాజకీయ నాయకులు, తాము ప్రభుత్వము నెరపుచున్న కాలములో, తమ క్రింద పనిచేయుచున్న వారితో వ్యాసములు, ఉపన్యాసములు వ్రాయించుకొని వాటిని సంకలనపరచి తమపేర పుస్తకరూపమున ప్రకటించుకొన్న విషయము నాకు తెలుసును. కేంద్రంలో గాని, రాష్ట్రాలలో గాని మంత్రిపదవి లభ్యమైనంతమాత్రాన తమ కివ్వబడిన పరిపాలన శాఖలో పరిపూర్ణావగాహన వారికి కల్గిందని గాని, తమ క్రింద పనిచేయుచున్న ఉద్యోగుల అండదండలులేకుండా వారు జాతీయ,అంతర్జాతీయ రాష్ట్రీయస్థాయిల్లో అనేకసమస్యలపై చర్చలు ఉపన్యాసములు, వ్యాసములు తమ స్వశక్తితోనే చేయుచున్నారని గాని తలచుట పొరపాటు. విశ్వవిద్యాలయాలలో కూడ, ఆచార్యపదవి నధిష్ఠించువారు తమవద్ద రిసెర్చి డిగ్రీలకై పనిచేస్తున్న వారిచేత తమకు కావలసిన పని చేయించుకొని, గ్రంథరచనకు తగిన సామగ్రి సేకరింపజేసి, రచన కూడ వారిచేతనే గావించి, కొద్ది తీసివేతలు, చేరికలతో తమ పేర గ్రంథములు ప్రచురించుకొనుటకూడ కద్దు. రాజకీయాలలోను, ప్రభుత్వములోను తలమున్కలగుచున్న వారికి గ్రంథరచన చేసే తీరిక, ఓపిక, సామర్థ్యము వారికెక్కడ కుదురును? అమెరికా అధ్యక్షులకు ఛాయా రచయితలు లేరా?

పూర్వపు ప్రభువులు కీర్తికాములు. యశస్సునకై కృతుల గొనుచుండిరి. గుళ్లు, గోపురములు కట్టించి, తటాకములు త్రవ్వించి, భూదానములుచేసి తమ పేర శాసనముల ప్రతిష్ఠించిరి. అట్టి వారలలో కొందరు కావ్యరచనల తమ పేర పెట్టించుకొని, ఆ విధముగా యశస్సు పొందదలచుట 'దుష్కర్మ' మనగాదు. కృతులుగొనుట, కృతులు తమ పేర వ్రాయించుకొనుట, తర తమ భేదములు గల యొక వ్యాపార సరళి. ఆశ్రితుడైన కవి రచించి ప్రభువు పేర కృతియిచ్చి సంభావింపబడుట యొకటి; ఆశ్రయుని పేరనే కృతి రచించి తగిన సత్కారమును పొందుట మరి యొకటి. ఇటువంటి ఏర్పాట్లు లేవని చెప్పుట సాధ్యమా? నేడు మనము కళ్ళార చూచుట లేదా?

దుష్కరమైన రంగనాథ రామాయణ పరిష్కరణలో శ్రీ ప్రభాకర శాస్త్రిగారి కొరిగిన సత్కార మెట్టిది? రెడ్డిగారి అనుబంధ పీఠికలో పింగళివారితో మల్లంపల్లి వారితో పాటు వీరి కృషి స్మరింపబడుటే, ఆంధ్ర విశ్వవిద్యాలయము వారిచే నియమింపబడి చాకిరీ చేసిన గన్నవరపువారి కది కూడ దక్కలేదు. శ్రీ రెడ్డి గారు రచయిత లగుదురుగాక! ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిషత్తుకు ఉపాధ్యక్షు లౌదురుగాక! ఆంగ్ల విమర్శనా పద్ధతులకు గల నిర్దుష్టతను ఆచరణలోని కనువదించలేని విద్వాంసులుగానే మిగిలి పోయిరి! గ్రంథ పరిష్కరణకు తగిన సదుపాయములు కల్పించ లేకపోగా, మీదు మిక్కిలి శాస్త్రిగారిచేత ఆంధ్ర విశ్వవిద్యాలయ పరంగా ప్రతిఫల శూన్యమైన యూడిగము చేయించుకొని, పీఠికలోను శాస్త్రిగారిపై నిగూఢంగా నారసాలు వదలి ఆ పండిత ప్రకాండుని చేత విపులమైన, విమర్శాత్మకమైన పీఠిక ఈ గొప్ప రచనకు లేకుండా చేయడమే కట్టమంచి వారి పర్యవేక్షణ క్రింద జరిగిన గ్రంథ ప్రచురణలో మిగిలినది! చాప చినిగి చదరైనట్లున్నది ప్రయత్న పర్యవసానము.

—o—

లేఖ



[వేటూరివారు తమ మిత్రులగు శ్రీ చల్లా సూర్యనారాయణశాస్త్రి గారికి 1916 మార్చి నెలలో వ్రాసిన లేఖ యిది. ఛందస్సులో సాగినది. కార్డు కుడి చివరన కొంత చినిగినది. సేకరించి పంపినవారు డా॥ చల్లా రామచంద్రశాస్త్రిగారు — సం ॥]

చేరెమీ యుత్తరము బైలుదేరినాడ
కల్గె విఘ్న మొక్కటి. మూడునాల్గునాళ్ళ
దాకను ప్రయాణమగు వీలులేకపోయె
ఉండి తీరుదు మీయొద్ద పండుగునకు;

ముందొవెనుకనో సందేహమందవలదు
పరుగువాడచున్నది చూవె భావమెల్ల
నక్కడకె; ఇంకనేమి వ్రాయ(వలయు)నది?
ముందు రా రాక కుత్తరమం (దుకొనుడు);

అప్రయత్నముగా నిట్టు లతకరించె
(గా)! నియతితోడ వ్రాయు సంగతులు (కావు)
చిత్తగింపుడు-వలదు. మీ యుత్త (రమును)

వే॥ ప్రభాకరము.

యోగవిషయము

ఉపన్యాసము

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[6-8-47 నాడు ప్రార్థనానంతరము గురుదేవు లొసగిన ఉపన్యాసమిది. ఈ ఉపన్యాస పాఠాన్ని సేకరించి దయతో మాకు అందజేసినవారు యోగమిత్రులు శ్రీ కొత్త వేంకటేశ్వరరావు గారు. వారికి మా కృతజ్ఞతలు— సం॥]

6-8-47 ఉదయము గుంటూరునుండి శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి వద్దనుండి శ్రీ గురుదేవుల కొక జాబు వచ్చినది. దానిలో రాబోవు స్వాతంత్ర్య దినోత్సవమునాడు వారందరూ ప్రార్థన జరుపుదురనియు, మీకూ వీలున్నచో నానాటికచటికి రావలసినదనియు. M. N. గారి కుమారుడు కూడా అపుడు ఉండినారు. వారుశ్రీ గురుదేవుల నిట్లడిగినారు. "ఏమండీ మీరు తీరిక గల్గించుకొని ఆ gathering నకు వచ్చెదరా"?

శ్రీవారి సమాధానము :- నేను కడిక్కని యిప్పుడే చెప్పటానికి సాధ్యముకాదు. యోచనచేసి చెబుతాను. గుంటూరులో ఇప్పుడేమి చేస్తారు?

మై. న. కుమారులు:-Independence course చేయదలచుకొన్నారు.

శ్రీ గురుదేవులు :- అసలు మనమొక లక్ష్యము సిద్ధించువఱకూ, ఆ లక్ష్యసిద్ధికై ప్రయత్నము చేయవలసినదే. లక్ష్యము సిద్ధించిన దానిని స్థిరముగా ననుభవించుటకై ప్రయత్నము చేయవలయును. అసలలాంటి కోర్సున్నదా?

మై. న. కుమారులు :- Masters Curses లోనే అటుపంటిది ఉన్నదికదా!

శ్రీవారు :- Political view ప్రకారము Independence వస్తున్నది. యోగమార్గము ప్రకారము Independence నకు వేరు అర్థమున్నది. అది యింకా మనకు లభింపలేదు.

మై. న. కుమారులు :- మనమంతా పోయినా మనతర్వాతి వాండ్లయినా స్థిరముగా నిలవడమునకు మార్గము చూపుటకు వీలుంటుందికదా! శ్రీవారు, ఒక్కరు నిలిచి సర్వము నిర్వహిస్తారనేటకదా చెప్పినది.

శ్రీవారు :- తప్పు! అలా అనుకోవడం చాలా తప్పు.

మై. న. కు. :- శ్రీ CVVవారువారి శిష్యంలో ఒక్కడే నిలుస్తాడనీ, అందఱూ పోతారని అన్నారుటకదా!

శ్రీవారు :- మాస్టరుగారు మొట్టమొదట డిసైపుల్సును ఇన్షియేట్ చేసినప్పుడు వారు అందఱు stand అవుతారనే కాని, పోతారని కాదు చేర్చింది. ఒకనాడు మేమందఱము ఆదుగో ఇదుగో పర్ఫెక్షన్ అని అనుకొంటూ ఏదో ఉబలాటపడుతూ ఉండగా సచ్చితానంద స్వాములవారు శ్రీ మాస్టరుగారి దగ్గఱ

నుండి వచ్చి ఇట్లనిరి. "ఒరే మీరేదో అనుకొంటు న్నారు. తాను చేర్చిన డిసైపుల్స్‌లో నూటికి పదో వంతైనా పర్ఫెక్షన్ వేళకు నిలుస్తారా? నిలువవలె గదా అంటున్నారురా: ఇంకెంత కాలం గడవవలెనో! ఎన్నిమార్పులు జరగవలెనో!" అనిరి. అప్పుడు నేనెంతో కలవరపడితిని. ఆనాడో మర్నాడో శ్రీవారు ఉపన్యాసములో ఇట్లు చెప్పిరి.

'ఇ తవఱకూ నేను మీకేమి జబ్బుచేసినా మందు పుచ్చుకోవద్దనీ, నాకు డిల్లిగామో, జాబో వ్రాయవలసి నదనీ తెలిపితిని. ఇక నేనట్లు మీకు ట్రిట్మెంటు చేయ వీలుండదు. మీ మంచిచెడ్డలు మీరే అనుభవిస్తూ చక్క దిద్దుకోవలసిందే నే నిచ్చేదంతా ఇవ్వడం అయింది. నా మాటలన్నీ అవిశ్వాస్యములుగా అబద్ధములుగా కూడా మీకు తోచే రోజులు వస్తవి. మందులే పుచ్చు కొంటారో మాకులే పుచ్చుకుంటారో ఏమి చేస్తారో మీ మనోనిబ్బరము ప్రకారము చేయండి- ఏమయినా రాబోయే ఆపత్సముద్రమును దాటుటకు మీకు నామీద నిర్వికల్పప్రేమ భక్తివిశ్వాసములు నావగా ఉండును. మీ మనస్సు నాపై నిశ్చల విశ్వాసముతో ఉండగల్గు టకు నేడు కోర్సు ఇస్తున్నాను. ఇది చేయండి. రాబోయే చీకాకులలో నన్ను మీరు నిందించే స్థితి కూడా ఏర్పడవచ్చును మీరేమి చేసినా నావల్ల మీకు మేలే కలుగుతుంది కాని కీడు కలుగదు. నేను విశ్వా మిత్రుడను గాను దుర్వాసుడను గాను వర్తింపను. ఈ యోగమార్గంలో శపించడం అనేది ఉండనే ఉండదు అంతా అనుగ్రహించడమే. ఈ యోగంలో Destructive quality పనిచేయదు.creative qualityయే పనిచేస్తుంది. ఈయోగంలోని వారంతా ఋష్యశృంగులుగా ఉండవలెను గాని, దుర్వాసులుగాను విశ్వామిత్రులు గాను ఉండరాదు. ఇక మీద ఈ యోగంలో చేరినవారిలో ఎవరో కొందఱు Perfection కాలందాకా కంటిన్యూ కాలేకపోవడం మరణించడం సంభవిస్తుంది. వారెవరెవరో నేను చెప్పలేను, అది నాకే తెలియ నియ్యలేదు. ఆలిస్టు కావలెనని MTAను అడిగినాను." ఆలిస్టు ఇయ్యను. నీవు దుఃఖ పడుదువు. వారిని నీ విపుడు నిలుపగల్గిన స్థితి ఉంటే తెలియగోరవచ్చును. అది ఇప్పుడు అసాధ్యము. కాన నీవు తెలిసికోగోరవద్దు. అని బదులు వచ్చినది.' అని చెప్పిరి.

తర్వాత జరిగిన సందర్భములను బట్టి చూడగా ఆలాగు శరీరం విడిచిన వారిలో ముఖ్యులు వారే అయినారు. ఇంకెందఱో అయినారు. కారన్నట్టుగానే అనేకులభావాలు అనేక విధాలుగా మారను మారినవి. వారి శిష్యులలో ఒకరే నిలుస్తారనీ, తక్కిన వారం దఱూ శరీరం విడుస్తారని వారు తలచినారని కాని అట్లు చెప్పిరని గాని- అనుకొనేవాళ్ళు విషయమేమీ ఎఱుగని అనందర్భవాదులు.

రెన్నాళ్ళలో తాను ఫిజికల్ విడవడం జరుగుతుంద నగా రాత్రి 10 గంటలవేళ పో॥ నరసింహం గారిని పిలిపించి శ్రీవారు ఇట్లు చెప్పిరట. "నరసింహం!ఆరం భంలో ఈ యోగసిద్ధి Sixteen లో జరుగుతుంది. నీవొక్కడవు' అని. దీనిబట్టి ఈ యోగసిద్ధి పదు నాఱురు శిష్యులకు కలిగిన తర్వాతనే లోకానికి వెల్లడి అవుతుందని తెలుస్తున్నది మరీ ఇంకొక సందర్భంలో వారు అన్నది, 'నేను ఇన్‌సియేషన్ చేసిన శిష్యులలో ఒక్కడైనా కడతేరితే లోకమంతా కడతేరినట్లే. ఆలాగు ఒక్కడైనా కడతేరే దెప్పుడా అని చూస్తు న్నాను. నేనిక ఈ యోగసిద్ధి నంతనూ మీ ద్వారానే లోకానికి వెల్లడింపవలసియున్నాను గాని నేనుగా చేసే దేమీ ఉండదు. నే చేసేదంతా మీ ద్వారానే' అన్నారు. ఈ మాటకు అందఱు చచ్చిపోతారు ఒక్కడు నిలు స్తాడు అని కాదు అర్థము. శ్రీస్వాములవారితో పదింట ఒకపాలైనా నిలుస్తారా? నిలువవలె గదా అని అను తాపపడ్డ సందర్భం ఆందఱూ జీవించియున్న కాలం. అది 1921 అని జ్ఞాపకం. దానికి నాకిటివల శాస్త్రీయ మయిన సమన్వయము తోచి ఆశ్చర్యము గొల్పినది. అదేమిటంటే ఒకటి పదింటిదాకా రేడియేట్ చేయ గలదు. సూఱు వేయింటిదాకా రేడియేట్ చేయగలదు.

వేయి సర్కంఫరెన్సు అయితే దాని సెంటరు నూఱు-వెయ్యి సర్కంపరెన్సుగా ఫారం చేయడానికి సెంటరులో నూఱు ఉండి తీరవలెను. మాస్టరుగారి శిష్యులు ఇప్పుడు కొందఱు శరీరం విడిచినా మళ్ళీ శరీరంతో అందఱూ నిలువగల్గుతారంటే శరీరంలో పదింట ఒకపాలు ఉంటేనే నిలువగల్గుతారు గదా! ఫస్టున Stand అయ్యేవారు 16 గురు అంటే ఆ తర్వాతవారూ మటికొంద ఱుంటారన్న మాటే! ఏమయినా నూఱ్ఱురో, డభ్భై అయిదుగురో అయినా పర్ఫెక్షన్ నాటికి డిసైపుల్సు ఉండితీరాలి. వారు లోకమునంతను నిలువరింపగలగాలి.

అసలు ఇండిపెండెన్సుకు అర్థము - "ఇన్, డీప్, ఎండ్, ఆన్, సి" అనగా లోపలికి లోపలికి చూచుకొంటూ పోయి బాటమ్‌లో ఈశ్వరుని గుర్తించడము.

ఆ స్థితిని పొందడమునకు గాను మన దృష్టిని అంతనూ సెంటరుకు ఫోకస్ చేసుకొంటూ పోవలయునే కాని అక్కడా ఇక్కడా gathering లేమిటి. సెంటరు ఫారము అయిన తర్వాత విశ్వమంతా stand అయినట్లే. అప్పుడు అనేక వ్యవహారములకు అనేక సెంటర్లు ఫారం కావలసిఉన్నవి. బాపట్లలోనూ గుంటూరులోనూ, రేపల్లెలోనూ మీటవుదామని సత్యనారాయణ ప్రభృతులు జాబు వ్రాస్తే నేను రానని సెంటరుకే వెడతానని బదులు వ్రాస్తిని. సెంటరు అయిన కుంభకోణము మీదికి దృష్టిని కేంద్రీకరింప జేయకుండా ఇదేమిటి. ఏ ఒకడయినా సర్కంఫరెన్సు నుండి సెంటరును బోర్ చేసుకుంటూ పోయి చూడగల్గితే ఇంకా తనతోపాటు ముగ్గుర్ని కూడా చేర్చుకొని నలుగురయి సెంటరును ఫిక్సు చేయగల్గుతారు. ఆనలుగురు నాల్గు నాలుగులను 16 గురను సెంటరుకు చేర్చుకోవడంలో నాలుగుచుట్లూ కుండలినికి ఫారమయి ఫోర్తు డైమెన్షన్ వర్కు సాగి శిష్యులందఱు, తర్వాత లోకమంతా, ఉద్ధారం పొందడం జరుగుతుందనుకొంటాను.

దీని కింపుక వివరణము :- సృష్టి, స్థితి, సంహారములు; భూత, వర్తమాన, భవిష్యత్తులు; ధర్మార్థ కామములు; ధాతువర్గ వృక్షవర్గ జంతువర్గములు: ఆడ్డం, దిగటం, నిలువు అనే మూడు డైమెన్షన్‌లు దాటి నాల్గవ డైమెన్షన్ నిత్యత, అనంతత, మోక్షము, మానవవర్గము, సర్వత అనేవి పరిపూర్తి చెంది ప్రణవ స్వరూపమయిన అకార ఉకార మకారములు సి వి.వి. అయి ఇంకో అర్ధమాత్రకాలము ఇంకో డిసైపిల్ నామాక్షరము కలియడమే ఫోర్తు డైమెన్షన్ వర్కు పూర్తి కావడము. ఇప్పుడు ఫోర్తు డైమెన్షన్ వర్కు జరుగుతూనే ఉన్నది గానిఅది ఇంకా వ్యక్తత పొందలేదు.

అసలు Motherనే మా యావరణ మావరించిందంటే మనమాట సంగతేమిటి? ఆమెగారు మద్రాసులో ఉందామనుకోవడమేమిటి? ఈ భావంతో ఉంటే ఆమెగారికి శాంతి కల్గునా? P. N. ఇంటికి పోయేటప్పటికే ఆయనకామెతో మాట్లాడుటకు సాధ్యముకాకపోయినది. నారాయణ ఆయ్యర్ ఇంటికి పోతే ఆయనకు జబ్బు. వీటన్నింటితో నామెగారక్కడ కొన్ని గంటలకంటే ఉండలేక కుంభకోణమునకు వెళ్ళేట్లు చేయగల్గిన శక్తి ఎవరిది? మాస్టరు శక్తికదా! అట్టి శక్తిని గుర్తించకుండా. సరిగా దాని ననువర్తించక ఆ కుర్రవాణ్ణి (భక్తను) హాస్పిటలులో చేర్చడమేమిటి? యోగమేమైపోయినట్లు? ఆమెగారే షేక్ అయితే ఇతరుల మాటలు చెప్పడమెందుకూ!

సెంటరును, తన్ను సరిగా రియలైజు చేసుకోవడమునకు సరియగు స్థితిలో నుండడము కోసమే కొన్ని కొన్ని విషయాలలో కొందఱి కొందఱినిని గురించి తొందరపడింది. సమయము వచ్చినప్పుడు అదే అర్థమవుతుంది.

మదర్ పుట్టిన స్థలం మదరాసు పెళ్ళి జరిగిన దీవూళ్ళో ఈ యింటిలో; కాపురము చేసినది కుంభకోణములో; కుంభకోణమును సెంటరుగా ఒక సర్కిల్‌ను గీస్తే ఈ వూరూ మదరాసూ సరిగా 150 మైళ్ళ

మూడుచోట్ల నున్నవి. నన్ననేకులు బాపట్ల రమ్మన్నా రేపల్లె రమ్మన్నా నేనెక్కడికీ పోకుండా- కుంభకోణమునకు పోతే పోవలెను. లేదా నేనున్నచోటనే ఉండి ఏదైనా పొందవలె ననే నమ్మకముతో నున్నవాడిని. ఈ మూడుచోట్లా ఆమె పుట్టిన, పెళ్ళి చేసుకొన్న, కాపురము చేసుకొన్నచోట్లు కాబట్టి యీ ఆవిష్టమునకు ఒక పూట మదరాసులో రెండోపూట ఇక్కడా ఉండినాను. వచ్చే ఆవిష్టమునకు కుంభకోణమునకు వెళ్ళుతాను. ఏదైనా! ఎవరైనా పరీక్షను పొందినవాళ్ళను మూడుమునేది మొట్టమొదట కుంభకోణములోనే ఆని నేనుకొంటున్నాను.

అందుకే మాస్టరుగారు కుంభకోణమునుగూర్చి ఒక వైపు మలస్థానములు ఇంకోవైపు మూత్రస్థానము ఉన్న ఒక లోరెవల్‌లో కుంభకోణంలో బ్రహ్మము తోస్తు ఫోన్ రిపేరు చేస్తూ కూర్చున్నదంటే దీన్ని ఎవరయినా నమ్ముతారా" అని నరసింహం గారితో అ'రి. దాన్ని శ్రీ నరసింహం గారొకప్పుడు చెప్పగా తోట్రో నాకు వింత అర్థం గోచరించినది. దానీ నప్పుడే వెల్లడించితిని. మీ దగ్గఱ కూడా అది ఇదివఱకే చెప్పితిని. అది ఆశ్చర్యము గొల్పే విషయము కాదా?

అప్పటికి కాస్మాన్‌లో అనేకముంగు మార్పులు కలిగి తీరుతవి అంటే ఇదివఱకు బ్రిటిష్ వాళ్ళేవో కొన్నిలానెను ఏర్పఱచియున్నారు. రేపీ డొమినియన్ అధికారము మన చేతికిరాగానే జవ్వార్‌లాల్ ప్రధానిగా మన కనుగుణముంగు క్రొత్త శాసనముం నేర్పాటు చేయించపోతున్నాడు. అందరికీ సమానత్వం కల్గించు కాదు. అట్లా ఏ ఒక్కడు Stand అయినా వాడొక్కడే ఆ పదమున ఓగులాడే వాడుగా ఉండడు. లోకము నంతనూ stand చేయించగల శక్తి కలవాడుగా ఉంటాడు. క్రొత్త శాసనము లెట్లా వస్తున్నాయి? బ్రిటిషువా రూరకే మన కిస్తున్నారా? Independence ను మన స్వాతంత్ర్యేచ్ఛ అనే ప్రెషరున కాగలేక ఇస్తున్నారు. అట్లే ఈశ్వరుడు కూడా మన వత్తిడికి ఆగలేక మనకిన్ని శక్తులూ కలిగేటట్లు చేస్తాడు.

అధికార ప్రదానమీ 15 నాటికే గాని పూర్తిగా రాజ్యాంగపు ఆన్ని శక్తులూ మనకు హస్తగతమయ్యే టప్పటికి ఆరు మాసాలైనా పడుతుంది. అంతవఱకు మనమూ పాద్యమినుండి అమావాస్యదాకా డిసెండయి అక్కడినుండి ఒక్కొక్క ఆణువుగా రైస్ అయి పూర్ణమికి కొంత కొంతగా గుర్తిస్తూ 48 మార్చి నాటికి ఆయిల్ పిక్చరును గుర్తిచడమున కాధారమగు పాద మూలనయినా గుర్తించి తీరుతామనే నమ్మకంతో ఉన్నాను. 47 ఆఖరు క్వార్టరు 48 ఫస్టు క్వార్టరులలో నీరియలైజేషన్ ఆయి తీరవలెను.

stand అయినవాడూ మనమందఱమూ అయి మనకనుగుణముగా కాస్మిక్ లాస్‌ను తయారు చేసుకోవలెను. అంతవరకూ మనకిచ్చిన చీటీ ప్రకారము మనము పోతూ ఉండవలసినదే మాస్టరుడిసైపిల్‌సులో 1/10 అయినా Stand అయితే- సెంటరు ఫిక్సయిన తర్వాత సర్కంఫరెన్సులో ఎన్నో సెంటర్లు ఫారమవుతవి. అట్లా ఫారం అయ్యే సెంటర్లలో గుంటూరు కూడా ఒక సెంటరు కావచ్చును. ఆలా ఫారమయ్యే సెంటర్లన్నీ మళ్ళీ సర్కంఫరెన్సులను ఫారము చేసుకొంటవి. సెంటరును రేడియేటు చేస్తుంది. అట్టి దానికిది సహాయభూతము కావచ్చు.

ఆసలింతకూ సరకుండవలెను గదా! ఆ సరకుండే టట్లుగా తయ్యారయేటందుకు ప్రయత్నం చేయాలి గదా! ఆ ప్రయత్నంలో వుందాము — *

Childhood Adventures - Custard Apple

Translation: VETURI ANJANEYULU Telugu Original: VETURI PRABHAKARA SASTRI

[Adventures of childhood is a novel theme which few of the contemporaries of Prabhakara sastri had adopted for writing simple poetry bringingout vividly the child psychology precociousness,the innocent strategems they adopt to escapethe attention of their elders, and the spirit of adventure that characterise their activities. The story about the custard apple (Seetaphal) brings out graphically some of these aspects.

There is another longish poetical work by him which bears the same title - "chinna nati cheshtalu" (Adventures of childhood) which was published in the from of a small booklet.

Here is an English rendering of the story that centres round the custard-apple – Tr.]

One custard apple for a pice
With mother's consent, we brothers
bought one apiece, and ate them.
"Mother ! I crave still for its sweetnees".

"Just a pice will do; the vender is selling
Mother I please buy one more for me.
May be, the fruits will all he sold, sold and sold
Don't delay".

"The custard apple will lead to phlegm,
You will catch cold and fever,
I won't buy": so saying my mother
chided me: she did not buy it
and my desire was unfulfilled.

There was a not a pice in my hand.
Nothing could be done.
I could not suppress, the craving for its sweetnees.
I filled my two pockets with the seeds of the fruit
to play with them.

Seeds, seeds, and no pulp whatsoever.
There was disgust as to what for were the seeds.
Even so, sweetness of the fruit lingered in memory.
How to throw them away ; how to eat them either.

I broke a seed, thinking that the kennel might be sweet.
But it was neither 'badam', apricot nor prune

I took a bite, I spat it out

What a distaste; it was nauseating.

I got annoyed with the seeds.
Threw them helter - skelter.
Only one seed remained in hand
and it created an idea;

The sweet taste of the custard apple
of that day made the mouth water :
the disgust and anger disappeared,
and some other thought emerged.

I thought and thought
with the custard apple seed in hand
it occured to me that in a trice
the seed gave way and
a seedling sprouted out of it,

That the plant had become a tree,
that it flowered, bore fruit and
its ripe fruits I ate to my fill
and tempted my mother ;
"here it is; have it"

Then it self I took the seed
and as if my desire bore fruit,
I sowed it in a safe spot
in the backyard.

When I washed my face, when I washed my feet
when I gargled, it was all in the seed-bed
The sown spot had become
as dear to me as my life.

Verily the seed had sprouted;
I had fathered it.
I began tending the tender plant
like I would an infant.

Turning the earth, manuring
mixing the soil, watering the plant
and getting delight from
the plant that had began to grow.

May be two years were past,
The plant had grown;
put ont tender buds.
I was hopping around the house
hurrahing that it would bear fruit.

Many a flower had fallen:
I was full of misgivings
that the fruit would not emerge.
At last a tiny fruit appeared
for me to nourish it daily with sweet water.

I fed the tree with goat - manure
and sweet water; I tore off
weedy creepers and threw them away
turned the earth without cutting the roots.
The tiny fruit began to grow well gradually.

The fruit was bigger then the one
that I ate at a cost of a pice.
I examined it daily whether it was
green or ripe; and announced
aloud that I would eat that fruit.

My mother saw it: "my son!
with your lucky had the custard apple tree
bore fruit; don't pluck it
it is green and unripe; let it grow
till it ripens"

"When it grows, its pulp - bound seed spaces
widen and become creammed; and
as it ripens, the fruit cracks
and after keeping it for a day
to make it soft; if it is eaten
the next day it would be wondrous sweet".

"Don't pluck the fruit without telling me
the fruit and your desire will
in the end be futile; the ripened
fruit will be delicious; all the brothers
can eat it then,"

Believing my mother I waited
for some days; it remained unripe
without getting split; I could not wait
any longer; boldly I gave it
a knife's thrust.

I told my mother that the fruit had split.
She believed that I told the truth;
"Probably it is ripe, you pluck it then"
she said : I plucked the unripe
fruit which was as hard as wood.

A green fruit, a knife cut;
it has not creviced; why have you
done like this; my son!
it is a useless fruit, I shall throw
it away" said my mother.
"It is my fruit, give it to me"
I said; fie she said and thrust me away.

Without my knowing, she had hidden
The fruit; for finding it I tried all
Possible ways; after searchings and
searching I found it thrust in the
rice bran basket

"Your hidding place has been found"
I said "What an obsession? How
did you find it? it may possibly
become soft because of heat;
don't open and look at it; you stupid !

So said my mother; she did not
realise my haste; she did not
buy the fruit for a pice then;
she does not allow me to eat my fruit,
Parents are a great nuisance to children.

I saw it the next day; it did not
soften; I waited for a half - day
and opened to find it the same;
I waited for some time and opend
it again; however much I waited
it remained the same,
What else is to be done?

I cut a part of the fruit to eat :
it was raw and sour with not an
iota of taste; I threw it away
with red - eyed anger.
My mother noticed calmly
my detestable deed.

"It would have ripened
you have spoiled it; how do you
get on in life if you are in
such haste?
fie; fie; how useless you have become;
you have only to cry
what else can you do"

In this way she got annoyed
and vexed with me; ashamed
I cried bitterly; it was only
my posession that I had wasted
was the pride that loomed large
before me.

Humiliation on one side
pride on the other
unbearable grief withal
that the fruit was spoilt,
these three strands of grief
made my agony and my
bearing unbearable.

That day my father had heard it all.
"useless fellow, you did the wrong thing"
Even before he completed his words,
with anger I said; "It is my plant,
my fruit, I do what I will".
"I have lost my fruit, the loss is only mine;
it is no one's concern," reved I amiss.
"So it is, you stupid; it is only
your tree; but you better know
that you sowed it in my ground".

"Being my son, you are mine;
even so, if any one claims
anything as his; to deserve it
he should have the ability
to safeguard it well; the one
who lacks that ability has no
buisiness to say that a thing is his".

In this manner my father admonished
me slowly and softly without
hurting me, I felt ashmed all
because of the accursed custard apple.

Thinking to atone for my mistake
by study, I opened my lessons at
the lamp light; being good at
Telugu poetry I recited Vemana's
poem many a time.

"Viswadabhirama, Oh vema; listen;
don't do anything in anger,
done in haste it turns into bitterness.
If an unripe fruit is made to fall
does it turnout to be a ripe one"?

"What are you reading? Is it Vemana's poem?
Your study is unavailing; you have
made it meaningless, if you are
intelligent, will you do as you have done?"
so saying my father spelt out the
meaning of the poem.

"I think there is one defect in the poem
father ! may I ask about it?" I said :
"Yes, go ahead" said he.

"For the saw that anything done in haste
will turnout to be bitter, the example
that 'a green fruit, will it become
ripe' is meet."

"What is the illustration for the
maxim 'don't do anything in anger'?
It is not in the poem - that is the defect.
Probably to correct me this poem
has come in today's lesson" I said.

"The disgust that you have spoiled
the custard apple has gone
because this question has occured to you :
May be you will earn renown as a scholar
My son ! study the classics well".

"Discover the merits and defects
in classics; like this even in studies
you may be hasty; always bear
in mind the episode of the custard apple."

My boy! with sound intellect prosper well in life"
"should you become a poet, compose
a poem on this episode; similarly
about the defect in Vemana's poem
that 'in anger one should not act'
support it by a suitable story".

How my father's blessings of that day
have borne fruit I cannot say :
but the custard apple tree that
I planted then has been yielding
many fruits even to this day.

నాచన సోమనాథుని ఉత్తరహరివంశము-సవ్యాఖ్యానము

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[వెనుకటి సంచిక తరువాయి]

సోముని ఉత్తర హరివంశమునకు శ్రీ ప్రభాకరులు తమ చివరి రోజులలో గచ్ఛద్వ్యాఖ్య రచించుట కారంభించిరి. నాలుగాశ్వాసములకు వ్రాసిరి. పూర్తికాక మునుపే తనువు చాలించిరి. వదియువారు సరిచూచుకొని అచ్చుకి సిద్ధము చేసిన ప్రతికాదు. అయినా ప్రామాణికమైన రచన యగుట చేత దానిని ఉన్నదున్నట్లే ప్రకటించవలెనని సంకల్పించితిమి. దానిని చదివి జీర్ణించు కొని అ అంశములనే జోడించుకొని కూర్చిన మరొకరి రచనతో చేర్చి ఆ వ్యాఖ్యను ఆవిష్కరించుట మాకు సమ్మతము కాలేదు. అందుకే ఈ నిర్ణయమిట్లు తీసికొంటిమి. ఎచ్చటనేని చేర్చ వలగిన విషయమున్నచో దానిని స్పష్టముగా తొట్టె బ్రాకెట్లలో [—] సూచింపవలెనని తలచితిమి.

ఇందు శ్రీ ప్రభాకరుల రచన యథాతథముగ ప్రకటింపబడినది. వారి వ్యాఖ్య లేని కావున గాని, ఉన్న కావున గాని పండితు లితరులు చేయి చేసుకొన్నప్పుడు ఆ రచన యొక్క విష్కార మెట్లుండునో సూచించుటకును ఇందు రెండు మూడు పద్యములకు యత్నమున్నది. [బ్రాకెట్లలోని విషయము]. ఈ యత్న మావశ్యకము కాదనియే మా తలపు. అయినను అభిప్రాయ మెరుగుటకై ఈ సంచికలో వాటి నిట్లు ముద్రించితిమి! పండితాభిప్రాయ మెరిగి ముద్రణమున ఉచితమగు విధానము ననుసరించగలము. —సం॥]

వ॥ దేవా! వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

క॥ హరివంశ ప్రథమ కథాం
తరమునఁ గల వింత లెల్లఁ దప్పక మదిలోఁ
దిరమయ్యెఁ గదా మీఁదట
నరవర! యేకథ లోకో వినంబ్రియ మనుడున్. 3

వ్యా॥ హరివంశ ప్రథమ కథ = హరివంశ ప్రథమ భాగము.

[నరవర = ఓ రాజా!, హరివంశ....రమునన్ హరివంశ = హరివంశమను పురాణము సందలి; ప్రథమకథా = పూర్వభాగము యొక్క; అంతరమునన్ = మధ్య; కలవింతలు = కల చోద్యములు; ఎల్లన్ = అన్నియును తప్పక; మదిలోన్ = మనస్సు నందు; తిరము = స్థిరము; అయ్యెన్ కదా = అయ్యెను గదా; మీదటన్ = అటు తరువాత, వినన్ = వినుటకు; ఏ కథ లొకో = ఏ కథలో కదా; ప్రియము = ఇష్టము; అనుడున్ = అనగా.

తా॥ ఓ జనమేజయ మహారాజా! హరివంశ పూర్వభాగమునందుఁ గల చోద్యము లన్నియు నీవు వింటివికదా! ఇకఁపై నే కథలను వినఁదలఁతువు?]

కం॥ జనమేజయుఁ డిట్లను న
మ్మునితో; బలదేవులాఁవు మును విని మఱియుం
దనియదు మది; ముద మొదవఁగ
వినఁ గోరెడుఁ; జెప్పవే వివేకనిధానా! 4

వ్యా॥ 'తనియదు, వినఁగోరెడున్' అను రెండుక్రియలకును క ర్త మది = మనస్సు.

[జనమేజయుఁడు = జనమేజయమహారాజు; ఆ మునితో = ఆ వైశంపాయన మహర్షితో; ఇట్లు = ఈ విధమున; అనున్ = పలుకును-వివేకనిధానా! = వివేకమునకు నెలవయినవాఁడా!; మును = మునుపు; బలదేవులాఁవు = బలరాముని యొక్క పరాక్రమమును గూర్చి, విని, మఱియున్ = ఇంకను; మది = నా మనస్సు; తనియదు = తృప్తి చెందదు; ముదము = సంతోషము; ఒదవఁగన్ = కలుగునట్లుగా; వినన్ = వినుటకు; కోరెడున్ = కోరుచున్నది (మది కర్త); చెప్పవే = చెప్పుము.

తా॥ అందులకు జనమేజయుఁడు వైశంపాయనమునితో నిట్లు పలికెను. 'స్వామీ! పూర్వము బలరాముని పరాక్రమమును గూర్చి వినియు నా మనస్సు తృప్తిని జెందలేదు. ఆ విషయమును గూర్చి యింకను నా మనస్సు వినసిద్ధపడుచున్నది దయచేసి చెప్పుము.

విశే॥ చెప్పుము + ఏ — చెప్పవే.

సూ:- ప్రార్థనాదులం దెదాదు లనుప్రయుక్తంబు లగు. ఏదాదు లనుప్రయుక్తంబు లగునపుడు ముఖ్యునకు వుజీ; రుజీయగు.]

కం॥ ఘనబలుఁ; డుదగ్రతేజుం
డనతుఁ[1] డనంతుఁ డనవిందు మాదిమకథలం
దనుటయు వైశంపాయన
మునిపతి భూపాలచంద్రమున కిట్లనియెన్. (డనఘు[1]) 5

వ్యా॥ అనతుఁడు = నతుఁడు గానివాఁడు, ఒంగనివాఁడు.

[ఆదిమ కథలందున్ = పూర్వకథలయందు; అనంతుఁడు = ఆదిశేషుని యవతారమయిన బలరాముఁడు; ఘనబలుఁడు = గొప్పబలము కలవాఁడు; ఉద్యగ్రతేజుండు = భయంకరమైన తేజస్సు కలవాఁడు; అనతుఁడు = ఓంగనివాఁడు; అనన్; విందుము = వినుచున్నాము; అనుటయున్ = అని పలుకఁగా, వైశంపాయన మునిపతి = వైశంపాయన మహర్షి; భూపాలచంద్రమునకున్ = రాజశ్రేష్ఠుఁడగు జనమేజయునకు; ఇట్లు = ఈ విధమున; అనియెన్ = పలికెను.

తా॥ 'ఆదిశేషుని యవతారమయిన బలరాముఁడు గొప్ప పరాక్రమము కలవాఁడనియు, భయంకరమయిన తేజస్సు గలవాఁడనియు, దేనికిని లొంగనివాఁడనియు నాదిమకథలందు విందుము.' అనఁగా జనమేజయునితో వైశంపాయనముని యిట్లు పలికెను.

విశే॥ ఇందలి రెండవ పాదమున 'అనతుఁ' డనుట 'కనఘుఁ' డని యొక పాఠాంతరముకలదు (అనఘుఁడు = పాపములు లేనివాఁడు). 'అనతుఁ డనంతుఁ డన విందుము' అనుచో సోముని శబ్దాలంకార ప్రియత తెల్లమగుచున్నది.]

శా॥ పాతాళాధిపుఁడైన శేషుఁడె ప్రలంబఘ్నుండు, నారాయణ
ప్రీతింబుట్టిన శంకరుం డని జనుల్ పేర్కొన్నచో నంధకో
ద్భూత స్నేహముఁ గామపాలతయుఁ దప్పుం, దప్పుగా కేమి వి
ఖ్యాతిం బొందఁడె పాండురాంగ మహిమన్ హాలాహల స్వీకృతిన్. ౬

వ్యా॥ శ్రీమన్నారాయణుని మీఁది ప్రీతిచే శ్రీ పరమశివుఁడే శేషుఁడై యవతరించి యా నారాయణునికి శయ్యాభానము చాల్చెననియు, నాశేషుఁడే మఱల బలరాముఁడై యవతరించి సోదరతచే శ్రీకృష్ణమూర్తి నుపచరించెననియు జనులు పేర్కొందురేని; అట్లు పేర్కొనుటకు, అంధకస్నేహము, కామపాలత్వము, బాధకము లగును. ఈ రెండు బాధకము లయిననేమి పాండురాంగమహిమ. హాలాహలస్వీకృతి యన్నవి రెండు (సమానధర్మములు) సాధకములున్నవి గావా? అంధకోద్భూత స్నేహము - అంధకాసురునం దుద్భూతమైన స్నేహము, అంధకుల (యాదవులలో నొకతెగవారు, వారి కంధకుఁడు మూలపురుషుఁడు) యెడ నుద్భూతమైన స్నేహము నని రెండర్థములు శివుఁడే బలరాముఁ డనుట కీయంధకోద్భూత స్నేహము (అంధకాసురునెడ నుద్భూతమైన స్నేహముగలవాఁడను నర్థము చొప్పున బాధకము. అట్లే కామపాలతయును. శివుఁడు కామధ్వంసిగాన కాముని పాలించు వాఁడు అను నర్థము చొప్పున బాధకము ఇక్కడ శ్లేషచే బయి రెండు పదములు శివ బలరాముల యైక్యము చెఱిచినవి. బలరామునకు కామపాలుఁడని పేరు. "కామపాలో హలాయుధః" అమరము [స్వ 29] [కామం స్మరం పాలయతి ఆత్మజత్వా త్కామపాలః, కౌమారుఁడగుట వలన మన్మథునిఁ బాలించువాఁడు] అని వ్యుత్పత్తి. జన్మము మారినప్పు డెవ్వనికిగాని పోలికలు కొన్ని సరిపోలుననుగాని ఆన్నియును సరిపోలవనుట లోకప్రసిద్ధము. ఆ చొప్పున శివుని ధర్మములలో అంధకస్నేహ కామపాలతలు తప్పినఁదప్పినవి గాని పాండురాంగమహిమ, హాలాహలస్వీకృతి యను ధర్మములు పొసఁగియున్నవి పాండురాంగ మహిమన్ = తెల్లనిమేని మహత్త్వముచే (శివబలరాము లిద్దరును దెల్లని మేనువారేకాన) పొసగినది. హాలాహల స్వీకృతిన్ = విషము నారగించుటచే (హాలాహలమునను = మద్యమును, నాఁగటిని స్వీకరించుటచే) [శివబలరాము

లిద్దరికిని] పొసఁగినదిగదా! ఇక్కడ శ్లేషచే నొకపదమే శివబలరాముల కైక్యము కూర్చినది. సంస్కృత మూలమున శేషుఁడే బలరాముఁడయ్యెనని కలదుగాని వారిర్వురు శంకరావతారపురుషు లని స్పష్టముగా లేదు.

"ఆనంతం యం విదుర్నాగ మాదిదేవం మహౌజసమ్" ఆని మాత్రముకలదు. మహాదేవపదము శివపరముగా నిఘంటువులం దున్నది. బలరాముఁడు విష్ణ్వవతారమని యెల్లపురాణములును; సంస్కృతమూల శ్లోకము లీక్రిందివి యిక్కడ జూడఁదగినవి.

'ఆనంతం యం విదుర్నాగ
మాదిదేవం మహౌజసమ్
పురాజే నాగరాజోసౌ
కథ్యతే ధరణీధరః
శేషస్తేజోనిధిః శ్రీమాన్
అకంప్యః పురుషోత్తమః'

పయి పద్యకల్పనము వట్టి కవితాకల్పనమే కాఁబోలును. దానికి 'అంధకస్నేహ, కామ పాల, హాలాహలస్వీకృతి' పదములు స్పోరకము కాఁబోలును ఇం దలంకారము [శ్లేషానుప్రాణిత న్యూనాభేద రూపకము] ఇందును కవి హరిహరుల సామరస్యమును బ్రతిష్ఠాపింపఁ దలఁపుగొన్నాఁడు.

[పాతాళఆధిపుఁడు = పాతాళలోకమున కధిపతి., ఐన శేషుఁడె := అగు నాదిశేషుండే; ప్రలంబఘ్నుండు = బలరాముఁడు ((ప్రలంబుఁడను రాక్షసుని జంపినవాఁడు); నారాయణ ప్రీతిన్ = శ్రీమన్నారాయణునిమీఁది ప్రీతిచే; పుట్టిన శంకరుండు = పుట్టినటువంటి పరమశివుఁడు.; ఆని, జనుల్ = ప్రజలు; పేర్కొన్నచోన్ = పేరుకొనిన యెడల, అంధక ఉద్భూత స్నేహమున్ = (బలరామునికి) అంధకుల యెడ జనించిన స్నేహభావమును (శంకరుఁ డంధకాసురవైరి యగుటచేతను); కామపాలతయున్ = మన్మథుని పాలించుటయును, అనఁగా మన్మథ జనకత్వమును (శంకరుఁడు కామధ్వంసియగుటచేతను) తప్పున్ = (శంకరుఁడే ప్రలంబఘ్నుం డాయెనని తలంచుపక్షమున ఆ తలంపు) తప్పిపోవును; తప్పున్ కాక ఏమి = తప్పిపోయిన నేమి? పాండురఅంగ మహిమన్ = తెల్లనయిన శరీరము యొక్క గొప్పదనమునను (శివబలరాము లిద్దఱును తెల్లని మేనికాంతి కలవారే కావున); హాలాహల స్వీకృతిన్ — హాలా = సారాయమును, హల = నాఁగటిని, స్వీకృతిన్ = స్వీకరించుట యందును (శంకరుఁడు హాలాహలమును, ప్రలంబఘ్నుండు హాలా + హలములను రెంటిని స్వీకరించినవారు కావున), (బలరాముఁడు) ప్రఖ్యాతిన్ = ప్రసిద్ధిని; పొందఁడె = పొందఁడా? (జనవాక్యమున కనుగుణమగు ప్రసిద్ధిని పొందినవాఁడు కాలేదా అని భావము)

తా॥ ఆదిశేషుని యవతారమే యగు బలరాముడు శ్రీమన్నారాయణుని మీఁది ప్రీతిచే బుట్టిన యా పరమశివుఁ డగునని జనులు పేర్కొందురేని దానికి బలరాముని యంధకస్నేహమును, కామపాలతయు బాధకము లగుచున్నవి. అయినను నాతని పాండురాంగమహిమ (తెల్లనిశరీరము గలిగియుండుట), హాలాహల స్వీకృతి (మద్యమును, నాఁగటిని స్వీకరించుట) యనునవి యా పోలికకు సాధకములే యగుచున్నవి.

విశే॥ పరమశివుఁడు అంధకవైరి, కామధ్వంసి, పాండురాంగుఁడు, హాలాహలం భక్షకుఁడు. బలరాముఁడు శ్రీమన్నారాయణునిమీఁది ప్రీతిచేఁ బుట్టిన శంకరుఁ డనుచో శంకరుని గుణములలోని తొలి రెండును నాపోలికకు బాధకములగును. శంకరుఁడు అంధకవైరి. బలరాముఁడు యాదవులలో నొక తెగవారగు నంధకుల యెడ స్నేహభావము గలవాఁడు. శంకరుఁడు కామధ్వంసి. బలరాముఁడు కామపాలుఁడు (కామపాలో హలాయుధః అని అమరము) కాని శంకరుని తక్కిన రెండుగుణములను నా పోలికకు సాధకములుగనే యున్నవి. శంకరుఁడును బలరాముఁడును పాండురాంగులు. హాలాహలస్వీకృతి (శంకరుని పక్షమున హాలాహలమను కాలకూట విషముయొక్క స్వీకారము- బలరామునిపక్షమున హాలా = మద్యమును, హల = నాఁగోటిని స్వీకృతి = స్వీకరించుట) యిరువురికిని సమానమే. ఇచ్చట శ్లేషచే నౌపమ్యము సిద్ధించినది.

మూలమున నాదిశేషుఁడే బలరాముఁడయ్యెనని కలదు కాని వారిర్వురను శంకరావతారము లనుట పేర్కొనబడలేదు. మూలమునందలి యీ వాక్యములు చూడుఁడు.

'అనంతం యం విదుర్నాగ
మాదిదేవం మహౌజసమ్
పురాణే నాగరాజో సౌ
కథ్యతే ధరణీధరః
శేష స్తేజోనిధి శ్శ్రీమాన్
అకంప్యః పురుషోత్తమః'

హరి హరాద్వైతమును ప్రతిష్ఠాపింపఁదలఁచుచే మూలమునకు భిన్నమయిన యీ కల్పనమునకు హేతువుకాఁదగును. అంధక స్నేహ, కామపాల హాలాహల స్వీకృతి పదము లాకల్పనమునకుఁ దోడ్పడినవి.

ఇం దలంకారము శ్లేషానుప్రాణితన్యూనాభేదరూపకము.

వ॥ మఱియును

సీ॥ కడిమి జరాసంధ గంధ సింధురముఁ ద
ద్బంధుమండలి తోన పాఱఁ ద్రోలె
బలిమి[1] నాగాయుత ప్రాణి[2] జగత్రాణి (బలియు[1]) (బాహు[2])
తనయు గదా కేళి దర్పమడఁచె
వీఁకతోడ వరాటవీ ఖేలనమ్మున
ధీరుఁ బ్రలంబ దైత్యుఁ జంపెఁ
దెగువ రాసభరూపు ధేనుకాసురుఁ బట్టి
విన్నాణమున మేను విఱిచి వైచె

నగర పరిఖాపయః పూరణంబు సేయ
సీరముఖమునఁ గాళిందిఁ జీఱి తెచ్చె (జీఱి[3])
మెఱసి మూఁడు లోకంబుల మేటి మగలు
రాయ నేర్తురె యాదవరాము తోడ,

వ్యా॥ ఈ పద్యమున గల పురాణ కథలను హరి వంశమునను, భాగవతమునను, విష్ణుపురాణ మునను, భారతమునను, జూడఁదగును. ఈ పురాణములందును గథలు గొంత భేదముతో నున్నవి. ఇందు హరివంశ కథా విధానమే గ్రహింపఁదగినది. బలరాముని వీర కృత్యములు వయఃక్రమమునుబట్టి చూడఁగా సీసీసపద్యమున 4, 3, 2, 1 చరణములు 1, 2, 3, 4 చరణములుగా మార్పవలసిన వగును. కాని హరి వంశ మూలమున (చూ. విష్ణుపర్వ 120 అధ్యాయము) నీ క్రమమేకలదు. మూలమునఁ గథా సందర్భ వివృతి కలదుఁ గాని యిందది విడువఁబడినది. [చూ. పరిశిష్టము] జరాసంధగంధసింధురమున్ = జరాసంధుఁ డను మదపుటేనుఁగును, నాగాయుత ప్రాణున్ = పదివేలేనుఁగుల ప్రాణబలముగల వానిని, జగత్ప్రాణు తనయున్ = భీమని, వరాఙ్గీభోలకమ్మునిన్ = మేలియరణ్యవిహారమున;విన్నాణమునన్ = కుస్తీ పట్టునేర్పుతో; కుస్తీపట్టు విన్నాణములు-వీని వివరణము పరిశిష్టమునఁ జూచునది [చూ. పరిశిష్టము]

ఈ పద్యమున సోమనాథుఁడు చరణముల మొదల సమానార్థకము లనఁదగిన పదములను 'కడిమి, బలిమి, వీఁక, తెగువ' లను జేర్చినాడు రెండవ చరణమున 'నాగాయుతబాహు' అని పాఠము కలదుగాని "నాగాయుతబల ప్రాణో భీమో భీమ పరాక్రమః" అని మూలముండుటచేతను 'నాగాయుత ప్రాణు'నని కూడఁ బాఠ మగపడుటచేతను, 'జగత్ప్రాణు తనయు'నని తర్వాతఁ గూడఁ ప్రాణపదాన్వయము గాన వచ్చుట చేతను దానిఁ గైకొంటిని. 'నాగాయుతప్రాణు ననిలనందనుఁ బాడుదలవట్టి' (కర్ణపర్వ1ఆ-42 పద్యము).

పరిశిష్టము: (కథావివృతికి)

సంస్కృత హరివంశము 120 అధ్యాయము (అచ్చుప్రతి)

జనమేజయః॥

భూయఏవతు విప్రర్షే బలదేవస్య ధీమతః
మాహాత్మ్యం శ్రోతుమిచ్ఛామి శేషస్య ధరణీధృతః ॥1॥
అతీవ బలదేవంతం తేజోరాశి మునిర్జితమ్
కథయంతి మహాత్మానో యేపురాణవిదోజనాః ॥2॥
తస్యకర్మాణ్యహం విప్ర శ్రోతుమిచ్ఛామి తత్త్వతః
ఆనంతం యం విదుర్నాగ మాదిదేవం మహౌజసమ్ ॥3॥

వైశంపాయనః॥

పురాబే నాగరాజోసౌ
కథ్యతే ధరణీధరః
శేషస్తేజోనిధి శ్శ్రీమా
నకంప్యః పురుషోత్తమః ॥4॥

ఇది సర్వయతి సీసము. ఈ గ్రంథమున సర్వయతి సీసములు చాలఁ గలవు.

[కడిమిన్ = బలముతో; జరాసంధగంధ సింధురమున్ = జరాసంధుఁ డను మదపుటేనుగును; తత్ బంధు మండలితోన్ ఆ = అతని బంధువుల సమూహముతోఁ గూడనే; పాఱఁద్రోలెన్ = తఱుమఁగొట్టెను. బలిమిన్ = బలముతో; నాగ అయుత ప్రాణున్ = పదివేల యేనుఁగుల ప్రాణబలముగల వానిని; జగత్ ప్రాణ కనయున్ = లోకమునకంతకును ప్రాణమైన వాఁడగు వాయుదేవునికుమారుని - భీమని; గదాకేలిన్ = గదా యుద్ధమునందు; దర్పము = గర్వమును; అడఁచెన్ = పోఁగొట్టెను. పీఁకతోడన్ = పూనికతో; వర అటవీ శైల

యోగాచార్యో మహావీర్యో
వేదమంత్ర ముఖోబలీ
జరాసంధం గదాయుద్ధే
జితవాన్‌యో నచావధీత్ ॥5॥

ఐహవశ్చైవ రాజానః పృథివ్యాం పృథివీపతే
ఆన్వయుర్మాగధం సర్వే తేచాపి విజితారణే ॥6॥

నాగాయుత బలప్రాణో భీమో భీమ పరాక్రమః
ఆసక్కృద్బలదేవేన బాహుయుద్ధే వినిర్జితః ॥7॥

దుర్యోధన్య కన్యాంతు హరమాణో న్యగృహ్యత
సాంబోజాంబవతీపుత్రో నగరే నాగసాహ్వయే ॥8॥

రాజభిః సర్వతో యుద్ధో హరమణో బలాత్కిల
తముపశ్రుత్య సంరుద్ధ మాజగామ హలాయుధః ॥9॥

రామస్తస్యతు మోక్షార్థ మాగతోనాలభచ్ఛతమ్
తతశ్చుక్రోధ బలవా నద్భుతం చాకరోన్మహత్ ॥10॥

అనివార్య మభేద్యంచ దివ్య మప్రతిమం బలీ
లాంగలాస్త్రం సముద్యమ్య బ్రహ్మదండాభి మంత్రితమ్ ॥11॥

ప్రాకారవప్రే విన్యస్య పురస్య సమహాద్యుతిః
ప్రక్షేప్తుమైచ్ఛ ద్గంగాయాం నగరం కౌరవస్య తత్ ॥12॥

తదాఘూర్ణిత మాలక్ష్య పురంతుదుర్యోధనో నృపః
సాంబం నిర్యాతయామాస సభార్యం తస్యధీమతః ॥13॥

దదౌశిష్యం తదాత్మానం రామస్య సుమహాత్మనః
గదాయుద్ధే కురుపతింశ్శిష్యం జగ్రాహ తం చ సః ॥14॥

తతఃప్రభృతి రాజేంద్ర పుర మేత ద్విఘూర్ణితమ్
ఆవర్జితమివా భాతి గంగా మభిముఖం నృప ॥15॥

నమ్మునన్ = శ్రేష్ఠమయిన యరణ్యక్రీడయందు; ధీరున్ = ధైర్యశాలియగు; ప్రలంబ దైతేయున్ = ప్రలంబుఁడను రాక్షసుని; చంపెన్ = చంపెను; తెగువన్ = సాహసముతో, రాసభ రూపున్ = గాడిదరూపు దాల్చినట్టి; ధేనుకా ఆసురున్ = వృషభాసురుని; పట్టి = పట్టుకొని; విన్నాణమునన్ = కుస్తీపట్టు నేర్పుతో; మేను = శరీరమును; విఱిచి వైచెన్ = విఱిచివేసెను; నగర...ణంబు-నగర = నగరమునందలి; పరిఖా = ఆగడ్తయందు; పయఃపూరణంబు = నీటిని నింపుట, చేయన్ = చేయుటకు; సీరము ముమునన్ = నాఁగటిమొనచే కాళిందిన్ = యమునానదిని, చీఱి = చీల్చి; తెచ్చెన్: మెఱసి = ప్రకాశించి; మూఁడులోకముల = ముల్లోకములయందలి; మేటిమగలు = గొప్పవీరులు; యాదవ రాముతోడన్ = బలరామునితో, రాయన్ నేర్తురే = ఎదుర్కొనఁగలరా?

తా॥ బలరాముఁడు జరాసంధుఁడను మదపుటేనుఁగు నాతని బంధుసమూహముతోఁ గూడఁ బాఱ ద్రోలెను. గదాయుద్ధమున భీమసేనుని దర్పమడఁచెను. ప్రలంబదైతేయునిఁ జంపెను. రాసభరూపముఁ దాల్చి వచ్చిన వృషభాసురుని మేను విఱిచివైచెను.నగరములోని యగడ్తను నింపుటకై యమునానదిని దననాఁగటిమొనచే జీఱి తెచ్చెను.

విశే॥ సీసపద్యము రెండవపాదమున, బలియు, నాగాయుతబాహు ఆని పాఠాంతరములు. తక్కిన మూడు పాదములయందును కడిమి, వీరతోడన్, తెగువన్ అనుపదము లుండుటచే నీపాదము నను దత్సమానార్థకమయిన 'బలిమి' పదము ప్రయోగించి యుండుట సంభావ్యము. "బలియు" పాఠము

ఇద మత్యద్భుతం కర్మ రామస్య ప్రథితం భువి
భండీరే కథ్యతే రాజన్ యత్కృతం శౌరిణా పురా ॥16॥

ప్రలంబం ముష్టి నై కేన యజ్ఞగాన హలాయుధః
ధేనుకంచ మహాకాయం చిక్షేపనగ మూర్ధని ॥17॥

సగతాసుః పపాతోర్వ్యాం- దైత్యో గర్దభరూపధృత్ ॥18॥

లవణజలగమాం మహానదీ ప్రుతజలవేగతరంగగామినీ
నగరమభిముఖీ యదాకృతా హల విధృతా యమునా యమస్వసా ॥19॥

బలదేవస్య మాహాత్మ్య మేత త్తే కథితం మయా
ఆనంత స్యాప్రమేయస్య శేషస్య సునహాత్మనః ॥20॥

ఇతి పురుష వరస్య సీరిణో బహు విధము త్తమ మన్యదేవచ
యదకథిత మిహాద్యకర్మతే తదుపలభస్వ పురాణ విస్తరాత్ ॥21॥

ఇతి విష్ణుపర్వణి బలదేవ మాహాత్మ్యకథనే వింశ త్యధిక శతతమోధ్యాయః.

కంటెను 'బలిమి' పాఠము యుక్తతరము. అట్లే నాగాయుత బాహు (=పదివేల యేనుఁగుల బాహుబలము గలవానిని) అను పాఠముకంటె 'నాగాయుతప్రాణు' అనుపాఠము శ్రేష్ఠము. "నాగాయుతప్రాణు - జగత్ప్రాణు తనయు" నని తరువాతఁ గూడ సోముని రచనకు సహజమయిన "ప్రాణ" పదాను ప్రాసము గానవచ్చుచున్నది.

పరిశిష్టము (విన్నాణములకు)

శివతత్త్వ రత్నాకరమున అష్టమకల్లోలము తృతీయ తరంగమున విన్నాణముల (విజ్ఞానముల) నిర్వచన మిట్లున్నది.

ఉక్తాన్యస్థాన కాన్యేవం విజ్ఞానాని ప్రచక్ష్మహే
స్వరూపేణ తథానామ్నా విస్తరేణ యథాగమమ్॥
ఆర్ధాఙ్ఘి స్థానకస్థేన మల్లేన స్థూలవర్మణా
పీడనా ముఖదేశస్య విజ్ఞానం స్యాత్తదేవ హి॥
స్థిరా దర్ధాఙ్ఘికస్థానే పాదస్యాకర్షణం బహిః
బహిః పణమితి జ్ఞేయం విజ్ఞానం పాదమోటనమ్॥
తస్యైవ పరివృత్తస్య మోటనే జాగుసి భవేత్
జంఘాభ్యాంచ భుజాక్రాంతౌ తాభ్యాం శిరసి పీడితే॥
పురః కచ్ఛ సమాకృష్టౌ గుడాలం ప్రాణఘాతనమ్
గ్రీవాయాశ్చైవ భుజయోః పాదేనాక్రమణే సతి॥
అన్యజ్ఞాన్వవబన్ధేన కుర్యాదుత్తర డోక్కరమ్
శిరస్థితేన మల్లేన విశ్లేషా యోద్ధతం పదమ్॥
గృహీత్వా సక్థియుగ్మేన కక్షం నిష్పీడ్య పార్ష్ణినా
ఉత్తానజానుదేశస్య కటియన్త్రేణ పీడనమ్॥
పట్టిసం నామ విజ్ఞానం జానుసంధి ప్రభంజనమ్
ఆనేనైవ ప్రకారేణ బాహుసంధి ప్రపీడనమ్॥
ఛడకినామ విజ్ఞానం శాస్త్రవిద్భిః ప్రకీర్తితమ్
ఆదౌ విధాయ తద్బాహ్యోః పూర్వవత్పీడన యది॥
విజ్ఞానమర్ధఛడకి బాహుసంధి ప్రభంజనీ
మన్యాం కక్షే వినిక్షిప్య భుజేనైకేన సంయుతా॥
గలంప్రకోష్ఠేనాపీడ్య తత్కరేణ కరాన్తరమ్
సన్ధౌ ప్రగుహ్య జఠరం సక్థిభ్యాం పరిపీడయేత్॥
హస్తడోక్కరకంనామ విజ్ఞానం జీవఘాతనమ్
అర్ధాంగ స్థానకే స్థిత్వా బాహుభ్యాం మధ్యమున్నయేత్॥
పార్శ్వే సంపీడయేత్ కంఠం కర్షన్నూరూ ప్రజంఘయా
ధనుర్వక్షితి విజ్ఞేయం విజ్ఞానం మధ్యభంజనమ్॥

మూలమున గూడ "నాగాయుత బలప్రాణో భీమో భీమ పరాక్రమః' అని కలదు. 'నాగాయుతప్రాణు ననిల నందను బాడుదలపట్టి' (కర్ణపర్వము1 ఆ-42 ప.)

ఇది సర్వయతిసీసము

శరీరస్థాన విజ్ఞానా న్యమూన్యేకాదశైవ తు
స్థానే కరవలే స్థితా వక్త్రేక్షిప్త్వా నిజోదరమ్॥
పోగ్గమూ భవటం నామ్నా విజ్ఞానంశ్వాసపోధనమ్
ఉరసాపీడనం తద్వద్విజ్ఞానం ముఖపట్టకమ్॥
హస్తద్వయేన వక్త్రస్య విధానం ముసికాహ్వయమ్
స్థిత్వా కరవలే స్థానే మణిబంధస్య మోటనమ్॥
క్రియతేయత్తు తత్ప్రోక్తం ముద్రాకిం కరభంజకమ్
బాహుభ్యాం మధ్యమాక్రమ్య జంఘా మాక్రమ్య జంఘయా
బాహుసంధి విభంగార్థం భజేచ్చరణపట్టసమ్
కరస్య జానుసంధౌచ కరం నిక్షిప్య కంచన॥
జంఘాభ్యా మూరు మాక్రమ్య విదధ్యాల్లోలపాదకమ్
జఠరస్థానకే స్థిత్వా బాహోర్యుత చ పీడనమ్॥
సందంశాకృతి బాహుభ్యాం సందంశం నామ యద్భవేత్
జంఘాం విధాయ మన్యాయాం జానుసంధినిపీడితామ్॥
చూడాం వా పూర్వకచ్ఛాంవా కర్షన్ డోక్కర మాచరేత్
ఊరుభ్యాం పాదమాక్రమ్య పాదౌ నిక్షిప్య కక్షయోః॥
ఆవిధ్య బాహునా జంఘే కుర్యాజ్జవల శంఖకమ్
సారో జవల శంఖస్య పాదస్యైకస్య పీడనాత్॥
ఏవం వక్షఃపట్టనామ విజ్ఞానం పదభంజనమ్
సర్వాంగం పీడయేద్యత్ర మధ్యమాక్రమ్య పృష్ఠతః॥
సుమరిర్నామవిజ్ఞానం సంకోధా దంగ సాధనమ్
ఊరుభ్యాం మధ్యమాక్రమ్య మన్యాం కక్షాంతరే క్షిపేత్॥
జ్ఞేయం గుండగులీనామ విజ్ఞానం కంఠ మోటనమ్
పృష్ఠస్థానక మాస్థాయ బాహూకక్షాన్త నిర్గతౌ॥
మన్యాయాం సంగతంకృత్వా కరశాఖానిబంధనాత్
తాభ్యాం సంపీడయేన్మన్యాం కుర్వంశ్చాధో ముఖంశిరః॥
ఊరుభ్యాం మధ్యమాక్రమ్య యంజ్యా ద్గరుడపక్షకమ్
పృష్ఠస్థః ప్రతిమల్లస్య పృష్ఠ పృష్ఠే భుజం బలాత్॥

ఇందుఁ బ్రస్తావింపఁబడిన పురాణకథలు హరివంశమునను, భాగవతమునను, విష్ణుపురాణమునను, భాగతమునను గలవు, కాని కథలు కొంత కొంత భిన్నములుగా నున్నవి. హరివంశమునఁ గల క్రమము ననుసరించి యిందలి కథలు ప్రస్తావింపఁబడినవి. అందుఁగల కథాసందర్భ వివృతి యిటఁ బరిహరింపఁబడినది.] (సశేషము)

ఆకృష్య వర్తయన్ కుర్యాద్విజ్ఞానం వేపజిం బుధః
జానుసన్ధౌ క్షిపన్ జంఘాం పతిత స్యాప్యవాంగ్ముఖమ్॥
ఉరసా పీడయేత్పాదం తదంగచలనం భవేత్
మన్యాం వక్షోఽన్తరే కుర్వన్ బాహుం గరుడపక్షవత్॥
మధ్యపీడనయోగేన భవేన్మకుటబంధనమ్
ఏక ద్వి త్ర్యంగులం ముక్త్వా కరశాఖాచతుష్టయమ్॥
భర్జ్యతే గుహ్య వర్జం తద్విజ్ఞానం చతురంగుమ్।
బాహునా బాహుమావిధ్య ధృతం వాన్యేన ముద్రకమ్॥
మోట్యతే మణిబంధోయ తద్ విజ్ఞానం తధాభిధమ్
హస్తాపాదౌ చ శీర్షంచ పద్భ్యామావేష్ట్య పీడనాత్॥
విజ్ఞానం తత్సమాఖ్యాతం దోక్కరం సుకుదుంబకమ్
విజ్ఞానా న్యేవ ముక్తాని బంధమోచన కారణమ్॥

చాటుపద్య - మణిమంజరి

(సంకలనం)

—వేటూరి ప్రభాకరశాస్త్రి

సుభద్రార్జున సంవాదము

వినుమా ఫల్గున కృష్ణదేవుఁ డనుపన్ వేవేగ నే వచ్చితిన్
మనుఁడా మాధవునాజ్ఞ మీఱఁ దగునా గంధర్వుఁడే చుట్టమా
కినుకన్మాని యుపేంద్రుఁ గూడి మనుమా క్షీరోదకన్యాయమై
నను మన్నింపుమ మాను వైర ముడుగన్ నాప్రాణనాథార్జునా!

ఓ గంధేభసమాన యాన! యభయం బొప్పారగా నిచ్చితి
న్నాగంగాధరు నంతవానికయిన న్నిం దింతురే యార్తునిన్
యీ గంధింపులకెంతలేదు తరుణీ యిత్యాదికున్ మెత్తురే
యీ గంధర్వుని నీను ఖీరసము లింకేలే సుభద్రాసతీ!

గయునింగాచి పగందుకొంటి వహహా కంసాసురారాతితో
భయమున్ భక్తియు కల్మి చెల్మి యల మున్ పాటించు చిత్తంబునన్
ప్రియభావం దతిధార్మికుండు సమరాభీలుండు వెన్నుండకా
నియతొప్పం గయు నొప్పగించు మిపుడేనిం బ్రాణనాథార్జునా!

ప్రాణప్రాణము ధాత దైవము పరబ్రహ్మంబు పద్మాక్షుడే
జ్ఞానత్వంబులు మాని చూచుకొను మా సర్వజ్ఞ చూడామణీ
క్షోణిన్నింతన రాదుగా హరి కృపా చూపట్టు నేపట్టుగన్
నాణెంబైనను నీతలంపుల తగన్ నాతీ! సుభద్రాసతీ!

ప్రాణప్రాంతుని యిత్తురే తన తను ప్రాణంబుపై వచ్చినన్
క్షోణీశుల్ శిబి దంతరామ నహుషుల్ ఘోషింతురే పోరికిన్
ప్రాణస్నేహము బాంధవంబు గలుగన్ పాటించు చిత్తంబునన్
రాణన్ జ్ఞాతనంబుగాదు హరికిన్ నాప్రాణనాథార్జునా!

స్థిరతేజుండు దయాళుడై మనలమున్ దీవింపనొగాకనన్
కరుణాపూర్ణుఁ చక్రిగాకగలడే కంజాత పత్రేక్షణా
నెరవాదెవ్వరు శౌరితో నెదురె నేనెంతెంతయున్ సత్యమే
నరుడేపట్టను నోడినన్ విజయుడే నాతీ! సుభద్రాసతీ!

కలివా దైవము బాసి వొక్కరునికై కన్నెర్ర గైకొంటివా
కలికి ల్మానుము గొల్ల చెల్లదకటా గాండీవికిన్ న్యాయమా
ఖలవద్వైరము చక్రిన్ నరునకున్ బ్రహ్మాండముల్ తాళనే
నలినాక్షుండు మహానుభావుడుగదా నాప్రాణనాథార్జునా!

కృష్ణలీల

—వేటూరి సుందరశాస్త్రిగారి కృతులు

[ప్రభాకరుల పితృపాదులు సుందరశాస్త్రిగారు ఇట్టి గీతా లనేకం రచించినారు. కందార్థాలూ, దరువులూ, సంవాదాలూ మొదలైనవే కాక బంధచిత్ర కవిత్వమూ చెప్పినారు. ఈ లఘు కృతులే కాక వీరి రచనలలో పేర్కొనదగినవి కదళీమహాత్మ్యము (కావ్యము), కాల కంఠ సీసపద్యావళి (శతకము) అముద్రితములు. క్రమమున వాటిని కూడా పరిష్కరించి ప్రకటింపగలము - సం॥]

నీతానయు చేతా బ్రతుకమే, యశోదమ్మా!
నీతానయు చేతా బ్రతుకమే॥
నీతనయు చేతా లతి
ఘూతూకము కాపూరము
లేతీరూన జేతూమమ్మ
వ్రాతాఫల మేతీరెనా॥ ॥నీతానయుచేతా॥

నిన్నా నాదు చిన్నాకోడ
లన్నా పిన్న కన్నే పున్నె
మున్నాదాని విన్నానంచు
భన్నాసరము మెడనూవేసి
నిన్నే నమ్మియున్నా నానేనే-దాని
చన్నూబట్టి కంగాలించు
కెన్నో జేసెనే యా వాడా మా
యన్నా గారన్ని జూచెనే - రోసమూ చేతగ
దన్నావాని వెన్నూదన్ని
పొన్నామాను మీదా డాగి
యెన్నో వగలు జేసినాడు॥ ॥నీ తానయుచేతా॥

చూడా పనివాడీతాడు
యాడావాని కీడూవేడు
కోడేధూడ తోకానాడు

కోడాల్దాని జడకూ గట్టి
యూడాదీసి తాడూ తోడుతా - యా
దూడానేయ వీడీవడి - గంతూ లేయగా నా
చేడీయాకు మూడీరాక
వేడూకోనగా - నా
తోడా నిపుడె కూడూటాకు
నోడాబడ నూడాదీతు
వేడారంచు నాడీ పరు
గీడే వాడు మారాడాక
కోడేగాండతో గూడూక॥ ॥నీ తానయుచేతా॥

ఉట్టీ పాలచట్టీ తూటు
గొట్టీ నోరు బట్టీ గ్రాగు
నట్టివేళ్ళ నాదూపట్టి
జుట్టూబట్టి కొట్టాబోగ
వట్టూ కొట్టాకు మానెనే - నావంటి కుర్ర
బుట్టూ నీవిట్టూ రమ్మానెనే - ఈలాటి సుతు
నెట్టూగంటి వోయమ్మా - మా
గుట్టూ పోగొట్టీ చను
బట్టీ మోవి నట్టే గరచి
గొట్టే నచ్చోట పూల॥ ॥నీ తానయుచేతా॥

ధరణి వేటూరి జోగి - తనయ సుందరా కవివర
వరహృత్సరసీరుహము - వదలజాలక వ్రేత
తరుణీ మానధనము - లెల్లా చూరాగొని
ధరణి పరిపూర్ణుడాయెను - బీదాలకెల్ల
కోరికల దీర్చబోచెను - భవబంధాముల
బారాద్రోలి చేరాదీసెను
దారూ కాదాకికా
పూరా పరిపాలుడై
మీరి నాగేశ్వరేశు
జేరి మసు బ్రోచునట్టి॥ ॥నీ తానయుచేతా॥

కథానిక:-

తక్రానందస్వామి

—గౌతముడు

[గౌతముడు అనే కలంపేరుతో వేటూరివారు (అక్టోబరు, 1930) ఆనందవాహిని మాసపత్రికలో ప్రచురించిన కథానిక ఇది. ఆరోగ్యవిషయం ఇందు ప్రధానమైన ఇతివృత్తం తక్రానందస్వామి ప్రధానపాత్ర. భాష ప్రామాణికమైన వ్యావహారికం—సం॥]

ఈనడుమ కొంతకాలంనుండి పత్రికలకేమి, ఉపన్యాసాలకేమి, ఆహార సమస్య ప్రధాన చర్చావిషయముగా ఉంటోంది. ప్రకృతి వైద్యులు, వికృతి వైద్యులు, హైకోర్టు జడ్జీలు. సన్న్యాసి స్వాములు ఇంకెందరెందరో ఈ విషయాన్ని చర్చిస్తున్నారు తమతమ జీవిత కాలానుభవములలో, బాల్యముకుండి ఇలువాడికగా జరుపుకొంటూ ఉన్న ఆహారవిధానమును మార్చి కొత్తకొత్త ఆహార విధానములను గూర్చి పరిశోధనలు సాగించి, కొన్ని రోజులో కొన్ని నెలలో లేక ఒకటి రెండేళ్ళో ఆ కొత్తవిధానము తమకు సరిపడ్డట్లు కనుపట్టగానే దాన్నిగూర్చి పత్రికలలోను ఉపన్యాసాలలోను, పలువురు ప్రచండ ప్రబోధము సాగిస్తున్నారు. అందు కొందరు తమకు సరిపడ్డ ఆహార విధానమే సర్వ మానవవర్గముకూ సరిపడదగ్గ ఆహారాద్వైత విధానమని నమ్ముతూ ఇతరులకు ఉపదేశాలు సాగిస్తున్నారు. ఇట్లా బోధించేవారి విధానాలు అన్నీ వొక్క పద్ధతిమీదనే ఉంటే చిక్కులేదు గాని అవి కొన్ని పరస్పర విరుద్ధములుగా విపరీతములుగా కూడా ఉంటున్నై. ఇందులో విశ్వసించ దగినవేవో అవి యెంతవరకువిశ్వసించ దగ్గవో, నిశ్చయించడం కష్టంగా ఉంది.

లవణానంద స్వాములవారు మద్రాసు దయచేసి ఉప్పునీరు సర్వవ్యాధి నివారణము, అఖండారోగ్య ప్రదాయకము, అదే ఔషధాద్వైత సిద్ధాంతమున బీచిలో ఉపన్యాసాలు కురిపించినారు కాని దాన్ని విశ్వసించడానికి పీలులేకుండా విద్వాంసులైన హైకోర్టుజడ్జి వేపా రామేశంగారు, ఆ కాలంలోనే ఉప్పులేని ఆహారం మహారోగ్య ప్రదమని, ఉప్పు తినడంచేతనే అనేక నారోగ్యాలు పెరుగుతున్నవి అని ఒకప్రక్క మహోపన్యాసా లియ్యసాగించారు. స్వార్థమువిడిచి దేశక్షేమానికై తంటాలుపడుతూ ఉపన్యాసాలిస్తూ ఉన్న స్వాములవారిని కాదందామా! మహాపరిశోధకులయిన జడ్జీగారిని కాదందామా! ఏది అవలంబించేది అనే చిత్తపు ఊగిసలాటలో ఇటూ అటూ కొట్టుకుంటూ ఉండవలసిన వాళ్ళమైనాం మాబోంట్లం. ఈ ఇద్దరేకాదు ఇంకాఎందరెందరో ఆహారపథకాలుప్రకటిస్తున్నారు, అవి చూస్తే గుండె గుభేలుమంటుంది. ప్రశస్తమైనవని వారు ప్రకటించిన వస్తువులను ఆయా పద్ధతులమీద ఆరగించ సాగిస్తే రెండుపూటలకే మంచమెక్కవలసిందే నాబోటి గాడు. అదేమంటే ఆవస్తువులు తిని అనారోగ్యపడ్డ నాబోంట్ల అనుభవాన్ని కాదని అనే అధికారం ఇతర్లకెవరి కుంది?

సరే నీకెందుకీ గోల! కష్టపడి పరిశోధనలు జరిపి డక్కామొక్కీలు తిని వారు వారు ఆయా పద్ధతులను

సరియైనదని కనుక్కున్నారు. వారునమ్మిన,వారిఅనుభవానికి వచ్చిన, పద్ధతులను లోకానికి తెల్పుతున్నారు. 'నీకిష్టమైతే నీకు నమ్మకము ఉంటే వాటిలో ఒక్కొక్కదాన్నే అనుసరించి నీపరిశోధనమునకు తానేదేదో నీవూ అవలంబించేది. అంత ధైర్యము లేకపోతే నీతల్లి దండ్రుల నాటినుండి అలవాటై వస్తున్నది, చిన్ననాటినుండి నీకు సరిపడుతున్నదీ ఏ ఆహారమో దానితోనే కాలంగడిపేది. అని యెవరైనా నన్నాక్షేపించవచ్చును కాని, నాకోళ్ళ వాక్కులకేం తెలుస్తుంది.కందిపప్పు ఒకనెల సరిపడితే మరునెల పెసరపప్పు సరిపడుతుంది బెజవాడలో ఉన్నప్పుడు సరిపడే వస్తువులు చెన్నపట్నంలో సరిపడవు. చెన్నపట్నంలో ఉన్నప్పుడు సరిపడే వస్తువులు బెజవాడలో సరిపడవు. ఏ వయస్సులో ఏకాలంలో ఏదేశంలో ఏ వస్తువు తింటే నావొంటికి సరిపడుతుందో నాకు తెలియదు. మామూలు తిండిలోనే అనేక మార్పులు చేస్తూచూస్తూ ఉంటాను. ఈ పరిశీలనలవల్ల తంటాలే యెక్కువవుతున్నై గాని ఆహార విషయంలో రాదారిబాట నాకు దొరకలేదు. తినబడే వస్తు తత్త్వమూ తెలియదు. తినే శరీర తత్త్వమూ తెలియదు తెలియని శరీరంలో తెలియని ఆహార వస్తువులను పడవేసి, తెలియని వికారములను అనుభవిస్తు 'నడ్డియెద్ద చేనబడ్డట్లు' కొట్టుకాడడంగా వుండిగాని నిరపాయమయిన ఆహారమార్గమిదీ అని నాకేమీ ఇప్పటికీ తెలియకుండా ఉంది. అజీర్ణమనీ, జ్వరమనీ, తలనొప్పిఅనీ, ఏవేవో అనారోగ్యాలు అప్పుడప్పుడు నన్ను బాధిస్తునే ఉన్నై- ఓవైద్యుడిదగ్గిరకి వెడితే ఓమాట, ఇంకో వైద్యుడిదగ్గరకు వెడితే ఇంకోమాట ఒకరో దానికి మందియ్యాలంటే ఇంకోరు ఇంకోదానికి మందియ్యాలనడం! చివరకు ఆదీ ఇదీ కాకుండా ఇంకోవిధంగా జబ్బుతేలడం! ఎట్టకేలకు ఈశ్వరానుగ్రహంచేత (అంతే అనాలి!) జబ్బు తగ్గడం. అనవసరపు మందుల వాడికలవల్ల కొత్తవికారా లేర్పడడం చివరకేదో స్వంతపు కూరగాయ వైద్యాలవల్ల వాటిని నివారించుకోవడం. ఇటువంటి చీకాకులతో మళ్ళీ వైద్యుడిదగ్గిరకువెళ్ళి ఏవేవో మందులు పుచ్చుకొంటూ డబ్బు వదలించుకొంటూ జబ్బు మెదలించుకొంటూ ఉండే నాకు చీకు చింతలేని నిర్దోషమైన ఆహార విధానం ఏదైనా దొరికితే బాగుంటుందని, ఆశపడడం అట్టి దెవరైనా బోధించేవారు వచ్చినారంటే వారి సదుపదేశాలని వినవలెనని కుతూహలం కలగడం, యుక్తమేకదా!

కాని నేనుమాత్రం ఈ విషయంలో సంపూర్ణంగా వివేకం కోల్పోలేదు. లవజ్ఞానంస్వామివచ్చి ఉపన్యాసాలిచ్చేరోజులలో నేనెప్పుడూ ఆయన పోధల వినబోలేదు. ఉప్పునీళ్ళుత్రాగుతూ ఆవస్థ పడడంకంటె కొంత జబ్బున్నా నోటికి రుచికరమయిన ఆహార పదార్థాలతో కాలం గడపడమే మంచిదని ఆ మందుకంటె జబ్బే నయమనీ, నేననుకొన్నాను. ఉప్పులేని చప్పిడి తిండిని గురించి కూడా అట్టే తలచుకొని దాని గుణాగుణాల్ని గుర్తించడానికైనా నేను యత్నించలేదు. ఇతరులు బోధించే ఆహార విధానాలతో "ఆత్మనస్తృప్తి రేవచ" అనే వాక్యాన్నికూడా జోడించి చూస్తూ ఉండడమే కాని సంపూర్ణంగా నా అభిరుచులను చంపుకోవడం నాకిష్టముకాదు. ఆత్మాభిరుచికి కొంత విలువ ఉంటుందని నమ్మకము.

వెనుకంటికి పదేళ్ళకిందట గాంధిమహాత్ముని శిష్యుడొకడు ఆన్నం కూరగాయలు, మానివేసి, మహాత్ముని వలె వేరుశనగపప్పు బెల్లంమజ్జిగ ఆహారిస్తూ వచ్చుచుండెను. పది పన్నెండు రోజులు గడచినై. ఒకనాడు రాత్రి వేరుశనగపప్పు బెల్లం,తిని పడకవేశాడు పంతులు రాత్రి రెండుగంటలకు ఉభయద్వారాలు విడివడ్డై. ఆకాశవిమానాలమీద దొర్లుతున్నా నంటాడు. కళ్ళు తిరుగుతున్నై అంటాడు. నలుగురం పట్టుకొని మంచానాదిమి పట్టి రాత్రి గడిపినాము.తర్వాత వారంరోజులకు గాబోలు పంతులు బాగుపడ్డది. గంధిగారి శరీరతత్త్వమెట్టిదో తమశరీర తత్త్వమెట్టిదో ఆయన ఆపద్ధ ఎంతమోతాదు తినేవాడో మొదలయిన విషయాలేవీ గమనించకుండా,తన అభిరుచిని గుర్తించకుండా వే

శనగ పప్పుతిని ఆపంతులంత ఆవస్థపడ్డాడు. ఇటువంటి అనుభవాలు చాలాచూచే నేను, ఆహారవిషయంలో నా అభిరుచులకు కూడా విలువ ఉంచసాగించా.

* * *

వైశాఖపూర్ణిమ, సాయంకాలం మద్రాసు తిరువల్లిక్కేణి బీచి తిలకు ఘట్టంలో "త్రికాలానందస్వామి'గారు ఆహార విధానాన్ని గూర్చి తమఅపూర్వ పరిశోధనలను వెల్లడిస్తారని, వీరు కనిపెట్టిన ఆహార విధానం సర్వజన సమ్మతమై ఉన్నదని, కర్పు తక్కువ అనీ, సర్వ వ్యాధులను పోకడస్తుందనీ, పేపర్లలో ప్రకటనలను చూచి, 'త్రికాలానందస్వామి' అనే పేరునుబట్టి ఆ విధాన మేదో మజ్జిగతో సంబంధించి ఉంటుందని అనుమానించదగి ఉండడంచేత, నాకు మజ్జిగ అత్యంత ప్రియమైనది కావడంచేత, కానీ చూతామని బీచికి వెళ్ళాను.

ఎత్తైన బల్లమీద కడవెడు మజ్జిగ, ఒకలోటా, ఉన్నది. త్రికాలానందస్వామిగారు నడుమునడుమ గ్రుక్కెడు గ్రుక్కెడు తేటనీరు మజ్జిగను ఆరగిస్తూ దాని మహిమనుగూర్చి ఉపన్యసిస్తున్నారు.

త్రికాలానందస్వామిగారి వయస్సు ఇంచుమించుగా ముప్పదియైదు నలువది యేండ్లుండును. రవీంద్రనాథ ఠకూరుగారువలె ఆయన సానిటోజన్ మొదలయిన విలువగల వైదేశి కాహారములు తీసికోని వాడయినను, ముఖచ్ఛాయ, మిసిమి రాగూరును బోలియుండెను. మంచి మంచి కేశవర్ధక తైలములు తడవి సంరక్షింప బడ కున్నను స్వాములవారి గడ్డమీసములు, ఠగూరు గారి గడ్డము మీసముల మీటియున్నవిగాని అందొక్క వెండ్రుకైన నరయలేదు. అరవిందఘోషమహర్షివలె ధూమపానాద్యత్తేజక పదార్థసేవ లేకున్నను, స్వాముల వారి చూడ్కులు మంచి తేజస్వంతములుగా నున్నవి. లవణానందస్వామి శరీరారోగ్యము గంధిమహాత్ముని మనోబలము, ఆయనయందు వ్యక్తమవుచుండెను. ఆయన స్వరూపము ప్రేక్షకుల చిత్తముల నాకర్షించు నదిగా నుండెను. అంతకంటె, ఆ వేసవికాలమున ఆయన దగ్గర కడవలో నింపబడియున్న నీరుమజ్జిగ మరియు జనాకర్షముగా నుండెను.

* * *

సహోదరులారా! పసితనమునందే నేనీ ఆహారాద్వైత విధానమును భగవదనుగ్రహమువల్ల గుర్తింప గలిగినాను. మాతల్లిదండ్రులు, బహుసంపన్నులు. పాలుమీగడలతో పెరుగుతో, ఇంకా ఇతర మధుర పదార్థములతో నాకు ఆహారము పెట్టేవారు.ఆవి నాకు ఏమాత్రము సరిపడేవిగావు పండ్రెండేళ్ళ యీడువరకు అనుచితాహారమువలని అనారోగ్యముతోనే నేను బాధ పడుచుంటిని. మఱియునాకు గృహస్థ ధర్మముమీద, రాగభోగాదులమీద ఆ వయస్సుననే విరక్తి మితిమీఱి ఏర్పడెను శరీరానారోగ్యము తీవ్రముగా ఉండెను. ఒక వేసగికాలమున త్రోవనేగుచు దప్పివాని నేనొక చలిపందిరిలో నీరుమజ్జిగ పానీయమును ద్రాగిలిని. ఆనాడు నాయారోగ్యమెంతో అనుకూలముగానుండెను. దినదినమున నే నాచలిపందిలి కేగి నీరుమజ్జిగ త్రాగుచుంటిని. వారము రోజులకే నా యనారోగ్యమెల్ల తొలగెను. ఒక నెలకే నే నితరాహారపదార్థముల నన్నింటిని వర్జించి నీరు మజ్జిగ మాత్రమే యాహారముగా గైకొన గల్గితిని. అప్పటినుండియు నాయారోగ్యము చెక్కు చెదరకుండెను

గోగర్భము, భూగర్భము, ఆతి పవిత్రమయినవి.

గోగర్భమునుండి లభించిన క్షీరము మిక్కిలి పవిత్రమయినవి. కాని అందుమీగడ కొంత యనారోగ్య జనకము. కావున అది వర్జింపదగినది. ఆవుపాలను చక్కగాకాచి, తోడుపెట్టి భూగర్భమంచలి ఊటనూతి మంచినీరుపోసి చిలికి మజ్జిగచేసి, వెన్నను తొలగించి, నీరుమజ్జిగగా చేయునది. ఒక పూట పులియనిచ్చునది. ఇంగువ, జీలకర్ర, ఉప్పు, శొంఠిపొడి. కరివేపాకు

పీనినిగూడ కొంచెము చేర్చునది. ఈలా తయారుచేసిన పానీయము మిక్కిలి యారోగ్యప్రదమైనది. ఇతరాహారములేమియు గైకొన నక్కరలేదు. నేను ముప్పది యేండ్లుగా నీపానీయముతోనే చెక్కుచెదరని యారోగ్యముగలిగి మంచి మనశ్శక్తి గలిగి జీవించుచున్నాను. (అని యాయన లోటా నీరుమజ్జిగ త్రాగెను.) సోదరులారా! మీరును రుచిచూడవచ్చును. ఇదిగో త్రాగి చూడుడు, అనుచుండగా ఒక్క పెట్టున నలుగురైదుగురు చేరబోయి, ఆపానీయము నారగించిరి. వేసవికాలము, వైశాఖపూర్ణిమ. అప్పుడు ఆపానీయమెవ్వరికి ప్రియముకాకుండును తోడనే గొల్లుమని ముప్పది నలుపది మంది రేగి ఆ కడవమీదికి దూకిరి. ఆపానీయమును వారు త్రాగ గల్గిరో లేదోకాని, ఆకడవ పెంకులు, దూరానకూర్చున్న నామీదికి వచ్చి పడినవి. అల్లకల్లోల మెక్కువైనది.

నామనసులోనూ చీకాకెక్కువైంది. చెన్నపట్నంలో తగినంత ధనసంపత్తి లేకపోతే మంచియిల్లు, మంచి భోజనం దొరకదు. సన్నకారు సంపారులకు మురికి గొంది కొంపలు, మురికినెయ్యి (ఇటీవల నెయ్యే దొరకడంలేదు. మారువా అనే వేరుసెనగ నెయ్యే.) నిస్సారపు మరటియ్యం ఇటువంటి పనికిమాలిన తిళ్ళతిని ఆడుగడుక్కూ అనారోగ్యపడడంకంటె శ్రీఘ్రంగా ఆవన్నీ మానివేసి, తేటమజ్జిగతోనే జీవయాత్ర గడపసాధ్యమైతే ఇదే ఆరోగ్య ప్రదమైతే ఇంతకంటె సుఖోపాయం ఇంకేముంటుంది? వట్టినీటిమజ్జిగకు జీవనాధారమయిన శక్తినిచ్చే సామర్థ్యంకలదా? నాలుగురోజులు తాగేటప్పటికి, జలుబో జ్వరమో సాగించి ఉన్న గోడుకూడా ఊడ్చిపెట్టుకు పోతుందేమో! ఈ చింతరేగి ఎమిచేయడానికి తోచదయ్యెను.

సభ చెదరిపోయింది. వ్యాకుల మనస్సుతో నేను చల్లదనంకోసం సముద్రతరంగాల దరికి వెళ్ళితిని. అప్పుడే సముద్రగర్భమునుండి పూర్ణచంద్రబింబము పొడముతున్నది. ఆదృశ్యము నేత్రానందమై శరీరము మరపిస్తున్నది. హృదయ సముద్రములో యోచనలు శిలాపాతములవలె లోతులోతుకు పోతున్నై. ఇంచుక నిమీలిత నేత్రుడయితిని. బయటజూచిన సముద్రము చంద్రోదయము నాలోనే కానవచ్చెను. చంద్రబింబములోనుండి యొక దివ్యజ్యోతి నాయోచించుచున్న విషయములకు బదులుపదేశించు చున్నట్లుగా నాకిక్రింది విషయములు గోచరింప దొడగెను:-

ఓయీ! అద్వైతము సిద్ధాంతమయినను అది సృష్టిలో ప్రత్యక్షముకాలేదు. జాతిభేదములు, మతభేదములు, దేశభేదములు, కాలభేదములు, శరీరభేదములు, వస్తుభేదములు, వాని గుణభేదములు, ఇత్యాదిభేదములు ప్రకృతి కల్పితములు. ఈ ప్రకృతిని జయించిన పురుషుడుగాని యీభేదముల కతీతుడుకాజాలడు. నీకిప్పుడు చీకాకు గొల్పుచున్న యాహార విషయమునే చూచుకొనుము. నీకు బాల్యమున సరిపడిన యాహారము యౌవనమున సరిపడదు. ఆది వార్ధక్యమున సరిపడదు. ఒక ఋతువులో సరిపడిన యాహార మింకొక ఋతువులో సరిపడదు. ఒక జాతికి సరిపడిన యాహార మింకొక జాతికి సరిపడదు. బ్రాహ్మణుని యాహారము శూద్రునికి, శూద్రుని యాహారము బ్రాహ్మణునికి సరిపడదు. ఒక దేశపు ఆహారమింకొక దేశమునకు సరిపడదు. గోధుమరొట్టెలు మధుర భక్ష్యములు ఆహారించు మహారాష్ట్రులకు కారము ప్రధానముగాగల యాంధ్రభోజనము సరిపడదు. ఆంధ్రుల కామధుర భోజనము సరిపడదు. కృష్ణా, గుంటూరు, జిల్లాల తెలుగువా రారగించు గడ్డపెరుగును తంజావూర్ జిల్లా యరవవా రారగించిరేని మర్నాడే యామ జ్వరముతో మంచము పట్టుదురు. ఆరవవారి లొడలొడచారు ఆంధ్రులకు ఆపోవదు. బళ్ళారి జిల్లావారి జొన్నరొట్టెలను గోదావరి జిల్లావా రరిగించుకోజాలరు. ఆయాదేశముల శీతోష్ణస్థితులనుబట్టి ఆక్కడక్కడి ప్రజల పనిపాటులనుబట్టి యాహారభేదము లీశ్వరతంత్రములవలన నేర్పడినవి. ఇతర భేదములెల్ల నట్టె యుండగా ఒక్క యాహార భేదముమాత్ర మెట్లు తొలగిపోగలదు? రాగ

ద్వేష దూరుడై లోకవాసనల నడచుకొన్న విరాగి ఉప్పలేని చప్పిడితిండి తిని జీవితయాత్ర గడపగల్గును గాక! రాజభోగాలసులై మహోన్నతోద్యోగములలో మెలగుచు నిరంతర మనఃపరిశ్రమను జరుపు లౌకికులు చప్పిడికూడుతిని శరీరశక్తిని సంరక్షించుకోజాలుదురా? ఇంతకును లోకప్రవృత్తి యల్పజ్ఞులయిన మానవ మాత్రుల చేతులలోనే ఉన్నదన్న యహంకారావేశమీ యవకతవకల కెక్కువ కారణమగుచున్నది. నిత్య సత్యమయిన యీశ్వర తత్త్వమొక్కటి సర్వత్ర స్వయంగుప్తమైయుండి ఈలోక తంత్రమునెల్ల నేవో పరమ ప్రయోజనము నుద్దేశించి, జీవులద్వారా జరపించు చున్నదన్న యెరుక లేకపోవడముచేత పై యహంకార మావేశించుచున్నది. ప్రతిమానవునిలోను గుప్తమై అవ్యక్తమై ఈశ్వరాంశమగు చైతన్యము జ్వలించుచున్నదిగాన సత్యజ్ఞానానందాభి రతుడై మానవు డంతరాత్మ రానాధించుచు తదుద్బోధముల గమనించుచు జీవితయాత్ర గడుపుకోదగును. త్రికానందస్వామికి త్రికము ప్రియమై యాయన జీవిత యాత్ర కది చాలిన యాహారమై యుండుట యుక్తిమే కాని యెల్లవరకు నది యట్లు సరిపడుననుట సరిగాదు. ఈ జన్మపు అభిరుచులకు పూర్వజన్మవాసనలు కారణ మవుచుండును. త్రికానందస్వామి త్రిక మాత్రాహారు డగుటకు పూర్వజన్మ సంస్కారము కారణము. అది వినుము:-

త్రికానందస్వామి పూర్వజన్మమున ఆంధ్రదేశమున నొక మహారాజై వెలసి ఉండెను. అతడు మహాభోగి. మహాత్యాగి. మహావిద్వాంసుడు. అఖండైశ్వర్య మనుభవించువాడు. అతడు అనురూప, పరమసాధ్వి, అయిన సహధర్మచారిణి దుర్మరణము పాలగుటచే అతి ఖిన్నుడై ఐహిక జీవితమునే అసహ్యించుకొనెను. అల్పకాలముననే తన శరీరయాత్రను ముగించుకోగోరి యాతడు ఒడలెరుగని మధుపాన గోష్ఠిలోను, విలాసినీ వ్యాసంగములోను మునిగితేలుచు తన భార్యావియోగ దుఃఖము కెలకవేయనీకుండ వర్తింపదొడగెను. రేయుం బవళ్ళు శరీరభావము కలుగనీయ నంత తీవ్రముగా సారాయముల త్రాగుచు, పదులకొలది విలాసినీపురుషు లను విలాసినీ స్త్రీలను తనగోష్ఠి నెడబాయనీయక ఆనందతాండవ మాడదొడగెను. ఆనాటి శ్రీకృష్ణ మూర్తి రాసక్రీడలు జలక్రీడలు నా మహారాజు విపర్యాస క్రీడల కీడురానివై యుండెను. ఈ యానంద తాండవముతో నా మహారాజును, గోష్ఠి వారును మహోన్నతములగు కొండలమీద, ప్రాసాద ములలో, కొలకులలో తమ స్వైరవిహారము లితరు లెరుగ వీలులేకుండ గొన్నాళ్ళు వర్తిల్లిరి. మహారాజు శరీరత్యాగము నపేక్షించిన వాడుగాన విపరీత విశృం ఖల వర్తనుడై యుండెను. అతి పానాతి విహారములచే నాయనకు తాపజ్వర మేర్పడెను. వీనుగుమీద నెక్కి కొండలు దిగి తన రాజధానికి విచ్చేసెను. ప్రమద వనము చేరువ జ్వరాతిరేకముచే నేనుగుమీదనుండి క్రిందికి బడెను. జ్వరము మరియు ముమ్మరమయ్యెను. రాచనగరికి చేరెను. ఆస్థాన వైద్యులు వైద్యోప చారములు చేయగోరిరి. అంగీకరింపడయ్యెను. ఆస్థాన విద్వాంసుల బిలిచి యవసానకాలమున వర్తింపవలసిన తెరగు తెలుపుడని వేడెను. వారు "మహారాజా! కోరిక లేవియు గడమలేకుండ తీర్చుకొనవలసినది. భగవంతు నిపై చిత్తము నిలుపుకొనవలసినది" అనిరి. మహా రాజించుక కనుమూసి తనకోరిక ఏదోగుర్తించెను. అతిపానముచే గుండెలుమాడి జ్వరము మహాతాపము దుర్భరముగా నుండుటచే నాయన కప్పుడు నీరిమజ్జిగ మీద మనసుపాకెను. ఇహలోకమున నా మహారాజు కాంక్షించునది నీరుమజ్జిగ యొక్కటి తప్ప వేరేదియు నప్పుడు లేదయ్యెను. తోడనే భృత్యుల కాజ్ఞాపించెను. వారు వెండిగంగాశమునిండ నొంటిపొడి జీలకర్ర ఏలకులు, ఉప్పు, నిమ్మపండ్లరసము కలిపి ప్రశస్త మైన నీరుమజ్జిగను తయారుచేసి కొనివచ్చిరి. లోటా తీరగా లోటాచొప్పున వారానీరుమజ్జిగ ముంచియిచ్చు చుండిరి. ఆప్యాయమానముగా మహారాజు త్రాగుచుం డెను. త్రాగినకొలది దప్పి హెచ్చుచుండెను. జ్వరము

హెచ్చుచుండెను. కడుపుబ్బుచుండెను. ఆరబిందెడో బిందెడో ఱాళ్ళపుటి కింకను తృష్ణాశేషముండగానే జీవితము నిశ్శేషమయ్యెను. మూలివంకరపోయెను ప్రాణము నిలిచిపోయెను.

సర్వభోగములను అనుభవించి సర్వవాంఛితములను తీర్చుకొన్న ఆమహారాజే నీరుమజ్జిగమీది తృష్ణాశేషముచే నిర్వికల్ప తత్కానందస్వామిగా జన్మించినాడు. ఈ జన్మమున నాతడు కోరదగినది నీరు మజ్జిగకంటే వేరేమియుకాదు. పూర్వజన్మ సంస్కారమునుబట్టి అతనికి నీరు మజ్జిగ ప్రియమయినదిగాని యదియే యెల్లరకు నెట్లు ప్రియమగును? ఎవరెవరేయే సంస్కారములతో నిహమున జన్మమందిరో ఆయా సంస్కారముల కనుకూలమయిన యాహార విహారములుగలవా రగుదురు. ఆరోగ్యారోగ్యములు; సుఖదుఃఖములు ఒక్క యాహారవిధానము మీదనే యాధారపడియుండలేదు. నీ విందునుగూర్చి యధికముగా చింతపడవలదు. నిర్మల చిత్తముతో అంతరాత్మ నారాధించుచు, అంతరాత్మ ప్రేరితములయిన యభిరుచుల నణుసరించి దేశ కాల కుల వయస్సాలభ్యాది ధర్మములకనుకూలమయిన ఆహారమును గైకొనుచుండువారికి సర్వరోగములు ఒక్క సూత్రమున బద్ధమై నిలువదనికాదు రాదేదు.

పైయుద్బోధము నందుకొన్న యానందముచే నుప్పొంగి యీ యాంతరజ్యోతికి నేనేదో విధేయతాభివాదోక్తులను పలుకబూనితిని. నా ప్రక్కనే నిద్రింపక నన్నుపరిచయించుచు కాచుకొనియున్న నామిత్రుడు తాతాచార్యులుగారు నాచేతి నాడిని పరీక్షించుచు జ్వరోద్రేకముచే తబ్బిబ్బు మాటలాడు చున్నాడు. జ్వరము నూటనాలుగు డిగ్రీలకు తక్కువుండదు అనుచుండెను.

కన్నుదెరచి చూతునుగదా అది మాయిల్లు, రాత్రి రెండుగంట లప్పుడే టక్కు టక్కుమని ప్రొద్దెను వారమురోజులనుండి తీవ్రమయిన జ్వరముచే నేను బాధపడుచుంటిని. నాటిరాత్రి యాహార నియమమును గూర్చి నామిత్రుడు నేను కొంత యేమోమో చర్చించుకొంటిమి. జ్వరోద్రేకములో తత్సంబంధమగు కథాప్రపంచమే సృజింపబడెను మెలకువ కలిగిన పిదప పైకథా సృష్టినెల్ల మిత్రునకు దెలిపితిని.

నాజ్వరమునకు మామూలు ఆహారము కొన్నాళ్ళనుండి మాని, కొబ్బరికాయలు మొదలుగా అపక్వాహారము నారగింప నారంభించుటచే కలిగియుండవచ్చునని, తర్వాత ననుమానించి క్రమముగా మామూలు తిండికి తిరిగితిని ఆరోగ్యమును మామూలు స్థాయికు దిరిగెను.

NEW YOGA

[This Paper is from our yoga file. Obviously this formed part of Master's Notes. It explains the line of thought of this New yoga. As we have limitations in understanding the Concep and the terms employed our comprehension of the content is at best bound to be rather imperfect. Never the less we publish here the text we posess for the benfit of those who are eager to probe into the working of the cosmic forces yet to be defined or experienced. —Ed]

DIRECTION AND DIRECTION: MEMORY AND MEMORANDUM: CONCIOUSNESS AND GIDDINESS:

The six contracts of this Line:

1. Plenty of Prana (life). No want and no suffering.
2. In concious stage in this life. No form of giddiness.
3. The present body without decay. This body to continue.
ఇంతకుముంపు శ్రీ ప్రభాకర పరిశోధక మండలి (హైదరాబాదు) వారు ప్రచురిస్తుండిన ఈ షాణ్మాసిక 'మణిమంజరి' వాఙ్మయ-యోగ- పరిశోధన పత్రికగా రూపుదిద్దుకొన్నది. అదే ఇప్పుడు వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు పక్షాన వెలువడుతున్నది. గురుదేవులు స్వర్గీయ శ్రీ ప్రభాకరశాస్త్రిగారి దివ్యస్మృతి కంకితమై మూయీ 'మణిమంజరి' శ్రీవారి జయంతి-వర్ధంతి సందర్భాలను పురస్కరించుకొని ఏడాదికి రెండు సార్లు యథాపూర్వం ఫిబ్రవరిలోను-ఆగష్టులోను వెలువడుతుంది. గురుదేవుల 95వ జయంతి పురస్కరించుకొని 'ప్రభాకర జయంతి సంచిక' ప్రస్తుతం మీముందున్నది.

విడిపత్రిక-వెనుకటి సంచిక-వెల(స్వదేశంలో) రూ.15/-(పోస్టేజి ఉచితం.
రిజిస్ట్రేషను ఖర్చులు అదనము)

సంవత్సరచందా.. రూ. 25/-(")

సంవత్సరచందా(విదేశాలకు) 8 డాలర్లు (")

వలసినవారు ముందుగానే సొమ్మును మనియార్డరు ద్వారాగాని. డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగాని క్రింది విలాసమునకు పంపి చందాదారులు కావచ్చును. "మణిమంజరి- హైదరాబాదు" పేరున చెక్కులు పంపగోరే వారు బ్యాంకుచార్జీల నిమిత్తం అదనంగా రూ. 8/-పంపవలెను.

'మణిమంజరి' కొత్త శీర్షికలను సంతరించుకొంటున్నది. గురుదేవుల మౌలిక రచనలెన్నో పరంపరగ వెలువడుతున్నవి

కృతజ్ఞతలు :
ఈ సంచికలోని ఆంగ్లవిభాగాన్ని సరిచూచి
ఆచ్చుకివ్వడంలో మాకు తోడ్పడిన
శ్రీ పి. డి. జగదీశన్‌గారికి, చిరంజీవి
శ్రీ హర్షకు కృతజ్ఞులము.

సంపాదకులు
మణిమంజరి
6/2 RT (NEW) విజయనగర్ కాలనీ,
హైదరాబాదు-500457. ఆంధ్రప్రదేశ్.

విషయసూచిక

1.	వేంకటేశ్వర వాఙ్మయోద్ధారకుడు	1	డా॥ పోచిరాజు శేషగిరిరావు
2.	నాడీ గ్రంథాలు-అభిజ్ఞుల అభిప్రాయాలు	4	ముదివేడు ప్రభాకరరావు
3.	చిన్నవాటి చేష్టలు (కవిత)	17	వేటూరి ప్రభాకరశాస్త్రి
4.	తెలుగు తెలుపుల మేలుపు	21	వేటూరి ప్రభాకరశాస్త్రి
5.	నా క్రొత్త పంథా-వేటూరివారి చేయూత	23	పి. వి. రాజమన్నార్
6.	వేటూరి ప్రభాకరశాస్త్రిగారు	25	మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి
7.	రంగనాథ రామాయణం రామలింగారెడ్డిగారికిచ్చిన ఉత్తరప్రత్యుత్తరాలు	28	డా॥ వేటూరి ఆనందమూర్తి
8.	నాటక కథ	41	వేటూరి ప్రభాకరశాస్త్రి
9.	కూర్మాష్టకము (చాటుపద్య-మణిమంజరి)	47	సంకలనము
10.	రాధాకృష్ణ నాటక ప్రయోగప్రశంస	49	వేటూరి ప్రభాకరశాస్త్రి
11.	చిత్రనీయ నాటక ప్రయోగ ప్రశంస	50	వేటూరి ప్రభాకరశాస్త్రి
12.	మైలవరం బాలభారతీ నాటక సమాజ ప్రశంస	51	వేటూరి ప్రభాకరశాస్త్రి
13.	తాండవకేళి	55	వేటూరి సుందరశాస్త్రి
14.	మాతృశ్రీ మహలక్ష్మమ్మగారు	57	చాగంటి కల్పవల్లి
15.	గురుదేవుల డైరీసుండి ఒక పుట	60	
16.	గాంధి రామాయణము	61	సంకలనం
17.	పుణ్యావతి-భాగ్యవతి	64	వ్రతకథ
18.	ఆంధ్రాభిమానం (కవిత)	68	వేటూరి ప్రభాకరశాస్త్రి
19.	నాచన సోమనాథుని ఉత్తర హరివంశము-సవ్యాఖ్యానము	71	వేటూరి ప్రభాకరశాస్త్రి
20.	నా ఎరుకలో	77	డా॥ వేటూరి సుందరమూర్తి
21.	అక్షయము	83	వేటూరివారి లేఖ
22.	పంథప్రశంస	84	కప్పగంతుల లక్ష్మణశాస్త్రి
23.	వేటూరివారి పంథవృక్షము	85	
24.	దక్షిణాంధ్ర బాలకుడా !	86	వేటూరి ప్రభాకరశాస్త్రి
25.	వార్తలు-విశేషాలు	88	



యోగమిత్రుల గోష్ఠిలో ప్రభాకరులు (తిరుపతి-1949)

వేంకటేశ్వర వాఙ్మయోద్ధారకుడు 'వేటూరి'

—డాక్టర్ పోచిరాజు శేషగిరిరావు

శ్రీ వేంకటేశ్వర వాఙ్మయ సంశోధనకై అసాధారణ కృషి సల్పిన మహాభాగులలో శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రాగ్రగణ్యులు. వేంకటేశ్వరస్తుతి ప్రధానకములైన రచనలు గావించిన తాళ్ళపాక కవులను తెలుగువారికి తొలిసారిగా పరిచయముగావించి, వారి నాంధ్రలోకమున చిరస్థాయిగా నిల్పిన కీర్తి వేటూరి వారిది. మొట్టమొదట 1918న శ్రీ శాస్త్రిగారు సంధానించి ప్రచురించిన ప్రాచీన సంకలన కావ్యము ప్రబంధరత్నావళిలో తాళ్ళపాక అన్నమయ్య వేంకటేశ్వర శతకమును తొలుత లోకమున కెఱుకపరచినది శ్రీ శాస్త్రిగారు. అటు పిమ్మట 1928లో ప్రచురించిన "శృంగార శ్రీనాథము"లో అన్నమయ్యను శ్రీనాథునకు సమకాలీనునిగా పేర్కొని యున్నారు. అటు తర్వాత మరి రెండేండ్లకు 1925లో వేంకటేశ్వర వచనములలో కొన్నింటిని ఎన్ని "భారతి" మాసపత్రికలో ప్రచురించినారు. శ్రీ శాస్త్రి గారికంటె ముందుగా పెదతిరుమలాచార్యుని సీసపద్య శతకము (1917) పరమయోగి విలాసము (1918) శ్రీ పిఠాపురం మహారాజా వారు ప్రచురింప జేసినారు. ఈ రెండు గ్రంథములను దక్కతక్కిన తాళ్ళపాక వాఙ్మయ సర్వస్వము శ్రీ ప్రభాకర శాస్త్రిగారి చేతిమీదుగా ప్రచురితమైనదే.

'వేంకటేశ్వర వచనములు' సంపూర్ణముగా పరిష్కరించి 1945లో తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే ప్రచురింపజేసినారు. అప్పటికే శ్రీ శాస్త్రిగారు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాగారమున తెలుగు శాఖ 'రీడరు' గా పనిచేయుచున్నారు. ఆంధ్రసాహిత్య చరిత్రలో తొలితెలుగు కవయిత్రిని గుర్తించి, పరిశోధించి తెలిపిన గౌరవము వేటూరివారికే దక్కినది. సుభద్రా కళ్యాణము (ద్విపదకృతి)ని రచించిన సంకీర్తనాచార్యుడు తాళ్ళపాక అన్నమయ్య భార్య 'తిమ్మక్క'యేయని సోపపత్తికముగా నిర్ధరించినారు. ఈ విషయమునందే మరికొన్ని విమర్శనాత్మకాధారములతో డా॥ వేటూరి ఆనందమూర్తిగారు తమ పరిశోధన నిబంధము "తాళ్ళపాక కవులు-విమర్శనాత్మక ప్రక్రియలు" అను దానిలో నిరూపించినారు. ఈ సుభద్రాకళ్యాణపు ప్రాతప్రతిని శ్రీ కాళహస్తిరాజావారి యాస్థాని నుండి సేకరించి తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయమునకు చేర్చి, పిమ్మట పరిష్కరించి ప్రచురింపజేసినారు. (1950)

అట్లే తాళ్ళపాక తిరువేంగళప్ప (కీ శ. 1515-65) రచించిన 'శృంగారామృతకము'ను చక్కగా పరిష్కరించి ప్రచురించినది కూడ వారే (1949).

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు శ్రీ వేంకటేశ్వర సంబంధి వాఙ్మయమును సుప్రకటితము సేయ తలంపుతో వైచుకొన్న పథకములో "శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు" సంపుటి మొకటి. ఈ సంపుటమున శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రధానీకరించుకొని భక్త కవులు రచించిన రచనలు నెక్కొన్నవి. ఇందులో ప్రకటింపబడిన పందొమ్మిది రచనములు. ఇంతకుముందు వెలుగును జూడనివే. ఇందు కొన్ని రచనములు ప్రశస్త రచనాపాటవము కలవి. మరికొన్ని స్తుతి మాత్ర సుందరములైనవి. ఇందులో శ్రీ వేంకటేశ్వర పంచ చామరములు, వేంకటనగాధ్యక్ష శతకము తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథ భాండాగారము నుండి సేక

రించినారు. తక్కినవి మదరాసులోని ప్రాచ్యలిఖిత పుస్తకశాలనుండి స్వీకరించినవి. కొన్నింటికి ప్రత్యంతరములు కూడ లేవు. నేటికి రమారమి నలుబదియేండ్ల క్రిందట శ్రీశాస్త్రిగారు ఈ రచనలను వెడకిపట్టి ప్రచురింపకపోయినచో, ఆయా కవుల కవితలు పుర్వులకు బోనము పెట్టునవియై లుప్తమై పోయెడివి. ఈ సంపుట మందలి రచనలు కొన్ని అందదుకులుగా గ్రంథపాతములలో తప్పులతో నుండగా వానినెల్ల కంటవత్తిడు కొని ససిపరచి గ్రంథపాతములను స్వయము పూరించి (అట్టివి వేరుగా చూపబడినవి) నిర్దుష్టముగా ప్రచురించినారు. ఈ సంపుటిలో పన్నెండుకృతులు ఆజ్ఞాతకర్తృతములు, ఏడుకృతులు జ్ఞాతకర్తృకములు. అందుప్రకటింపబడిన వేంకటాచలపతి శతకములోనిది ఈ పద్యము.

నిద్దపుటాస్య రంగమున
నిల్పి, ప్రబోధపుఁ గాసెకట్టి యే
ప్రొద్దును వెంటఁ దంబురను
బూనిచి తాత్త్విక నాట్య శాస్త్రపున్
బుద్దులు సెప్పి నా హృదయ
పుత్రిక మీకును మేలు పాడగా
దిద్దితి వేంకటాచలప
తీ! కలశాంబుధి కన్యకాపతీ!

ఈ శతకము నందు ఏడు పద్యములు మాత్రమే లభ్యమైనవి. 'శ్రీ వేంకటేశ్వరకళ్యాణ' మను గేయాత్మక రచన మొకటికలదు. అందు ఆరుగేయములు మాత్రమే లభ్యముకాగా, తక్కిన మూడుగేయములు శ్రీ శాస్త్రిగారు స్వయము రచించి పూరించినాడు. ఆ పూరణము మూలరచనమున కలసిపోవునట్లున్నది.

అట్లే కర్త పేరులేని వేంకట శైలనాయక శతకమును శోధించి, తత్ శతకరచయిత ప్రబంధరాజ విజయ వేంకటేశ్వర విలాస కర్త గణపవరపు వేంకటేశ్వర కవియని గుర్తించినారు ఆ కవి కూర్చిన యమక శతకములోని ఒక మచ్చుతునక.

కమ్మని తమ్మిదో దుమిని
గమ్మిక నమ్మకరాంకుఁ డెమ్మె మై
నిమ్మొయి నిమ్మొయిన్ గదిమి
యిమ్మొయిఁ గ్రుమ్మె నురమ్ము రమ్మువే
రమ్ము కరమ్ము నెమ్మది తి
రమ్ముగ నమ్మిన నన్ను నెంచి చి
త్తమ్మున నుంచి యేలు నిర
తమ్మిక వేంకట శైలనాయకా!

శ్రీ ప్రభాకర శాస్త్రిమహోదయులు ప్రాచీన గ్రంథము లందలి వర్ణనా పరములైన రచన లెల్ల సేకరించినారు. ఆ ప్రశస్త ప్రాచీన కవుల రచనముల నెల్ల నొక సంపుటముగా ముద్రింప నున్నట్లు తెల్పినారు. అంతలో శ్రీ శాస్త్రిగారు (1950) లో పరమపదించుటతో, ఆ రచనసాంతము సుపరిష్కృతమయి ఈ నాటి దనుక ప్రచురితము కాలేదు.

సుప్రసిద్ధ సంకీర్తనాచార్యులు తాళ్ళపాక అన్నమయ్య జీవిత చరిత్రమును, ఆతని మనుమడు చినతిరు వేంగళనాథుడను పేరుగల చిన్నన్న ద్విపదకెలయించెను. తెలుగున ప్రాచీన కవుల చరిత్రమును దెలుపు గ్రంథములలో నిదియొక్కటి. దీనికి విస్తృ పీఠిక 128 పుటలలో పర్యాప్తముగ విరచించినారు. ఈ పీఠికయే అటు పిమ్మట తి. తి. దేవస్థానము వారిచే ప్రత్యేక గ్రంథముగాకూడ వెలువడినది. ఇందు శ్రీ వేంకటేశ్వర వైభవాదికము, తాళ్ళపాకవారి సంకీర్తనము లాధారముగా తగిన యుపపత్తులతో చరిత్రను శ్రీ శాస్త్రిగారు వెలయించినారు.

శ్రీ తాళ్ళపాక అన్నమయ్య వర్ధంతి ఉత్సవమును తొలుత ప్రకల్పన మొనరించి సంకీర్తన ప్రచార

మనకు కొత్త యూపిని పోసి సంజీవనమూలు మరువ రానిది. శ్రీ శాస్త్రిగారాకర్షించిన ఈ కృషి అనంతర పరిశోధకుల నెంతగానో ప్రోత్సహము చేసినది.

ఏనాటో ఆరంభించి, ఆగిపోయిన తాళ్ళపాకవారి సంకీర్తనలు 4,5 సంపుటములు(1948-49) పరిష్కరించి ప్రకటించినారు. ఆటు పిమ్మటనే శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు, ప్రస్తుతము శ్రీ గౌరి పెద్ది రామసుబ్బ శర్మగారు ఆ వాఙ్మయమును సంపుటములుగా ప్రచురించుచున్నారు. వీని ప్రచురణకు ప్రేరణ వేటూరి వారిదే యనుట మరువరాదు.

శ్రీ వేంకటేశ్వరారాధనా ప్రవణులైన తాళ్ళపాకకవుల చరిత్రలు వెలువరించుట శ్రీ శాస్త్రిగారి జీవిత లక్ష్యములలో నొక్కటి. హిందూ ధర్మ ప్రతిష్ఠాన మునకు వేంకటేశ్వర మహిమాను వర్ణనాత్మక రచనలు వెలువరించుటలో వేటూరి వారు గైకొన్న శ్రద్ధ ఆనన్యము. ఆ రోజులలో ఆది యొక యజ్ఞము చేయుట వంటిది. ఇందు శ్రీ శాస్త్రి గారికి సహాయపడుచు వారిని నిరంతరం నడువర్తించిన వారు మిత్రులు శ్రీమాన్ ఉదయగిరి వేంకటసుబ్బయ్యగారు.

వీరిప్పటికిని టి. టి. డేవస్థానములపండితులుగా నుద్యోగించుచున్నారు.

తాళ్ళపాక కవులపై, వైష్ణవ వాఙ్మయముపై పరిశోధనలు సాగించుటకు మూల ద్రవ్యమును సేకరించినది శ్రీ శాస్త్రిగారే. ఆటు తర్వాత ఎంతో మంది పరిశోధనలు సాగించి పట్టములు గైకొన్నారు.

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు వేంకటేశ్వర వాఙ్మయోద్ధరణకై కృషి సాగించిన మహనీయులు. వారు వేంకటేశ్వర స్తుతి పరముగా రచించిన పద్యము లొండు రెండు తిలకింపుడు.

నిలిపితి వేడుకొండల మీద నూరును
బల్లెయు దరిలేని పట్టునందు
నెలకొల్పితివి దివ్యనిలయంబు లచ్చోట
బహుభోగ్య భాగ్యముల్ పరిఢవిల్ల
రక్షించుచుంటి సర్వప్రపంచము మ్రొక్కు-
లిడువారి కాపదల్ దొడరకుండ
రప్పించు కొనుచుంటి వెప్పుడు గోటాను
కోట్ల భక్తులను నీ కొండ దరికి

అనుదినము వేనవేలు ద్రవ్యంబు సేక
రించుచుంటివి వడ్డితో బెంచి పెంచి
నీ చరిత్రమ్ము తరమగునే నుతింప ?
వేంకటేశ్వర దేవ! నిష్కళంకభావ !

అంకిలిలేని భక్తి మనసారఁదలంచి నమస్కరించి, మా
సంకట మార్పవే యన, వెసన్ సుఖమిచ్చి, యను
గ్రహించి, తో
కింకర కల్పకంబ! పరికించితి నీ మహనీయతల్ 'కలౌ
వేంకటనాయకో' యను సువిశ్రుత సూక్తి యథార్థ
భావమున్

(ఆంధ్రాభ్యుదయము- మాసపత్రిక 1925)

నాడీగ్రంథాలు - అభిజ్ఞుల అభిప్రాయాలు

సేకరణ-వివరణ

—ముదివేడు ప్రభాకరరావు

నాడీగ్రంథ పరిచయం :

జ్యోతిశ్శాస్త్రమే గుప్త విద్య కాగా అంతకంటె గుప్త విద్య, గుహ్యాతి గుహ్యమైన విద్య నాడీ గ్రంథ పఠనము. ఇటువంటి అపురూపమైన విద్య యొకటి యున్నదని లోకానికి ప్రప్రథమంగా చాటి చెప్పిన మహా పురుషులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు. 1917 అక్టోబరు 6 వ తేదీన 'కృష్ణా పత్రిక'లో వారు 'నాడీ గ్రంథములు' అను శీర్షికతో నొక వ్యాసమును ప్రకటించిరి.

బహు నాడీ గ్రంథముల పేర్లను పరిచయము చేయుచు ఆ వ్యాసములో వారిట్లు వ్రాసిరి. "కడచిన యెనిమిది మాసములు నేను దక్షిణ దేశమున నుండి యీ శాస్త్రమున నత్యద్భుత గ్రంథములను జూచితిని-ఆశ్చర్యపోయితిని. వానిని గూర్చి యాంధ్రదేశము వారెక్కువగా నెరుగరు. ఆంధ్రదేశమున నా గ్రంథములు లేవనవచ్చును. వాని ప్రచారము లేదు. ఈ గ్రంథములను 'నాడీ గ్రంథము' లని యెదరు. బహు నాడులున్నవి-కొన్ని సంస్కృత భాషలో నున్నవి. కొన్ని ద్రమిళ భాషలో నున్నవి. భృగునాడి, చంద్ర నాడి, బ్రహ్మనాడి, ధ్రువనాడి, అగస్త్యనాడి, విశ్వా మిత్రనాడి, సుబ్రహ్మణ్యనాది మొదలగునవి. ఇందు గొన్ని గ్రంథములు, ఒక పురుషుడు సరిగా నొక పురుషాయుష జీవితకాలమెల్ల వ్రాసినగాని ప్రత్యంత రము సాధింపరానంత పెద్ద గ్రంథములు. సామాన్య ముగా నివి ముద్రింపరానివి. జ్యోతిశ్శాస్త్రమున కప్రా మాణ్యమును వాదించు బుద్ధిమంతులెల్లరు నీ గ్రంథ ముల యద్భుతోత్తరత్వమును జక్కగా బరికింతురు గాక !".

ఆని వాయుచు తంజావూరులో నొక బ్రాహ్మణుని కడ అరవ (పాట్టు) పద్యములలో నున్న 'అగస్త్య నాడి'ని గురించి, దానికన్న మిన్నయై తంజావూరు లోనే పశ్చిమ వీధిలోనున్న స్వామి నాథయ్యర్ అను బ్రాహ్మణ ధనికునివద్దనున్న "కాశికానాడి"ని గురించి, వ్రాసిరి. సంస్కృతమున భృగునాడి, ధ్రువనాడి మొది లగునవి కలవని అందులో ధ్రువనాడి సత్యాచార్య ప్రణీతమని, ఈ సత్యాచార్యుడు వరాహమిహిరుడు, భట్టోత్పలుడు పేర్కొన్నారని, అందు అత్యాధునిక నాగరక జీవన విధానములోని వైజ్ఞానిక ఉపకరణ ములు సైతము పేర్కొనబడియుండుట ఆశ్చర్యకర మనీ వ్రాసిరి. ఏదో యొక నాడీ గ్రంథము మన యాంధ్ర మండలమున జగ్గయ్యపేటలోగూడ నున్నట్లు వినవచ్చెననీ, వ్యాసాంతమున ఇట్లు వ్రాసిరి.

"ఆత్యాశ్చర్యమును గలిగించు నిట్టి మహోత్కృష్ట గ్రంథము ఆంతవఱకు నైరోపా దేశీయుల కంటఁబడి నట్టు కానరాదు. భరత ఖండమున నున్న ప్రాచీన సంస్కృత గ్రంథములను సర్వమును గాలించి, ఏయే దేశమున నేయే స్థలమున నేయే పుస్తకశాలయున్నదో, అక్కడ నేయే గ్రంథములున్నవో యెఱిగి, యనన్య సాధ్యమయిన తీరున, 'క్యాటలాగు'ను బ్రచురించు

చున్న జర్మను దేశీయుల 'కేటలాగన్ కేటలాగోరం' లో నీ నాడీ గ్రంథముల ప్రశంస గానరాదు."[1]

శ్రీవారు తమ ఆత్మకథయైన 'ప్రజ్ఞాప్రభాకర మున' చిట్టనిసడి యధ్యాయమున 'నాడీ గ్రంథముల'ను గూర్చి విపులముగా వ్రాయుచు అందు ప్రతిఫలించిన తమ జీవితానుభవ విశేషములను, శ్రీవారి మాస్టరు గారి యొక్క జీవిత విశేషములను, యితరుల అనుభవములను సప్రమాణముగా నిరూపించి తుదకు మాస్టారు గారి ఆజ్ఞచే తాటాకుల నాడిని చూచుట కట్టి పెట్టి, శరీరమున చైతన్యముతో ఆడుచున్న నాడిని గుర్తించి యోగసాధనపై దృష్టిని కేంద్రీకరించినట్లుగా వ్రాసుకొనిరి.

ధ్రువనాడి—శ్రీవారి జీవిత విశేషాలు

"ఈ నాడీ గ్రంథము లాయా జాతకుల హృదయములలో దాగియుండిన రహస్యార్థములఁ గూడఁగొన్ని కొన్ని పట్టులందద్భుతముగా వివరించుట కలదు. అవి నాడీ రచయితకును, జాతకునకే తెలియవలెను గాని గ్రంథ పాఠకుడగు నాడీ స్వామికిఁ గూడ తెలియవు. ధ్రువ నాడిలో నిట్టివానిని గొన్నింటిని బేర్కొందును"

"జలగండ మవాప్నోతి మృతప్రాయోపజీవనః" అని నా జాతకమునఁ గలదు. నేను మఱచితిని గాని యది జరగిన విషయమే! మా దొడ్డిలో పిల్లలము కొందఱు మాడుకొనుచుంటిమి. నూతిలో వెదురుగడలు దింపి వానిని బట్టుకొని పైకి లాగుచుంటిమి. నేను వేసినగడ నీటిలో అడుగున బురదలోనికిఁ జొచ్చు కొన్నది. దాని పైయంచు ఒర మీఁదనున్న నా కంఠ కుండెను. లోనికి తల వాంచి యెట్లేనందుకొన జూచుచుంటిని, ప్రక్క పిల్లవాడు నా ముడ్డి పైకెత్తెను. నేను నూతిలోఁ బడిపోయితిని. పిల్లలందఱు పటాపంచలై పాఱిపోయిరి. మా నాయనగారు రూరలేరు. మా యమ్మగారు నింటిలో నేదో పని చేసికొనుచుండిరి. నూతిలో పెద్ద ధ్వని గలుగుట ప్రక్క యింటి యతఁడాలకించి దొడ్డిలోనికి వచ్చి చూడఁగా పిల్లలందఱు పాఱిపోవుచుండిరి. ఒక పిల్లవానిఁ బట్టుకొని గట్టిగా నడుగఁగా నేను నూతిలోఁబడుట చెప్పెను. అతఁడు పర్వెత్తుకొనివచ్చి చూచి తఱికి నాల్గు మూఁడు నిమిషము లాయెను. నేనొక మునుక వేసి తేలి నూతిలో నూగిసలాడుచున్న గడను పట్టుకొని మరల మునుక వేయక లేలియుండిని. ఆతఁడొరల మీఁదుగా దిగివచ్చి నన్నుఁబట్టుకొని మా యమ్మగారి కప్పజెప్పెను. ఈ విషయ మా నాడిలో నున్నది."

"అట్లే పందొమ్మిదవయేట ఆవనిగడ్డ దగ్గఱ బండియేటిలోనికి దిగుచుండగా బోల్తాకొట్టి చచ్చిబ్రదికితిని. "వాహనా త్పతనం చైన తన్మూలాచ్చ మహద్విపత్" అని యందు కలదు.[2]

ధ్రువనాడి-మాష్టరు సి. వి. వి. జీవిత విశేషాలు

"ధ్రువనాడిలో అస్మదాచార్య పాదుల జాతకమునందుండి పఠించునపుడు, వ్రాయించునపుడును నేను సన్నిధినే యుంటిని. ఇంకను కొంఱఱు మిత్రులుండిరి. ఆ గ్రంథము గల శేషాచార్యుఁడు శ్రీవారి యెడ నప్పు

---

1. Theodore Aufrecht అను జర్మని దేశస్థుడు The Catalogus Catalogorum అను గ్రంథమును రెండు సంపుటులలో సంకలించి ప్రచురించెను. దీని తర్వాత డాక్టర్ రాఘవన్ The New Catalogus Catalogorum ను ప్రారంభించెను.

2. ఈ విపత్తును గురించి విశదముగా శాస్త్రిగారు తమ స్వీయచరిత్రయైన 'ప్రజ్ఞాప్రభాకరము'న 'బండి పాటు' అను 12వ యధ్యాయము, పుటలు 47-52లో వివరించియున్నారు.
—చూ॥ ప్రజ్ఞాప్రభాకరము, ద్వితీయ ముద్రణ, 1976.

దద్భుత భక్తి గల శిష్యుడు. వారి జాతకము నంత వఱకు నక్షరాక్షరము సత్యముగా నుండెను."

"అంతకో నాకు విద్దూరము గొల్పిన విషయ ములు గొన్ని యున్నవి.

"బ్రహ్మ ప్రకాశో భగవాన్ దర్శనం చక్వచిత్ క్వచిత్

ఆచర్శనం క్వచిచ్చేతి తతశ్చంచల బుద్ధిమాన్".

అని కల్పదవయేటి వృత్తాంతము వర్ణితమయి యుండెను. ఇది చదువుచో నేను దగ్గఱ మంటిని. ప్రతి పదము ప్రామాణిక మగునో కాదో యని శ్రీవారు పరీక్షించుచుండిరి. ఈ శ్లోకము చదువునపుడు కొంత యాగి యోచించి నవ్వి, 'సరిగా వాక్రుచ్చి నాడు, మీఁద చదువుఁడు' అనిరి.

అప్పుడీ శ్లోకమున కర్థమేమో బ్రహ్మదర్శనము లభించుట యనఁగా నెట్టిదో, అప్పుడేమి జరగినదో, వివరించి తెలుప వేఁడెదనని పలుక నాలుక చివరి దాఁక ప్రశ్నము సాగును గాని నాలుక దాఁటి బైటికి రాదయ్యెను. ప్రశ్నింపవలెనని చాల తఁటాలు పడితిని గాని ప్రశ్నింప నా చేతఁగా లేదు. 'జీర్ణమంగే సుభాషితమ్' అన్నట్టుగా నీ ప్రశ్నార్థము నాలోనే నిలిచిపోయినది గాని పయికి రానేలేదు. నేనీ యోగ మార్గమున చేరిన పది యేండ్లకు అనఁగా 1923-వ సంవత్సరమున నా యనుభవమున నొక యద్భుతాశ్చర్యమయ విషయము జరగెను. దాని నెఱుగుదునంతే కాని 1918 దాఁక అనఁగా మఱి పది యేండ్ల దాఁకఁగాని దాని వివరణ మెల్ల తెలియ రాదయ్యెను".

ధ్రువనాడి చమత్కారము

మద్రాసులో ఒక గొప్ప యింటి పిల్లవాడు కడుపులో తీవ్రమయిన యనారోగ్యముతో బాధపడుచుండగా ధ్రువనాడి చదివించుట జరిగినది. అందు 'శస్త్రవైద్యేన జీవతి' అని వచ్చుటతో తత్పూర్వమే నిర్ణయించిన ప్రకారము శస్త్రచికిత్సకు ఏర్పాట్లు జరిగినది. కాని ఆ బాలుడు విధవళాత్తూ 'శస్త్ర చికిత్స జరుగుచుండగనే మరణించెను. మరల నాడిని పరీక్షించగా శస్త్రవైద్యే = శస్త్రవైద్యమున (వైద్యము జరగు కాలమున) నజీవతి = చనిపోవును అని యర్థము తేలినది. 'శస్త్రవైద్యే నజీవతి' అనుదానిని 'శస్త్రవైద్యేన జీవతి' అని పఠించుట చేత సంభవించిన ప్రమాదము. ఇది రచయిత దోషము కాదు, వ్రాయసకాని దోషము, అనవచ్చును కాని పఠించువాఁడెట్లు చదివినను అస్తినాస్తి విచికిత్సలో పడవలసినదే కదా! ఇది నాడీ రచనాగత చమత్కారము.

శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారు

"తమిళంలో ఉండే నాడీ గ్రంథాల మీద ఈయనకు (దువ్వూరి రామిరెడ్డికి) మంచి విశ్వాసం. వాటి విషయాలు నిజంగా అద్భుతాలు. పుట్టిన సమయంతో పని లేకుండానే, కుడి అరచేతనున్న ఏదో ఒక రేఖను బట్టి, పాత తాటాకు పుస్తకాలు దీసి జాతకుని పేరు, తల్లి, తండ్రి, పెండ్లాము, పేర్లు, జన్మకాల గ్రహస్థితి అంతా కచ్చితంగా సరిపోయేటట్లు కౌమార నాడి అనేది చెపుతుంది. కందర్ నాడి సప్త ఋషి వాక్యం, కాకర్ భుజంగ నాడి, గణేశనాడి మొదలైనవి పరిసిద్ధాలు...

తెలుగు వైద్యులు (రెండవ సంపుటం) శ్రీ దువ్వూరి రామిరెడ్డిని గూర్చి శ్రీ మరుపూరి కోదండ రామిరెడ్డిగారి ఉపన్యాసం (పుటలు 41-73) 'జ్యోతిషముపై ప్రీతి' అనే ఉపశీర్షిక(పుటలు 65-67) ఆంధ్రపరిదేశ్ సాహిత్య అకాడెమి, హైదరాబాదు. 1977

మేమిద్దరం వేటాడి చాలా వాటిని పట్టినాం. ఈ కవి కోకిలకు మొదట ఈకూత నేర్పింది, వేటూరి ప్రభాకరశాస్త్రి. మదరాసు లింగిచెట్టి వీధిలో ఒక బేరిసెట్టి ఉండేవాడు. అతని దగ్గరకు వచ్చిన లగ్నం ప్రకారం ఆగంతకుల పుట్టుపూర్వోత్తరాలు ఆశ్చర్యజనకంగా చెప్పే వాడు. అతడు చెప్పేది పుస్తకం లోనిదైనా అదంతా అతనికి గుడ్డిపాఠం. తమిళం తెనుగులో పాటగా పాడేవాడు. ఉత్తప్పుడు "మూతి తుడుచు కోమీ- రొంబానాళ్లుగా కానమే" అనే ఆ అరవనోరు జ్యోతిషం చెప్పే పట్టున, ఏదో పూనినట్లు తెనుగు ద్విపదలో పాడేవాడు. చెప్పిన జ్యోతిషానికంటె, ఈకవితా ప్రజ్ఞకు రామిరెడ్డి చకితుడయ్యేవాడు. కందర్ నాడి, ఆడుగవచ్చిన వానితో గూడ వచ్చిన వాడి లగ్నకోటులను సాక్షులుగా చెప్పేది.

ఇంత సోదె ఎందుకంటె- సప్తఋషివాక్యం అనే దానిలో రామిరెడ్డిని గురించి చెపుతూ- "అన్యనాటి ఈసై పొట్టి (అన్యదేశ సంగీత పేటిక.)ని నిర్మిస్తావు" అని చెప్పివేసింది. ఇక పీటిని నమ్మమంటారో వద్దో మీరే చెప్పండి."

1926లో మన దేశంలో రేడియో ప్రవేశపెట్టబడింది. ప్రభువారి మాయాంకో దీనికి కొంత కంట్రోలు వుండేది. నాడీగ్రంథంలో పై సంగతి వినక పూర్వమే రామరెడ్డి 1930లో బొంబాయి నుండి రేడియో విభాగాలు తెప్పించి మ్యాగజీన్లలో చదివి స్వహస్తాలతో రేడియో సెట్టును అమర్చియున్నాడు.

శ్రీ ఆచంట జానకిరాంగారు

"కాకినాడలో ఉండగా నాకు నాడీ జ్యోతిష్యంతో పరిచయం కలిగింది. వడ్లమాని సోమనాథ శర్మ అనే ఒక ఆయన బాలాంత్రపు వారి కోసము ఆ నాడీగ్రంథము చదువుతూండగా అక్కడకు వెళ్ళి కూర్చున్నాను; ఆయన ఆప్పుడు అతి అద్భుతంగా ఫలాలు చెప్పేవారు అని ప్రసిద్ధి. ఫలం చెప్పడమంటే పేరే గణించి చెప్పటం కాదు. ఒక పురాతన తాటియాకు గ్రంథం నుంచి ఒక మోస్తరు సంస్కృత భాషలో చదువుకుంటూ పోతూ ప్రస్తారం చేసి చెప్పబడు మనలను గురించిన విషయాలు. చాలా వింతగా ఉంటుంది.

ఆ చెబుతున్న విషయం పూర్తి అయ్యాక నాకేసి చూస్తూ ఆయనంతట ఆయనే అన్నాడు— "ఏదీ మీ చెయ్యి" అని సాముదిక శాస్త్రరీత్యా నా జాతక చక్రం సిద్ధం చేసి కొద్దిసేపటిలో, నన్ను గురించిన పూర్వ విషయాలు చదువజొచ్చారు. నాడీగ్రంథం నుంచి. మా తండ్రిగారి గురించీ తల్లిగారిని గురించీ వివరాలు చెబుతూ ముఖ్యమైన సంఘటనలు ఆన్నీ జరిగినవి జరిగినట్టుగా తు.చ. తప్పకుండా చదివారు. అంతేకాక మా తండ్రిగారికీ నాకూ మధ్య ఉన్న విపరీతమైన అన్యోన్య ప్రేమ భావాన్ని చక్కని ఛాయలో వర్ణించారు. "పైకి తెలియనివ్వరు ఇతని తండ్రి. కాని, ఈ పుత్రుని దెస తేనె పట్టు ఎలా అమృతంతో నిండి వుందో అలా ప్రేమతో నిండి ఉన్నది ఆ తండ్రి హృదయం" అని చదివారు. ఇది నన్ను వింతగా కదలించి వేసి, నేను భోరుమని ఏడ్చి వేశాను. శర్మగారు వారి భార్యను పిలచి, చెంబెడు నీళ్ళను తెప్పించి ఇచ్చారు నాకు మొఖం కడుక్కోను. ఆ తరువాత మళ్ళీ ప్రారంభించారు. ఎన్నెన్నో చెప్పారు పూర్వ విషయాలు. నా అడయార్ నివాసము గురించీ, బెంగుళూరులో నా శాస్త్రపరిశోధనావిషయాల గురించీ, నా ప్రేమ గురించీ ఆది విఫలమైన యుదంతము గురించీ.

తరువాత, ప్రస్తుతానికి వచ్చి, కొద్ది రోజుల్లో నాకు ఉత్తర దిశ ప్రయాణ మున్నదనీ, వంశధారా ప్రాంతములో ముహూర్త కాలము ఆగి ఆ తరువాత ఒక మహానగరము జేరుతాననీ అక్కడ నేను వెళ్ళిన కార్యము ఒక్క మూడు రోజులలో పూర్తి అవుతుందనీ, విజయవంతంగా తిరిగి వస్తానని చదివారు. మొదటి రోజు నా పై అధికారులతో పరిచయము, రెండవ రోజు సంప్రదింపులు. మూడవ రోజు నేను వారిని పూర్తిగా ఆకర్షించి వేయడంవల్ల నాకే సంపూర్ణ

విజయము అని ఉన్నది ఆ నాడిలో. నిజమే. ఇన్నూ రెన్సు పని విషయమై పై అధికారులతో సంప్రదించ డానికి ప్రయాణము పెట్టుకుని ఉన్నాను నేను. త్రోవలో పంశధార ప్రాంతాన ఉన్న పర్లాకిమిడిలో నా స్నేహితుడు ఉలవభద్ర దొరను చూడాలని సంక ల్పించి ఉన్నాను కూడా.

ఇలా ప్రయాణమై వెళ్ళాక, శర్మ చెప్పినట్లే మొదటి రోజు వారందరితోను పరిచయమైంది. నాకంటే చాలా పెద్ద హోదాలో ఉన్నవారు నలుగురు డైరక్టర్లు నన్ను చాలా ఆదరించారు. రెండవ రోజున నేను వారితో జరిపిన సంప్రదింపుల ఫలితంగా వారు నా సూచనలను అన్నిటినీ ఆమోదించి వానిని గురించి నాన్నగారి ఆంగీకారము పొందటానికి వారి ఆఫీసు నుండే మద్రాస్‌లో ఉన్న నాన్నగారితో ట్రంక్ కాలి ఫోన్‌లో మాట్లాడమన్నారు.

....

మరునాడు డైరక్టర్లను కలుసుకొన్నప్పుడు ఇంత సులభంగా ఆఫీసు కార్యాలను చక్కబెట్టకలిగినందుకు వారు నన్ను ప్రశంసిస్తూ నాన్నగారిని గురించీ, నన్ను గురించీ చాలా స్నేహపూర్వకంగా మాట్లాడారు. వారి ఆతిథ్యం స్వీకరించి ఇక రెన్నాళ్ళు కలకత్తాలో ఉండి కాకినాడ వచ్చేశాను.

నాడీ గ్రంథములో నాకు నమ్మక మెక్కువైంది, శర్మ నాకు దగ్గర స్నేహితుడైనాడు కాబట్టి చీటికీ మాటికీ అతని వద్దకు వెళ్ళనారంభించాను.

ఇది ఒక ఇరవై మూడు ఏళ్ళ క్రితం జరిగినది. మంచి చెడ్డల బాధ్యత పూర్తిగా మనది కాదు. అని నేను విశ్వసింపక తప్పదు. ఐనా ఆ రోజులలో నాడీ గ్రంథములో నన్ను గురించి తెలుసుకున్నకొన్ని విషయాలు నా జీవిత దోరణిని వింతగా మార్చి వేశాయి అని ఒప్పుకోక తప్పదు. కొన్ని అనివార్య కారణాలవల్ల అప్పటికి నా కుటుంబ వ్యవస్థలో అల్ల కల్లోలము ప్రబలుతోన్న రోజులవి. కాని, విశ్వ ప్రయత్నము చేసి, పడిపోనున్న పేక మేడ పడి పోకుండా పదిలపరచి ఉండవచ్చు- ఈ నాడీగ్రంథము ద్వారా కొన్నివిశేషాలు తెలిసికొని కొన్నిఆకర్షవంతము లైన ఊహలు ఊహించుకొని ఉండకపోతే నేను ఎల్లా గైనా ఆ గృహచ్ఛిద్రాన్ని అరికట్టి ఉందునేమో! ఎటు వంటి పరిస్థితులలోనూ మనస్సు చెప్పిన తీరున గాక హృదయము సూచించిన తీరునే నిర్ణయిస్తాను నేను, అని అప్పటికే స్నేహితులందరూ అనేవారు. ఈసారి నా విధ్యుక్త ధర్మాన్ని పాటింపవలసిన అగత్యం చాలా వుంది. ఆలా చేసి ఉంటే నా కుటుంబ జీవ నము నిలబడి వుండేది. అలా చేయక హృదయానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చాను. ఈ వృక్షకథానికి నాడీ పఠనము దోహద మిచ్చింది.[1]

శ్రీ విస్సా అప్పారావు

నాడీ గ్రంథము లేకాలమునాడో ప్రజ్ఞావంతులచే చెప్పబడి తాటాకుల మీద వ్రాయబడి యున్నవి. ఈ నాడులలో కొన్ని మాత్రమే సంస్కృతమునను ఎక్కువగా తమిళములోను చెప్పబడినవి. శుక్రనాడి, ధ్రువనాడి సంస్కృతములో నున్నవి. చంద్రనాడి, బ్రహ్మనాడి, అగస్త్యనాడి, విశ్వామిత్రనాడి, సుబ్ర హ్మణ్యనాడి, నందినాడి, కాకాభుజండనాడి మొదలైన వెన్నో తమిళ భాషలో ఉన్నవి. ఇవి చాల పెద్ద

---

1. సాగుతున్న యాత్ర (ప్రథమ భాగం)—ఆచంట జానకిరాం (పుటలు 164-166) ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ. (1962)

గ్రంథములు. ఇవి నాడీ స్వాముల వద్ద అచ్చటచ్చట కలవు. వారు వానిని గుప్తముగా ఉంచి జీవనోపాధి కుపయోగపరచుకొనుచున్నారు. అన్నియు అముద్రిత ములే.[1]

జాతక ఫలములు కావలసినవారు జాతకమును నాడీకారునకు చూపించినచో నాడిని వెదకి ఫలములు గల భాగమును వ్రాసి యిచ్చును. కొన్ని నాడులను కౌశికనాడి; ఆగస్త్యనాడి మొదలైన వానిని చేతిరేఖ లాధారముగా చూడనలెను నాడి చూచువాడు చేయి చూచి ఒక ముఖ్యమగు రేఖను గుర్తించి దానిని బట్టి జాతకమును వెదకి యిచ్చును. ఉదాహరణమునకు ఒకటి "అడిక్కి విరిచక్ర ఇరపాలి సంకృతలికిత యేక యోగాంశరేఖ" దీనినిబట్టి తీసిన జాతకమును చదివి వినిపింతురు. సరిగా నున్నదని చెప్పిన తరువాత వ్రాసి యిత్తురు. కొంత మూల్యమును తీసి కొందురు. ఈ నాడులలోని జాతకములు సాధారణముగా గతించిన విషయములను సరిగా వివరించును. అందు అసాధారణములగు విషయములు కూడ ఉండును. పుట్టిన తిథి వార నక్షత్రములు, జనన కాలము, రాశి, అంశ చక్రములు, జననకాల దశా శేషము, తరువాత వచ్చు దశలు, అంతరములు, జీవిత విశేషములు, జీవితాంతము వరకు ఉండును. జాతకుని పేరు, తలిదండ్రుల పేరు ఉండును. నా పేరు వెంకటప్పయ్యని చెప్పబడినది. వెంకటప్పయ్య అని నాకు నామకరణము జరిగినది ఈ జాతకము లలో భవిష్యత్తు సాధారణముగా సరిపోదు. కొన్నిట బొత్తిగా తప్పుగా నుండును. ఒక్కొక్క లగ్నమందు ఒకనాడే భిన్న భిన్న జాతకము లుండును. అందుచేత భేదములు కలుగును. జాతకమును తీసికొనిన నాటి వరకు సరిపోయిన జాతకము జీవితాంతము వరకు కూడ సరిపడుట కాకతాళీయముగా నుండును. అనేక జాతకములను ప్రజ్ఞాశాలులగు మహర్షులు గుణించి ఫలములను వ్రాసియుండిరని, వానిని సరిగా గుర్తించుటకు జాతక చక్రముగాని, చేతిలోని రేఖగాని సూక్ష్మతరమైన సాధ్యము కాదని ఊహించవలసి యున్నది."

"రేఖాధారమగు కౌశికనాడిని నే చూపించుకొంటిని. నా మిత్రులు చూపించుకొనిరి. అందు ఒకటి రెంటిలో మాత్రము భవిష్యత్తు కూడ చాల వరకు సరిగా చెప్ప

---

1) నాకు తెలిసినంతవరకు 'సప్తర్షినాడి' అను నాడీ గ్రంథమొకటి ఐదారు బృహత్ సంపుటాలుగా మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక పరంపరలో ఈ క్రింద కనబరచిన తీరులో ముద్రితమైయున్నది.

A. సప్తర్షినాడి (వృషభ లగ్నము) సంపా: S. తంగవేల్‌నాడార్, MGOS No. 108, (1953)

B. సప్తర్షినాడి (మిథునలగ్నము) సంపా: R.V. రాజగోపాల అయ్యంగార్, MGOS No. 115 (1954)

C. సప్తర్షినాడి (కటకలగ్నము) సంపా: V S. శేషాద్రియాచార్యాల్ MGOS No. 128, (1953)
C.G. రాజన్

D. సప్తర్షినాడి (సింహలగ్నము) సంపా; R.V. రాజగోపాల అయ్యంగార్ MGOS No. 144 (1956)
C.G. రాజన్

E. సప్తర్షినాడి (కన్యాలగ్నము) సంపా: C G. రాజన్ MGOS No. 168 (1961)
T. చంద్రశేఖరన్

—వివరణ కర్త

బడియున్నది. నేను తీయించిన రెండు జాతకములలో భవిష్యత్తు సరిగా లేదు "

సత్యాచార్య ప్రణీతమైన ధ్రువనాడి సంస్కృత మున నున్న దానిని నేను చూపించుకొంటిని నా జాతక చక్రమునకు సంబంధించిన జాతకములు కొన్ని యుండెను. ఒక్కొక్కటి చదివిచూడగా 15 ఏండ్ల వరకు కొన్ని, 30 35 ఏండ్ల వరకు కొన్ని సరి పడుచు తరువాత తప్పుచు వచ్చినవి. నాటి వయస్సు వరకు పూర్తిగా సరిపోయిన జాతకమును వెదకుటకు కాల వ్యవధి నాకు లభింపక, అందుండి జాతకమును పొందకొనలేకపోతిని. కాని మద్రాసులోని పెద్దలను ఈ ధ్రువనాడి నుండి జాతకములను వ్రాయించుకొన్న వారిని నేనెరుగుదును. వారి జాతకములు పూర్తిగా దాఖలా లిచ్చినవి. ఇందు మొదట జాతకుని గురించి సంగ్రహముగా చెప్పబడును. తరువాత ఆది నుండి అంతము వరకు సంవత్సర ఫలములు వివరింపబడును. జాతి, మతము, దేశము, పితృ మాతృ వంశములు, అన్నదమ్ములు, అక్క చెల్లెండ్రెందరో, అందు జాత కుని స్థానము, వారి వారి యాయుర్దాయములు జాత కుని వివాహము, భార్యయొక్క రూప గుణ శీలములు, సంతానము మొదలైనవి, నేటి ఉద్యోగములు రైళ్ళు తంతి టపా సౌకర్యములు మొదలగు విషయములు గురించి నాడిలో నుండును. పూర్వ జన్మ వృత్తాం తములు, భావి జన్మ విశేషములు కూడ సూచింప బడియుండును. ధ్రువనాడిలో ఏబది రెండు సంపు టములు కలవు. చాల పెద్ద గ్రంథము. దానిని వ్రాయుటకే కొన్నేళ్ళు పట్టునేమో. అట్టి ఉద్గ్రంథము లెట్లు వ్రాసినది ఆలోచించినచో అమృతముగా తోపక మానదు. నాడీ గ్రంథముల గురించి కృష్ణా పత్రికలో 1917 అక్టోబరు 8వ తేదీ నాటి సంచికలో వ్రాసిన కీ॥ శే॥ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు ఇట్లు వ్రాసి యున్నారు. "ఈ గ్రంథములు ఆలోక సామాన్య మైన దివ్య చక్షుస్సుతో నెవ్వరో మహానుభావులు లోక సంగ్రహ కాంక్షచే రచియించియుండిరే గాని శాస్త్రము పరిగణనము సలిపి సమకూర్చినవి కావని పెక్కురు తలచుచున్నారు." ఇంకొక రీ క్రింది రీతిని నభిప్రాయ పడిరి. "జ్యోతిశ్శాస్త్రము పారము ముట్టి చూచిన మహామహులు తమ పాండితీ విశేషమును వెలార్చుదు అనేక శతాబ్దుల క్రిందట విశ్వమానవ జాతక సంగ్ర థన రూపములను నాడి గ్రంథములను వివరించి యుండిరి."

మచ్చునకు ధ్రువనాడి నుండి కొన్ని శ్లోకముల నిచ్చుచున్నాను.

గాంధాంశే తులాలగ్నే లగ్నేశే కర్మరాశిగే
వృశ్చికాంశే కమలనాథే లగ్నాధీశే బలాన్వితే
లాభేకటకాంశగే హేశ పంచమే ఋషగాంశగే శశి॥
భాగ్యే అజాంశగే భౌమే కర్మే మృంగాసగే బుధే
ఆదృష్ట శాలీ ధర్మాత్మా దార ద్వయయుతో భవేత్
ద్వితీయాఽ దృష్ట శాలీచభర్తార మనువర్తతే॥
పంచమాబ్దవయః కాలే స్వీకారో హ్యన్య వర్గకే
స్వీకారాత్పూర్వ కాలేతు తత్పితా మృతి మాది శేత్
స్వీకార మాతృ సౌఖ్యంచ పితృమాతృ సుఖావహమ్
పంచమాబ్దేఽక్షరారంభః విద్యా విఘ్న స్తదాభవేత్"

'ఆత్మజ్ఞాన పరాయణోఽ తి నిపుణో బౌద్ధ
ప్రధానో గుణి
హృష్టో లౌకిక మార్గతో నచల విప్రఖ్యాత శిష్య
వ్రజః
సౌమ్యోక్తి ర్బహు విత్త దార తనయః సద్బ
హ్మతేజాజ్వలన్
ఆత్మాయు ర్విజితేంద్రియో నత నృపోవై రించ
యోగే భవేత్"

1917 నవంబరు 8వ తేదీ కృష్ణాపత్రికలో పంచా గ్నుల దక్షిణామూర్తి శాస్త్రిగారు నాడీ గ్రంథముల గురించి వ్రాసిరి. అందుండి కొన్ని విషయములు సంగ్రహముగా వ్రాయుచున్నాను.

"తెలుగు దేశమందుకూడ తెలుగుభాషలో ఇట్టి గ్రంథములున్నవి. బెజవాడకు దగ్గరగా నున్న గంగూరు ఖండికలో పిఠాపాటి రామకృష్ణ శాస్త్రి గారింట 'భీమకవి జోస్యం' మను గ్రంథముండెను. ఈ గంగూరు భీమకవి ప్రశ్నలు 1890 ప్రాంతముల వరకు వాడుకలో నుండెను. ఇది కొందరికి జీవనాధారముగ నుండెను. దీని నాధారము చేసికొని లకోటా ప్రశ్నలు చెప్పుచుండిరి. ఈ ప్రశ్న గ్రంథస్వరూపము కొంత సీస పద్యములుగను కొంత తెంపు లేని పురాణ ధోరణి ననుసరించు [illegible] పాటలుగాను ఉండును. లక్షణ మంతగా పాటింప బడదు. ఇది క్రమముగా శిథిలమై పోయినను ఒకరిద్దరిండ్లలో 1917 నాటివరకు కొంత నిలిచి యున్నది. గ్రంథస్వాములు వానిని దాచి పెట్టి మర్మమును తెలుపకుండుట చేత వాని స్వరూపము [illegible]. ఇది సంప్రదాయ మెరుగని వారి పాలబడి ప్రచారము లేక క్రమముగా మాసిపోవుచున్నది. ఇట్టి శాస్త్రపరిచితి క్షుద్రోపాసనా లబ్ధము. దురాచరణాన్వితవాద సమ్మిశ్రము. వంశ వృద్ధికి భంగకరము. ఈవిద్య నభ్యసించు వారందరు తమకది ఆచ్చిరాలేదనే చెప్పుచుండిరి. ఇట్టి క్షుద్రోపాసనా విద్యలనేకములు తంత్ర సంబంధములు - కట్టు మోతువిద్యలు చేతబళ్లు మొదలగునవిట్టివే. ఇవి అనుసరింపరానివి. ఇహపరములకు దూరములు."

దక్షిణామూర్తి శాస్త్రిగారు వ్రాసిన దానిలో చాల యథార్థమున్నది. దండిభొట్ల రామమూర్తి శాస్త్రిగారు, చిర్రావూరి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, తిరువళ్ళిక్కేణిలో నేనెరిగిన సుబ్రహ్మణ్యోపాసకు లిద్దరును ఉపాసనా బలము చేతనే కొన్ని వేళలలో అద్భుతముగా చెప్పగలుగుచుండిరి. వీరి ఉపాసనలు క్షుద్రములు కావు. నిష్ఠ నియమములతో కూడినవే. ఇట్టివానియందు కూడ అనేక రీతులున్నట్లు తోచును. చిర్రావూరి సుబ్రహ్మణ్య శాస్త్రి గారు తమ పంచపక్షి ఉపాసన గురించి చెప్పు వారికది అచ్చి రాలేదని వారి వంశము వృద్ధి కాలేదని అనిరి.

కాని జైమిని, పరాశర మునుల ప్రణీతములైన జ్యోతిశ్శాస్త్ర గ్రంథములు, నాడీ గ్రంథములు అట్టివి కావు. ఈ నాడుల గురించి బాగుగ తెలిసికొనవలె ననికొంత శ్రద్ధతో నేను ప్రయత్నించినాను. పూర్తిగా జీవితాంతము వరకు సరిగా దాఖలా నిచ్చు నాడులకై వెదుక నారంభించితిని. నా మిత్రులు రాళ్లబండి సుబ్బారావుగారి వద్ద వారి జాతకమునకు చెందిన తాళ పత్రము ఒక నాడి నుండి తీసుకొని వచ్చినది ఉన్నది. ఆది వారు నాకు చదివి వినిపించిరి. నేటివరకు అందులో చెప్పిన రీతినే జరుగుచున్నది. మరియు పెసిడెన్సీ కాలేజీలోని ఒక ప్రొఫెసరు గారొకనా డొక తాటాకును తీసికొని నావద్దకు కాలేజీ లోనికి వచ్చిరి. భూతద్దముతో అందు వ్రాసి యున్న అరపపాటలు ఒక నాడీ గ్రంథము నుండి సేకరింపబడినవి. చదివిరి వారి జీవితము గురించి అంతయు పూసగుచ్చినట్లు అందు వ్రాయబడి యున్నది. తల్లిదండ్రుల పేర్లు, ఇంగ్లాండు వెళ్ళి పెద్ద పరీక్షలు ఇచ్చి వచ్చుట, ఉన్న తోద్యోగము, సోదర భావము మొదలగునవి కలవు. అప్పుడు నా మిత్రునకు కలిగిన ఆశ్చర్య మింతింత కాదు. అద్భుత ప్రతిభావంతులైన మన పూర్వుల గురించి ఒక్కసారిగా ఆయనకు తెలియవచ్చినది. పెద్దల విద్యల గురించి ఏమియు తెలియనట్టివి, తెలిసికొనుట కేమియు లేదని ఉదాసీనత కలిగినట్టి, ఇట్టి ప్రతిభాశాలులు నాడీ గ్రంథములు ఉన్నవని నమ్మువారి యెడ చులకన భావము కలిగినట్టి వారిలో ఒక ఒకరైన నా మిత్రులు తన యభిప్రాయము లెట్లు తారుమారైనది నాతో స్పష్టముగా వెలిబుచ్చిరి.

నేనెరిగిన నాడు లన్నిటిలోను సర్వోత్తమమైనది 'కాకాభుజండనాడి'. ఇది కాకాభుజండ మహర్షి వశిష్ఠునితో చెప్పుచున్నట్లు వ్రాయబడినది. మధ్య మధ్య

వారిద్దరపు సంభాషణలు చర్చలు జరుగు చుండును. ఇది కుంభకోణములో నొకరివద్ద ఉండెను. వారు కొంత కాలము క్రిందట కీర్తిశేషులైరి. ఈ నాడి స్వరూపమును ప్రత్యక్షమున తెలిసి కొనుటకై నేను వారి కడకు కుంభకోణము వెళ్లియుంటిని. తాటాకు పత్రముల మీద రెండు వైపులను చీమల బారులవలె విషయము వ్రాయబడి యున్నది. అందుండి నా జాతకపు పాటలు నా యెదుటనే ఒక మిత్రుడు వ్రాసి నాకిచ్చెను. జాతకసంబంధములగు పాటలన్నియు ఈనాడి నుండి ఒకేసారి లభ్యములు కావు. వాయిదాల మీద అందు చెప్పిన రీతిని ఆపాటలు పంపబడు చుండును. ఒక పాటలో సీస పద్యములో వలె నాల్గు పాదములు ప్రాస యుక్తము లుండును. పాటలన్నియును ముక్త పద గ్రస్తములు. అందు వర్తమాన విషయములతో కలిపి భవిష్యత్తులోని విషయములు చెప్పబడును. జాతకుని గురించియే కాక లోకరీతి పరిపాలనా విషయములు, యుద్ధములు, భావిలో మానవుడు పొంద నున్న దివ్యానుభవములు కూడ ఉండును. ఇంగ్లీషు భాష వాడబడి యుండును. దానికి కవి భాషయని పేరు. ఇంగ్లీషు వారికి 'విక్టన్' అని, ఫ్రాన్సు వారికి "ఫ్రెజ్డీలన్" అని, జర్మనులకు "వరలీన" అని. ఆస్ట్రియా వారికి "అక్షి" అని, పేర్లు చెప్పబడినవి "విక్టావతి" యను పేరుతో విక్టోరియారాణి గురించి కలదు.

ఈ నాడిలోని వివిధములగు కొన్ని విషయముల గురించి క్రింద వ్రాయుచున్నాను.

1. మద్రాసు గవర్నమెంటువారు 1981 వ సంవత్సరములో ఉద్యోగస్థుల జీతములను తగ్గించిరి. దాని వలన నాకు కలిగిన చీకాకు సమయములో ఈ నాడిని గురించి విని తెలిసికొన గోరితిని. నేవచ్చిన కారణము అందు చెప్పబడియున్నది.

2. మరియు, గోదావరికి దగ్గరగా నున్న పెద్దాపురములో జన్మించెను, కవిభాషలో పదార్థగుణ శాస్త్రమును (Physics) చదువును, పదార్థగుణ మూలమును తెలిసికొనును, ఇతను 'ఆప్పా'— "ఆప్పాఇవన్ కడుమైయల్లామ్" అన్నిటిలోను గట్టి వాడు ఇతనికి లింగధారులతో బాంధవ్య మున్నది. అని, ఎన్నో విషయములు "సోదిశాస్త్రేన్" సోది చెప్పుతున్నానని వ్రాయబడి యున్నది జాతక చక్రము నుండి జ్యోతి శాస్త్ర రీత్యా ఈ విషయముల నెట్లు సకారణముగా నిరూపింప వచ్చునో అచ్చటచ్చట చెప్పబడును. జాతకమునకు శాస్త్రరీత్యా ఫలము లెట్లు చెప్పవలెనో సాధారణు లెట్లు తప్పులు చెప్పుచుండుకో చూపబడినది. మరియు నేను చేయుచున్న ఉద్యోగ మందలి తరగతులు, జీతములు, జీతముల వృద్ధి క్రమము ఎచ్చటెచ్చట ఎప్పు డెట్టి ఉద్యోగములు చేయునది మొదలగు విషయములన్నియును చెప్పబడియున్నవి.

3. "పరిపాలకుల (ఆంగ్లేయుల) అవినీతి చేత వారి సమానస్కంధులలోని కలహముల వలన పెద్ద యుద్ధము వచ్చును. తూర్పు పశ్చిమముల మధ్యగల పెద్ద రాజ్యములలో యుద్ధము వ్యాపించును. ఎల్లయిన్ పక్షము వారికి చాల కష్టములు వచ్చినను తుదకు జయము కలుగును." అని చెప్పబడి యున్నది. ఎల్లయిన్ (Allies) అను మాట ఆల్ లైస్ (all lies) అని చమత్కరింపబడినది. ఇట్టి చమత్కారములు నాడిలో ఎన్నో. "యుద్ధ పరిణామముగా హిందూకు (India) స్వాతంత్ర్యము వచ్చును" అని చెప్పబడినది. "ఈ యుద్ధము గురించి కవి భాషను బట్టి చెప్పెదను.

ఏదో ఆక్షరము (G) మొదలు పదునాలుగో అక్షరము (N) చివరగల వారున్నారు (german) అని భావము. అందు N ఆక్షరమును త్రిప్పి Z ఆ రెంటి మధ్య బిసి లకు పూర్వమున్న అచ్చును (A) ఉంచుచో (NAZ అగును) ఆ పేరు గలవారు చేయు దుష్ట కార్యములు, అధర్మములు లెక్కలేని కష్టము

లను కలిగించును". అని కలదు. ఈ పాటలు 7-2-32 న నాకు వచ్చినవి. ఆనాటికి నాజీలను వారున్నట్లే లోకమునకు తెలియదు.

ఈ పాటలు 1940 వరకు 613 వచ్చినవి. తరువాతి పాటల నిచ్చుట నిలిపి వేయబడినది. ఇచ్చిన పాటలలోని విశేషములు జరుగుచు వచ్చుచున్నవి.

4. కాకాభుజండనాడిలో వ్యక్తుల జాతకములేగాక, 'అక్షర్ కాండ' మను భాగములో మన దేశమును పాలించిన ఇంగ్లీషు రాజుల గురించియు కలదు. "వర్తక సంఘములోని వారు పాలింపి, వికటావతికి ఇండియా రాజ్య పాలన మప్పగింతురు. ఆట్లప్పగించిన తరువాత 43 ఏండ్లు ధర్మవరిపాలనచేసి ఆమె గతించును. ఆమె కుమారుడు పదేండ్లు రాజ్యము చేయును. అతని పరిపాలనాంత కాలమందు పెద్ద తోకచుక్క (Halley's Comet) వచ్చును తరువాత ఆతని కుమారుడు రాజ్యము ప్రారంభించి, భరతఖండమునకు వచ్చి పట్టాభిషిక్తుడగును. దానితో ఇంగ్లీషు వారి రాజ్య పతనము ప్రారంభమగును" అని యున్నది. ఆ కాలమందు జర్మనీ దేశమెట్లు విజృంభించునో, ఆస్ట్రియా ప్రభువు కుమారుని సర్వియావారు హత్య చేయుటచే కలిగిన యుద్ధములో 'వరలీనాధన్' జర్మను చక్రవర్తి యగు కైజరు యొక్క ప్రభను పడగొట్టుటకై ఇంగ్లాండు అతనికి ప్రతిపక్షముగా ఎట్లు చేరునో చెప్పబడినది. వరలీనాథుడు శత్రువులను—ఫ్రెజ్జలను (France) ను దూదినేకినట్లు కొట్టి-పీడించునని చెప్పియున్నది.

మరియు, ఐదవ జార్జి రాజ్య కాలములో 25 సంవత్సరములు నిండగానే వైభవముగా ఉత్సవము (రజతోత్సవము) చేయుదురని, "జడ్ అన ముడింజు దయ్యో"—అనగా 26 వ అక్షరమగు జడ్ అని ఉచ్చరించినతోడనే అనగా 26 వ రాజ్య సంవత్సరము రాగానే, అతని రాజ్యము ముగియునని కలదు. కుమానే జార్జి,వి[1] (George V) ఎన్ఉ వన్‌దాల్ పేరదనిన్ అధిగారమ్ తనమేవాంగి పిరట్టువదాయ్ అరివీరే మిత్ర నాల్' అని యున్నది. అనగా, భగవంతుడు George V నుండి అధికారమును తానే తీసుకొని అనూరాధ నక్షత్రము నాడు అతని ఆయువు నపహరించును. ఇంకను ఆనాటి గోచరమందలి గ్రహసంపుటి కూడ చెప్పబడినది. చంద్రునితోపాటు గురుడు కూడ వృశ్చికలగ్న మందుండునని, పాప గ్రహములు ముమ్మ రాసులలో ఉండునని చెప్పియున్నది. ఆ తేదీ 21-1-1936 నాడు పంచాంగంలో గ్రహములట్లే యుండెను.

5. ఆరశరకాండ నుండి ఇంకొక్క విషయము నుదాహరించెదను. (ii) పోర్‌బందర్‌లో జన్మించిన ఒకనిలో భగవంతుని కళ యొకటి ప్రవేశించును. అతడు దేశమందలి వారి నందరిని గూర్చి ఏకాభిప్రాయులగునట్లు చేయగలుగును. స్వాతంత్ర్యాభిలాషను వారికి కలిగించును. స్వతంత్ర భారతమునకై గొప్ప ఆందోళనమును అహింసా మార్గమునచేయును: అతని పేరు మోహన్‌దాస్. కరంచంద్ గాంధి యను ఇంటి పేరు కలవాడు. గాంధి కారణముగా వీర్పడిన అహింసామార్గము రానురాను ప్రపంచమంతటను విస్తరించి, ప్రాగ్భగ్గాంచును. భారత దేశమునకు స్వాతంత్ర్యము లభింపగానే వచ్చిన కార్యము ముగించుకొని అతడు గతించును.

(iii) స్వాతంత్ర్యము వచ్చిన తరువాత హిందీ దేశ భాష యగును. సందేహము లేదు. తరువాత

---

1. ఐదవ జార్జియని మామూలుగా వ్రాయుదానిలో ఐదు రోమను అంకెగా వ్రాయుట పరిపాటి. ఆ అంకే ఇంగ్లీషు వర్ణమాలలో (V) 'వి' వలె నుండును.

దేశమునకు గొప్ప అభ్యుదయము కలుగును. అందు పైని 'బృందిత' (?) భాష దేశ భాష యగును. ఆ భాషలో సర్వవిజ్ఞానము ప్రచారమగును. అంతవరకు హిందీయే రాజభాషగా నుండును.

(iv) ఏటమ్‌ను చీల్చి విభజించుటచేత పరమాణువును ఇంక విభజించుటకు వీలులేనిస్థితి ఏర్పడును. (??)—"కేఫమే ఆటమ్ ఎన్‌అల్ ఒన్‌జైవెత్తు, కిరిక్కిరిపిరి త్తిశవో పరమాణుక్కుమ్ చూడుముగై ఇనిపిరిక్కుముడియదేను".

పైనుదాహరించిన విషయములలో చిన్నవి, పెద్దవి, మహత్తరములైనవి కూడ కలవు మరియు, మానవుడు ఇంతకంటె గొప్ప స్థితిని పొందునని, ఆ పరిణామ ఫలము మహా మహిమ కలదని, సూర్యాది గ్రహముల యొక్క శక్తులకు లోనై జీవితమును గడుపుకొనుచున్న మానవుడు ఆ శక్తుల నతిక్రమించి సర్వస్వతంత్రుడు కాగలడని, బైటనున్న ప్రకృతి శక్తులను వశపరచుకొని సంపాదించుచున్న శక్తి సామర్థ్యముల కంటె తనలోని శక్తులను జయించి, తన్నుతాను తెలిసికొనినచో లభించు శక్తి స్వాతంత్ర్యములు నిరుపమానములని,సర్వసమర్థములని, నిత్యములని ఆట్టి స్థితిని దివ్యానుభవములను పొందుటకై పురోగమనము సాగుచున్నదని కాకాభుజండ మహర్షి నాడిలో పలుచోట్ల స్పష్టపరచి యున్నాడు.

ఇట్టి గ్రంథములలోని విజ్ఞానము, సంస్కృతి నిరుపమానములు. శ్రేయోదాయకములగు నిట్టి గ్రంథములు మూలబడి యుండుట, చింతింపదగిన విషయము. వీనిని బాగుగ పరిశీలించి వీని ఉపయోగానుపయోగములను తెలిసికొనుట ప్రాజ్ఞత. ఆధిభౌతికమగు పాశ్చాత్య నాగరకత నేడు ప్రబలియున్నది. దానివలన మానవ జాతికి శాంతి భద్రతలు కలుగుట లేదు. ఆధ్యాత్మతత్త్వ మూలకమగు భారతీయ సంస్కృతి యొక్కటియే శాశ్వత శాంతి అభ్యుదయములను ప్రసాదింపగలదు. ఆత్మ విద్యా మూలములగు సత్యాహింసా మార్గములను అనుసరించియే కదా గాంధి మహాత్ముడు ప్రపంచమున కాదర్శ మార్గమును చూపించియున్నాడు. ఆట్టి మహత్తర మార్గమును ప్రపంచములోని వారందరు అవలంబింపవలెను. దాని వలన శాశ్వతమగు శాంతి, నిరుపమానమగు అభ్యుదయము లభింప గలవు *

చివరి మాటలు:

ఈ మాటలు నాడీ పఠనాన్ని గురించి మాస్టర్ సి. వి. వి. గారి ఆదేశము. "ప్రాయసగాడేమేని మార్పు చేయవచ్చును. మాతృక ప్రాసినవాడే యెఱుక చాలక యేమేని తప్పు ప్రాసియుండవచ్చును. గ్రంథకారుడే యజ్ఞుడై తప్పిదపు రచనము చేసి యుండవచ్చును. దానికి పరమ ప్రామాణ్యము కల్పించుకొని మీరు చదువరాదు. నా దగ్గఱకు మీరు వచ్చి శిష్యులగుట నాడి మూలమునగాదు. నాడి జూచుట మీరు నా శిష్యులయిన తర్వాతనే .ఏ కారణములతో మీరు నా శిష్యులయితిరో ఆ కారణములతోనే నన్ను వర్తింపుడు. నా మాటలు స్వతః ప్రమాణ

---

*. సంస్కృతి. సంపుటము-౩ సంచిక 9 నవంబరు 1955. రాజమహేంద్రవరము-

'నాడీ గ్రంథములు'- శ్రీ విస్సా అప్పారావు, పుటలు 20-28

ములు కాని పరతః ప్రమాణములు గావు. నా కార్యము లను నాడి ననుసరించి విశ్వసింపవలదు" అనిరి.

వారిట్లెందుకు చెప్పిరనగా కాకాభుజండ నాడిలో శ్రీవారిని గూర్చిన అనేక విషయములు బయల్పడినవి. కాని అందు యథేచ్ఛముగా కల్పనలు సాగుచున్నవని శ్రీవారు కనిపెట్టిరి. అందుకే శిష్యుల నిటు హెచ్చరించిరి.

"మానవ హృదయము నిర్దుష్టము కానంత వఱకు, మానవ వాక్కు సుపవిత్రము కానంతవఱకు, మానవ కార్యములు వినిర్మలములు కానంతవఱకు సృష్టి రహస్యము మానవత గుర్తున కందనేరదు. ప్రయత్నములు సాగుచున్నవి. ఈ నాడీ గ్రంథము లట్టి ప్రయత్నమున పుట్టినవే.

"విహాయ శాస్త్ర జాలాని యత్సత్యం
తదుపాస్యతామ్
వేద శాస్త్ర పురాణాని వదపాంసుమివ త్యజేత్"

అని చెప్పినవా రిట్టి భావము గలవారే. మీరీనాడీ గ్రంథాదుల వెంటాడుట సాగించితిరేని మీలోని ప్రజ్ఞోద్బోధములు కుంటుపడును. ప్రజ్ఞోద్బోధముల వెంటాడుచు బాహ్యశాస్త్రాది సాధనములను విడనాడవలెను. కడకు ఆత్మానుభూతిలో నెలకొనుట యగును. మీరు చూడవలసినది యీ తాటాకుల నాడి గాదు. శరీరమున చైతన్యముతో ఆడుచున్న నాడి. ఈ తాటాకుల నిప్పటికిఁకఁ గట్టిపెట్టి ఇందు చూపు తత్పరతను యోగసాధనముల మీఁద చూపుఁడు" అనిరి. *

ఉపయుక్త వ్యాససూచిక

1. నాడీ గ్రంథములు — వేటూరి ప్రభాకరశాస్త్రి. కృష్ణాపత్రిక, 1917, అక్టోబరు 6 వ తేది. మణిమంజరి, సం-1, సం-2 ఆగస్టు 1981 లో పునర్ముద్రితము.

2. శ్రీ కాకాభుజండరు మహర్షి — వావిలికొలను వేంకట రమణారావు ఆంధ్రవాణి, 21-4-1945. మణిమంజరి, సం-1, సం-2, ఆగస్టు 1981 లో పునర్ముద్రితము.

3. నాడీ గ్రంథములు — పంచాగ్నుల దక్షిణామూర్తిశాస్త్రి. కృష్ణాపత్రిక 1917 నవంబరు 3 వ తేదీ.

4. నాడీ గ్రంథములు — 'ప్రజ్ఞా ప్రభాకరము'—వేటూరి ప్రభాకరశాస్త్రి అధ్యాయము-30, ద్వితీయ ముద్రణ, 1976.

---

* ప్రజ్ఞా ప్రభాకరము— వేటూరి ప్రభాకరశాస్త్రి ద్వితీయ ముద్రణ, 1976.
అధ్యాయము-30 'నాడీగ్రంథములు' (పుటలు 139-153)

5. తెలుగు వైతాళికులు — సంపుటం-2 దువ్వూరి రామిరెడ్డిని గూర్చి మరుపూరు కోదండరామిరెడ్డిగారి ఉపన్యాసము, హైదరాబాద్ 1977.

6. సాగుతున్న యాత్ర — ఆచంట జానకిరాం (ప్రథమ భాగం) ఆదర్శ గ్రంథ మండలి, విజయవాడ, 1982.

7. నాడీ గ్రంథములు — విస్సా అప్పారావు పంతులు, సంస్కృతి, సం-8. సం-9 నవంబరు, 1965, రాజమహేంద్రవరము. పుటలు - 20-28

8. మాయా సంధి — వావిలికొలను వెంకటరమణారావు. ఆంధ్రవాణి, 28-5-1945 మణిమంజరి సం-2, సం-1 ఫిబ్రవరి, 1982 లో పునర్ముద్రితము.

చిన్ననాటి చేష్టలు – సీతాఫలము

— వేటూరి ప్రభాకరశాస్త్రి

దమ్మిడి కొకటి సీతాఫలముపండు,
తమ్ము లన్నల మేము తలకొక్కపండు
అమ్మ సమ్మతి గొంటి మారగించితిమి.
''అమ్మ!! నా కడఁగదే అతీపివాపి !!

దమ్మిడీ చాలునే అమ్ముతున్నా రే
మాయమ్మ కొనిపెట్టె మరియొక్కపండు
అమ్మగా అమ్మగా అయిపోవునేమొ
ఆమ్మగా! అమ్మగా!! ఆలసింపకువే!''

''సీతాఫలము చాల శీతళిస్తుంది
జలుబు చేస్తుందిరా జ్వరము వస్తుంది
కొనను పొ''మ్మని అమ్మ కూకలేసింది
కొనలేదు మఱినాదు కొద తీరలేదు.

చేత దమ్మిడిలేదు చేయునది లేదు
ఆతీపిపై వాపి అడచుకోలేను
ఆపండ్లగింజలే అటలాడుటకు
రెండు జేబులలోను నిండించుకొంటి.

గింజలే, గింజలే, గుంజు లేనేలేదు,
ఎందు కీగింజ లని యేవ తోచునుగొంత,
ఆంతలో నాఫలము నతిమధురిమము తోచు;
పార్వై చుట యెట్టు? లారగించుట యెట్టు

పప్పు తీపేమొ యని పగులగొట్టితిఁ గాని
అది బాద మక్రోటు ఆలుబకరా కాదు
కసుకుమనికొఱికితిని,తుసుకుమనియుమిసితిని.
యాక్కలాలా! నోరువోక్కరో క్రై చెడెను

విసరికొట్టితి గింజ లన్నీ
కసరుకొంటిని వాటిమీఁదను
ఒక్కగింజే చేత మిగిలిన
దూహా గొల్పినదీ.

నాటి సీతాఫలపు చవు లవి
యూటలూరెను నోటిలోపల
ఏవంగిపును గోప ముడిగె ని
కేమొ తల పొదవెఁ.

చూచితిని యోచించిచూచితిని మరిమరీ
సీతాఫలపుగింజ చేతఁబట్టుకొనీ
ఒక్కత్రుటిలో గింజ ప్రక్కలై యందులో
మొక్క వెల్వడినట్లు బుద్ధి పొడమినది.

మొక్కయది పెద్దదై పెక్కుపూవులుపూచి
పిందెలై కాయలై ప్రిదిలి పండ్లైనట్లు
అవి నేను తినగలిగిననన్నితిన్నట్లు మా
యమ్మకును 'ఇంద'మనియాసగొల్పినయట్లు.

అప్పుడే ఆగిఁజ జేకొని
యాస లెల్ల ఫలించినట్లై
పాటిపొల్లో పాతిపెట్టితి
భద్రమగుచోటన్.

ముఖము గడిగిన, కాళ్లు గడిగిన
పుక్కిలించిన, మంచినీళ్ళవి
పాపులోనే, వాకు పా దది
ప్రాణపదమాయెన్.

నిక్కముగనే మొక్కమొలచెను
నేను నొక జనకుండ నయితిని
బిడ్డవలె నాచిన్న మొక్కను
పెంచదొడగితిని.

పాదుచేయుట యెరువువేయుట
పదనుగొల్పుట నీళ్ళుపోయుట
పెరుగసాగిన మొక్కజూచుచు
మురిసిపోవుటయున్.

గడచినవి రెండేడ్లుగాబోలు, నేపాతి
మొలపించినది మొక్క పూతపూచినది, నా
కిల్లంత గంతులే, గల్లంతులే, బతే
అల్లకల్లోలమే అది పండ్లుపంచెనని.

పూవు లెన్నో రాలిపోయినవి, నా కెన్నో
గడబిడల్ మనసులో, పొడమదాపిందెయని,
ఎట్టకేలకు నొక్కచిట్టిపిం దగ పట్టెను
తియ నీరు నే బోసి దినదినము పోషింప.

మే కెరువు తియనీరు మేపితిని చెట్టునకు
ప్రాకుతీగల ద్రెంచి పాఱవై చితి, మన్ను
క్రుళ్ళగించితి, చెట్టుప్రేళ్ళు తెగకుండగా
ఆపిందె క్రమముగా నేపునంబెరిగినది.

ఆనాడు నేదిన్న యాదమ్మిడీపండు
నురువుకంటెను బెద్దపెరిగినది యాకాయ
పచ్చికాయో పండో ప్రతిదినము పరికింతు
పండిదిగో తిందునని దండోరవేయుదును.

మాయమ్మ చూచె,నది "నాయనా నీచేతి
చలువ సీతాఫలము ఫలియించినదిగాని
కోయకుమి యిప్పుడదికాయ కనుగాయసుమి
పక్వ మగునందాక బాగుగా బెరుగనీ

పెరిగి గింజలగళ్ళు విరిసి లోపిక్కటిలి
పండబాటినతటిని బ్రద్దలగు నప్పు డది
యొకనాడుమె త్తబడుటకు దాచియుంచియా
మర్నాడు తించేను మహారుచిగ వుంటుంది.

చెప్పకుండా కాయ చెట్టునించి కోసేవు
కాయయును నీయాస కడకు వ్యర్థములవును,
ఆరముగ్గినపండు అతిరుచ్యముగ నుండు
నన్నదమ్ములు మిరె యారగింతురు గాని".

ఆమ్మమాటలు నమ్మి యాగితిని గొన్నాళ్ళు
కాయకాయే పగులు కానరాకే పోయే
నే నాగలేనైతి నెరపితిని సాహసము
కత్తితో నొకగంటు గావించితిని దాన,

అమ్మతో జెప్పితిని అది పగులు వానెనని
నామాట తథ్యమని నమ్మినది మాయమ్మ
పగిలితే కోసుకో, పండెనేమో యనెను
కోసుకొనివచ్చితిని కొయ్యవంటిది కాయ.

కసరుగాయే, కత్తిగంటే, పగులలేదు
ఇదియేమిరా తండ్రి యిట్లు చేసితి వనెను,
పనికిమాలినకాయ పారవేసెద ననెను
నాకాయ తెమ్మంటి చికొట్టి తటిమినది.

నాకెరుకపడకుండ నాకాయ దాచినది
దాని దెలియగ గోరి తంటాలు పడ్డాను
వెదకితిని వెదకితిని తుదకి గనుగొంటి నది
తవుటిలోపల గ్రుక్కి తట్టలో దాచినది.

ఔపడిన దమ్మ నీ దాపరిక మన్నాను
''ఎంతయావర నీకు ఎట్లు కనుగొన్నావు ?
ఉక్క కది మెత్తబడునో యేమొ రెన్నాళ్లు
తెరచిచూడకురోరి తెలివిమాలినవాడ !''

అనియెమాయమ్మనాయాత్ర మెరుగదుగదా
దమ్మిడీ కానాడు తాను గొనియియదాయె,
నా చెట్టుకాయనే నన్ను తిననీయదాయె
తల్లిదండ్రులు పెద్దతంటాలు పిల్లలకు.

మర్నాడు చూచితిని మరి మెత్తబడలేదు
మటియొక్కపూటాగి తెరచి చూచితి నంతె
మరికొంతసేపాగి తెరచిచూచితి నంతె
ఎంతయాగిన నంతె యేమిసేయగవచ్చు !

అందులో [illegible]
వట్టివగ, రందు రవ్వంతైన [illegible]
పారవైచితిని [illegible]
ఆరజూచిన దమ్మ [illegible] యని.

''పండునేమో కాయ [illegible]
ఇంత కొండంతయైన నెట్లురా [illegible]
ఎబ్బెబ్బె నీవెంత [illegible] తివిర
ఏడ్వవలసినదె నీ వింకేమి [illegible]''

అని యసహ్యించుకొనె నను [illegible]
అవమాన మయ్యె నా [illegible]
నాసొమ్ము నే వాడుచేయకొన్నా నన్న
గర్వమొక్కటి నాకు [illegible]

అవమాన మొకప్రక్క [illegible]
పండు చెడె నన్న దుర్భర దుఃఖమొకప్రక్క
ముప్పేటలై నన్ను [illegible]
కోరకోరై పోయె [illegible]

ఆనాడు మానాన్న యళ్లాడి [illegible]
"అనుచితము చేసితివి, పనికి [illegible]"
అనుటంతలో నేను గనలియసు [illegible]
..నాచెట్టు నాకాయ [illegible]

నష్టపడితిని పండు నాకె [illegible]
నెవరి కేమి యంచు [illegible]
''నాకోయి చనిపోకి యాచెట్టు నీదెట్లు
నాస్థలములో నాటినాడవది [illegible]

నీవు నాబిడ్డడవు గావునన్ నావాడ.
వే, యింతకును నెవ్వడేని యెదియేని యిది
నాది యని చెప్పుకోగా దగుట కద్దాని
జక్కరఱింపదగు సామర్థ్య ముండవలె.
అది లేనివా డెవడు నిది నాది యనఁదగడు''
అని యిట్లు మానాన్న మనసునొవ్వనియట్లు
మందలించెను నన్ను మందమందమ్ముగా
నీగ్గునం జిదికితిని సీతాఫలమువలన.

చదువుచే తప్పిదము సవరించుకొందు నని
పాఠములు రాత్రిదీపముముందు తెఱచితిని
తెనుగుపద్యములలో మొనగాడ నగుటచే
వేమన్న పద్య మది వేమారు చదివితిని.

''తామసించి చేయఁదగ దెట్టికార్యంబు
వేగిరింప నదియు విషమ మగును
పచ్చికాయ దెచ్చి పడవేయ ఫలమౌనె
విశ్వదాభిరామ వినురవేమ.''

''ఏమిరా చదివెవవు వేమన్న పద్యమా
వ్యర్థ మే నీ చదు వనర్థమే చేసితివి
తెలివిగల్లవాడవై తే యిట్లు చేతువా''
యనుచు మానాన్న ఫధ్యార్థఖ్ఖు వివర్తించె.

ఈపద్యమున నాకు లోప మొక్కటి తోచె
నాన్న! అది యడుగదగునా? అంటి; నడుగు మనె
వేగిరించిన నదియు విష మగు ననుదాని,
కా''పచ్చికాయ-ఫలమౌనె'' యనుకథ చెల్లె.

తామసంబున చేయదగదు కార్యం బనుట
కేదికథ? పద్యమున లే దేమి? లోప మిది;
నాబుద్ధి దిద్దుటకె కాబోలు నీనాడు
పాఠమున వచ్చినది పద్య మిది యంటి.

''సీతాఫలము నీవు చెరిచినా వనునేవ
లొలగె నీ కీ ప్రశ్న తోచినది కాబట్టి
పండితుడవై నీవు ప్రథితిగాంచెద వేమొ
చదువుమా నాతండ్రి సత్కావ్యములు చక్క.

గుర్తించు సత్కృతుల గుణదోషముల నిట్టు
లాత్రపడెదవో యేమొ ఆ చదువులో గూడ
సీతాఫలపుకథను చిరము స్మరియింపుమా
బుద్ధిగలవాడవై వృద్ధి పొందుమ తండ్రి!

కవి వౌదువేని యీకథ కబ్బ మొనరింపు
మల్లె వేమన్న పద్యమున గల లోపమును
తామసంబున జేయదగ దెట్టి కార్యమను
దానికథ నొక దాని బూని రచియింపుమా!''

ఆనాటి మానాన్న యాశీర్వచన మెట్లు
ఫలియించెనో నేను పలుకజాలను గాని,
ఆనాడు నేనాటినట్టిసీతాఫలము,
ఫలియించుచున్న దిప్పటి కెన్నొ ఫలములను.

★

తెలుగు తెలివుల మేరువు

— వేటూరి ప్రభాకర శాస్త్రి

శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు తెలుగు భాషకు దేశమునకు అనేకముఖముల మహోపకారము గావించిన మహనీయులు. వారి వార్థకమున వారి కార్యభారమెల్ల శ్రీ లక్ష్మణరావుగారు వహించి నిర్వహించిరి. వీరేశలింగము పంతులుగారు శ్రీ లక్ష్మణరావుగారు మద్రాసులో నివసించిన వేద విలాస మందిరమందే నిర్యాణమునొందిరి. పంతులుగారి కార్యభారమెల్ల శ్రీ లక్ష్మణరావుగారి పరమగురే వారక్కడ వసించి యక్కడే యుసురుల విడుచుటకు కారణము. వీరేశలింగము గారికి లక్ష్మణరావు గారిమీద నంత గౌరవము.

లక్ష్మణరావు గారు వీరేశలింగముగారి ప్రోవనే యనేకాపూర్వవిషయములలో పరిశ్రమించి తెలుగు నాటికి మహోప్రకృతి కావించిరి. ఆంధ్రదేశ భాషా చరిత్రల గూర్చి సాహిత్య విమర్శము గూర్చి ప్రాచీన శాసన పరిశోధనను గూర్చి; విజ్ఞాన సర్వస్వ విరచనము గూర్చి లక్ష్మణరావు గారివలె నంతకుముందు తెలుగువాడై, తెలుగు విద్వాంసుడై పరిశ్రమించి మంచి విషయముల వెల్లడించినవాడు లేడనుట అతిశయోక్తికాదు. లక్ష్మణరావు గారు వీరేశలింగముగారి కంటె కొన్ని క్రొత్తతీరుల యపూర్వ విషయముల నుపక్రమించి నిర్వాహము గావించిరి.

వీరేశలింగముగారి కడనుండి తమపై సంక్రమించిన యాంధ్రాభ్యుదయ నిర్వాహభారమును వీరేశలింగము గారి వలెనే ఉసురు లుడుపు క్షణముదాక శ్రీ లక్ష్మణరావుగా రఖండచాతుర్యముతో నిర్వహించిరి.

లేవలేని స్థితిలో రాత్రులందు నిద్ర ససిగా పట్టని స్థితిలో అనారోగ్యాకులతచే నయిన మనోదౌర్బల్యముతో నుండియు స్వభావము నిరంతర పరిశ్రమ పరాయణ మగుటచే పడుకమీదనే గ్రంథసంచయము నుంచుకొని పనిచేయుచు తలవేడి యెక్కి చీకాకు గూర్పగా కుమార్తను చి॥ సౌ॥ అచ్చిమాంబను బిలిచి తలకు కొబ్బరినూనె వ్రాయించుకొనుచు తరచుగా నాతో జరపిన సల్లాప సందర్భములు స్మరణకు రాగా నాకిపుడు కడుపు కలచుచున్నది.

1910 ప్రాంతము నుండి లక్ష్మణరావు గారితో నాకు మైత్రి. వారి కడపటి నాళ్లలో నించుమించుగా ప్రతిదినము మేము కలసి కొన్ని గంటలు గడుపు చుండెడివారము.

లక్ష్మణరావు గారి కంఠము మేఘ గంభీరము. ఆకారము శాంతోదారము. వాద చాతురి తర్కజటిలము. కొన్ని యేండ్లపాటు నిరంతరము వారితో వాఙ్మయ విషయ చర్చలు సాగించి వినోదించిన నేనెరుగుదును, వారి ప్రజ్ఞా నైపుణ్యమును. ఆయన తెలుగు తెలివుల మేరువు. ఆంధ్రదేశమున కాయన త్యాగి. ఆయన కొఱత తీర్చరాని కొఱత. ఆయన తగు ధనవంతుడు గాకున్నను తాను రచించిన గ్రంథముల యాయతి విజ్ఞానచంద్రికకే వినవాడెను. అవి తానెక్కి కొన్నచో వారి కుటుంబ మానాడే సువర్ణమయి యుండెడిది.

లక్ష్మణరావు గారు మరి కొంతకాలము జీవించి యుండినచో ఆంధ్రదేశ భాషల గౌరవము వేరు తీరుగా జగద్విఖ్యాతముగా వెలసి యుండ బోవును.

ఆయన విజ్ఞాన సారస్వతాది గ్రంథ నిర్వహణ మునసే గాక, ఆంధ్ర విశ్వవిద్యాలయ నిర్వాహమును గూడ కావించి యుండ గల్గును.

లక్ష్మణరావు గారికి శ్రీ సోమశేఖర శర్మ గారిపై నమిత వాత్సల్యము. లక్ష్మణరావు గారి కార్యోపక్రమములను సరిగా నిర్వహింప దగినవారు శర్మగారు. శ్రీ వీరేశలింగము గారియు, లక్ష్మణరావు గారియు ప్రజ్ఞా పాలకములు శర్మగారి కండయై తమ యుపక్రమముల వారిచే నిర్వహించు కొన గలుగు గాక!

లక్ష్మణరావు గారి సంకల్పముల నిర్వహించుచే ఆంధ్రులు వారికి జేయు నారాధనము.

"తెలుగు తల్లి"
లక్ష్మణరాయ వర్ధంతి సంచిక
సంపుటి- 4, సంచిక- 2
ఆక్టోబరు, 1944, పుటలు 30-31
సికిందరాబాద్.

(సేకరణ- లేఖకుడు
ముదివేడు ప్రభాకరరావు, ఎం ఏ.,
సహాయాంధ్ర పరిశోధకుడు
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ
ప్రాచ్య పరిశోధన సంస్థ
తిరుపతి.)

నా క్రొత్తపంథా:
వేటూరివారి చేయూత

— పి. వి. రాజమన్నార్

'కళ' పత్రికద్వారా నాకు పరిచితులైన మహనీయుల్లో వేటూరి ప్రభాకరశాస్త్రిగా రొకరు. అతని పరిశోధనా సామర్థ్యం, అతని సాహిత్య విమర్శ ప్రౌఢిమ అసమానం. అయినా అతడువిద్వాంసుడు మాత్రమేకాదు-రసికుడు; సహృదయుడు కూడా.అతని ప్రతిభను క్రొత్తమార్గంలో వినియోగించడానికి నేను పూనుకున్నాను. అదృష్టవశాత్తూ నా యత్నం సఫలమైంది. నాటక ప్రదర్శనం గురించి వారిచే వ్యాసాలు వ్రాయించాను. అప్పుడు ఏలూరు నాటక సమాజం వారు మద్రాసులో నాటకాలు ప్రదర్శించారు. సావిత్రి, శకుంతల, రాధాకృష్ణ. (పానుగంటి వారిది.) కృష్ణ తులాభారం మొదలైనవి. ఆ నాటకాల్లో పాల్గొన్న నటవర్గంలో చేరిన ప్రఖ్యాత నటులు యడవల్లి సూర్యనారాయణ, అద్దంకి శ్రీరామమూర్తి, ఉప్పులూరు సంజీవరావు, పాదుపల్లి సుబ్బారావు మొదలైన వారు. వీరి అభినయాన్ని విమర్శిస్తూ వ్యాసం వ్రాశారు 'కళ' కోసం ప్రభాకరశాస్త్రిగారు. నా ప్రార్థన పాటించి నిష్పాక్షికంగా, నిర్భయంగా నిశితంగా రచించిన వీరి విమర్శ ఒక చిన్న తుపాను లేవదీసింది. వీరి అభిప్రాయాల్ని కొందరు ప్రశంసిస్తూ కొందరు ఖండిస్తూ వ్యాసాలు వ్రాశారు. ఒకటి రెండు అట్టివి 'కళ' లో ప్రకటించాను. కొన్ని ఇతర పత్రికల్లో పడ్డవి. ఇటువంటి నాటక ప్రదర్శన విమర్శలు పాశ్చాత్య దేశాల్లో సామాన్యంగా పత్రికల్లో ప్రచురించడం సువిదితం. ఆయితే తెలుగు పత్రికల్లో 'కళ' దారి చూపిందని నా నమ్మకం. శాస్త్రిగారి వంటి విమర్శకాగ్రేసరుల సాహాయ్యం లేకపోతే నేనీ క్రొత్తపంథా తొక్కడానికి సాహసించేవాణ్ణికాను. ఈ విషయంలో శాస్త్రిగారు నాకు చేసిన ఉపకారం మరచిపోలేను.

శాస్త్రిగారు అప్పుడు తిరువళ్ళిక్కేణి చిన్నతంబి మొదలి వీధిలో ఉండేవారు. అనేక పర్యాయాలు వారింటికివెళ్ళి అమోఘమైన సాహిత్య రహస్యాలు గ్రహించాను. వారికి నా మీద ఎక్కువ వాత్సల్యం. 'క్రీడాభిరామాన్ని', పరిష్కరించి అద్భుతమైన ఉపోద్ఘాతంతో ప్రకటించారు. అప్పుడు నా వద్ద ఒక అభిప్రాయం పుచ్చుకొని గ్రంథం ఆఖరున చేర్చారు. అందులో ముఖ్యాంశం ఏమంటే-ఆక్కడక్కడ కొన్ని పదాలు వర్ణనలు ప్రస్తుత సాంఘిక నియమాల ప్రకారం అసభ్యంగా ఉన్నా గ్రంథానికి అశ్లీలతా దోషం తగలదని. క్రీడాభిరామం ఎవరు రచించారు? వల్లభామాత్యుడా, శ్రీనాథుడా అనే వివాదం ఒక ప్పుడు ప్రబలంగా ఉండేది. ఇలాటి వివాదాలు నాకునచ్చవు. షేక్స్పియర్ నాటకాలు ఎవరు వ్రాశారు అనే సమస్య గురించి అనేక గ్రంథాలు ప్రచురింపబడ్డవి — నేటి వరకూ —. ఈ వాదాలు నాకు హాస్యాస్పదంగా ఉంటవి. ఎవరు కర్త అయితే నేమి, కృతి కదా ప్రధానం. 'క్రీడాభిరామం' వంటి కావ్యం తెలుగు భాషలో మరొక్కటిలేదు. తత్కాల సాంఘిక జీవి

తాన్ని అంత రసవంతంగా, స్వభావసిద్ధంగా చిత్రించిన కావ్యం.....

ప్రభాకరశాస్త్రిగారు ముప్పై సంవత్సరాలకు పైబడి మద్రాసులో ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో పండితులుగా పనిచేశారు. ఆతరువాత తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ [illegible]లో రీడర్‌గా ఉండి పరిశోధన సాగించారు. తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనల్ని లోకానికి అందజేసింది వారే....

నేను ప్రతిసంవత్సరం తిరుపతికి ఒక పర్యాయమైనా వెళ్లడం మామూలు. 1950 సంవత్సరంలో నేనూ, కొందరు మిత్రులూ వెళ్ళాము. ఈ వార్తవారి చెవిని పడ్డది. మేము కొండమీదనుంచి దర్శనానంతరం క్రిందికి కారులో వస్తుంటే దారిలో ఎవరో ఆపారు. ఎందుకని విచారించాను. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి నుంచి తమ యింటికి రమ్మని ఆహ్వానం. సరాసరి కారు ఆక్కడికే పోనిచ్చాను. నన్ను చూచినప్పుడు వారి ఆనందం ఇప్పటికీ కనులకు కట్టినట్లుంది. "రా నాయనా" అని పలుకరించి నాకు, మిత్రులకు అల్పాహారం ఇచ్చారు. వారి అతిథ్యం అందుకుని, వారి ఆశీర్వాదం పుచ్చుకొని మద్రాసు వచ్చేశాము. తరువాత కొద్ది రోజులకే వారి నిర్యాణం. ఆ వార్తవినగానే నేను వారి దగ్గర సెలవు తీసికొని వెళ్ళేటప్పటి ఆయనచూపు జ్ఞాపకం వచ్చింది. ఇదే ఆఖరుచూపు అన్నభావం అందులో ఉండినట్లు తోచింది.

ప్రభాకరశాస్త్రి ఆంధ్ర సాహిత్యానికి చేసిన సేవ ఆద్వితీయమైంది. ఆయన చిత్రపటాన్ని తిరుపతిలో ఆవిష్కరిస్తూ ఈ క్రింది పద్యాన్ని చదివాను :

"సరసుడు, పండితుం, డఖిల
శాస్త్రవిశారదు, డాంధ్రవాఙ్మయాం
తరపరిశోధనోత్సకు, డు
దాత్త విమర్శకచక్రవర్తి, యా
పరమపవిత్రజీవుడు ప్ర
భాకర శాస్త్రి దస్తమింప, దు
ర్భరమగు నార్తితో దిమిర
బంధుర మయ్యెను తెల్లగుండియల్"

(పుస్తక ప్రపంచం - సంపు. 5, సంచిక - 3
జులై 1964. పుటలు: 26 -27)

ఆంధ్ర రచయితలు :

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

—మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి

ప్రభాకరశాస్త్రిగారు పిడుగువంటివాఁడు. ఎడతెఱపి లేని భాషాపరిశ్రమము. గిడిదేఱిన యుభయసాహిత్య పాండిత్యము. వడిగల కార్యదీక్షాదక్షత. చెడిపోవు నన్నపని తలపెట్టఁడు. ఓడుదొడుకులులేని తేట తెనుఁగుఁగవిత యిట్టివానిపాలఁబడినది. ద్రావిడము నెఱుఁగును. ఆంగ్లమునఁ దనకుఁగావలసినంత పరిచయము. తమిళమునఁ దగినవేత్తత. దీనిచేతనే ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారమునఁ బరిశోధన పండితులై చెన్నపురి పౌర పండితులచే జోహారులు చేయించు కొనినారు అచ్చు యంత్రముల మొగ మెఱుఁగక మట్టి బ్రుంగినతాటియాకులఁ బట్టి కన్నులు చిల్లులు చేసికొనుచున్న ముదిపండితుఁడీయన.

ఆంధ్రభాషా స్వరూపము నవలోడించి, జాను తెనుఁగుఁదీయదనము నాకళించి వివిధ భాషావేత్తయై కవిత్వము నల్ల నారంభించినాఁడు.

కడపుతీపు—కపోతకథ—మూన్నాళ్లముచ్చట—విశ్వాసము—చిత్ర విలాసము—భగవదజ్జుకము—ప్రతిమానాటకము—మున్నగునవి వెలయించినాఁడు. వీనిలో మూడు వంతులు ఖండకృతులే. అయిననేమి ? కలకండములు !

తెనుఁగునుడుల కూర్పునేర్పు నబ్బురముగా నబ్బించుకొన్న కవివరుఁడితఁడు. సంస్కృత సమాస సంగ్రథనము సరేసరి. పెద్దనవలె రచనకు మంచి బింకము నిత్తురు. ఎఱుకకుఁదవిలిన యొకసీసము వ్రాసెద.

కురులు చిక్కార్చి దిక్కులుఁగాంచి చేలాంచ
లములద్దుకొని కంచెలం దొలంచి
మొగము మంగళసూత్రమును నోలగందంబు
పసుపునఁ బూసి మన్ విసరివైచి
గుమురొత్తుపులకల నిమిరి పొక్కిలిబంటి
నీట నీరెండమైనాట డిగ్గి
గుమ్మడిమూటగాఁ గూర్చుండి చిగురాకు
దొప్పదోసిళ్లనీ రప్పించి

దరిని గల బ్రాహ్మణుండు మంత్రములు వలుక,
నల కనకగాతి కృష్ణలో జలకమాడె
గరఁగబోసిన పొంగు బంగారమనఁగ,
నంగ కాంతులతోడఁ దరంగలాడ.

('కడుపు తీపు'లోనిది.)

పదముల కుదింపునకు, భావపు సొంపునకు మఱి రెండు పరికింపుఁడు.

బాలింతతనము తోడనె,
సూలింతతనమ్ము వచ్చి సోలించుట ని
ల్లాలికిఁబనితోడని నెం,
కూలికి నొక దాసిపడుచుఁ గుదిరిచె నతఁడున్.

ఎల్లి దానిపేరు నల్లనిచాయది,
వయసు పదియునాఱు వత్సరములు
కూలి నాలి చేసికొనుచుండెడిది గాన,
చిక్కనయిన మేని చెలువుగలది.

("మూన్నాళ్ళ ముచ్చట" నుండి)

శ్రీనాథుడు ప్రభాకర కవికి నచ్చిన తెనుగుకవి. అతని పద్యము లెన్నో యితనికిఁ గంఠస్థములు. "శృంగార శ్రీనాథము" వాసి శ్రీనాథునిపైఁ గల యతివేలాభిమానము నఁపఱిచినాఁడు. 'క్రీడాభిరామమున'కు బెద్ద పీఠిక వాసి పరిష్కరింపఁగా, దానిని శృంగార గ్రంథమాలవారు ప్రకటించిరి. 'హరవిలాసము' పీరు సరిపఱిచినది యానందముద్రణాలయ మావిష్కరించినది. వీరొక తీరులోనికిఁ దెచ్చిన "కాశీఖండము" వావిళ్ళవారు వెలువరించిరి.

మన విశ్వకళాపరిషత్తువారు వీరి సహాయసంపదచే "రంగనాథరామాయణము" నేఁడు పునర్ముద్రించుచున్నారు. ఒకటేమిటి ? పైఁ గ్రన్థప్రబంధము లెన్నిటిమీఁదనో వీరి పరిష్కరణ ముద్రలు పడియున్నవి.

ప్రబంధరత్నావళి — చాటుపద్య మణిమంజరి సంపాదించినారు. "తంజాపూరు ఆంధ్రరాజుల చరిత్ర" వాసిరి. దీని 'తొడిమ' చూడఁదగినది. వీరిపేరు కవిగాఁగాక, గ్రంథసంధాతగాను, బీఠికాకర్తగాను దేశమున వాసిగనినది. "దేశికవిత" సేకరించవలె నన్నయాశ వీరికిఁ గొండంత "ఆవీ-యిపీ" యని వీరు ప్రకటించుచున్న పరిశోధన వ్యాసములు అపూర్వ విషయ గర్భితములు.

ఇది యిటుండనిండు; వీరి యధ్యాత్మిక దృష్టి చాల పెద్దది. వీరు ప్రతికార్యము పరమేశ్వరప్రీత్యర్థమే సంకల్పింతురు. యోగనిష్ఠాగరిష్ఠులు. మానసిక శాంతి లేనివారు, శారీరక స్వాస్థ్యము వీడినవారు వీరి వాగమృతముచేఁ బరితృప్తులగుచుందురు. 'స్వయం తీర్ణః పరాంస్తారయతి' యీ యాభాణకము వీరిపట్ల నన్వర్థమగును. వీరివంటివారు మఱికొంద ఱున్న మానవసంఘము విజ్ఞానవిలసితము కాక పోవునా ? గాందీమహాత్ముని పవిత్రాశయములు వీరి కొజ్జబంతులు ఈశ్వరమహత్త్వమెఱిఁగిన మహాత్ముఁడాయనయేయని వీరివిశ్వాసము. ఎంతవాడైనను, అడకువలో నడఁగి యాకుమూలపిందివలె నుంకి తన పాండితీప్రతిభ బయలు చేసికొనకున్న పండితుఁడు ప్రభాకరశాస్త్రిగారు—ఈ వినయవాదము వినుఁడు !

"ఆంధ్రము వాడుకభాషతప్ప గ్రాంథిక భాష నాకు రాదు. ఇంగ్లీషు అసలేరాదు. చిరశ్రవణమున నేదో గుఱికి గొంతయెడముగా నర్థమగుట గాని యందు నాకేమాత్రము నెఱుకలేదు. తెలుఁగులో నేదో కొంత తంటాలు పడితిననుట తథ్యము. ఆంధ్రవాఙ్మయ సౌధ నిర్మాణ కర్మకారులలో నేను నొకఁడ నగుదు ననుకొని కొన్నాళ్లు కూలిపనిచేసి మట్టిముద్దలు మోసితిని. చేతులు కడిగికొను దశలో నిప్పుడున్నాను-నా యాధ్యాత్మిక పరిశ్రమమునకు సంబంధించిన విషయము లితరులకుఁ దెలియవలసినవిగావు...తెలుఁగున నేను నేర్చిన నాలుగు ముక్కలకు పూజ్యులు, గురువర్యులు నగు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి గురుత్వానుగ్రహము ప్రధాన కారణము...వాఙ్మయ విషయమున నాపైఁ గొన్ని యప్పులున్నవి. అవి యెప్పుడో తీర్పవలసినవి. కాని పెక్కేండ్ల నుండి యపేక్షతోనే యుంచిని. ఈశ్వరానుగ్రహమున్న నందుఁ గొన్నింటి నేని యిఁక దీర్చుకొనఁగల్గుదునేమో ?"

('భారతి' ప్రమాది, కార్తికము).

ఆడంబరములేని యిట్టి పాండిత్య మీయుగమున
నార్థికముగ మిక్కిలి దవ్వుగదా ?

ఇట్టి పండిత కవి ప్రాపు చెన్నపురి ప్రాచ్యలిఖిత
పుస్తకభాండాగారమునకుఁ బెక్కేండ్లు లేకపోయినది.

అయిననేమి, తిరుపతి వేంకటేశ్వరులు కృపావాత్సల్య
ముతో నిపుడు తమ సన్నిధి నిడికొని యున్నాడు

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు

రంగనాథ రామాయణం

రామలింగారెడ్డిగారితో ఉత్తర ప్రత్యుత్తరాలు

—డా॥ వేటూరి ఆనందమూర్తి

1938 ప్రాంతాలలో డాక్టర్ సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారికి రంగనాథరామాయణాన్ని చక్కగా పరిష్కరింపజేసి ప్రకటించాలనే సంకల్పం రూపుదాల్చిన దగ్గర్నించి 1942 లో ఆ గ్రంథం శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారి పీఠిక లేకుండా ప్రకటింపబడినంత వరకూ నడచిన గాథను డా॥ వేటూరి శంకరశాస్త్రి గారు 'ఏన్నెని చెప్పేది?' అన్న తమ వ్యాసంలో సంగ్రహంగా పేర్కొన్నారు (చూ. మణిమంజరి ఆగస్టు 1982 సంచిక పుటలు 181-188.) "రంగనాథ రామాయణ పరిష్కరణమును గూర్చి లోకమునకు తెలియని" చరిత్రాంశముల నెరిగిన పెద్దలు ముగ్గురు నలుగురిలో పూజ్యులు శంకరశాస్త్రిగారొకరు.

★ ★ ★

మొత్తానికి రంగనాథ రామాయణం 1942 లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారి గ్రంథమాలలో 29 వ కుసుమంగా వెలువడింది. అందు పరిష్కర్తగా ప్రభాకరశాస్త్రిగారి పేరుండేగాని వారి పీఠికలేదు కట్టమంచి వారి యభిప్రాయములను తమ యభిప్రాయములతో 'జోడించి పొందించిన' శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి సంగ్రహ పీఠికతోను కట్టమంచి వారి ఎసిమిది పుటలు అనుబంధ పీఠికతోను ఆ గ్రంథం వెలువడింది.

దరిమిలా ఆ పరిచరణం మీద అప్పటి భారతి పత్రికలో శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి విమర్శ వెలువడింది. (చూ. సారస్వతాలోకం 1980 ముద్రిత వ్యాసం 'రంగనాథ రామాయణము'). గ్రంథకర్తృత్వాన్నిగురించీ, గ్రంథనామాన్ని గురించీ అచ్చులో శాస్త్రిగారి పీఠిక లేకపోవడాన్ని గురించీ అచ్చుపడ్డ పీఠికల్లోని అనేక విషయాలని గురించీ సాహిత్యజ్ఞులు తర్జభర్జనలు జరిపారు శాస్త్రిగారు "రంగనాథుడను కవీశ్వరుని గూర్చి యిటీవల చెలరేగిన వారదావాగ్నిలో జిక్కుపడి నేనొడలు కాల్చుకొనజాలను...రంగనాథుని గూర్చి యుపలబ్ధాంశముల నెత్తి చూపుటకే నా యీ యుపక్రమము. ఇందు ప్రామాణ్యచర్చను ప్రాజ్ఞులు కావింపగలరు గాక" అన్నమున్నుడితో కొన్ని విషయాల్ని వారి చివరి రోజుల్లో ప్రకటించారు (చూ. చాటుపద్య మణిమంజరి. ద్వి. భా పరిచయ సం॥ 1952-పు 61-87.)

"రచించిన రోజుల నుండి నేటిదాకా రంగనాథ రామాయణం ఆంధ్రదేశంలో చాలా ప్రచారంలో ఉంది.' అంటూ ఆ గ్రంథాన్ని ప్రకటించిన ముఖ్యమైన ముగ్గురు ప్రకాశకులను గురించీ, విజ్ఞులూ, సాహిత్య చరిత్రకారులూ వేసిన అంచనాలను గురించీ చక్కని సమీక్ష చేశారు ఆరుద్రగారు [చూ. సమ

గ్రాంధ్ర సాహిత్యం-III- 1965. పు.221 254.]
ఇది ఈ వ్యాసానికి మూలస్థానం.

★ ★ ★

రాళ్లపల్లివారు తమ విమర్శలో ఇలా వ్రాశారు. "ఈవ్యాఖ్యాగౌరవమునకు తగినట్లు దీని ముద్రించు కార్యభారమును గృహీత నామధేయులగు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రుల వారిచేతి కిచ్చినది. ఈ పనిని వారి కంటే సమర్థతతో, శ్రద్ధతో నిర్వహింపగల సిద్ధహస్తులుగా యెరిగి నంతలో వేయొక్కరు లేరు. వారికి చేదోడు వాదోడుగా నామిత్రులు శ్రీ గన్నవరపు సుబ్బరామయ్య గారును చాల పరిశ్రమించిరి. కాని వారిపేరి కూర్పులో ఎక్కడను రాసరాక పోవుట చింతనీయము.

మఱి ప్రభాకరశాస్త్రి గారివి కూడ తెం మఱుగు పనియే యైనది. పీఠికలలో వారిపే రుల్లేఖింపబడి యుండక పోయినచో వారిది కూడ 'నిర్మాణ' కర్మమే యైయుండెడిది. రాలుబడినపు సరిగ వారికి 'అనారోగ్యము' కలుగుటచే, వారు వ్రాయవలసిన వ్రాయ గలిగిన విపులమై ప్రౌఢాత్మకమైన పీఠికతో చేర్చి యీ గ్రంథమును చదివెడు భాగ్యము చదువరులకు లేకపోయినది. ఇది తెలుగువారి కందరి కూర్పునకు రావలసినదిగాని అప్పటికైనను శాస్త్రిగారి యుపోద్ఘాతము రాగలదను నాపేక్షను అసాకాశమిప్పటి పీఠికలలో లేదు. "ఈ రంగనాథ రామాయణమునకు నెంతో విపులమైన విమర్శ వ్రాయవలసి యున్నది. కాలాను కూల్యం లభ్యమై అవసరి పూనికయున నెరవేర్పగలనని యాశించుచున్నాను" అని యీ భారమంతయు తన మీదనే వేసికొన్నాడు శ్రీ పింగళి లక్ష్మీ కాంతముగారు తమ సంగ్రహ పీఠికలో. శాస్త్రిగారి యారోగ్యము వారు శాశ్వతముగా పీఠికారచన చేయలేనంత చెడిన దని యూహించి ఘటపటాయించినాను. శాంతం పాపమ్! మఱి పీఠిక వ్రాయవలసిన భారము రెడ్డి గారిపై పడగా వారికిని అనారోగ్యమే విఘ్నమై దాపు రించినది! కాబట్టి వారు లక్ష్మీ కాంతముగారిని నియ మించినారు. వారి పీఠికయైనను విపులముగా లే కున్నను స్వతంత్రముగా, గూడ నుండ జాలక పోయి నది".

★ ★ ★

ఈ రామాయణ ద్విపదలంటే రామలింగారెడ్డిగారికి మక్కువ ఎక్కువ. బసవపురాణద్విపదల్ని సర్వ సమర్థంగా పరిష్కరించి విపులమైన పీఠికతో వాటి నుద్ధరించిన ప్రభాకరశాస్త్రిగారికీ ఈ రామాయణ ద్విపదలంటే మక్కువే. అందుకే ఈ గ్రంథవు ప్రక టనకు ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు ఉద్యమించిన సందర్భంలో "ఈ పనిని వారి (శాస్త్రిగారి) కంటే సమర్థతతో, శ్రద్ధతో నిర్వహింపగల సిద్ధహస్తులు నా యెఱిగినంతలోవే యొక్కరు లేరు" అని తమ విమ ర్శలో ప్రకటించిన రాళ్ళపల్లివారి ప్రత్యయమే వెనుక రామలింగారెడ్డిగారినీ ప్రభావితుల్ని చేసింది. ఆయన ఈ పనిని శాస్త్రిగారికి అప్పచెప్పాలనుకొన్నప్పుడు అది తగునని సూచించినవారుకూడా రాళ్ళపల్లివారేనని ఆ విషయమెరింగిన పెద్దలంటారు. ఆ ప్రకారమే కట్ట మంచివారు ప్రభాకర శాస్త్రిగారిని ఈ పనికి పూనుకో వలసిందిగా కోరడం జరిగింది. "శ్రీ శాస్త్రిగారు సమ కాలికాంధ్రలోకో త్తరులలో నొక్కరు. పాండిత్యము, పరిశోధన, విమర్శనము అను నీమూటియందును బ్రగల్భులు. అతడీ రామాయణ సంపాదక కార్యమునను, ముద్రణమునను చేసిన విద్యాత్మైకకార్యము వర్ణనాతీతము" అని కట్టమంచివారు తమ అనుబంధ పీఠికలో వ్రాసిన తీరే దానికి నిదర్శనము.

ప్రభాకరశాస్త్రిగారప్పుడు ప్రభుత్వోద్యోగంలో ఉన్నారు. రంగనాథనామాయణ ద్విపదలమీద వారి కెంత మక్కువ వున్నా, విశ్వకళాపరిషత్తువారి అభ్యర్థనను పురస్కరించుకొని గ్రంథపరిష్కరణ బాధ్యతను స్వీకరించాలన్న ఉత్సాహమెంత వున్నా తక్షాల

పరిస్థితులు, ఉద్యోగపెధులు, అధికారుల అంశలు అలోచకులు, వారి ఉత్సాహాన్ని, పరిశ్రమనీ కట్ట మంచివారన్నట్లు 'విద్యాకైంకర్య' మాత్రంగానే సీమితంచేసినవి. ఇవే రాళ్ళపల్లివారు తమ విమర్శలో 'తెరమఱుగు పనియైన' దనీ, 'నిర్మామకర్మ' మైనదనీ వ్రాసినదాని వెనుకనున్న కారణాలు.

★ ★ ★

. 1938 మధ్యలో విశ్వకళా పరిషత్తువారి అభ్యర్థన వచ్చేనాటికి శాస్త్రిగారు మద్రాసు (ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం)లో పనిచేస్తూ వుండినారు. గన్నవరపు సుబ్బరామయ్యగారు అంతకించుక పూర్వమే తాము చేస్తుండిన ఉద్యోగాన్ని కూడా కోల్పోయినారు. ఆనాడు సుబ్బరామయ్యగారు శాస్త్రిగారిని పర్శించి "మీరు వెలిగించిన దీపం ఈనాడు మా యింట ఆరిపోయింది" అని ఆర్తిని ప్రకటించి రట. అంతకు పూర్వం పంతులుగారితో చెప్పి సుబ్బరామయ్యగారిని భారతిలో ప్రవేశపెట్టింది శాస్త్రిగారే. ఆ ఉద్యోగమే ఆయన అప్పుడు కోల్పోయింది. అప్పటి ఈ సందర్భాలన్నిటినీ బులుసు వెంకటరమణయ్యగారు జ్ఞాపకం చేసుకొని వ్రాశారు. (చూ. మణిమంజరి ఆగష్టు సంచిక-పుట 198) ఈ రంగనాథ రామాయణ పరిష్కరణం నెపాన శాస్త్రిగారు సుబ్బరామయ్యగారికి ఉపాధి కల్పించాలని తలపోశారు. వారి సంకల్పం ఫలించింది. శాస్త్రిగారు పెట్టిన షరతుకి అంగీకరించి విశ్వకళాపరిషత్తువారు సుబ్బరామయ్యగారికి అల్పవేతనంమీదనైతేనేమి (నెలకి 30-40 రూపాయలు) ఉపాధి అవకాశం కలిగించారు. (చూ. అదే సంచిక పుటలు 192;193) రంగనాథరామాయణ పరిష్కరణ కార్యానికి సవ్యంగానే ప్రాతిపదిక లేర్పడ్డాయి. విశ్వకళాపరిషత్తువారు శాస్త్రిగారికి వ్రాసిన లేఖ యిది.

Subject:- Editing of RANGANATHA RAMAYANAM

Waltair
8-9-1938

"... I am desired by the Vice-Chancellor to request you kindly to begin the work of preparing a correct text of the poem, Ranganatharamayanamu. As desired by you, the assistance of a clerk will be given to you. For this purpose Mr. G. Subbaramayya, ex-editor of the 'Bharati', has been appointed (vide copy of his appointment order enclosed).

I am to inform you that the University expects you to prepare a masterly edition embodying portions omitted so that a scholarly edition may be made available

Kindly acknowledge receipt of this letter.

The manuscript is being sent by separate registered post" etc ;

అవిఘ్నమస్తు అని పని ఆరంభించేలోగానే విఘ్నాలెదురైనట్లున్నాయి. మద్రాసుప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం క్యూరేటరు శ్రీ P.P S. శాస్త్రిగారు కట్ట మంచి వారిని కలసుకున్న దరిమిలా శాస్త్రిగారికి విశ్వకళాపరిషత్తు నుండి వచ్చిన యీ లేఖ చూడండి

Waltair
7-10-1938

"... I am desired by Vice-Chancellor to write to you as follows ;

Mr. P.P.S. Sastry who came here the other day in connection with the University bussinss had a talk with the Vice-Chancellor on this subject. Mr. Sastri is of the opinion that there will be difficulty from Government if the University officially appoints you as the Editor of Ranganatha Ramayanamu. He therefore proposes that the whole thing should be done quietly and unofficially, that he (Mr. Sastry) whould give all assistance to Mr. G. Subbaramayya, the Pandit clerk appointed by the University, but that we must not officially call him a clerk appionted to assist you and that your name must not appear as the official editor. He further suggests that after the manuscripts are ready, you may require about fifteen days to one month to put it into a shape and that for this you may take leave then and complete the work. As the Vice-Chancellor will write the introduction he may mention you as one who has assisted and so forth.

The Vice-Chancellor hopes that you will kindly agree to the above proposals and do the work without having any official designation.

Kindly treat my letter No. 179-C-38 dated 8-9-38 as having been cancelled.

An early reply is requested." etc.

★ ★ ★

అనుకున్న ప్రకారం పని అయితే జరగాలి గాని చేసినవానిపై పైకి రాకూడదు, వారి పేరూ ఉండ కూడదు. ఉపోద్ఘాతం ఉపాధ్యాయుడే వ్రాస్తారు. చేసే పని శాస్త్రిగారు పక్షంరోజులు సెలవు పెట్టి పూర్తిచేయాలి ఇదీవిషయం! అయినా రంగనాథరామాయణ పరిష్కరణ కార్యంపట్ల తమకు గల అభిరతి తానీ పనికి పూనుకోకపోతే సుబ్బరామయ్యగారికి కలిగిన ఉపాధి కాస్తా పోవచ్చునేమోనన్న భీతి శాస్త్రిగారిని ఇరకాటంలో పెట్టినట్లు కనిపిస్తుంది. వారిలా సమాధానం వ్రాశారు.

From : V. Prabhakara Sastri

4, Venkatarangam Pillai st.
Triplicane, Madras
30-10-1931

". . . I request you to assure the Vice - Chancellor that I am second to none in my eagerness to see the early publication of the critical edition of the 'Ranganatha Ramayanamu'. Mr. Subbarama Iyah whose services I have secured for this purpose is a competent and conscientious scholar. He has borrowed the necessary Mss. from the Library and is proceeding with the work. With the co-operation that I am always willing to give I have no doubt that a really useful edition will result. The introduction which the learned Vice- Chancellor intends to contribute will be a very welcome addition and a notable feature of value. I am really happy to know he will be co-operating in this work.

There are certain topics, however, which can be satisfactorily dealt with only by one who has put in considerable work specially on this book. These include critical consideration of the author's life, date, style etc., comparison of the treatment with those in Sanscrit and other Indian Languages and so on. Any remarks worth making on these will most suitably be made as a critical study

appended to the edition, not as an independent work. And the remarks should embody the results of continuous patient study and research If any scholar is willing to give freely of the fruit of his labour in such a matter, I am sure the learned Vice-Chancellor will agree that he may expect in fairness to himself and to other scholars, the due recognition of his work as the author of the study. Without undue immodesty, I believe I can contribute a study of some value. If the distinguished Vice-Chancellor, who is himself no mean scholar, thinks my services worth commanding, I shall be happy to place them at his disposal. All that I request is that the labours should receive the barest justice by due recognition of my editorship and the authorship of the critical study. I also request that the necessary permission from the Government of Madras should be sought for and obtained before the book is given its final shape. I am sure you will realise that this permission is essential for me to do the work, irrespective of my name figuring anywhere I shall be graeteful if you will place this letter before the Vice-Chancellor and communicate his decision to me at an early date." etc.

★ ★ ★

తదుపరి విశ్వకళాపరిషత్తు సుండి ప్రభుత్వానికి లేఖ వెళ్లింది.

15-11-1938

Waltair

"... I have the honour to inform you that the Syndicate has invited Mr. V. Prabhakara Sastry of Government Oriental Manuscripts Library, Madras, to edit and prepare a masterly edition, embodying portions omitted of the above poem and to request that you will be so good as to permit him to undertake the work.

I may also add for your information that the University will not pay him any honorarium and that the work is one of guidence only.

I may further add that the Vice-Chancellor has appointed a Pandit Clerk to work under Mr. V. Prabhakara Sastri to do the writing and other work in the preparation of the above edition.

★ ★ ★

తరువాత ఏంజరిగిందీ ఎలాటి పరిస్థితుల్లో ఒప్పందం కుదిరిందీ శాస్త్రిగారి యీ సమాధానాలు విశదీకరిస్తాయి. ప్రభుత్వంవా రడిగిన ప్రశ్నల పరంపరకి శాస్త్రిగారిలాబదులు ప్రాశారు.

12-12-1938

From : Prabhakara Sastrri

"... The preliminary copying and and collation is entirely the work of Sri G. Subbaramayya, a competent scholar. As I have no hand in it, I can neither regulate nor accurately judge the speed with which it is done. From what I have come to hear about the need for consulting Mss. outside Madras and judging from general considerations, I believe it will be some nine or ten months before my help is needed for editing,

Even at this stage, the preparation of the press copy will be done only by the Pandit under my guidance, in the shape of directions given from time to time, say once a week. The period taken for the editing will thus depend largely on the quickness with which my instructions are given effect to. Hence there can be no accurate forecast here too.I believe about six moths will be an outside limit. During this period my work will be only for about half-an-hour once a week.

After the Ms. is made ready for the press, I shall require about a fornight to write out the Introduction. This may be done usefully even after the printing of the text is complete, which will be roughly two years or a little more from now. This fortnignt's writing will be the only continuous work required from me. That will be done only a a considerable time hence. And even that can be done without detriment to my office work,

I have given the information as fully as possible so that Government may have all the details needed and have no occasion to ask further questions before disposing of this matter.'etc.,

★ ★ ★

From V. Prabhakara Sastri
24-2-1932.

To

Dy. Director of Public Instruction
Madras.

"... In a letter sent last November to the Curator, Government Oriental Mss. Library, I had stated that a competent scholar employed by the Andhra University is doing the preliminary work, and that the editorial work involved just now would require about one hour every week, till the preparation of the press copy. This will take about a year. After that period an Introduction will have to be written, requiring about a fortnight's whole time work ; this work however, can be suitably spread out over a longer period so as not to interfere with my legitimate duties. I have nothing to add now to this information already supplied to the Curator, 'etc.,

★ ★ ★

ఇది పళ్ళాద్భూమిగా 24-3 39 నాటికి అనుమతి ఉత్తరువులు జారీ అయినవి. పరిష్కరణ కార్యం వేగాన్ని పుంజుకొంది. ఆ తర్వాత శాస్త్రిగారు మద్రాసులో ఉద్యోగం నుండి విరమించడం, దేవస్థానంవారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని తిరుపతి చేరుకోవడం జరిగింది. సుబ్బరామయ్యగారు మద్రాసులో, శాస్త్రిగారు తిరుపతిలో, రంగనాథరామాయణం అచ్చుపని రాజమండ్రిలో, వ్యవహార నిర్వహణ కేంద్రం వాల్తేరులో ఇలా సాగింది పరిష్కరణ కార్యం ఒక దశలో. ఆ తరువాత జరిగిన సంగతులేమిటో శంకరశాస్త్రిగారి వ్యాసము (మ.మ.'82 ఆగస్టుసం॥ పు 182)కట్టమంచి వారికీ వేటూరి వారికీ నడుమ జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు; రంగనాథరామాయణంమీద శాస్త్రిగారు వ్రాసియుంచుకొన్న నోట్సులోని భాగాలు; రాళ్ళపల్లివారి విమర్శ వెలువడ్డ తర్వాత వేటూరివారు ఆక్షరబద్ధ మొనర్చిన అభిప్రాయాలు వాటికవే విశదీకరించగలవు ఆవి వేరే వ్యాఖ్యనపేక్షించవు. ఈ పూర్వాపరాల నడుమ చారిత్రక దృష్టితో వాటినొక క్రమంలో స్థాపుపరిస్తే చాలును,

1 తిరుపతి నుండి శాస్త్రిగారు 11-9-1941 న విశ్వకళాపరిషత్తుకు వ్రాసిన లేఖ యిది.

'...I am in receipt of your letter asking me to send my "Introduction" to the book. For the past three months I have been in bed, I have not been attending to the college work also, I am now on sick leave. I regret to say that I will not be able to sit up and write the Introduction until a month more to come. In this connection, I may also state that I will have no objection to V. C. writing the introduction as he originally planned. Further I will write the Editor's Prefaec. I am now very weak and unless I recover completely I will not be able to do any thing. That will be only a month or 6 weeks hence. I am very sorry that I am unable to write down and send the Introduction to you as soon as the printing of the text is finished.' etc.

★ ★ ★

వాల్తేరునుండి C.R. రెడ్డిగారు శాస్త్రిగారికి వ్రాసిన లేఖలివి.

Waltair
28-9-1941

My dear Prabhakara Sastri,

Very sorry you are ill, on account of which I am told you want me to write the preface.

It is unnecessary to have both a preface and an introduction. Enough if there is one. In the introduction that I shall write, I shall make necessary references to you.

Please let me have some facts about your connection with this scheme and also an account of the life of Gona Budha Reddy, on which you are an authority. It is enough if you send me the bare notes either in your own hand or taken to your dictation, say within two or three days.

The Press is worrying us on account of our delays and started asking for revised terms for the paper.

Please let me have some brief notes on the textual improvements made in the present edition. I shall write the introduction in two parts, one based on the information supplied by you-and it will be practically your own-and the other the literary criticism, which will be mine mainly. Though if you send me your notes, I shall incorporate them giving credit of course to you.

Please treat this as most urgent.

Hope you will soon improve in health.

Yours Sincerely,
C. R. Reddy.

★ ★ ★

Waltair
7-10-1941

My dear friend,

Many thanks for sending me your notes for the Preface of Ranganatha Ramayanamu.

Till two days ago no fair copy of the book was sent to me ; and now that I have seen it, I must really congratulate you on the sumptuous and scholarly edition you have prepared. I shall try to hurry through the Preface, though I am hard pressed for time from every direction.

With best regards,

Yours sincerely,
C. R. Reddy (Sd/-)

★ ★ ★

Waltair
11-11-1941

My dear friend,

I would like to be enlightened on the following points as urgently as possible since it is required for purposes of my Preface to Ranganatha Ramayanamu.

What is the principle on which you have formed the main text and that on which you have relegated passages which appear in previous printed volumes to an Appendix, as also many passages which appear in the Manuscripts but which did not appear in the previous printed volume? For example, the episode of Sulochana in the Yuddakanda, which has appeared in previous printed volumes, is now relegated to the first Appendix. Other verses of Sulochana story which did not appear before are to be found in Appendix No. 2. I would like to Know the principles on which these judgements were made. Excuse trouble.

Yours very sincerely,
Sd/-
C. R. Reddy.

[illegible]
12-11-1941.

My dear friend,

Sub : Ranganatha Ramayanam

I forgot to add yesterday the omission, both from the text and from Appendix No. 1, of Ramalinga Pratishta in Rameshwaram, which appears in the old printed versions, at any rate, in the versions which I read as a youth and read about a dozen years ago once again at Chittoor. Please let me know the reason for this ; or if I am wrong in the very statement of the fact since I have not gone very closely through your fine edition.

I must say something on the principles which actuated you in your three-fold classification of the Main text, Appendix No. 1 and Appendix No. 2, or in other words, the principles of inclusion and exclusion that guided your judgement.

Please treat this as urgent.

With best regards, 'etc.,

★ ★ ★

తిరుపతి

18-11-41

ఆర్య! వందనములు

నేను మద్రాసు వెళ్ళి అక్కడి [illegible] గారితో విచారించి యీక్రింది సందేహములు మీ పట్ల గూర్చి వ్రాయుచున్నాను.

1 వ్రాత ప్రతులలో వెక్కిండి తుండుట; 11 చదివిన బాగుగా నుండుట; 111 సంస్కృత కావ్యాలలో రామాయణముల తోడి సంగతి;- మూడు [illegible] ప్రధాన పాఠములు గ్రహింపబడినవి.

1) సులోచన కథ:- తాళ పత్ర ప్రతులన్నింట భిన్నభిన్న విధములతో నున్నది. ఇప్పుడు ప్రధాన పాఠముగా కయికొన్నది అధిక ప్రతులతో సంవాదము గలది, కొంత మంచి రచన గలది గాన - పూర్వముద్రణమున నున్నది ఇక్కడి వ్రాత ప్రతులలో లేదు రచనలో భాషా లక్షణాదికము పూర్వోత్తర రచనలలో సరిపోలనిది.

2) రామలింగ ప్రతిష్ఠ :- ఇది గ్రంథము సాపు వ్రాసేటప్పుడు శ్రీ సుబ్బరామయ్యగారు నోటు వ్రాసిరి. మూలములో లేనిది. కొన్ని వ్రాత ప్రతులలో భిన్న పాఠములతో నున్నది. అమూలకముగాన ప్రక్షిప్తముగా వేయదగినది అని. దాని రచన పూర్వోత్తర రచనలతో సరిపడుచునే ఉన్నది గాని ప్రక్షిప్త మనదగినట్లు లేదు. అమూలకములు (సంస్కృత గ్రంథమున లేనివి) ఎన్నో కథా భాగములు మన రంగనాథ రామాయణమున నిప్పుడు చేరియేయున్నవి కాన యీ భాగము అమూలకము అన్న కారణమున పరిత్యజింప గూడదు. కొన్ని పరిత్యజించినను అది I అనుబంధమున జేరవలసినదే కాని, ఇప్పుడున్నట్లు II అనుబంధమున ఉండ గూడదు. మీ యాక్షేపము సరియయినది. అనారోగ్యాది కారణములచే యుద్ధ కాండ తుదిపట్టు ముద్రణ భారము నేను ఇతరుల మీద విడనాడితినని నేనప్పుడు తప్పి కొనుట తప్పకాన తత్ప్రాయశ్చిత్తము నేను పొందుచున్నాను. ఇట్లు చేయుదును

1. రామలింగ ప్రతిష్ఠ కథా భాగము మూలముతో చేర్చి మరల ఆ భాగము ముద్రింతును. దాని వ్యయము నేను భరింతును.

2. దానిని రెండవ అనుబంధము నుండి తొలగింతును. ఆ అనుబంధ ముద్రణ భాగపు మార్పు వ్యయమును కూడ నేను భరింతును. ఈ విధముగా గ్రంథ ముద్రణపు మార్పు వెంటనే చేయవలసినదిగా మీ సమ్మతి రాగానే శ్రీ సుబ్బ రామయ్యగారికి వ్రాసి యట్లు చేయింతును.

[ఈ లేఖాంశము శ్రీ కట్టమంచి వారి లేఖకు సమాధానముగా శ్రీశాస్త్రిగారు వ్రాసిన దానికి ఉంచుకొన్న నకలు - సం॥]

★ ★ ★

1. ఎ) ఓరియంటల్ లైబ్రరిలో ఉండు రంగనాథ రామాయణం తాటాకు ప్రతులలో సమగ్రములయినవి లేవనవలెను. ఒకటి రెండున్నను, అవి ఆదిమధ్యాంతములందు చాలభాగము శిథిలము లయినవే. అన్నింటిలోను వ్రాత తప్పులు దండిగ నున్నవి. అసమగ్ర ప్రతులలో కొన్ని రెండు కాండలు కలవి. కొన్ని ఒక కాండ మాత్రము కలవి. కొన్ని మూడు కాండలు గలవి. కొన్ని తొలి అయిదు కాండలు కలవి. యుద్ధకాండము మాత్రము గలవి రెండున్నవి. వాని యందును నడుమనడుమ, ఆకులు శిథిలములయినవి. కొన్ని జారి పోయినవి.

బి) ఆ లైబ్రరిలోనే రెండు కాగితపు వ్రాతప్రతులున్నవి.

1. ఆక్కడనున్న తాటాకు ప్రతుల ననుసరించి, బ్రౌనుదొరగారు తయారు చేయించిన సమగ్ర ప్రతి. దానిలో తాటాకు ప్రతులలోని పాఠాంతరములు, అధిక భాగములు, న్యూన భాగములు, ప్రక్షిప్త భాగములు, బంతులనడుమను ఎడుటి పుటలలోను ఎక్కింపబడినవి.

2. పై ప్రతినిబట్టి బ్రౌనుదొరగారు పండితులచే పరిష్కరింపించి తయారు చేయించిన శుద్ధప్రతి.

ఈ ప్రతిలో పరిష్కర్తలకు యుక్తమని తోచిన పాఠము గ్రహింపబడినది. తక్కినవి త్యజింపబడినవి

2. ఎ) ఆంధ్ర యూనివర్సిటి వారు తొలుదొలుత పంపిన తాటాకు ప్రతి ఒకటి. చివర కొన్ని ఆకులు తప్ప తక్కిన గ్రంథమంతయుగలదు. ఇందు పాఠాంతరములు అధిక పాఠములు, ప్రక్షిప్త భాగములు చాల కలవు.

బి) ప్రకృత గ్రంథపు ప్రతి అచ్చుకు తయారయిన తరువాత పంపిన తాటాకు ప్రతి యొకటి. దాని ఆకులన్నియు నిలువున సగమునకు పైగా తినివేయబడినవి ఇది నిరుపయోగమనియే అనదగును.

3. అచ్చుపుస్తకము-ఓరియంటల్ లైబ్రరిలోనున్న మంచి తాటాకు ప్రతులతో సరిచూడబడినది. పాఠాంతరములు, అధిక పాఠములు ప్రక్షిప్త భాగములు సేకరింపబడినవి.

ఆంధ్ర యూనివర్సిటి వారు తొలుత పంపిన ప్రతితోను సరిచూడబడినది. అందలి పాఠాంతరాదులును సేకరింపబడినవి.

4. తంజావూరు లైబ్రరిలోని తాటాకు ప్రతులు మూడింటితో బాలకాండ మాత్రము సరిచూడబడినది. విశేషము లెందునను లభింపకపోవుటచేత నా పని తరువాతి కాండలకు మానుకొనబడినది.

5. మొత్తము మీద

బాలకాండ 8 తాటాకు ప్రతులతోను

అయోధ్యాకాండ 5 తాటాకు ప్రతులతోను

అరణ్య కిష్కింధ సుందరకాండలు 3 తాటాకు ప్రతులతో

యుద్ధకాండ రెండు తాటాకు ప్రతులతోను సరిచూడబడినవి. ఈ ప్రతులలో నే యొక్కరెండిటిలోనైనగాని గ్రంథము సరిగా ఒక్కతీరున నడవలేదు. అచ్చుదానిలోలేని పాఠాంతరాదులు వీనిలో ననేకము లుండినవి. అచ్చుదానిలోనుండు పాఠములు వీనిలో లేకుండినవి. (చూ. అనుబంధములు) ఇట్లు సరిచూడుటచే లభించిన పాఠాంతరాది సామగ్రిని, ప్రొఫెసరు దొరవారు తయారుచేయించిన రెండు కాగితపు ప్రతులను పరిశీలించి ప్రకృత గ్రంథము అచ్చుకు తయారు చేయబడినది. పెక్కు వ్రాత ప్రతులలోను, అచ్చు పుస్తకములోను ఇంచుమించు ఏకరూపమున నున్న పాఠము ప్రధానముగ గ్రహింపబడినది. ఆ న్యూనము అప్రధానము. అందు ఇంచుక అర్థము గలది ఆ యా పుటల అడుగున కూర్పబడినది.

ప్రక్షిప్త భాగములు, కొన్ని అధిక న్యూన భాగములు అనుబంధములుగ గ్రంథము చివర చేర్పబడినవి. (అనుబంధముల ప్రారంభమున చూడదగును.)

[ఇవి గ్రంథ ముద్రణ విషయమున పరిష్కర్తలు ప్రతులను పరిశీలించి గుర్తించిన అంశములు; ఏర్పరచుకొనిన నియమములు.]

* * *

వైష్ణవ సంప్రదాయములు;- భాస్కర రామాయణపు పోలికలు;- సంస్కృత రామాయణమున లేని విషయము-ఆనంద రామాయణాదులలో నుండి, కొన్ని లోక కథలలో నుండి; - కంబ రామాయణ సంబంధము; - రంగనాథ రంగనాథోత్తర రామాయణ రచనములు సమకాలికములే యున్నవి; - బూదపూరు [illegible] కాడనుకొంటాము;-ఈతడు ప్రతాపరుద్రుని సమకాలము వాడను ప్రతీతి విలువగలదై యుండవచ్చును; - రంగనాథుడు చక్రపాణి రంగనయేని కావచ్చును: - కోనబుద్ధ బుద్ధభూవిభుడని కలదు గాని అది 'గోన'

అనియే యుండఁదగును: - రామాయణమున బుద్ధ భూవిభుఁడు 'రెడ్డి' యనుటకు సాధనములు గాన రావు;-శూద్రుఁడనుటకును సాధనములు లేవు;-గ్రంథ కర్త విశిష్టాద్వైత సంప్రదాయమువాఁడగుట పెక్కు చోట్ల గాననగును; - లక్షణ గ్రంథో దాహృతము; - కాండాదిని కృతిపతిని సంబోధించు సంప్రదాయ మందు గానరాదు; - ద్విపదలో ప్రాసయతిఎక్కడా లేదు.

[రం.రా॥కు సంబంధించిన శాస్త్రిగారినోట్సు నుండి గ్రహించినది —సం॥]

* * *

నాలుగు ముక్కలే వ్రాయగోరిక. రంగనాథరామా యణ విమర్శమున రా॥ అనంతకృష్ణశర్మగారు ప్రస క్తులగుటచేతనే యిప్పుడిట్లు నేను వ్రాయబూనుట. నాతోపనిచేసిన శ్రీ సుబ్బరామయ్యగారి పరిశ్రమను వారుగ్గడించినారు. ఇట నా వక్తవ్యమించుక; ద్విపద రామాయణ సంస్కరణమున యత్కించిత్తు ఆదినుండి కూలిడబ్బు పడసినవారు సుబ్బరామయ్యగారు. వారు పడిన పరిశ్రమ అత్యధికము. [illegible] తీర్పునుబట్టి చూడగా వారికూలిడబ్బు నిజముగా అత్య ల్పము. ఓరియంటల్ లైబ్రరీలోని ప్రతులనెల్ల పరిశీ లించి, పాఠభేదముల సేకరించి, అందు మేల్తరముల నేరి గ్రంథమును తయారు చేసినవారు ప్రధానముగా వారే. అట్లువారు సేకరించిన సామగ్రిని నేను ముద్ర ణావసరమున జాగ్రత్తగా జక్కఁజూచుచుఁ బైపయి సవరణలు నిర్వహించుచు వచ్చితిని. గ్రంథముద్రణము జరుగుచుండు కాలమున నేను తిరుపతి రావలసియుం డుటచే, అక్కడ నాకార్యాంతరమున కిది యడ్డంకి కాకుండుటకై [illegible] కొంత ముద్రణ మయిన పిదప శ్రీ K. జోగయ్యశర్మగారిని నాకడ కంపిరి. ముద్రణమున నాకు వారుకొంత తోడ్పడిరి. ఇందు ప్రధానపరిశ్రమ శ్రీ సుబ్బరామయ్యగారిదే. ఏతద్గ్రంథ ప్రకటనమున బరువుమోసిన సుబ్బరా మయ్యగారి పేరును శ్రీ శర్మగారు వెలికి దెచ్చిరి. శ్రీశర్మగారిందు బ్రహ్మక్తులుగానిచో నేనొకయక్షరమేని దీని గూర్చి వ్రాయఁబూనను గాన నాచేవారి పేరు తెలియబడదు.

శ్రీ శర్మగారు వ్రాసిన మూడవపేరా తుదివాక్య ములు నా యనారోగ్యమును గూర్చి. గ్రంథముద్రణ ముగిసిన కాలమున నేను గొన్నాళ్ళు అనారోగ్యముగా నుంటిని. అయినను, తత్పసక్తముగా పీఠికాగ్రంథ మునుగొంత పడుకమీద నుండియే శ్రీరెడ్డిగారి కోరికపై వ్రాసిపంపితిని దాని ప్రత్యంతరము నాదగ్గఱలేదు. [7-10-1941 CRR to VPS.] అదివారు ప్రకటిం పనులేదు. నాకు బంపనులేదు. ఇప్పుడు వారికి జాబు వ్రాయుచున్నాను త్రిప్పిపంపగోరి. పంపినచో దానిని ముగించి ప్రకటింపగలనేమో! ఇక నాకు శాశ్వతానా రోగ్యమేదీలేదు. ఇప్పటినావయసున (55ఏండ్లు) ఉండ దగిన యారోగ్యముతోనే నేనిప్పుడున్నాను.

ఇందుపయోగించినవి-ప్రాపణ్యలిఖిత పుస్తకశాలలో బ్రౌనుదొర సేకరించిన వ్రాత ప్రతులన్నియు;వారి పండితులు సేకరించిన పాఠములన్నియు; మఱియు, ఆంధ్ర యూనివర్సిటీవారు గ్రంథ పరిష్కరణారంభ మున నొకతాటియాకు ప్రతిని పంపిరి. అది నైజా మాంధ్రదేశపుది. శిథిలము. చాలప్రాతప్రతి. ముద్రణ జరుగుచుండగా నింకొక ప్రాచీనప్రతిని పంపిరి. తొలి ప్రతిని సమగ్రముగాను, రెండవప్రతిని ఎడనెడను (ముద్రణము జరుగుచుండగా వచ్చినది గాన) నుప యోగించుకొంటిమి. వారు పంపిన రెండవ తాటాకు ప్రతి పాఠములు చాలచోట్ల నీరసములు. ఆది మాకు లభించుటకుఁ బూర్వమే ముద్రితమయిన గ్రంథమున నందలి పాఠములు చేర్పవీలుకాలేదు. అవి యెంత నీర సములో మాదిరి చూపుచున్నాను. [ఈ పట్టున అవి గుర్తింపబడలేదు, కాని పీఠికవ్రాసే ఉద్దేశ్యంతోపాఠాం తరాల్ని, రచనా విశేషాల్ని గుర్తించుకొన్న పద్ధెనిమిది పుటలనోట్సు శాస్త్రిగారువాసుకొన్నదివిడిగా వున్నది]

ఒకటి రెండు ద్విపదములలోని పాఠభేదములు క్రిందచిన్నయచ్చులోఁజూపితిమి. చిన్నిచిన్నియధికపాఠ భాగములుకూడ క్రిందఁజూపితిమి కొన్ని ప్రతులలోనే కలవి మూలమునఁజేరఁదగినవనుకొన్నవి కుండలీకర ణమున మూలమున జూపితిమి. ఈ పద్ధతి యెక్కడ నేని తప్పియుండవచ్చును. గ్రంథముద్రణము రాజ మండ్రిలో; సుబ్బరామయ్యగారు మద్రాసులో; నేను తిరుపతిలో. ప్రతిదినము ప్రూపు మద్రాసు, ఆక్కడ నుండి తిరుపతి సంతతముగా వచ్చుచుండుట, ఏనాటి దానాడు పంపవలసియుండుట, మేమొకచోటనుండి సరిదిద్దుకొన పీలులేకుండుట, మేమున్నచోట (మద్రా సులో) ముద్రణము సాగింపగోరినను అధికారులంగీక రింపకుండుట మొదలగు కారణములచే రాత్రి ఇంటికి వచ్చి 12 గంటల దాక ప్రూపులుదిద్దుచు నేను పడిన పాట్లు భగవంతున కెరుక ! ఇందెన్నియేని తప్పులు దొరలి యుండవచ్చును. అయినను నా సర్వశక్తులను ధారవోసికొని ఇందు పరిశ్రమించితిని. ఏఫలమునర్థించి నేనిందు ప్రవర్తించితినో దానిని భగవంతుడెరుగును.

[ఇది రంగనాథరామాయణమునకు సంబంధించిన శాస్త్రిగారి నోట్సుకాగితాల నుండి గ్రహించినది-సం॥]

* * *

తుదకు పీఠికా సత్కారములు నాకు దక్కినవి!!

'పాఠములన్నియు, క్రింది పాఠాంతరములకన్న సరసములని చెప్పలేము' అనిశర్మగారు! నిజమే. శక్తి మయినంత వఱకు, మేల్తరముల నేర్చి మీఁద జేర్చి తిమి. ప్రమాదము లెన్నో! శ్రీశర్మగారొక దానిని జూపిరి!

ద్విపద రామాయణపు పూర్వపూర్వతరముద్రణము లందు నేను ప్రధానములుగాఁ జూపిన పాఠమే కలదు. క్రొత్తగాదొరకినదాని పాఠాంతరముగాఁ క్రిందఁ నుంచి తిమి రాచవిభుల కర్ణాభరణములు 'మద్దికాయ'లెట్టివో యిప్పటికి నేనెఱుగను. 'మద్దికాయలు' బాలకులేతాల్చు నవి యగుట మాత్రమే నేను గుర్తించినది. అందు ముత్యాలుండుట వానితోఁ ప్రాగెంపు లుండుటఁ బట్టి రాలు నేనెఱుఁగను. రాజుల కిర్ణములందు వజ్రములు ముత్తెములు గలయ గూర్చిన కుండలము లుండుట చాటుకృష్ణసోమేశ్వరుని యభిలషితార్థ చింతామణిలోఁ జూచితిని. దాని శ్రీ శర్మగారును చూడగలరు. ఉదా హరింపనేల ? రెండు పాఠములలో సారస్య వైరస్య ముల నిప్పటికిని గ్రుద్ది చెప్పఁజాలను అసలు 'మద్ది కాయల, (బాలకర్ణాభరణము) నెఱుఁగను గాన!

[రంగనాథ రామాయణమునకు సంబంధించిన శాస్త్రిగారి నోట్సుకాగితాలనుండి గ్రహించినది-సం॥]

★ ★ ★

చివరగా కట్టమంచివారు శాస్త్రిగారికి వ్రాసిన మరొక లేఖ.

WALTAIR,
12th June, 1939.

C. R. Reddy, Hon. D. Litt.
Vice-chancellor.
My dear friend,

I have accepted the Presidentship of the Telugu Section of the Oriental Conference to be held in Hyderabad next December. And since accepting, I have been wondering whether I can discharge the responsibility creditably.

I have been thinking of some themes and a new idea has struck me, on which I would like to invite the opinions of authoritative scholars like you. And that is- the connection between Telugu Life and Literature, historically treated.

I would like to know what you think of this subject and whether you will enrich my poor stock of ideas by your own observations.

More especially in regard to contemporary Telugu literature with which you are so thoroughly conversant, I would like you to give me a classification under different heads and show how the different books are firstly a a representation of life and manners as they are, and secondly, afford a key to our future ambitions, religious, social and political and finally how a large number of them are only translations and adaptations, which reflect either the light of our ancient past are the mere artificial light of Western countries and Bengal.

In this connection, the plays of Yakshaganams and other village dramas and ballads like Bobbili and Balanagamma and the immortal Palnati-Viracharitra should be considered in addition to Kreedabhiramam, the classical book on life in Warangal.

I have given you a rough sketch of the theme. You can fill in and fill up as you please and send me whatever matter you can muster.

Please excuse trouble.

Yours sincerely,

Sd/—

C. R. Reddy

P. S. Could you kindly give me a short synopsis of the contributions to Religion and Philosohy of the Andhras whether in the Sanskrit or the Telugu languages or to social reform amongst the Hindus ?

Veturi Prabhakara Sastri Garu
Oriental Mss. Library
Egmore MADRAS.

* * *

దీనికి సమాధానంగా శాస్త్రిగారు అనేక విషయాలను సమకూర్చి ఒక పెద్ద కట్టను కట్టమంచివారికి అందించారు. దానిని వారు కృతజ్ఞతతో అందుకున్నారు. కాని కారణాంతరములవల్ల అప్పుడు వారాసభలకు హాజరు కాలేకపోయారు. తరువాత ఆ విషయాన్ని ఉపయోగానికి తెచ్చినట్లూ కనపడదు శాస్త్రిగారికి త్రిప్పి పంపనూలేదు. ఆ కాగితాలేమైనవో. అవే వచ్చి వుంటే బహుశః శాస్త్రిగారు వాటిని ప్రతాపరెడ్డిగారికి పంపి, వారి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'ను పెంపు చేసి పునర్ముద్రించే విషయంలో తోడ్పడుదామని తలచినట్లున్నారు ఈ క్రింది లేఖ ఆ విషయాన్ని స్మరింపజేస్తున్నది.

* * *

తిరుపతి

28-11-949

మీ గ్రంథము - ఆంధ్రుల సాంఘికచరిత్ర- చాల ముచ్చట గొల్పినది. మీరీ గ్రంథము రచించుటకు ఎల్లతెఱగులను సమర్థులు. ఆదినుండి తుదిదాకా ఒక తూరి స్థూల దృష్టితో చదివి యిది వ్రాస్తున్నాను... చదివినంతలో మీరు ప్రామాణికులైన సత్యరతులైన పవిత్రహృదయులని గుర్తించినాను. నేను మీరీ గ్రంథమును నాల్గయిదు రెట్లు విషయ విశేషములతో ప్రపంచించి పునర్ముద్రణము చేయుటకు తోడ్పడ కుతూహల పడుచున్నాను.

వేటూరి ప్రభాకరశాస్త్రి

నాటక కళ

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[తమ 'కళ' పత్రిక మూలంగా నాటక కళకు వేటూరివారు చెయ్యూతను గూర్చి పాకల వెంకట రాజమన్నారుగారు వ్రాసిన వ్యాసం ఈ సంచికలోనే అచ్చుపడింది. నాటకకళను గూర్చి శాస్త్రిగారు వ్రాసిన ఈ వ్యాసం 'కళ' రుధిరోద్గారి (1924) మార్గశిరములో సంపు. 2 - సంచిక 4లో ప్రకటింప బడినది. దాన్ని ఇక్కడ పునర్ముద్రిస్తున్నాము. సం॥]

శ్రీమైలవరము బాలభారతీ నాటక సంఘమువారు మదరాసుకు విచ్చేసి చేసిన నాటక ప్రయోగములను గొన్నింటిని జూచితిని. నాటకకళాభ్యుదయార్థినై యా నాటకముల రచనమును గూర్చియు నటులను గూర్చియుఁ గొన్నిమార్పులను గూర్చియు నించుక ప్రశంసించెదను.

నాటక కృతులు

మూఁడు నాలుగు గంటలకు మించని కాలమునఁ బ్రయోగింప దగినవై భావభరితములై సముచిత కథా సంవిధానమును, ఉక్తిప్రత్యుక్తి చాతుర్యమును, ఉప క్రమ నిర్వాహనైపుణ్యమును, ప్రసన్నరచనమును, గలిగి యొప్పెడు నాటకములు, సహృదయరంజకము లగును. అనన్వితకథావస్తువును, పారసీ మట్లపాట లును, అస్థాన పద్యములును అప్రసక్తవర్ణనములును గలిగి కథాంశమునకుఁ బోషకము గాక యొక్కఁడి కక్కఁడికే విడి విడియైపోవు పాత్ర ప్రవేశ సంభాష ణాదికము గలిగి పాత్రస్వభావోన్మీలనము లేక కలగ పులగమై యుండునాటకములు సహృదయములను విసిగించును. అట్టినాటకములు సమర్థులగు నటుల ప్రయోగ చాతురిని గూడ భగ్నపఱుచునవిగా నుండును. పయిసమాజమువారు మదరాసులోఁ బ్రయో గించిన నాటకములలో నిట్టిదోషములకుఁ బాల్పడనివని చెప్పదగిన వానిలో శ్రీ పానుగంటి నరసింహారావు వంతులుగారు రచియించిన రాధాకృష్ణ పాదుకా పట్టా భిషేక నాటకములు ప్రధానములు. శ్రీ కృష్ణతులాభార ము, చిత్రనళీయము హరిశ్చంద్రీయ మను నవి కూడఁ బ్రశంసార్హములే,

ప్రహ్లాద నాటకము

ఇందువస్తువిన్యాసమందు చాతురిలేదు. అంకకల్పన మందు నేర్పులేదు. పారసీమట్ల పాటలున్నవి. ప్రహ్లా దుఁడు భగవద్ధ్యానము చేయునప్పుడుకూడ నట్టి పాట లుండుట తెనుగును వికృతపఱచినట్టున్నది. భక్తి స్ఫూర్తికలుగలేదు. భాగవతమందలి పద్యములే మఱి నాల్గుచేర్చిన బాగుగానుండెడిది. ప్రహ్లాదుని హిరణ్యక శిపుఁడు శిక్షించునప్పుడు రంగమున లీలావతీకుమా

నుండునుగాని, ఆమెగుఱగినంత వాగ్వ్యాపారము లేకుండుట యరుచిగా నూర్చెను.

సారంగధర

ఈనాటకము జుగుప్సావహముగానున్నది. అందును చిత్రాంగీ సారంగధర సమావేశముపట్టు మిక్కిలి రోతగానున్నది. కవియిందుఁ జిత్రాంగిని పాపమునకు దుష్కృత్తికి నేమాత్రమును జంకని పశ్చాత్తాపములేని [illegible] చిత్రించెను. ఆమె సారంగధరుని వలచును. అతఁడు తన దగ్గఱకు వచ్చినప్పుడు తన దుర్వాంఛను గప్పిపుచ్చుగా పలుపలుకులలోఁదెలుపును. పరమపవిత్రుఁడగు సారంగధరుఁడు వానిని దెలిసికొనలేఁడు. వికృతిచెఁవలేఁడు. కామవికారము మీఱఁగా చిత్రాంగి తనపాడుకోఁకను స్పష్టముగా నాతనికిం దెలుపును. సచ్చరిత్రుఁడగు సారంగధరుఁడింతటితో నక్కడనుండి హరహరాయనుచు లేచిపోవలసినదే! కాని యటుతర్వాతఁగూడఁ దడవుకాల మక్కడ నా అంకలాఁడి వంకరచేతల కగ్గమగుచు నుండరాదు. చిత్రాంగి తన పట్టునువిడువక వెంబడించుట, మ్రొక్కుట, పాదపతిత్వము లాగుట, మొదలగు రోత పనులు చేయుటయు సారంగధరుఁడు ఇటువచ్చినటు నటువచ్చిన నిటు తప్పించుకొని దిగ్గటయ్యనేమేమో మాటాడుటయు, మిక్కిలి జుగుప్సావహమైనవి. చెన్నపురి రసికులకొంద ఱీయసహ్యాంకమును పయి సమాజమువారిచే నొకతూరి "చౌచౌ"లోఁ గూడఁ బ్రయోగింపఁజేసిరట! ఇస్సీ!

ద్రౌపదీవస్త్రాపహరణము

ఇది యేదోయల్పుల పోరాటమనిపించినది గాని పాండవులకథగాఁగనరాలేదు. డాబుడిబు సమాసములు, అర్థములేని శబ్దాడంబరతప్పువాక్యములు, దీనిలో ప్రతికఠోరములుగా వినఁబడ్డాయి. "పాదాహతంరజోత్థాయి మూర్ధానమధిరోహతి" అట! మాఘకవి గౌరవము తీతెనుగదా! ద్రౌపదీశరణాగతి పట్టుననేని సద్రచనము కానరాలేదు.

కృష్ణలీల

ఇందు గొల్లఁబాలెయములు జాతీయములు బొచితి తప్పక హృద్యముగా నున్నవి. ఇందలి గుణమిదియే.

సావిత్రి

ఇది బాలభారతీనాటక సంఘము వారి ప్రథమకృతి గారణమయిన ప్రధాన నాటకమట! [illegible] దట్టి ప్రాధాన్యము కానరాదు. ప్రథమాంకమందు అప్రస క్తమును అప్రౌఢమునునగు శృంగారమున్నది అదియును శాకుంతలాదుల నుండి కొని తెచ్చుకొన్నది. పాతివ్రత్యప్రభావముచేఁ బతిప్రాణముల నిలువరించుకొన్న సావిత్రి ఈ నాటకమందు సామాన్యశృంగారిణి వలెఁగానవచ్చినది. జగజ్జ్యోతివలె వెలుగవలసినయామె పాతివ్రత్య ప్రభావమిందుఁ బ్రదర్శితముగాలేదు. సత్యవంతుఁడు సంవత్సరమునకుఁజచ్చిపోవునని నారదుఁడు మాత్రముగా వచ్చి బెట్టిదపు మాటను గంభీరముగాఁ బడవేసినప్పుడు సావిత్రీ మనస్సరస్సెంత యల్లకల్లోలము కావలెనో యెన్ని సంకల్ప వికల్పములు పుట్టవలెనో భర్తృపాయ భీతికిని పాతివ్రత్య పీఠికిని నెంత స్పర్ధ పెరుఁగవలెనో కవి వివరించి దానిపై నాటకరచనను ప్రపంచించి యుండవలసినది. అదిగదా యా నాటకము కథా వస్తువును బెంపొందఁజేయు నాయువుపట్టు! భర్తృపాయ భయము నడఁగఁగఁదొక్కి సావిత్రి సౌశీల్యము పాతివ్రత్యాభిరతిని బయికి రేప వలెను. భర్తృశుశ్రూష, శ్వశురశుశ్రూష మొదలగు పతివ్రతా ధర్మము లామె నడివడిలో రంగమునఁబ్రదర్శితములు కావలెను. ఇందట్టిదేమియు కానరాలేదు. నారదుఁడే భర్తృమృతివార్తను జెప్పుటయు నాతఁడే సావిత్రి మంత్ర ముపదేశించి వరమునిచ్చి పోవుటయుఁ గడపట నాతఁడే సావిత్రి తల్లిదండ్రులఁ గొనిపచ్చుటయు నిట్లు కార్యభారమెల్ల నారదుని మీఁదనే పెట్టుట హృద్యము కాదు. స్వప్రయత్నముచే ఘన సామర్థ్యము సావిత్రి బడసినట్టుండుట బాగు.

సత్యవంతునికి సప్రయోజకమగు శౌర్యోద్రేకము బెట్టుట నిరర్థకము.

భూలోకమునుండి యమలోకము దాక ప్రయాణము రంగమునఁ జూపుట బాగుకాదు. భర్తృవియోగముతతిని సావిత్రి దుఃఖ మామె మహోత్తమతకుఁ దగనట్లున్నది. సావిత్రి పాతివ్రత్యప్రభావాతిశయ దోప్పడని కథావిన్యా సమిందుఁదగదు. ప్రథమాంక మెల్ల నందుకుఁ బొందనిదే.

సావిత్రి యమునితో యమలోకమున కరుగునపుడు భర్తృ శరీరమునకు రక్షకల్పింపవలెను. మీరు రక్షింపుఁడని వనదేవతలను సూర్య చంద్రులను ప్రార్థించుటతోఁ జాలదు. ఆమె ప్రార్థనమాదేవతల కవశ్య నిర్వర్త్యమయిపట్టామెకు తెలియరావలెను. శక్తికలదిగా సావిత్రి మనకు గోచరింపవలెను. అట్టిదేమియులేదు. ఈ నాటకము ప్రయోగించునపుడు ప్రేక్షకులు పలువురు వత్తురు. సావిత్రి పాత్రముధరించు సంజీవరావుగారి కోకిలగానమును కులుకు బెళుకులను యమపాత్ర ధరించు సరసింహారావుగారి యాకార గాంభీర్యమును ప్రయోగచాతుర్యమును, ఆడవులు కొండలు యమలోకము మొదలగువానిఁజూపు రంగాలంకారమును దానికి గారణులు లనవచ్చును

నటులు

ఈ నాటక సంఘమున సమర్థులయిన నటులు పలువురున్నారు ఇంత సన్నివేశ సమృద్ధి గలిగిన నాటకసంఘ మింకొకటి యాంధ్రదేశమున లేదేమో! కాని సర్వస్య గాత్రస్య శిరః ప్రధానమ్ అన్నట్టు ధీరశాంత ధీరోదాత్త లక్షణములుగల యుత్తమ నాయక భూమికను నిర్వహించుగల నటరత్నమిందు గానరాఁడు. ఆనేమంటి కష్టంలో ఉన్నంటట, ఇప్పుడు లేకుండుట యీ సంఘమున కొక గొప్ప కొఱంతయే.

సంజీవరావుగారు

ప్రధాన మాయిరు భూమికలను వీరుధరింతురు. కులుకులు బెళుకులు కన్నులార్పులు సన్నని కంఠమునను స్త్రీలక్షణములు వీరికి సహజముగఁ గలవు. తీగవారుట, జవాడుట మొదలగు చదువాఁడ నేర్పులు వీరికి మెండుగనున్నవి. నతాంగితనమును వీరు చక్కఁగాసవదరింపఁగలరు. రంగమందు నిలుచుటలోను నడచుటలోను గొన్ని మేలి మెలపులు వీరికవఁ గలవు.

పయి యసామాన్య స్త్రీస్వభావ సంపదచేఁగల్పిత మయిన సమ్మోహపు వలను వీరు సామాజికులపై రంగమునకు రాగానే విసరివేయుచుదు. విలాసినీ విభ్రమము లెవ్వరినువ్విళ్ళూరింపవు? వీరి ముఖమందుభావవికారములు బాగుగాఁదాండవ మాడు. సౌశీల్య సౌభాగ్యము గల సత్కులాంగనా భూమికలను వీరు ధరింపఁగా నింపుపుట్టదని నా తలంపు. నేను చూచిన వానిలోఁ బాదుకా పట్టాభిషేకతులాభారసారంగధర నాటకములలో వీరినేర్పు సాటిలేని సొంపునించినది. వీరు జగజంతతన మక్కఁడఁజక్కఁగా సరిపడినది. సారంగధరలో చిత్రాంగియై రాజరాజు ముందర రత్నాంగిని గర్వించునప్పుడును తులాభారమున సత్యయై రుక్మిణిని దూటరించునపుడును, పాదుకలోఁగైకయై యసూయాహత హృదయతను దెలుపు చట్టునను వీరివిన్నాణము నిరుపమానమై నెగడెను. సావిత్రి నాటకమున వీరిప్రయోగరీతి కొంత యాశేపార్హముగా నుండెను. విలాసినీ విభ్రమములనక్కడ వీరడంచుకొనుట బాగు. భర్తృ ప్రాణాపాయము నెఱిఁగి త్రిరాత్రవ్రతోపవాసకృశయై యరణ్యమునకు భర్తతోననుగమింప నుద్దిష్టకోపమున్న సావిత్రి ముఖమున శృంగార వికారములు కన్నులార్పులు తగవు. సత్యవంతుని రొమ్ముపైవాలి హారములు చిక్కుదీర్చుట సరికాదు. సావిత్రియుఁబోసినంతలో కేలకవేయుచున్నట్టు కానరావలెను.

సుబ్బారావుగారు

వీరు సంజీవరావుగారి కంటెఁ జిన్న వయసువారు. వీరును ప్రధాన స్త్రీమూర్తి భూమికలను ధరించుచున్నారు. నేర్పుచే స్త్రీత్వము నభినయించుటలోనిచే కాని సహజ

ముగా నట్టి లక్షణములు వీరికి లేవు. వీరు ఒడ్డు పొడు గును గల సుపురుషాకృతి గలవారు. ధీరశాంత ధీర లలిత ధీరోదాత్త నాయక భూమికలను ధరించుటకు వీరు మిక్కిలి తగియుందురు. అట్టి భూమికలను ధరించి మెప్పించిరట కాని నేను చూడలేదు. రాధ, చంద్రమతి. దమయంతి, దేవకి భూమికిలను ధరింపఁ జూచితిని. నతాంగితనము వీరి కలవడదు. తుటారములు, మిటారములు ప్రయత్న సాధ్యములు. కాని యుత్తమ సాధ్వీభూమికలను వీరు భరించినప్పుడు సామాజికులు జోహారు లొనరింతురు. విశాల నేత్రములు నిండారిన నెమ్మొగము, మృదుమృదంగ ధ్వని గల కంఠము, హార్దమయిన భావమార్దవము వీరి సత్కుల కాంతా స్వభావ ప్రదర్శననమునకుఁ దగిన సంపదను సంపాదించును. చెక్కిళ్ళు, నుదురు, నేత్రములు, ప్రాయపు మిసిమిగలిగి నిండారి ప్రసన్నమై యుండుటచే కోపము, దుఃఖము, సంతోషము, సిగ్గు, మౌగ్ధ్యము మొదలగు భావభేదములు వీరి ముఖమునఁ దాండవించును. ముఖమునందే యిన్ని కళలను వెలుంపఁగల శక్తి వీరి కసాధారణమయినది. కౌటిల్యము లేని సత్కుల కాంతా లక్షణములను సవదరించి వీరు సొరు నింతురుగాని జగజంతల భూమికలను ధరించుటకుఁ జాలరేమో! అట్టి భూమికల వీరు ధరింపఁగా నేను జూడ లేదు. హరిశ్చంద్రలో హరిశ్చంద్రు నెడబాసి పోవ్రచపడును కాలకంటకు నింట నూడిగము చేయునపుడును, లోహితాస్యుని చితి ముందు తానుండగ హరిశ్చంద్రుఁడు మంగళ సూత్రము నమ్మి సొమ్మిమ్మన్నపుడు హరిశ్చంద్రుని గుర్తించి పై వ్రాలునపుడును, నలకథలో కన్యాంతఃపురమున నలుడు దౌత్యము నెఱపి తానే నలుఁడనితెలిపినపుడును,సుబ్బారావుగారు ముఖమందుఁ జూపిన భావావిర్భావమును నేనెన్నడునుమఱవజాలను. రాధాకృష్ణ నాటకమున రాధాభూమికను ధరించి వీరు చూపు కృష్ణైకతానత భక్తి శృంగార పారవశ్యములు నిస్సామాన్య మయినవి. కృష్ణ కృష్ణ యని పాడు నప్పటి పరమానందము సామాజికుల మనస్సు లందు ముద్రితమై నిలువవలసినదే గాని సంజీవిరావువలె వీరు సామాజిక సామాన్యముపై రంగమునకురాగానే వలపు వలను విసరివేయజాలరు. వీరి ప్రయోగనైపుణి కథా వస్తువు నెఱిగినవారు, పాత్ర గుణముల విమర్శింపదగిన వారు, ఔచితీ నిర్వాహము నపేక్షించు వారు చక్కఁగా సంభావింతురు.

నరసింహారావునాయఁడుగారు

వీరు ధీరోద్ధత నాయకత్వమునకు మిక్కిలి తగి యుందురు. ధీరశాంత, ధీరలలిత, ధీరోదాత్త భూమిక లకు వీరు తగరు. దశరథుడు, భీముడు, రాజనరేంద్రుడు, యముడు, హిరణ్యకశిపుడుగా వీరు నటింపఁ జూచితిని. యముడుగా వీరు వచ్చినప్పటి రూపము నైపుణి మఱువరానిది. దశరథ, రాజనరేంద్ర భూమికల దాల్చి వీరు నిస్సామాన్యమయిన నేర్పు నెఱపిరి. వీరి ముఖమున భావ వికారములు దివరముగఁ దాండవించును. కరుణము, వైక్లబ్యము మఱియు నుద్దీప్తముగాఁ గానవచ్చును.

గోపాలముగారు

ఈయన ప్రధాన నాయక భూమికలకుఁ దగరు. స్వరూపపుష్టి లేదు, కాని యుచితజ్ఞత యీయనకు మిక్కిలి గలదు. తా నేపాత్రముగా నటించుచున్నాడో దాని కేవిధముగా వర్తించుటుచితమో యది గుర్తించి యీయన రంగమున నర్తించును, భావాభినయము వీరికి మెండు. భరత విదుర సుదేవ నక్షత్ర భూమికలను వీరు తాల్పఁగాఁ జూచితిని. సుదేవ విదుర భూమికలు నాకు మిక్కిలి నచ్చినవి. పద్య పఠన మందు వీరు మేలు బంతి. సంగీతమును వీరు చాల సంగ్రహింతురు. అది మెచ్చదగినది.

జొ. శేషగిరిరావుగారు

శ్రీకృష్ణ సత్యవద్భూమికల వీరు దాల్చిరి. మహా నాయక లక్షణలక్షితమైన సౌరూప్యము వీరికిఁ గలదు.

గొప్ప సంగీతము గలదు. కాని ప్రయోగ పరమార్థ మయిన భావాభినయము మిక్కిలి తక్కువ. వీరి యుచ్చారము ఆద్దడు కాగితము మీద సిరా గీటు గీచినట్టుండును.

మ. శేషగిరిరావుగారు

నలబాహుక భూమికల వీరు దాల్చిరి. తొలితూరి బాహుకభూమికను వీరు ప్రశస్తరముగా నిర్వహించిరి. కరుణ విప్రలంభమును బాగుగా గన్పటిచిరి.

రామనాథశాస్త్రిగారు

మృదుమధుర స్వరము గల కంఠము, హృద్య మయిన పద్య పఠన చాతురి, సముచితమయిన భావా భినయ శక్తి, వీరికి గలదు. పాదుకలో శ్రీరామ భూమికను దాల్చి వీరు మంచి నేర్పు నెఱపిరి.

వెంకటరామయ్యగారు

హరిశ్చంద్రీయమున వీరి విశ్వామిత్రత భ్రూకుటులు, గడ్డింపులు గలిగి బొంగు కంఠము ఆబ్బురము గొల్పినది.

గం. సత్యనారాయణ

రాధాకృష్ణలో సత్యాభూమిక వీరిది మెచ్చదగినది. ఈయన తీరు గడుసరితనము నెఱపుటకుఁ గడు సరి పడును.

జొ. సత్యనారాయణగారు

విదూషక భూమికలను వీరు వింతగా నిర్వ హింతురు. రాధాకృష్ణలోని శారద భూమికను దాల్చి వీరు తన భాషను వాడుకభాషగా మార్చుకొని మిక్కిలి హృద్యతఁ గూర్చిరి. తులాభారాదులందును మంచి నేర్పు నెఱపిరి.

ఋ. సుబ్బారావు

చిఱునవ్వు చెంగలించు మొగముతో స్త్రీ చేష్టల నీ బాలుఁడు కడునిపుణముగా నెఱపును. రాధాకృష్ణలో సీతని తరళాత్వము మిక్కిలి మెచ్చఁదగినది.

బా ల న టు లు

శ్రీ కృష్ణలీలలో బాలకృష్ణ భూమికలను దాల్చిన బాలురు ముగ్గురు ముచ్చట గూర్చిరి.

మఱికొందఱు

కృష్ణలీలలో గొల్లలుగా వచ్చినవారు నలుగురు జాతీయములను జక్కఁగాఁ బలికిరి. అందిర్వురు సునిపుణులు. వారి సంభాషణమును హాస్యభరితమై మృదుకగాక యింపు గూర్చినది. మఱియు అంజయ్య, కు. సుబ్బారావు, మొదలగువారును నాయా భూమికల నుచితరీతిని నిర్వర్తించిరి.

మార్పులు

ఆంధ్రదేశమునకు నట్టనడిమి నగరమగు బెజ వాడలో నీ నాటక సంఘము నెలకొని యున్నది. అసామాన్య చాతుర్యముగల నటులనేకు లిందుఁగలరు. శ్రీ మైలవరము జమీందారుగారు నాటక కళోద్ధరణా ర్థము బహుధనము వ్యయించుచు నీ సంఘమును పోషించుచున్నారు. ఈ సంఘము చిరస్థాయియై తక్కిన సంఘములకు మేలుబంతియై వెలయ దగును. అందుకుఁ బ్రధానముగాఁ గొన్ని సంస్కరణములు జరుగు టావశ్యకము.

పారసీమట్లపాటలు

భాషలనుబట్టి సంగీత స్వభావము భేదించును బ్యాండు సంగీతమునకు తెలుఁగు భాషయును, గన్నడ రాగముల కింగ్లీషు భాషయను, సరిపడవు గదా! పారసీ హిందూస్థానీ భాషల యుచ్చార స్వర ప్రస్తార ములు వేఱు, కర్ణటాంధ్ర ద్రావిడ భాషల యుచ్చార స్వర ప్రస్తారములు వేఱు. హిందూస్తానీ సంగీతము కర్ణాటాంధ్ర భాషలకు సరిపడదు. హిందూస్థానీ సం గీతమందు ఒడుదుడుకు గతులు హృద్యములై గొప్ప నేర్పును జూపుచుండదగును గాని యాంధ్ర సాహితికా గతి సరిపడదు. హిందూస్థానీ మట్లలోఁ బెట్టిన తెలుగు భాష వంకర టింకర విరుపులు గలిగి తపెలా దడబిడ మ్రోఁతలతో వికృతముగాఁ గానవచ్చును. సంగీతైక ప్రియులు దానిని ప్రేమింతురేమో కాని సాహితి యందు ప్రీతి గలవారి కది రోఁతగా నుండును. నాటకములు సాహితీ ప్రధానములు. సంగీతము సాహి తికి దోడుపడునదిగా నుండవలెనుగాని వికృతి గలిగించునదిగా నుండరాదు. కొందఱు నాటకము లందు సంగీతమే యుండరా దనువా రున్నారు కాని దానిని సంపూర్ణముగాఁ బ్రతిషేధించుట సరికాదని నేను దలంచెదను. నాట్యశాస్త్రకర్త భరతమని సం గీతము కావలెనన్నాఁడు. పౌరాణికైతిహాసిక కథా షయీతములయిన నాటకము లందు బద్యములు గేయ ములు నుండఁదగును. కాని యీనాటి కథలతోఁ గల్పితములగుచున్న నాటకము లందు (కన్యాశుల్కా దులు) అవి లేకున్నను గొఱఁత లేదు.

వైదేశికమై వచ్చిన పారసీమట్ల పాటల సంప్రదా యము నీ సంఘమువారు పరిత్యజించుట దగుదురు. అర్థౌచిత్య భంజకముగా బద్యములందు సంగీతమును బాడువా రీసంఘమందెవ్వరును లేరుగాని ఈ పాటలు కొంత వైరస్యమును గల్పించుచున్నవి.

మఱియుఁ జవియు సారము లేని చప్పిడి నాటక ములను గూడ వీడుటకు వీరిని గోడుచున్నాను. శ్రీ మైలవరము జమీందారుగారు నాటకకళోద్ధరణార్థము కంకణము కట్టుకొని రత్నములనఁదగిన నటులను జేర్చిరి. తదనుగుణముగా రసో త్తరములైన నాటకము లనే ప్రయోగింపఁజేయుట బాగు. మరియును ఉత్తర రామచరిత్రము, శాకుంతలము, ముద్రారాక్షసము, మృచ్ఛకటికము, నాగానందము, ప్రియదర్శిక మొద లగు ప్రాచీన రూపకములను గూడఁ బ్రయోగింప జేసినచో నాంధ్రదేశము నాటకకళయం దద్భుత చాతుర్యముగలదను ప్రతిష్ఠ భారతదేశ మందెల్ల ప్రఖ్యా తము కాఁగలదని నా తలంపు. ప్రాజ్ఞులు నలుగురు బాగుగా నున్నవన్న నాటకములనే (యీనాటి వానిలో) ప్రయోగించుట యుక్తము. రసవంతములయిన నాట కములాడుటలో రసికులయిన నటులకును నుత్సాహము పెంపొందును. కవిత, గానము, శిల్పము, చిత్రరచన, అభినయము, మొదలగు లలితకళలు సద్విమర్శనముతో సాగుచుండు చోట భగవద్విలాసములు పరిజ్ఞాతము లగుచుండును. అట్టి భాగ్య మిపు డాంధ్ర దేశమునకు బట్టుచున్నది. పరితోష విషయముగదా!

బహుధనము వ్యయపరచి నాటకకళ నుద్ధరించు చున్న శ్రీమైలవరము జమీందారుగారు సూరానేని పాపయ్యరావు బహద్దురు గారికిని బాలభారతీ సమా జము వారికిని పరమేశ్వరుఁడు సర్వసౌఖ్యములను సమకూర్చుగాక! ఆంధ్రదేశమందు నాటక కళ అభివృద్ధి నందుగాత.

కూర్మాష్టకములు

—వేటూరి ప్రభాకరశాస్త్రి

శ్రీ లక్ష్మీ రమణీ మనోహరకరా సీమంతినీ కామినీ
యీలాగిప్పుడు తల్పువేయఁదగునా యీ వేళ లక్ష్మీ సతీ !
మేలా యర్థపురాత్రివేళ ధరలో మీరిందు రాఁ బెల్లునా
స్త్రీల నెచ్చట నుంచివచ్చితివిరా శ్రీ కూర్మరాయాధిపా !

లలనా ! స్త్రీలను జూచుచో యెఱుఁగనే లావణ్య మించారి
యిలలో భక్తులఁజూడ నే నరిగితి న్నీ వేళ లక్ష్మీ సతీ !
కలదో భక్తుల రాత్రియందుఁ గను చో కంజాక్షి బోధించి నీ
చెలువున్నాటక మాట విన్న నగరా శ్రీ కూర్మరాయాధిపా !

రామా నే నపరాధిగాను వినవే రమ్మించు మన్నించవే
యేమే కామునిబారి కోర్వఁ గలనా యీ వేళ లక్ష్మీ సతీ !
స్వామీ మిక్కిలి మక్కువై న పొలతుల్ సాధ్యంబుగా నుండఁగా
శ్రీమంతుండవు నాదుజోలి కలదా శ్రీ కూర్మరాయాధిపా !

మఱి యేకాంత నెఱుంగ నమ్మునను సఖీ మారాడకే వేడెదన్
తరుణీ ! శేషునినైనఁ బల్కెదను వింతా ! చాలు ! నేకాంగముల్
మరఁగే వంచును శేషశాయి వనుచున్ నారుల్ నినున్ మెచ్చరా
ఒరులీ మాటల నేర్పు విన్న నగరా యోకూర్మరాయాధిపా !

నే నీవాఁడనటంచు నెంచవుగదా నీలాలకాభాలకా !
నీనా హాం దెడసేయవచ్చి రెవరో నిక్కంబు లక్ష్మీ సతీ !
కానీ టక్కులకేమి పోవెడలు నీ కార్యంబు లిందేమిరా
శ్రీ నారాయణమూర్తి వంచుఁ దెలిసెన్ శ్రీకూర్మరాయాధిపా !

బాలా నిన్నెడబాసి తాళఁగలనా భావించిమేలెంచవే
శీలుండంచును నన్నెఱుంగ వటవే శ్రీ లక్ష్మిదేవీ సతీ ।
మేలే యింతులు నిన్నుఁబాయఁగలరా మేమెందురా చాలునీ
శీలం బిక్కడఁ జెల్లునా తగదుపో శ్రీకూర్మరాయాధిపా ।

మ్రొక్కేనిప్పుడు తల్పుతీయఁ గదవే మోమిచ్చి వీక్షింపవే
రక్కేనంచుఁ బెనంగ జేయుటయు శ్రీ ధర్మంబు లక్ష్మీ సతీ ।
రక్కేనంచుఁ బెనంగ జేసికొనుటే ధర్మంబు నేనేలరా
మొక్కేదాని వశీకరంబుగని రమ్మో కూర్మరాయాధిపా ।

ఏరీ నీసరికాంత లీ జగములో యిందివరాక్షీమణీ
జేరీ నీమరురాజ్యమేలు టరుదే శ్రీ ముద్దు లక్ష్మీ సతీ ।
రారా మాటల సోక్కనేని రతులం రంజిల్ల నన్నేలరా
శ్రీ రామేశ్వర ప్రీతుడైన సుగుణా శ్రీకూర్మరాయాధిపా ।

[మైలవరం బాలభారతీసమాజం వారి నాటక ప్రయోగాలను చూచినమీద పిమ్మట ప్రశంసాపూర్వకంగా ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించిన పద్యావళి నిక్కడ పునర్ముద్రిస్తున్నాము. ఈ నాటక ప్రయోగాలు ఎప్పుడెప్పుడెలా జరిగినవో, అందందు పాల్గొన్న నటులెవరో, నాటక ప్రయోగానంతరం వేటూరి వారి పద్యావళి నెవరు సభలో చదివి వినిపించారో మొదలైన వివరాలు కూడా నాటి దినపత్రికలలో గుర్తింపబడినవి. ఆ విశేషాలను కూడా ఇక్కడ పొందుపరుస్తున్నాము.—సం॥]

రాధాకృష్ణ నాటక ప్రయోగ ప్రశంస

(మైలవరం బాలభారతీ సమాజము)

—వేటూరి ప్రభాకరశాస్త్రి

శా. రాధావృత్తమునందు భక్తిపరమార్థంబున్ నిరూపించి దు
ర్గాథన్ బాపెను బానుగంటికవి యౌరా! నాటకస్ఫూర్తిచే;
రాధావృత్తమునందు భక్తిపరమార్థంబున్ నిరూపించి దు
ర్గాథన్ బాపెను బారుపల్లినటుఁ డౌరా! నాటకస్ఫూర్తిచేన్.

సీ. పతిదేవతాప్రాభవమ్ము నెమ్మోముపై సంపూర్ణముగఁ దాండవింపఁ గంటి
చూడ్కిలో బొమచంచుమాడ్కిలో భక్తి శృంగారమ్ముతీరు చెన్నారఁ గంటి
సత్యావివాద ప్రసంగమ్ము సమ్మోహమధురమౌప్రేమసంపత్తిఁ గంటి
సర్వత్రబాలకృష్ణస్వరూపముఁ గాంచు తటియందుఁ దన్మయత్వమ్ముఁ గంటి

గీ కంటిఁ బానుగంటికవిరాధికాకృష్ణ, నాటకమున రాధ వౌటఁ బారు
పల్లి సుబ్బరాయ! బల్లే! బలే!! నీదు, నైపుణమ్ము రసికతాఒపణమ్ము.

ఆ. హార్దమయిన భావమార్దవమునఁ బద్య, గానమునను వాగ్విధానమునను
అభినయమున నెల్ల సభకు సముత్సాహ, మబ్బఁజేసినావు! సుబ్బరావు!

ఆ. పానుగంటికవియుఁ బారుపల్లినటుండు, పెద్దదుష్ప్రేరితి పిడ్డిచాప
రాధవృత్తమందు మాధుర్యమును నెల, కొల్పినారు, ముదము కొల్పినారు.

శా. సంగీతమ్మున వింతవింతలచవుల్ సాధించె, సౌహృద్యమం
దుం గల్పించెఁ బ్రమోదమున్, బ్రణయమాధుర్యంబు చూపించి హా
యిం గూర్చెన్, దగఁ గృష్ణభూమిక కితండే యర్హుఁడౌనంట స
ర్వాంగీకారముగాఁగ శేషగిరిరాయం డొప్పె నిప్పట్టునన్.

ఉ హాయియనంగఁజేసెఁ బరిహాసము శారదుఁ డిందు సత్యనా
రాయణరావు, సత్యయయి రక్తిఘటించెను గంగినేని నా
రాయణ, మింక నామెచెలియై బలునేరుపుచూపె సుబ్బరా,
వీయెడ నాటకంబునను నెల్లరు బల్లిదులైన నట్టువుల్.

చెన్నపురి
1-8-24

చిత్రనళీయ నాటక ప్రయోగ ప్రశంస

(మైలవరం బాలభారతీ సమాజము)

—వేటూరి ప్రభాకరశాస్త్రి

శా. స్త్రీవిహ్వర్తులు, విభ్రమంబులును, దృష్టిక్షేపముల్, నిస్సమ
ప్రావీణ్యంబునఁజూపె, నాట్యకళకుం బ్రాణంబుగల్పించి యు
జ్జీవింపించెను, మించె; నాటకములన్ జిత్రాంగి, సత్యాంగనన్,
సావిత్రిన్, దమయంతిఁ, గేకయసుతన్, సంజీవరా, వద్దిరా!

సీ. హాయిగాఁ జదివెఁ పద్యము, గద్యము, పసిండి తీగ కమ్మచ్చులో లాగులాగు,
గుత్తగైకొనె సభ్యచిత్తమ్ము లొక్క- తుటారమ్మునకు నో మిటారమునకా
సవరించె జగజంత నవలావిలాసముల్, జవరాండ్రు నిటుచూపఁజాల రనఁగ
శృంగారరసము వర్షించెను గరుణరసంబు కన్నీరు రాఁ జాలువార్చె

గీ. ఆంధ్ర దేశనటకు లసమానచాతురి, నాటకాభినయ మొనర్తు రనెడు
సద్యశంబునించెఁ జవులూరి సంజీవ, రావు మేటి నటక రత్నమగుచు.

గీ. ఉప్పలూరి యనుట యొప్పక యిఁకఁ జవు లూరి యనుచు నింటిపేరు మారుఁ
గాక! లోకరంజకమ్ముగా సంజీవ, రావు!నీవు! నాట్యరసము లొలుక!

గీ. ఈలవై చినయట్టు, కోయిలయుఁ గ్రోలినట్టు, సన్నని స్త్రీకంఠ ముట్టిపడఁగఁ!
బద్యములు నీవు చదువుచో భావవిదుల, కుప్పతిల్లు ప్రమోదమ్ము చెప్పఁదరమె?

సీ. రసభావములలోఁగరఁగి గాన మానంద,మొదవింపఁ బద్యముల్ చదివినావు;
క్షణమేని యుచితలక్షణములు గోల్పోక, నిండుపాండిత్యంబు నెఱిపినావు;
రంగౌచితీప్రకారము చక్కఁగ నెఱిఁగి, పాత్రగౌరవము కాపాడినావు;
కడునేర్పుతో వాచికము కాయికమునగు, నభినయంబు నొనర్చి యలరినావు;

గీ. భరత విదుర సుదేవాదిపాత్రములను, దాల్చి సభ్యుల మోదాబ్ధిఁ దేల్చినావు;
ఆంధ్రనటలోకమందు ముందంజవేసి, ప్రాకె నీకీర్తి! దయిత గోపాలమూర్తి!

సీ. నల భూమికధరించి తొలుదొల్త దగుమాడ్కి, శృంగారచాతురీభంగి నెఱపె
ఆమీఁద బాహుకభూమిక ధరియించి, నిస్సమానఁబైన నేర్పునెఱపె
విప్రలంభజ్వాల వెలుగఁగాఁ గరుణ శృం,గారమ్ము మనసులు కరగ నెఱపె
ఉత్తమదాంపత్యయోగమ్మునకు భంగ,పాటు దుస్సహ మన్నమాట నెఱపె

గీ. బద్యగద్యముల్ చదువుచోఁ బ్రౌఢినెఱపె, సముచితంబుగ సంగీతసరణి నెఱపె
చతురుఁ డగుచు మద్దాలి శేషగిరిరావు, హాయి యనిపించెఁ జిత్రనళీయమందు.

చెన్నపురి
5-3-24

మైలవరం బాలభారతీ నాటక సమాజ ప్రశంస

-వేటూరి ప్రభాకరశాస్త్రి

శ్రీరమ్యంబగు నాంధ్రదేశమున లక్ష్మీపుత్రుఁడై యొప్పు పా
పారాయప్రభుమౌళి మైలవర భూపాలుండు దీవ్యత్కళా
సారస్యజ్ఞుఁడు [illegible] పెంపొందఁగా
నారాధించెడు బాలభారతికి నిత్యశ్రేయముల్ కల్గుతన్.

సీ. కలవు వేనకుపేలు విలువచేయఁగఁజాలు, వస్తువుల్ రంగప్రశస్తికొఱకు
కల రెందరో నూత్నకళ లొల్కు నటరత్నములు సత్ప్రయోగంబు సలుపుకొఱకు
కల దాంధ్రదేశముఖ్యస్థాన మాస్థాన, మెల్లప్ప సభపృథ్వి యెసఁగుకొఱకు

కలవు నొల్లిబి నేఁటి కవులుహూర్చిననాటఁకములు రసస్ఫూర్తి యమరుకొఱకు
మఱియుఁ గలదు నీకు మైఁవరక్షమా! వల్లభేంద్రు చేతి చల్లఁదనము
ప్రాపు చాల బాలభారతీ! కలకాల, మాంధ్రభూమి నాట్య మాడుమమ్మ !

కా. ఆహా ! మైలవరక్షమాధిపుఁడు మీ కాలంబమై నిల్చె మీ
రూహాపోహవిధిజ్ఞు లుత్తమకళాఢ్యుల్ సద్యశస్సాధనో
త్సాహుల్ నాఁటికి నాఁటి కింకను సముద్యచ్చాతురీచోత్కులై
సౌహార్దంబున నాటకాభినయమున్ సాగింపుఁడీ నాటకుల్ !

సీ. సావిత్రికథలోన సాక్షాత్కృతాంతుఁడో! యనిపించె రూపచేష్టానుకృతిని
పాదుకలోఁ గైక భర్తయై యార్త సంతాపనులాపముల్ చూపె మివుల
సారంగధరలో నసాధ్యచాతురి ముమ్మరముగానెఱపె రాజరాజుతనము
ప్రహ్లాదలోఁ బ్రతిస్పర్ధినాయకుఁడయి, ధీరోద్ధతత్వ ముద్దీప్తపఱిచె
హావభావముల్ ముఖముందుఁ దీవరముగ, జూపెఁ బద్యముల్ తిన్నగా నాపి చదివె
మేటివిఖ్యాతిగల గూడపాటినార, సింహనాయఁడు తగు రంగసింహ మనఁగ.

కా. శంకాతంకము లేని పూనికి హరిశ్చంద్ర ప్రయోగమ్మునన్
జంకించెన్ గుశికాత్మజత్వమున వేషస్ఫూర్తిచే మూర్తిచే
హుంకారమ్ములచేత భూకుటుంచే నోహోహో! గోవిందరా
డ్వేంకట్రామయనేర్పు సభ్యులకు నిర్వ్యాలంబుగాఁ గన్పడెన్.

చ. ప్రకటముగా రసార్ద్రముగఁ బద్యములం బ్రకటించె భావ భీ
తికిఁ దగినట్లు మోముకళ తీర్చెను శ్రీ రఘురామచంద్రమూ
ర్తికిఁ దగఁ బట్టభంగసుకృతిన్ సరిపచ్చిన రామనాథ కా
వ్యక్రికి నొకపద్య మే నొసఁగితిన్ గృతిగా నిఁకనేమిచేయుదున్.

గీ. దయిత గోపాలమూర్తి, యీతండు, సుబ్బారావు, వేంకటరామ నారాయణులును
స్వర్ణవిరుదముల్ గొనకుండ సాగరాదు, చెన్నపురినుండి యని నాదువిన్నపంబు.

కా. సంగీతమ్మున భావవిభ్రమమునన్ సౌరూప్యమందుం బ్రశం
సం గావింపఁగఁ దగ్గవార్ మఱియు నీసంఘమ్మునన్ బెక్కుదుం
టం గన్గొంటిని వింటి నట్లయిన నింతంగొంతయే చెప్పటల్
శృంగగ్రాహికగాఁ దలంపవలెఁజుండీ! సత్స్వభావమ్మునన్.

మ. సరసార్థం బగు రాధగాథయు హరిశ్చంద్రీయమున్ బాదుకా
హరణమ్మున్ దులసీప్రభావకథ, కావ్యార్థంబునన్ మీర లీ
పురమం దాడినయట్టినాటకములన్ ముఖ్యంబు, లిట్లింక ను
త్తరరామ ప్రియదర్శ మృచ్ఛకటికాద్యంబుల్ ప్రయోగింపఁగా!

చ. పాటలతోడ నిండి రసభావవిహీనములై కథార్థపుం
బాటవ మింతలేనివి యపాత్రపు నాటకముల్ క్రమంబుగా
మాటుమణంగునట్లు రసమాధురిగల్గిన నాటకంబు లీ
పాటికినై న నాడెదవు భద్రము నీకగు బాలభారతీ!

సీ. పారసీమట్లతోఁ బాట లుండుట బాగుకాదు, కన్నడరీతి మోవ మిడును
వంకరటింకర కొంకిరి గజిబిజి, నడకలపాటలు విడువఁదగును
అల్లరిపరిహాస మడఁచిపుచ్చుట మేల్, ప్రధాన ప్రయోగముల్ మానరాదు
వస్తువు కవిత, ప్రశస్తమ్ముగానున్న, యట్టినాటకములే యభినయింపఁ
గోరెదను దానిచే నాటకులకు సంఘమునకు దేశమ్మునకు శ్రేయ మనుపపడును
చక్కఁగా సుద్ధరింపుఁడీ సరసకళను, నన్ను మన్నింపుఁ డీ చిన్నవిన్నపమున.

శా. రారాజద్వైలమాన్వయ ప్రముఖసూరానేన్యపాభిఖ్య పా
పారాయప్రభు మౌళికిన్ ఋభము లాపాదిల్లుగాఁ! కేతదు
ద్ధారంబై తగు బాలభారతికి నిత్యశ్రేయముల్ గల్గుఁగా!
కాదోగ్యాభ్యుదయమ్ము లీనటులకుం బ్రాప్తించుగా కెల్లెడన్.

చెన్నపురి
11-3-1924

[ఆంధ్రపత్రిక రుధిరోద్గారి సం॥ ఫాల్గున శు॥ ౧ గురువారం (1924 మార్చి 6 వ్రాతేదీ గురువారం) పత్రికలో ఈ దిగువ సమాచారం వేర్కొన బడినది. ప్రకటన వార్త- సం.]

శ్రీమైలవరం బాలభారతీ సమాజం

ఈ నెల 1వ తేదీ శనివారం — రాధాకృష్ణ నాటకము

2వ తేదీ ఆదివారం — సావిత్రి నాటకము-శ్రీనాగేశ్వరరావు గారు ప్రసంగిస్తూ ఉపన్యసించిరి.

నిన్న 5వ తేదీ — చిత్రనళీయ నాటకం

పాత్రలు - పాత్రధారులు

రాధా-పారేపల్లి సుబ్బారావు — చెలికత్తె-సుబ్బారావు
కృష్ణ-జొన్నవిత్తుల శేషగిరిరావు — దమయంతి-ఉప్పలూరి సంజీవరావు
శారద-సత్యనారాయణరావు — నళ, బాహుక-మద్దాలి శేషగిరిరావు
సత్య-గంగినేని నారాయణ — సుదేవ-దయిత గోపాలం

9వ తేదీ — కడపటి నాటక ముండును.

[రాధాకృష్ణ నాటకమును ప్రశంసిస్తూ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిన పద్యాలను సభలో గద్దె రంగయ్య నాయుడుగారు చదివిరి (1-3-24).

చిత్రనళీయ నాటకమును ప్రశంసిస్తూ వేటూరి వారు వ్రాసిన పద్యము లను వెదురుమూడి సుబ్బారావుగారు చదివిరి (5-3-24) సం॥].

తాండవకేళి

ప్రభాకరశాస్త్రిగారి జనకులు
వేటూరి సుందరశాస్త్రిగారి
కృతులు

పరమేశ్వరుడూ - తాండావకేళి సల్పెనే ॥

కుండలా కాంతూలు మెరయ
దండిగా అందెలూ మ్రోయ
దండిగా టాకీ చేబూని
థళాంథళాం యని థణినాదముతో ॥తాండా॥

శిరామూన మమ్మేలు కన్యా
ముఖామూన మూడో కన్ను
సొగసూగ స్ఫటికాలహారము
నిగాల్ నిగాల్ మని నిగనిగ మెరయుచు ॥తాండా॥

సరస్వతీ వీణామీటాగా
పురందరుడు తాళం వేయగ
హరి మృదంగం వాయించగను
ధరీధరీ ధరి ధరి ధరి విధముల ॥తాండా॥

రమామణీ గీతము పాడాగా
కమాలజుడు తాళం వేయగ
ఉమాదేవి కొలువూన హరుడు
తథిమిత కుంతరి తకురుణ తకథిమి ॥తాండా॥

శశీకళా మస్తాకమున
భసితాంగ విభూతి రేఖ
విషామూ గళానున
మిసాల్ మిసాల్ మని మిసమిస మెరయుచు ॥తాండా॥

దేవాది దేవేంద్ర వరులు
దేవతా గంధర్వ స్త్రీలు
భావమూనా ప్రణుతింపగను
భళీభళీ భళి భళిభళి యనుచును ॥తాండా॥

వేంకటా రాజాఖ్య హృదయ
పంకజాపరియంక నిలయ
శంకరు డదుగో ప్రదోష కాలము
ఝణాంఝణాం యని ఝణినాదముతో ॥తాండా॥

మాతృశ్రీ మహాలక్ష్మమ్మగారు

—చాగంటి కల్పవల్లి

(మాతృశ్రీ మహాలక్ష్మమ్మగారు)

గురుపత్ని మహాలక్ష్మమ్మగారి అమృత ప్రేమను చవిచూడని వారు వారి శిష్యబృందములో లేరనే చెప్పాలి. ఆ శాంతమూర్తి మమతల తల్లి. అనురాగ దేవత. అమ్మయొక్క ఆత్మీయతను, ఆ చల్లని చూపులోని ప్రశాంతతను వర్ణించనలవికాదు. ఆ మాతృమూర్తితో నాకున్న అనుబంధమును నాశక్తి కొలది ఏదో వ్రాయ చున్నాను.

ఆప్పటికి నావయసు 16, 17 సంవత్సరములు అనుకుంటాను. నేను చిన్నతనముననే మాతృవిహీనను 'అమ్మ' అనే పదమే తెలియదని చెప్పాలి. నా అనారోగ్యరీత్యా శ్రీ గురుదేవులు ప్రభాకర శాస్త్రిగారి వద్దకు తరచు ట్రీట్‌మెంట్‌కు వెళ్ళుచుండేదానిని. ఆప్పటికి నాశరీరము శుష్కించి జీర్ణావస్థలో నున్నది. మెదడులోని కురుపుకు అనేకమంది పెద్ద డాక్టర్ల చేత ఆపరేషనులు చేయించినారు. డాక్టర్లు ఆశలేదని తెలుపగా. వృద్ధులైన మాతాతగారు. చాలా భయపడినారు. ఆదృష్టవశాత్తూ, కొందరు మిత్రులద్వారా శ్రీవారి యోగా ట్రీట్‌మెంట్ గురించి విన్న మా పెద్దలు, శ్రీవారి ప్రార్థనసమావేశానికి నన్ను తీసుకుని వెళ్ళిరి. ఆప్పటినుంచి శ్రీవారి ఆదరపూర్వకమైనట్రీట్‌మెంట్ నాకు లభించింది.

ఆప్పటిలో నేను విపరీతమైన తలబాధ, జ్వరము, అన్నద్వేషముతో బాధ పడెడిదానను. తట్టుకోలేని బాధ కలిగినప్పుడు 'అమ్మా!' అని తలచుకొనుట అలవాటుగానుండెడిది ఒకనాడు ప్రార్థనలో విపరీతమైన బాధకలిగి భయాందోళనలతో అశాంతితో 'అమ్మా'

అని కనుల నీరుకార రోదించసాగాను. చిన్నతనం నుంచీ అమ్మలేనిలోటు పెద్దగా బాధించని నన్ను ఆరోజు అమ్మలేనిదానిననే భావం పీడించసాగింది. అందరిలాగా నాకూ తల్లి వుంటే నా కష్టాలనూ, బాధలనూ ఆమె ఒడిలో మరువగలిగేదానిని కదా!' అనే ఆలోచనతో సతమతమైనాను. ఈ ఆలోచనలో, ప్రార్థనకి భంగం కలిగింది. ఆరోజు నాజీవితం అనుకోని మలుపుతిరిగింది.

ప్రార్థనంచి కనులు తెరవగానే శ్రీ గురుదేవులకు మంచినీరు యిస్తూ 'అమ్మ' కనిపించినారు. అందరినీ పలకరించి వారివారి ఆనారోగ్యములకు తగు రీతిని సలహాలిచ్చి, శ్రీ శాస్త్రిగారు నావద్దకు వచ్చినారు. "ఏమ్మా! అలావున్నావు? ఏమి జరిగింది? ఎందుకా కన్నీరు? " అని ఆప్యాయతతో ప్రశ్నించినారు. నేనేమీ చెప్పలేకపోయినాను. 'అమ్మాయీ! అన్ని చికాకులూ సర్దుకోవాలని నమస్కారము చేసికొందాము' అన్నారు. నమస్కారము చేసికొన్నకొంత సేపటికి నాలో ఉపశమనము కలిగినది. గురుదేవులు 'సుఖముగా వున్నదా?' అని ప్రశ్నించగా నన్ను చింపించి వేస్తున్న వేదనను, తల్లిలేనిలోటు వలన నాలో పెరుగుతున్న అశాంతిని వారికి తెలియజేసాను. "నా తల్లి వుంటే, ఈ ఆరోగ్యములో నాకు ఆదరణ లభించేది కదా! ఇప్పుడు ప్రతిదానికి ఇతరులను, బాధపెట్టవలసి వస్తున్నది" అని తిరిగి కంటనీరు పెట్టుకున్నాను. "అదాసంగతి, సరే, బాగున్నది !" అని గురుదేవులు అమ్మగారిని పిలిచారు. "కొంచెము వేడిగా ఏదైనా ఇవ్వు అమ్మాయికి" అన్నారు. అమ్మ హార్లిక్సుతెచ్చి నాచేత తాగించారు. అదే అమ్మ తమై ఈ నాటికీ ప్రవహిస్తున్నది నాలో. అనాటినుంచీ అనేక సందర్భాలలో మాతృప్రేమను నాకు చవి చూపించారు మహలక్ష్మమ్మగారు. ఆ దంపతుల ఆదరణలో నాకు స్వస్థత చేకూరింది.

1947 సంలో శ్రీగురుదేవులు మా ఇంటికి వచ్చినారు, "ఎప్పుడూ పిల్లలకి ఆనారోగ్యాలు నాన్నగారూ మీకు జాబు వ్రాసి సమాధానం వచ్చేవరకూ, వాళ్ళకి స్వస్థతచిక్కదు" అన్నాను. శ్రీ వారు నవ్వి "అంత గాభరా ఎందుకమ్మా! వారిని కూర్చోపెట్టుకుని ప్రార్థన చేసికోకూడదూ " అన్నారు. వారి ఆశీర్వాదంతో ఏ ఆనారోగ్యమైనా తిరుగుముఖం పట్టాల్సిందే.

మరోసారి జ్వరముతో కర్నూలు నుంచి హైదరాబాదులో నున్న అమ్మవద్దకు వచ్చాను. నమస్కారము చేసికొన్న కొంతసేపటికి జ్వర తీవ్రత తగ్గింది. అమ్మ "అన్నం పెడుదుగానిర"మ్మని పిలిచినారు. "జ్వరము కదా! కాఫీ తాగుతా"నని అన్నాను. "కొద్దిగాతిను ఏమీ ఆవదు. పడనివే తినమని నాన్నగారు చెప్పేవారు కదా," అని, అన్నము తినిపించినారు. రాత్రికి జ్వరము పూర్తిగా తగ్గి స్వస్థత చేకూరినది. నేను ఆమెను తెలిసీ తెలియని ప్రశ్నలతో వేధించే దానిని. అమ్మ ఆనాడు ఇచ్చిన జవాబులలో ఎంతో అంతరార్థం ఇమిడి వుండేది.

మరొక అనుభవం. మేము భీమవరంలో వుండగా అక్కడి హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి సుందరమ్మ గారితో పరిచయం కలిగింది. ఆమె భర్తకు మతి చలించి ఎన్నోరకాల వైద్యాలు చేయించినారు బాధలలో నున్న సుందరమ్మగారు, "మీతో పాటు నేను ప్రార్థన చేసికోవచ్చా?" అని అడిగారు. "సరే, శ్రీ సి. వి వి. పి. ఎస్. గార్లకి నమస్కారము చేసికోండి. ఈ ప్రార్థనలలో చాలా మందికి ఆనారోగ్యాలు కుదుట పడుతాయి. దానికి నేనే నిదర్శనము. అయినా హైద్రాబాదులో మా అమ్మగారు వున్నారు. ఆమె వద్దకు నేను వెళ్ళేటప్పుడు మీరు కూడా రండి" అని చెప్పి కొంచెము విభూదిని ఇచ్చాను. ఆమె భక్తి శ్రద్ధలతో ప్రార్థన చేసికోసాగారు. ప్రమేపీ ఆయనలో మార్పు రావడం గమనించాము. హైదరాబాదుకు నేను వెళ్తూ సుందరమ్మగారిని తీసుకుని వెళ్ళాను. అమ్మకు పరిస్థితి వివరించి, "అమ్మా! ఆవిడ పదే పదే అడగగా సి. వి, వి. పి. ఎస్. గార్లకు నమస్కరించి విభూది

ఇచ్చా. మన్నించండి" అన్నాను. అమ్మ దానికి సమాధానంగా "దీనిలో ఏముంది? అందరి ఆశాంతులు తొలగాలని, సర్వజనులు సుఖంగా వుండాలని నమస్కరించుకొందాము" అన్నారు. అప్పుడు నేను, "అమ్మా, అందరి బాధలు తొలుగునట్లు నమస్కారము చేయగల మహత్తరశక్తి మీకున్నది. మరి నాకు నాదే తొలగించుకొనుశక్తిలేదు, అనుభవములేదు కదా" అన్నాను. అమ్మ చిరునవ్వుతో "అందరికీ శ్రీ సి. వి. వి. గారి అద్భుతశక్తి తప్ప వేరేమి కలదు? భక్తి ప్రపత్తుల బట్టి వారి వారికి ఉపశమనం కలుగుతూ పుంటుంది" అన్నారు. శ్రీవారి ఆశీర్వాదంతో సుందరమ్మగారి భర్త పూర్తి ఆరోగ్యాన్ని పొందారు. ఈనాడు ఆయన లాయరుగా ప్రాక్టీసు చేసికొంటున్నారు. ఆనాటినుండీ, అమ్మ అనుజ్ఞ ప్రకారం, ఆపదలో నున్న వారెవ్వరైనా, నాని భేదం లేకుండా, వారి ఆరోగ్యంకోసం ప్రార్థనచేయడం, శ్రీ వారికి సమస్కరించి విభూది నివ్వడం అలవరచుకున్నాను. వారిలో ఏమి జరిగేదో, శ్రీ గురుదేవులకే ఎరుక. తిరిగి వచ్చి కులాసాగా వున్నామని అంటే నాకే నమ్మశక్యమయేది కాదు. కాలక్రమేణా ఆత్మవిశ్వాసము కలిగింది. అందరి క్షేమం మనము కోరితే మనక్షేమం శ్రీ C V V P S దంపతులే చూస్తారనే నమ్మకం ఏర్పడింది.

1974 సం॥లో సెప్టెంబరు నెలలో నాకు క్యాన్సర్ వ్యాధి వచ్చినది. డాక్టర్లు ఆపరేషను చేయ [illegible] ఆపరేషను రోజు శ్రీ ప్రభాకర శాస్త్రిగారికి నమస్కరించి, శ్రీ సి. వి. వి. గారికి నమస్కరించి, మాతృమూర్తిని స్మరించి కనులు మూసికొన్నాను తరువాత ఏమి జరిగిందీ తెలియదు. సాయంత్రము ప్రార్థన సమయానికి కొద్దిగా స్పృహ వస్తున్నది. అమ్మ వడిలో తలపెట్టుకుని పడుకొన్నట్లు ప్రక్కనే గురుదేవులు నిలబడినట్లు తోచినది. శ్రీ సి. వి. వి. గారి చిత్రపటము కనుల ముందు నిలచినది. చేయెత్తి నమస్కరించినాను. అంతే. ఆ పిదప నా ఆరోగ్యము చక్కబడినది.

1978 ఏప్రిల్ నెలలో బందరులో అనుకోకుండా పై డాబా మీద నుంచి కిందకు పడి పోయినాను. "అమ్మా!" అని ఆరచి స్పృహ కోల్పోయాను. కొంతసేపటికి నాతల అమ్మఒడిలో ఆనినట్లు కాళ్ళు నేలతాకినట్లు అనిపించినది. నాతలకుగానీ నడుముకుగానీ ఎట్టి దెబ్బ తగలలేదు. నేల తాకిన కాలుకి చుటుకు ప్రాక్చర్ అయినది. 16 అడుగుల పైగా నున్న మేడ మీద నుంచి పడి బయటపడుట అదృష్టమని అందరూ అనిరి. శ్రీ గురుదేవుల అనుగ్రహము వల్ల తల మీద కాబ్టేది చెంప మీద చిటిక వేసిందనినట్లు గండము తప్పించుకొన్నాను.

ఇలా అనేక పర్యాయములు మాతృమూర్తిగారి ప్రేమలో అమిత శాంతిని అనుభవించాను. అమ్మ ఆశీస్సులు గురుకటాక్షమూ ఎల్లరినీ కాపాడవలెనని ప్రార్థిస్తున్నాను.

మాస్టర్ సి. వి. వి. నమస్కారము.



గురుదేవుల తిరునుండి యాత్రలు

1. బుధవారము, 4 జనవరి, 1950. సి. వి. వి. నేడు సాయంకాలము తిరుపతి నుండి గుంటూరు ప్రయాణము నేనూ, సీసా; కాళహస్తిలో చి॥ శెట్టి గారు పాలు, దోసెలు పంపినారు. రాత్రి గూడురులో మెయిలు ఎక్కుట.

2. గురువారము, 5 జనవరి : '50. ఉదయం గుంటూరు. చి॥ వేంకటేశ్వర రావు, మేము, గుంటూరులో బోంచేసి, బెజవాడ, అక్కడ నుండి వెంటనే ముక్త్యాల, జగ్గయ్యపేట వెళ్ళితిమి. రాత్రి ముక్త్యాలలో

3. ఆదివారము, 8 జనవరి, '50. ఉదయం మధ్యాహ్నం అనకాపల్లిలో మీటింగు. శ్రీ గణపతి శాస్త్రిగారు, ఆవధాని, జోగయ్య శర్మ వగైరాలను కలసికొంటిని రాత్రి అక్కడే ఉన్నాను.

4. మంగళవారము, 17 జనవరి, '50. నేడు సాయంకాలం మద్రాసు వెళ్ళితిని.

5. బుధవారము, 18 జనవరి, '50. సోమ. శర్మగారి కుటుంబము, విశ్వనాధం, మని వగైరాలు వచ్చిరి. లైబ్రరీకి వెళ్ళితిని. రామకృష్ణారెడ్డి గారితో లైబ్రరి పని. సీతాపతి గారితో సంభాషణ జరిగినది. నేడు రాత్రి ఆంధ్ర ప్రభ ఎడిటరు గారిని చూచితిని.

6. గురువారము, 19 జనవరి, '50. ఉదయం అందరూ వచ్చిరి. 12 గం॥ తిరుపతి పయనము.

7. గురువారము, 26 జనవరి, '50. ఇండిపెండెన్సుడే [రిపబ్లిక్ డే] రాత్రి అన్నారావుగారు ప్రభృతులకు విందు. ఉదయం శివశంకరరావు గారింటను, మధ్యాహ్నం దేవస్థానం ఆసోసియేషనులోను, బజారు వర్తకుల సంఘంలోను ఉపన్యాసములు.

గాంధీ రామాయణసంకలనం

(గత సంచిక తరువాయి)

["గాంధి రామాయణమును గూర్చి విన్నాను. వేలకొలది భారతీయులకి సదవకాశమిచ్చి నందులకు మేమెంతయో ధన్యులము."

—రత్నాకర వెంకట సుబ్బరాజు (14-1-50)

ఇట్టి లేఖలెన్నో 1950 లో వేటూరి వారు ప్రకటించిన గాంధి రామాయణ సంకలనోద్యోగసంకల్పమునకు బలమునిస్తూ వచ్చినవి. పెద్దల నుండి పిన్నల నుండి రచనలూ వచ్చినవి. అవే మణిమంజరిలో మేమిప్పుడు వరుసగా ప్రచురిస్తున్నవి. —సం॥]

9

గాంధీ బాపూజీ 12 సం. వయస్సు వచ్చినప్పటి నుండి శ్రావణపితృ భక్తియను నాటకము లేత వయస్సునందే హత్తుకొనిపోయెను.

పితృభక్తి, అహింసా తత్వము ఆయన జీవితమున అపుడే అంకురించినవనియు చెప్పవచ్చును ఇట్టి తత్వమును అందరకును మాదిరి చూపించిరని నేను తలంచుచున్నాను. పితృభక్తి మొదలగు వాటికి ఆయన ఆదర్శప్రాయుడని నేను చెప్పుచున్నాను.

బైబిలు సిద్ధాంతాలు: ఒక చెంప కొట్టిన రెండవ చెంప చూపుమనుట ఆయన నెరవేర్చెను.

దక్షిణ ఆఫ్రికాలో అచటి బోయర్లు చాల కష్టములు పెట్టిరి. అట్టి కష్టములు సహించెను. ఇట్టివి జరిగిన మనము కూడ అట్టిదితిగా నుండవలయునని కోరి మార్గదర్శియాయెను అనుట కేయడ్డులేదని నేననుకొంటున్నాను.

రాజకీయ జీవితము : జలియన్‌వాలాబాగు సందు ఆంగ్ల ప్రభుత్వము జరిపిన హత్యలు ప్రజలకు రోషము పుట్టించెను. అట్టి సమయమున అఖిల భారత కిలాఫత్ సభలో సహాయ నిరాకరణ తీర్మానమును పెట్ట నెగ్గింప గలిగెను. 1920 లో కలకత్తాలో స్వరాజ్య సాధన తీర్మానము పెట్టెను. బొంబాయిలో విదేశీ వస్త్ర దహన యజ్ఞమును సాధించెను. తదుపరి రెండస్త్రములు దేశమునకు బహూకరించెను. 1. ఖద్దరు, 2. రాట్నము. ఇటువంటి వనేకములు. ప్రజలకు ఆయన ఆదర్శముగా నుండెను. వారిని బట్టి మనమందరము మన దేశముకొరకు పాటుపడిన గాంధి బాపూజి వుద్దేశము నెరవేర్చగలము. అట్లు నెరవేర్చుటకు భగవంతుడు మనకు మంచి మనస్సు, శాంతి, దయ, విశ్వాసము, పట్టుదల ననుగ్రహించు గాక.

ఇట్లు

పి. ఆదాము లూథరన్

స్కూలు హెడ్మాష్టరు

ఆలపాడు పోస్టు

తెనాలి తాలూకా

10

మహా పురుషులు మరణించిననాడు లోకం చీకటి గొంతుందంటారు.

మహాత్ముడు గుండు దెబ్బకు గురియైనాడన్న దుర్వార్తను విన్నమరు క్షణం నుంచి, లోకం చీకటి గొనడమేమిటో నాకు తెలిసింది. కన్న తండ్రి గతించినాడును ఇంతటి మనోవ్యధను నేను పొందలేదు. అనాటి నా అంతులేని దుఃఖాన్ని, ప్రజ్ఞలేని ప్రవర్తనను ఇక్కడ వెళ్ళబోసుకోడం ఎందుకు? మరొకటేమీ చేతగాక గుండె నిబ్బరంచేసుకొని, నోరునొక్కుకొని, దుఃఖాన్ని దిగమింగి, కళ్లుమూసుకు కూర్చున్నాను. ఎవరితో నా ఆవేదన చెప్పుకోను! దేశానికే కలిగిన ఈ ఆపదలో నన్నాదరించే వారెవరు?

అప్పటి నామనోవ్యధను మాత్రం ఇక్కడ వెళ్ళబోసుకుంటాను

మానవ మాత్రులకు జరామరణములు సహజమైనా, పురుషోత్తముడైన గాంధి మహాత్మునకు లోక సహజమైన జరామరణములు లేవని నేను అనుకొంటూ ఉండే వాణ్ణి.

ఎందుచేత నంటే, ముసలి తనం వల్ల మహాత్ముడు ఏ విధమైన ఆయాసమును అనుభవించి యెరుగడు. 'తుదినిశ్వాసం వరకు ప్రజాసేవ జేయడమే నా జీవిత లక్ష్యం' అని చెప్పాడు. అలా చేసి చూపించాడు.

ఇక మరణమా! 120, ఏండ్లు తాను బ్రతకాలని కోరుకొంటున్నాడు గనుక, అందాకా బ్రతికి 121, ఏట మాత్రం మరణాన్ని కోరుకొంటాడా, పొందుతాడా యేమని, నా ఆశ!

కాని ఎన్నడూ ఆసుకోని, ఊహింపనైనా ఊహింపరాని, ఇంతటి మహాపచారము ఆ మహనీయుని యెడల జరిగింది. ఎందుచేత ఈ మహా విపత్తు జరిగింది?

ప్రపంచ మానవకోటి ఈ మహాత్ముని ఉనికిని ఆపేక్షిస్తు ఉండగా, తానును మానవ జీవిత పరమావధిని తుదముట్ట జూడవలెనని కోరుతూ ఉండగా, గాంధి మహాత్ముని క్షేమమే లోక కల్యాణ కారణమని ప్రజలు వేనోళ్ల ప్రార్థిస్తు ఉండగా ఒక దుర్మార్గుడెవడో, మహాత్ముని యెడల అపచారం తలుస్తే, ఆ కోర్కె కొనసాగడమేనా? అజాత శత్రువు, అహింసా స్వరూపుడు అయిన ఈ పురుషోత్తముని స్థితియే ఈ విధంగా పరిణమిస్తే ఇక లోకంలో ధర్మమెక్కడ, సత్యమెక్కడ, అహింస యెక్కడ?

పది మంది కూడి మనసారా ఇది కావలెనని ప్రార్థిస్తే భగవంతుడు ఆ కోర్కెను నెరవేరుస్తాడంటారే—గాంధి మహాత్ముడు క్షేమంగా ఉండాలనే కోర్కె లోకానికి లేదంటారా? ఇక ప్రార్థనలవల్ల ఫలితమేమిటి?

అధర్మము, హింస, దౌష్ట్యము ఇవేగా నీ అపమృత్యువుల్ల జయమొందినవి?

ఈ విధంగా అనాడు నా మనస్సు మథనపడ్డది. నాకు ఈ ప్రశ్నలకు సరియైన సమాధానం గోచరించలేదు. మర్నాడే నా ఈ భావాలన్నీ, అంతరాత్మావబోధముల నంయుకోగల, యోగ విద్యా సంపన్నులైన నా ఆప్తులకు, జాబు ద్వారా నివేదించుకొన్నాను. బదులు చూచుకొని కొంత ఊరడిల్లినాను.

"బాంబుకు గురియై ప్రయోగించిన వానిపై ఎట్టి ద్వేషమూ లేక మందస్మిత వదనంతో మరణించి పుంటే అప్పుడు ఈ ప్రశంసలకు నేను అర్హుణి అయ్యే వాడిని".

ఆని మహాత్ముడు తన అవతార పరిసమాప్తికి ముందు వారంరోజుల క్రిందట ఒకడు బాంబు విసరగా చెప్పిన మాటలకు, వలెగే తాను మరణించుటకు, అర్థం ఇప్పుడు అవగతమైనది.

ఉత్తమ పురుషులు మానవకోటి శ్రేయస్సునుగోరి, భగవంతునికి ఉపహారం సమర్పించాలంటే, తన్ను

తానే బలిదానంగా అర్పించుకొనియైనా, లోక శ్రేయస్సును సమకూరుస్తారనీ, గాంధి మహాత్ముడు కూడా తానుగాకోరి, తన యాత్మను ఈ విధంగా సమర్పించాడనీ, నేల మీద వాలే వరకూ ప్రజాసేవా తత్పరుడై జీవితమును సార్థకమైన దానిగా చేసుకొన్నాడనీ, ఇప్పుడు అర్థమవుతోంది.

మహాత్ముడు పయి విధముగా కోరకుండా, పరుల హింస నన్నేమీ చేయజాలదని సంకల్పించి ఉంటే, ఇట్టి దుర్మార్గుల హింస కూడా ఆయననేమీ చేయజాలకపోయేదేమో అనిపిస్తుంది.

ఈ విధంగా కోరకుండా, పరుల కష్టాలు, దుఃఖాలు, అన్నీ తనవైన వేసుకొని ఆత్మ త్యాగానికి కూడా వెనుదీయని, స్వార్థ రహితమైన, మహాత్ముని త్యాగ మహిమనే, మనమిక్కడ గుర్తించవలసిన గొప్ప విషయముగా నాకు తోచుచున్నది.

"న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకేన అమృతత్వమానశుః"

మహాత్ముడు గుండు దెబ్బకు గురియై మరణించినాడంటే ఆదేదో తప్పు మాటగాను, నమ్మరాని మాటగాను నాకు అప్పటికి, ఇప్పటికీ కూడా తోస్తుంది. ఆయన మరణ వార్తను నా మనస్సు నమ్మడంలేదు. కాని పది మంది పెద్దలే, ఆయన చనిపోయినాడని, ఆయన సమాధి మీద పుష్పమాలు అర్పిస్తుంటే నేను మాత్రం నమ్మక ఏమి చేసేది!

నీ సమకాలికుడనైనందుకు, నిన్ను దర్శించి, భక్తితోనే బోధనల నాలకిస్తు, ఆచరణలేని మూఢ భక్తితో నేను విజృంభించి పోయినానేగాని, అవతార మూర్తివి కాలచక్రంకొన్న పాపిష్ఠి మానవ జాతికి జెందిన పశువును నేనని, ఈ మహా పాపమునకు ప్రాయశ్చిత్తము లేదని ఇప్పుడు అనుకొని వగచిస్తున్నాను.

నీ ప్రబోధముల సారాంశముగా నాహితోపదేశకులు ఒకప్పుడు రచించి పంపిన ఈ క్రింది పద్యముల లోని హితము, నా నిత్య ప్రవర్తనలోఁదరొఁకువకుఁ శ్రీ గురు దేవుని నిత్యమూ ప్రార్థిస్తు, కార్య రూపమున ఏ మాత్రము చేయగలిగినా, అదే నా నిత్య పూజగా నీకు సమర్పించు కొనుచుంటిని.

'తలపులు విశుద్ధములుగా
తలపింపుము పరుకు లమృతధార లనంగా
పలికింపుము కార్యమ్ములు
సలిపింపుము పరహిత ప్రశస్తమ్ములుగాన్

ఇతరుల నవమానించెడు
మతిమాన్పుమి పరుల చెడ్డ మాటలు సైపన్
ధృతిగూర్పుమి సంతోషా
మృతకరసమిడి సేదదేర్పుమీ నా స్వామీ!

నేను కారణముగ నెవ్వడేని సంక
టంపడని రీతి నన్ను వర్తింపజేము
మాగ్రహ మసూయ గర్వమిత్యాదులయిన
చెడుగు లుడిగింపు మిక నన్ను జెందకుండ.

వేటూరి శంకరశాస్త్రి

పుణ్యవతి-భాగ్యవతి

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[చరిత్ర, కల్పన, సంగీతము, సంప్రదాయము, ఆరోగ్యము, హాస్యము, నీతి, సౌశీల్యము మొదలైన విషయాల నెన్నిటినో ఆధారపరచుకొని వేటూరివారు అడపాదడపా వ్రాస్తుండిన అనేక కథానికలలో ఈ 'పుణ్యవతి-భాగ్యవతి' అన్న ఒకటి. 'గౌతముడు' అన్నకలం పేరుతో వారు వ్రాసిన ఈ కథానిక - కేదారేశ్వర వ్రతమాహాత్మ్య కథ - ఆనంద వాహిని (1930-అక్టోబరు 1వ తేదీ సంపు. 1-సంచిక 7-10)లో అచ్చుపడింది. ఈ పత్రికా నిర్వహణలో శాస్త్రిగారి హస్తం పరోక్షమైనా ప్రముఖంగా ఉండేది. 'ఆనంద వాహిని' ఆరంభ పద్యమిది వేటూరి వారిదే.

'ఉత్తమ జ్ఞానంబు నొదవించుకొన గలము
చిత్త మీశ్వరు నందు చెలగించుకొన గలము
సౌందర్య సంవదలు సాధించుకొన గలము
ఇందె యానందవాహిని మునుకలిడి మనము'

పత్రికా నిర్వహణ యందువలెనే కథారచనయందును శాస్త్రిగారిది అందె వేసిన చేయి అని నేటి ఆంధ్ర పాఠక లోకానికి అధికంగా తెలిసి ఉండక పోవచ్చును.

ఇక ముందు మణిమంజరి సంచికలలో శ్రీవారి కథానిక లిట్టిని కొన్ని క్రమంగా ప్రకటింపబడగలవు. సం॥]

కైలాస పర్వతం మీద పార్వతీ పరమేశ్వరులు, ఏకాంత స్థలమందు, యేక శయ్యపై, కూర్చుండి వుండిరి. ఉత్తమమైన వ్రతం ఒకటి ప్రసాదించమని పార్వతీదేవి, పరమేశ్వరుణ్ణి వేడుకొనెను. "రహస్యమైనది, ఒక వ్రతమున్నది. దాని మహిమ చెప్పుతున్నాను విను"మని పరమేశ్వరుడు చెప్ప మొదలు పెట్టెను.

భూలోకమందు పుణ్యపురంలో శంకరభట్లనే బ్రాహ్మణుడుండేవాడు. మహా దరిద్రుడు. ఆయనకు నలుగురైదుగురు కొమాళ్ళు. ఇద్దరు కొమార్తెలు.

పాపం! ఆ బ్రాహ్మడు ఉపాదానం చేస్తూ సంసారం పోషించుకుంటూ ఉండేవాడు. ఒక కాలాన దేశక్షామం వచ్చింది. అప్పుడు కడుపు గడుపుకోలేక అనేక జనం హతమైనారు. ఆ బ్రాహ్మడి కొమాళ్ళు కూడా అంతరించిపోయినారు. ఆంతట, కన్న దుఃఖం, కడుపు దుఃఖం సహించలేక, ఆ బ్రాహ్మడు పుణ్యవతి, భాగ్యవతి, అనే కొమార్తెలతో, కాశీదేశం పోదామని ప్రయాణమైనాడు. బైలుదేరివస్తూ, అడవినిబడి దోవ తప్పి ఊరు నాడు గానక తిరిగి తిరిగి, విసిగి వేసారి, ఒక మర్రిచెట్టు నీడకు చేరెను. కుమార్తెలను కింద కూర్చోబెట్టి తను చెట్టెక్కి చూచేటప్పటికి చిన్న పల్లె ఒకటి కోసెడు కోసెణ్ణర దూరంలో కాన వచ్చింది. సంతోషించి కిందకు దిగివచ్చి 'అమ్మలారా చేరువనే ఊరు కనిపించింది. అక్కడకుపోయి ఉపాదానం యెత్తుకొని యింతలోనే తిరిగివస్తాను. మీరు జాగ్రత్తగా యిక్కడనే ఉండండి. మీరిక నడవలేరు.' అని చెప్పి ఒప్పించి తాను ఉపాదానం కోసం వెళ్ళెను.

ఆంతట పుణ్యవతి ఉత్తరపువైపు కేసి చూడగా అక్కడ ఒక బావిన్నీ పువ్వుల వనమున్నూ కనిపించెను. చూచివద్దామని అక్క చెల్లెళ్ళిద్దరు అక్కడకు వెళ్ళారు. పోయి చూచేటప్పటికి, ఆ బావి దగ్గర నలుగురు కన్యలు చేరి, పందిరి వేయించి, పాలవెల్లి గట్టించి దీపం పెట్టి దేవుణ్ణి నిలిపి, దేవుడి ముందర యిరవై యొక్క పోకలు, యిరవై యొక్క ఆకులు, యిరవై యొక్క పసుపు గొమ్ములు, యిరవై యొక్క అరటి పళ్ళు, యిరవై యొక్క ముళ్ళు వేసిన తోరాలు ఉంచి స్వామికి ధూపదీప నైవేద్యాలతో పూజ చేస్తూ ఉండిరి. పూజయిన తర్వాత ఒక బ్రాహ్మడికి పాదాలు కడిగి పండు ఫలం వాయనమిచ్చి తగిన దక్షిణతో తాంబూలమిచ్చిరి. ఇదంతా చూచి పుణ్యవతి, భాగ్యవతి చేరబోయి "అమ్మలారా! మీరు యెవరు? నోస్తున్న నోమేమిటి?" అని అడిగిరి.

'మేము ఋషికన్యలము; నోము నోచుకుంటున్నాము. నోము మహిమ చాలా గొప్పది.' అని చెప్పి వారు, "మీరెవరు? ఇక్కడికెట్లా వచ్చారు?" అని బదులడిగిరి. అడిగితే, మేము బ్రాహ్మణ కన్యలము. నాపేరు పుణ్యవతి, యీ చిన్నదాని పేరు భాగ్యవతి. మా కథ యిది అని వెనుకటి సంగతి అంతా తెలియజెప్పి, మాకు మిమ్ము చూడడంచేత పుణ్యం కలిగింది. ఈ నోము మేము కూడా నోచుకుంటాము. మాకు కొంచెం గొప్ప సహాయం చెయ్యండి అని వేడగా, ఆ ఋషి కన్యలు జాలి తలచి, 'సహాయానికేమి, అట్లాగే, నోచుకోండి అమ్మలారా' అని చెప్పిరి.

పుణ్యవతి భాగ్యవతి, ఆ బావిలో స్నానం చేసి, అక్కడనే చిన్న అరుగు వేసుకొని, పిండితో దేవుణ్ణి నిలిపి, దీపం పెట్టుకొని, భక్తిపూర్వకంగా పత్రం పుష్పం సమర్పించిరి. మర్రాకులు తమలపాకులుగాను మర్రికాయలు పోక చెక్కలుగాను, మర్రి వూడలు తోరాలు గాను, చేసుకొని కొలిచి, ఋషికన్యల దయ వల్ల లబ్ధమైనది బ్రాహ్మడికి వాయనమిచ్చి నోము నోచుకొని తోరాలు గట్టుకొని మర్రిచెట్టు కిందికి మళ్ళి వచ్చి చేరిరి.

వచ్చేటప్పటికి మర్రిచెట్టు గొప్ప మాడి ఆగుండి అడవి అఖండ పట్నమయింది. ఎటుచూసినా వరహాల రాసులు మొహరీం రాసులు అయినవి. పుణ్యవతికి భాగ్యవతికి మహాభాగ్యం పట్టింది. ఊడిగాలు చేసే వారు, ఒదిగొదిగి ఉండేవారు, ఎందరో ఏర్పడ్డారు. అక్కడ బ్రాహ్మడు ఊరంతా తిరిగి ఉపాదానమెత్తి బియ్యం మూటగట్టుకొని ఆతాన వచ్చి అడవి గానక, ఆడలుతూ ఉండేటప్పటికి, పుణ్యవతి. భాగ్యవతి, పంపిన దాసి ఒకతె పోల్చి కనుక్కొని దివాణంలోకి తీసుకొనిపోయెను. వారిద్దరు నమస్కారం చేసి కౌగిలించుకొన్నారు. బ్రాహ్మడు అద్భుతపడి 'అమ్మలారా! మనకీ భాగ్యం యెట్లా కలిగిందని అడిగెను. "ఋషి కన్యలు కేదారేశ్వరుడి నోస్తూ వుంటే మేము వెళ్ళి చూచినాము. మేమూ నోచుకున్నాము. మర్రాకులు

తమలపాకులాయెను. మిరియాలు పోక్కాయలాయెను. మిరియాలు తోరాలాయెను. మిరి మాడి ఆయెను. ఆవిడి అఖండ పట్టమాయెను మేము నోచిన నోము ఫలంబట్లా అయెను" అని చెప్పిరి.

పుణ్యవతి, భాగ్యవతి, బ్రాహ్మడు, భోగభోగ్యాలనుభవిస్తూ ఉండిరి.

పిల్లవాడికి పెళ్ళియీడు వచ్చెను. ఆ బ్రాహ్మడు కన్యానిధి పొడుగూరి బ్రాహ్మణ పుత్రుడికి, భాగ్యవతిని పరదేశపు బ్రాహ్మణ పుత్రుడికి, యిచ్చి వివాహము జేసెను పెద్ద పిల్లను అత్తవారింటికి పంపి, చిన్నపిల్లను చిన్నల్లుణ్ణి యిల్లరికముంచుకొనెను. పుణ్యవతి పుణ్యాన భర్తకు మహైశ్వర్యం కలిగింది. వారక్కడి సిరిసంపదలతో తులదూగుతూ ఉండిరి. భాగ్యవతి, భర్త, యిక్కడ భాగ్యభోగ్యాలతో బహు సంతోషిస్తూ ఉండిరి. కొన్నాళ్ళకు తండ్రి దైవగతి పొందెను.

ఒకానొకనాడు స్నానానికి నీళ్ళిస్తూ ఉండగా భాగ్యవతి చేతనున్న లోకభద్రం చూచి యిదెందుకు కట్టినావని పెనిమిటి అడిగెను. ఆమె "కేదారేశ్వర వ్రతం నోచుకొని తోరం కట్టుకొన్నా ననెను. తుల లేని బంగారునగలుండగా తోరాలు దారాలు కట్టుకోవడ మేమిటని, ఆతడు కొరకరాని కోపంతో ఆ తోరం తెంచి పక్కనున్న కాకరపాదు మీద విసరివేసెను. ఎండిపోయివున్న ఆ కాకరపాదు యేకంగా చిగిర్చి పూవులతో పిందెలతో అంతలో అభివృద్ధికి వచ్చెను. ఆనాడే ఇల్లు కొల్లగొట్టి దొంగలు దోచుకొని పోయిరి. కొన్నాళ్ళకు పట్టమున్నూ పరరాజుల పరమయ్యెను. భాగ్యవతికి పెనిమిటికి పట్టెడన్నానికి కూడా లేక పోయెను. అప్పటికి వొక కుమారుడు కూడా వారికి వుండెను. తిననన్నం కట్టకట్టాకూడాలేక ఆ ప్రాంతాలనే వారు, పూవులమ్మిన అంగళ్ళనే పుల్లలమ్మినట్టు ఉపాదానం చేత జీవిస్తూ వుండిరి.

ఒకనాడు భాగ్యవతి తన బాలుణ్ణి పిలిచి నాయనా! అన్నానికి లేక అవస్థపడుతున్నాము. మా అక్క ఫలాని పట్నంలో భాగ్యవంతురాలై వున్నది. నీవైనా అక్కడకుపోయి సుఖాన జీవించమనెను. ఆ కుర్రవాడు అట్లాగే బైల్దేరి కొన్నాళ్ళ కావూరు చేరెను. ఎట్లాగో కష్టపడి పెత్తల్లి యిల్లు చేరి తన సంగతి తెలియజేసెను. పుణ్యవతి వచ్చి పుత్రుణ్ణి తోడుకు పోయి యిదేమి కర్మం నాయనా! అని అడిగెను.

పుత్రుడు చెప్పిన వైనం :— "అమ్మా మా పట్నం పరరాజుల పాలైంది. సొమ్మంతా దొంగలు దోచుకున్నారు. మా నాయన వుపాదానం యెత్తుతున్నాడు. ఆ పూటకు చాలిచాలక అవస్థపడుతున్నాము. మా అమ్మ మీమాట చెప్పి యిక్కడకు పొమ్మంటే వచ్చినాను." అనగా పుణ్యవతి చాలా దుఃఖించి కొమారుడికి తలంటి నీళ్ళు పోయించి, పరువైన బట్టలిచ్చి, పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి ఆదరించెను. నాలుగైదు రోజులు గడచిన తర్వాత "నాయనా! మీ అమ్మ మీ నాయన యేమి అవస్థపడుతున్నారో యీ సొమ్ము యిచ్చిరా" అని యిన్నూరు వరహాలు మూటగట్టి, అడుగున అరిసెలు గట్టి ఆకలైనప్పుడు తినుమని చెప్పి ఆంపించెను. ఆ కుర్రవాడు వస్తూ వుండగా దోవలో చెరువు కనిపించెను. కొంచెం నిలిచి ఆకలి తీర్చుకుందామని, మూట చెట్టుకొమ్మకు తగిల్చి చెరువులో కాళ్ళు ముఖం కడుగుకు రాబోయెను. ఇంతలో గద్ద వచ్చి ఆ మూట కాస్తా యెగదన్నుకుపోయింది. అయ్యో అని అడలుతూ కుర్రవాడు తిరిగి పెత్తల్లి దగ్గిరకు వచ్చి జరిగిన సంగతి చెప్పెను.

పుణ్యవతి చింతించి 'అయ్యో కేదార వ్రతం ఉల్లంఘన చేసిందేమో మా చెల్లెలు! లేకపోతే యిదేమి గతి!' అనుకొని పల్లకి మీద తానూ ప్రయాణమయ్యెను. పిల్లవాణ్ణికూడా పిలుచుకు పోయెను. ఊరిబైట ఒక తోటలో దిగి చెల్లెలిని చూడబోయెను. పిల్లవాడు వెళ్ళి

తల్లితో చెప్పెను. అప్పుడు అప్పా చెల్లెళ్ళు, ఆలింగనము చేసుకొని దుఃఖపడిరి.

'నీకిట్లా పేదరికం రావడానికి కారణమేమిటి? మనము నోచిన నోము మహిమ ఆలాంటిదికదా! నీవేమయినా ఆ నోమును ఉల్లంఘన చేసినావా?' అని అక్క అడిగేటప్పటికి చెల్లెలు జరిగింది జరిగినట్టు చెప్పెను. అప్ప 'అయ్యో ఆ కాకరపాదు చూప'మని ఆడిగెను. అప్పా చెల్లెళ్ళిద్దరూ ఆ కాకరపాదు దగ్గిరకు వెళ్ళిరి. శోధించి చూచేటప్పటికి తోరము దొరికెను. ఆ తోరమును పాలగడిగి నేతిగడిగి, తోటలోనే పందిళ్ళు వేయించి పాలవెల్లి గట్టించి అప్పచెల్లెళ్ళు అఖండంగా నోము నోచుకున్నారు. పుణ్యవతి పుణ్యాన భాగ్యవతి మళ్ళీ భాగ్యవతి అయింది. పోయిన రాజ్యమున్నూ పొందుపడింది!

పరమేశ్వరు డిట్లా కథ చెప్పేటప్పటికి పార్వతీదేవి పరమానందభరితురాలై తానూ యీ నోము నోచెను. అఖండమయిన అయిదువ తనం పొందెను. యిషికన్యలు నోచగా పుణ్యవతి భాగ్యవతి నోచిరి పరమేశ్వరుడివల్ల కథవిని పార్వతి నోచింది. పార్వతి నోచగా ప్రపంచమంతా నోస్తున్నారు. ఈ నోము నోచినవారికి చెడని పదవి వచ్చును. పాడిపంటలు గలుగును. ఇష్టసంపదలు గలుగును. అష్టయిశ్వర్యములు గలుగును.

కథ చెప్పి ఆశీర్వదించి అక్షంతలు వేసేది.

ఆంధ్రాభిమానం

(గంటసాల-ముక్త్యాల)

-వేటూరి ప్రభాకరశాస్త్రి

దివ్య కృష్ణా ప్రవంతీ సౌమ్యవృష్టిజ
లాభివర్ధిత [illegible]
ఆహ్లాదజనక బౌద్ధారామకస్తూప
చిత్ర శిలాశిల్ప చిహ్నితంబు
ప్రజ్ఞాబలారోగ్య భాగ్య వైభవశాలి
వివిధవర్ణ ప్రజా విలసితంబు
మధ్యాంధ్ర దేశ సంపన్నాగరకతాది
సంస్కార సార లక్షణ విశిష్ట
మతి పురాతన పురరూప మతినవీన
భావ మానవ నిక్షేప, మేవమాది
గుణగణ విశిష్టమై చాల గణుతి కెక్కు
గంటసాల పురమ్ము సౌఖ్యముల కిమ్ము ॥

ఇమ్ము లెలుంగి రాజ్యముల నేలిరి వాలిరి కృష్ణవేణి తీ
రమ్ములఁ, గర్ననంబున ధురంధురులైరి, యనేక సత్కృతుల్
నెమ్మినొనర్చి పేర్చిరి, గణించిరి యంచిత భోగ్యభాగ్యముల్
కమ్మదొరల్ చతుర్థకుల గౌరవవర్ధను లిద్ధ కీర్తనుల్,
వ॥ అందు

గంటసాల, దేవరకోట, గంటసాల
పాలె, మనునూళ్లలోఁ జాల బలియుండి
రాఁబు నూఁబైన ధర్మంబు మీఱనట్టి
వారు వెక్కిండ్లవారు, వేమూరి వారు.

వ॥ అందు

వర్ణనీయుండు, కీర్తి ధౌరేయుండు-

సీ॥ మహలక్ష్మమా భర్త మహనీయ సత్కీర్తి
శాలి రామయ్య యే సరసు తాత
సీతాంబికా ప్రియుం డాతతవిభవుండు
వెంకయ్య యేదానవీరు తండ్రి
విపులతరైశ్వర్య వితరణ సత్కార్య
గణ్య సీతాంబ యేపుణ్యు భార్య
కీర్తికి, లక్ష్మికి, నార్తరక్షణమున
కాప్తత, కీవి, కేయార్యుఁ డిరవు

అట్టి వేమూరి రామయాహ్వాయుఁడు సదను
రక్తుఁ బిసిపాటి వెంకటరత్న నామ
ధేయ సిద్ధాంతి నర్థించి చేయఁ జేసె
సర్వధారి పంచాంగమ్ము సక్రమమ్ము ॥

తిరుతతి, 16-10-47

విరంజీన, ఉభయకుశలోపరి—

ఈనడుమ నీవు పేర్లతో ప్రాసినజాబు కనపడక నెలకడంలో ఆలస్యమయినది. నేడే ఆఫీసులో దొరకగా పద్యాలు ప్రాసిపంపుతున్నాను. అపతల వారిని ఎబిగని వాడను నేను, ప్రాయడం గదా! సరిగా ఉన్నవేమో చూచుకొని మార్చ వలసి ఉంటే తెలుపుము. మార్చి పంపుతాను. ఇక్కడ అందరు క్షేమము. మీయందఱ క్షేమారోగ్యములు తెలుపుము.

వీలుకలిగినపుడు ఒకసారివస్తే అన్నీ తెలుసుకోగలవు. అందుకై తొందర పడనక్కరలేదు. చి॥సీతారామయ్య సరిగా చదువుకొంటున్నాడు.

ప్రహించవరెను.

(సం॥) వే. ప్రభాకరశాస్త్రి.

చి॥ పిసిపాటి వెంకటరత్న సిద్ధాంతి
గంటసాల.

[గురుదేవుల రచన లిట్టివి, మాకు లభ్యము కాబో వనుకొన్నవి చాలా ఇటీవల మాకు లభించి, మా యీ వాఙ్మయ సేవకు చేయూత నిచ్చుచున్నవి. ఇట్టి రచనలను అభిమానముతో జాగ్రత్త పెట్టి, ఇంతకాలము పరిరక్షించి, నేడు వాటిని మా కందించుచున్న సహృదయు లందరికిని కృతజ్ఞతాభివాదము లొనర్చుచున్నాము. ఇవి అడపాదడపా శాస్త్రిగారు వారి వారికి ప్రాసి యుండిన లేఖల మూలమున వెల్లడై నట్టివి.

వేటూరివారికి బాల్య మిత్రులైన చల్లా సూర్యనారాయణశాస్త్రిగారి కడ ఇట్టిని పెక్కులుండెడివని వినికి. కాని అవేవీ ఇంతదనుక మా కందుబాటులోకి రాకనే పోయినవి. ఇటీవలనే వారి కుమారులు డా॥ చల్లా రామచంద్రశాస్త్రిగారు, పోయినవి పోగా, మిగిలిన వాటిని ఒక పాతిక లేఖలను మా కందించిరి. 1911-1950 ల నడుమ శాస్త్రిగారు చ. సూ. శాస్త్రిగారికి వ్రాసియుండిన ఆ లేఖావళిలో వారి వ్యక్తిత్వము, చెలిమి, ఆంధ్రాభిమానము, కవితా చమత్కృతి, పత్రికా నిర్వహణ పాటవము, బహుముఖప్రతిభ అపూర్వముగా వెల్లడియగు చున్నవి. వానినికొన్నిటి నీ సంచికలో ప్రకటించినాము. దిగువ పద్య మందొకటి. సం॥]

శ్రీ గురుభ్యోనమః

సీ. మరలనెన్నడు మాకు పొరకునో మ్రోగడ
పాలక్రొవ్వెన్నుండు ముక్కులపెరుగు.
మరలనెన్నడు మాకు దారకునోరాజ ర్షి
చంద్రమౌళినృపాలు సమ్ముఖమ్ము
మరలనెన్నడుమాకు దారకునో నిటునవ్వి
నెన్నారు యువరాజు నెల్లికల్లి
మరలనెన్నడు మాకు దారకునోరాజసౌ
డ్డమ్మునగళ్ళాలాదర్శనమ్ము
గీ. మ్రొక్కులిడుదునీకు ముక్తీశ్వరస్వామి!
కేలు మోడ్చునీకు గృష్ణవేణి!
మరల వత్తు మిమ్ము దరిసింతు ముప్పొద్దులి
పత్యనమ్మ! డోయి వత్యనమ్మ!

వేటూరి-ప్రభాకరశాస్త్రి.

2-10-35

నాచన సోమనాథుని ఉత్తర హరివంశము - సవ్యాఖ్యానము

—వేటూరి ప్రభాకరశాస్త్రి

[బహుకాలముగా ఆంధ్రపాఠకలోకము ప్రభాకరుల ఉత్తరహరివంశ వ్యాఖ్యానమునకై ఉత్కంఠతో ఎదురు చూచుచున్నది. నాచన సోముని ఉత్తరహరివంశమును సంపూర్ణముగా పరిష్కరించి, అందు నాలుగు ఆశ్వాసములకు వారు వ్యాఖ్య వ్రాసియుండిరి. నాలుగైదు వందల పుటల మేరకున్న శాస్త్రిగారి యీ వ్యాఖ్యారచనను, పాఠ పరిష్కారమందిన సోముని మూలముతోను పరిశిష్టాదులతోను గ్రంథరూపమున తేవలెనని పూర్వము ప్రయత్నించితిమిగాని ఆర్థిక కారణముల వలన అప్పుడది సాధ్యపడలేదు.

ఇక ముందైన మీయందరి సహకారమున అది సాధ్యమగునని, ప్రభాకరుల శతజయంతి (1938) నాటికైన ఆగ్రంథమును ప్రకటింప గల్గుదుముగాకని కోరుదుము. ఈలోగా వాచవిగా మా యీ "మణి మంజరి" మీకారచనలోని రుచిని చూపించు చున్నది. క్రింది పద్యములు శాస్త్రిగా రెన్నడో తమ నోట్సులో వ్రాసుకొన్నవి.—సం॥]

ఉత్తరహరివంశ విశేషములు

కే. జీవి బిడ్డలకులబలువు
ప్రేమలు గులికేడు త్రిలోకపు బాసతోసాయుగునే
త్రిక్కిసియుడివిడిమితవేసులు
నలయుటెయిరి ప్రేమకెయిడ్డెపెయిడ్డెమెలుకొనవే.

శేషాద్రిశర్మ॥
చెన్నపురి 1915.

శే॥ త్రిలోకపూజ్యుడవస్వాలు వేనేడే
గులిలోప్రేమ్మవేడలనంపు; ప్రునయుత్నమ్మం
బులిపిసి నుకొన్నుచొంటి?
త్రివిక్రమ సికాగోవేదిత్రిలోకపూజ్యుడవీవారవ్

ఉత్తర హరివంశము

ప్రథమాశ్వాసము

క. శ్రీ సర్వ మంగళాకుచ
వాసంతీ వకుళ గంధవద్వనమాలా
వాసుకి విలాస ! వేద
వ్యాసమునిమనోనివాస ! హరి హర నాథా !! 1.

వ్యాఖ్య :- శ్రీ యాంధ్రకవిత్రయిలో మధ్యముఁడు తిక్కన సోమయాజి హరిహర నాథునకు నర్పితముగాఁ బదునైదుపర్వముల మహాభారతము తెలిఁగించినాఁడు. తదనంతరము భారతశేషమనఁబడు హరి వంశమును నాచన సోమనాథుఁడు, తన రచనము తిక్కన రచనముతోఁ గలయునని తలఁచి కాఁబోలును, తిక్కన తీరుననే హరిహరనాథాంకితముగానే తెలిఁగించినాఁడు. ఈ యర్థమునకు గా ఆశ్వాసావసాన గద్యములందు 'తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీ మహాభారత కథానంతరంబున' అనియు 'సోమనాథ ప్రణీతంబైన' అనియుఁ జెప్పుకొన్నాఁడు. ఇట్లు హరిహరనాథాంకితముగాఁ దెలుగునఁగవిలఁ రచించినవారిలో బైచరాజు, వేంకటనాథకవి కూడ ముఖ్యుఁడు. ఆతఁడు తన పంచతంత్రములో :

క. ఏచనవుగలఁడు హరిహర
సాచివ్యము నొంద ననృజనులకు మది నా
లోచింపఁ దిక్కయజ్వకు
నాచనసోమనకు నింక నాకుం దక్కన్.

అని చెప్పినాఁడు. హరిహరనాథుఁడని నెల్లూర నొకయర్చామూర్తి యుండెనని, హరిహరనాథాలయ మని యక్కడ కోవెల కలదని జన శ్రుతికలదుగాని, యది ప్రత్యయితవ్యము కాదని శ్రీ వెంకటరాయశాస్త్రిగారు నిరూపించినాఁడు. తిక్కన ప్రస్తుతించిన హరిహరనాథుఁడర్చామూర్తిగాక, తిక్కన తన హృదయమున సన్నిధానము కల్పించుకొనిన భావనామూర్తియే; తిక్కనసోమయాజి, యెఱ్ఱాప్రెగ్గడ, నాచన సోమనాథుఁడు ప్రబలముగా హరిహరాభేద వాదమును సమర్థించుటచేతఁగాబోలును ఆ కాలమునఁ గర్ణాటమున వెలసి చాలఁ ప్రబలిన ద్వైతమత మప్పుడు తెలుఁగునాఁట వెలయఁజాలక పోయెను. వారు ద్వైతవాదమును ప్రతిపుంచుటను, తిక్కన భారతావతారికాశ్వాసాద్యంత పద్యములందును, సోమనయుత్తర హరివంశ ద్వితీయాశ్వాసముననును, ఎఱ్ఱాప్రెగ్గడ, నృసింహపురాణ, హరివంశములందును చూడఁదగును. పాల్కురికి సోమనాథుఁడీ హరిహరాద్వైతవాదమును జాలఁ దెగడినాఁడు. (చూ. పరిశిష్టము 1-ఆ)

సోమనాథకవి పురాణగ్రంథమయిన యీ హరివంశమును నన్నయ వోలే ప్రసన్నార్థమగు పురాణ శయ్యతోగాక తిక్కనతీరున నంతకంటె నింకనధిక మర్మకవితారచనా సంవిధానముగల ప్రబంధ శయ్యతో రచించినాడు. ఆట్లనుట కిందలి యాశ్వాసాద్యపద్యములొక ప్రధానోదాహరణము. కంద పద్యములే యయినను నివి గూఢార్థ విశేషములుగల యినుప గుగ్గిళ్ళు ఈ కందపద్యమున కర్థమిది :

శ్రీ, సర్వమంగళా, దేవుల కుచములమీద బండిగురివెంద, పొగడ పూలవాసనలుగల వనమాల మూలమునను, వాసుకి సర్పము మూలమునను విలాసములనుభవించువాడా ! వేదవ్యాసమహర్షి హృదయమున వర్తిల్లినవాడా ! హరిహరాభేదాత్మకుడవగు నో యీశ్వరా ! అని సంబోధనము.

విశేషాంశములు

శ్రీ, సర్వమంగళా, పదము లారంభమునఁ గూర్చుట రచయిత్ర, పఠిత్ర, శ్రోత్ర ప్రముఖులకు శుభాభ్యుదయార్థము. "ఆపాదలంబినీమాలా వనమాలేతి భణ్యతే" అనియు, "తులసీ కుందమందార పారిజాతైశ్చ చంపకైః పంచభీరచితామాలా వనమాలేతి కథ్యతే" అనియు వనమాలా లక్షణోక్తులు కలవు గాని యిక్కడ వాసంతీ కుసుమ ప్రచురమగు నాపాదలంబిని మాలికయే గ్రాహ్యము. జాతిసర్పము (నాగుబాము) వకుళ, దమన, కపిత్థఫల, సుగంధముల వెలార్చుచుండుననుట లోకప్రసిద్ధము. కనుకనే యిక్కడ వాసుకి వకుళగంధి యనుట; వాసంతీవకుళ గంధములు రెండును వనమాలా వాసుకులకు రెంటికిఁ గూడఁ జెప్పవచ్చును. వేదవ్యాసమహర్షి హృదయమున 'హరిహరనాథుడు' వసించియున్నాఁడనుటలో నావ్యాసులవారు రచించిన బ్రహ్మసూత్రముల పరమార్థమద్వైతసిద్ధాంతపరమే యగునని. సోమనాథుని హృదయము. (ఈతఁడు పూర్వ హరివంశమును దెలిఁగించెనా ? హరివంశ పూర్వోత్తర విభాగము లెట్టివి ? ఇత్యాదివిషయములు పరిశిష్టమునఁ జూచునది.)

(చూ. పరిశిష్టము 1-ఆ) [సశేషము]

[పరిశిష్టము 1-అ]

మ॥ పరివాదాస్పదవాదమోదమదిరాపానంబునన్ మత్తులై
హరిమేలంచు హరుండమే లనుచు నాహా కొందలీ పొందెఱుం
గరు కైలాసనగంబునందు మును లేకత్వంబు భావించి రా
మురవైరిం బుర వైరిఁ బాపుట మహామోహంబు ద్రోహంబగున్.

క॥ పదనాలుగు లోకంబులుఁ
బొదలింపం ద్రుంపవలసి పొడవులు రెండై
తుదిఁ దారొక్కటి యగుదురు
పదరలఁ జేయుదురు భేదవాదుల నెల్లన్. ఉత్తర హరివంశము. 2ఆశ్వా. 68,69

శా॥ ద్వైతభ్రాంతినివృత్తిఁ బొందఁగ నభేదబ్రహ్మబోధంబు సం
భూతంబైన నశేషబంధనములం బోఁద్రోచు సిద్ధాత్మున
ట్లాతం డమ్మొయి నాత్మతత్త్వ విదుఁడై యప్పాప చుట్టల్వినిం
ర్ధూతిం బొందఁగ నీల్గి బిట్టు నెగసెన్ దోయోహ మధ్యంబునన్

హరివంశము - పూర్వభాగము
ఆ 7-ప 46.

క॥ నీ పేళ్ళెన్నియొ యన్నియు
నా పేళ్ళును నో ముకుంద నాకు స్నీకున్
రూపింప లేదు భేదం
బే పగిదిని నిన్నుఁ గనుట యెఱుఁగుట నన్నున్.

క॥ నీను నొల్లక ననుఁ జేరుట
నను మెచ్చక నిన్నుఁ గొలుచు నరునకు నరకా
యనములుగఁ దెలిసి హరిహర
వినిరూపణతుల్య మతులు విభులేయెడలన్.

వ॥ అని పలికి పరమేశ్వరుండు.....

హరివంశము - ఉత్తర భాగము 6. ఆ॥

శా॥ ద్వైతభ్రాంతి వికల్పితం బఖిలమున్ స్వప్నేంద్ర జాలోపమం
బైతూలాన్ బృథు రజ్జు సర్ప సదృశ వ్యామోహ విచ్ఛేదనం
బై తత్త్వజ్ఞత యావహిల్లి యపరోక్షా భేద వితోఖ్య వి
ఖ్యాకుం గాంతును నిన్ను నోపనిషదుల్ కల్యాణ నారాయణా.

ఇక్కడ త్రైవిద్యులు (కర్మవాదులు), సాంఖ్యులు, యోగులు, శైవులు, పాంచరాత్రులు (శ్రీవైష్ణవులు), ఔపనిషదులు (అద్వైతులు), మాంత్రికులు ప్రస్తుతులైరి. ద్వైతుల విషయము ప్రస్తుతము గాలేదు. విద్యారణ్యుల ప్రాభవము ద్వైతమతోత్పత్తి, తత్ప్రాతికూల్యము తెల్లనాటి నాటఁ జెల్లినది.

"హరి గుహాసురుఁ జంపె నది యాదిగాఁగ
హరి హరుఁ డన నొప్పె నంతియ కాక
హరుఁడగునే హరి చట్టయ్యెనేని...
కుంటక హరిహరుగుళ్ళ మీఁదటను
బంది యు నందియుఁ బరగంగ వలదె?
హరి హరుఁ డను మాత్ర హరియును హరుఁడు
సరి యని కొలుచు దాసరుల ఫాలమున
దిలకంబు నిడుబొట్టు దిరుమన్ను భూతి
వలదె వారికి.....
హరిహరనాథ శబ్దార్థ ప్రయుక్తి
హరి హరుఁడన నొక్కఁడనియెదేన్ వినుము.

* * *

కావున హరి హరాంగము లేకమగునె
యే వెంటఁ బొందుగా దున్నట్లుఁ గాక
విష్ణుండు శివుఁడు నా వేఱె శివాయ

విష్ణు రూపాయ నా వెండియు నంద
విను విష్ణురూపాయ విష్ణవే యనఁగ
మును మ్రోయుఁ దత్సూక్తి వినవె యంచేని
తలఁప ప్రక్షిప్త సూక్తము గాక శ్రుతులు
పలుకునె శివుని రూపమ విష్ణుపక్షము.

పండితారాధ్య చరిత్ర-వాద ప్రకరణము.

ఉ॥ శ్రీయన గౌరినాఁబరగు చెల్వకుఁ జిత్తముపల్లవింప భ
ద్రాయితమూ ర్తియై హరిహరంబగు రూపము దాల్చి విష్ణు రూ
పాయ నమశ్శివాయయని పల్కెడు భక్త జనకంబు వైదిక
ధ్యాయిత కిచ్చమెచ్చు పరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్.

అన్న తిక్కన పద్యమును దలఁపున నుంచుకొని చేసిన ఖండనమాయసిపించుచున్నది పై సోమనాథుని రచన.

[పరిశిష్టము 1-ఆ]

హరివంశ పూర్వ భాగమును సోమనాథుఁడు తెలిఁగించి యుండునని కొందఱు తలఁతురు. తిక్కన సోమయాజి భారతమును హరిహరనాథాంకితముగాఁ దెలిఁగించిన తర్వాత భారత శేషమయిన హరివంశమును దాను దెలిఁగించి భారత గ్రంథ పూరణమును సోమన కావింపఁ దలంపుగొన్నాఁడు గాన భారతమునకుఁ దర్వాతఁ బూర్వహరివంశము విడచి యుత్తరహరివంశమును మాత్రమే యీతఁడు రచించియుండు ననఁగాదు. భారత రచనానంతరము తిక్కనయే హరివంశమును గూడ రచింప నారంభించి పూర్వభాగము మాత్రమే హరిహరనాథాంకితముగానే రచించి చనిపోగా, నెట్టాప్రెగ్గడ భారతారణ్య పర్వశేషము పూరించినట్టు సోమన హరి వంశోత్తర భాగమును బూరించెనని తలఁపఁదగును. కాని తిక్కన హరివంశమును దెలిఁగించుట, తిక్కన తర్వాతి లాక్షణికులుగాని కవులుగాని స్మరించినవారు గారు. కాన దానిఁ దిక్కనయే రచించి యుండు ననఁగాదు. పోని తిక్కన గాక తచ్ఛిష్యుఁడయిన మారనయో మిత్రుఁడయిన కేతనయో మఱొకరో రచించినా రనఁగూడదా యనఁగా నట్లును ననుట న్యాయ్యముగాఁ దోపదు. ఏలనఁగా, హరిహరనాథాంకితముగా గ్రంథములు రచించినవారు తిక్కన, నాచన సోమన, తర్వాతఁ దాను మాత్రమే యని బైచరాజు వేంకటనాథుఁడు చెప్పినాఁడు. కాఁగా సోమనాథుఁడే పూర్వ హరివంశమును గూడ రచించి యుండవచ్చు ననవలెను. అట్లనుటకు సాధన మొక్కటే యున్నది. దానిని శ్రీ నడకుదుటి వీరరాజుగారు వెల్లడించినారు. అది యిది.

..."సోముఁడు పూర్వ హరివంశమును రచించిన ట్లొండు రెండు నిదర్శనములు గానవచ్చు చున్నవి. శ్రీ మదోగిరాల జగన్నాథ కవిరాజు గారు తమ సుమనోభిరంజన కావ్యము వ్యాఖ్యానమున నాచన సోమనాథుని యీ క్రింది ప్రయోగము నుదాహరించినారు." శతతాళదళ్ము హ్రదమున నుజికెన్ "-సుమ, ద్వి 48 వ్యాఖ్య"- ఈ పాదముగల పద్య ముత్తర హరివంశమున లేదు. ఇది శ్రీ కృష్ణుఁడు యమునానది యందలి కాళియనాగరాజు హ్రదమున నుజికిన ఘట్టములోనిదని త్రోచుచున్నది. నలువదిమూఁడేండ్ల క్రిందటఁ గవియే ముద్రింపించుకొన్న గ్రంథములోని దీ యుదాహరణము. ప్రక్షిప్త మనుటకుఁగాని, లేఖకప్రమాద మనుటకుఁగాని వలనుపడునదిగాదు. కాళియుని మడువున శ్రీ కృష్ణుఁ డుజికినది పూర్వహరివంశములోని కథయై యున్నది." -పదమూడక్షరముల

యీ చిన్న పలుకును బట్టియే ఇదమిత్థ మనఁగా దనుకొందును. ఎఱ్ఱాప్రెగ్గడ పూర్వ హరివంశకథలో కాళియుని మడుగులో శ్రీ కృష్ణఁ డుఱుకుట చెప్పటలో "శతతాళ దఘ్న హ్రద" పదములేదు. సంస్కృతముననులేదు. అంతేకాక 'శతతాళ దఘ్న'మను పేరుగల హ్రదము కథ పింగళి సూరన కళాపూర్ణోదయములో నున్నది. అందు 'శతతాళ దఘ్నహ్రద' పదమే ఉన్నది. జగన్నాథ కవిగారు. అప్పకవ్యాదులు కవుల పేళ్లను రచనములను దార్ఢ్యముగా నుదాహరించిన ట్టిదియు ప్రమాదపతిత మేమో! ఇట్లు నే ననుటకుఁగారణ మేమనఁగా లక్షణ గ్రంథము లలో నాచనసోమని యుత్తరహరివంశ పద్యము లనేకము లుదాహృతములయి యున్నవిగాని పూర్వ హరి వంశములోనిదిగా నొక్క పద్యమును గానరాదు. సోమనాథునిదిగానే 'ఆపాద శిరోలంకారాపాదితే' త్యాది పద్య మొకటి లక్షణ గ్రంథములలో నున్నది. అది ప్రథమాశ్వాసాంత పద్యములలోనిది కాఁదగును. ఆశ్వాసాది పద్య ములలోఁ దప్పక హరిహరనాథ నామ సంబోధనము గలదు. హరివంశములోనివని, యుత్తర హరివంశములోని వని యుదాహృతములయిన పద్యము లెల్ల నిది తక్క నుత్తర హరివంశములోనే ఉన్నవి. అప్పకవి యుదాహరిం చిన పద్యమొక్కటి మాత్ర ముత్తర హరివంశమునఁగానరాదు. అదియిది.

శా॥ నాతో మార్కొనలేరు నిర్జర పురీ నాగేంద్ర బృందారకా
రాక్షస్ మున్నగ దేవ సంఘములు పోర స్థిర సంగ్రామకుం
డీ త్రైలోక్యమునందుఁగల్గఁడు రణం బెచ్చోట లేకుండఁగా
జేతుల్ వేయు వృథా భరం బగుచు వచ్చెన్ దేవ యిమ్మేనికిన్

ఈ పద్య ముత్తర హరివంశ పంచమాశ్వాసమున బాణాసురుని కథలో నుండఁదగినది. దీని కదే స్థానము. కాని యితరత్రగాదు. కాని యుత్తర హరివంశపు ప్రాతప్రతులలో నీ పద్యము గానరాదు. ప్రాత ప్రతుల నుండి తొలఁగి పోయినదో, ప్రక్షిప్తమో అయి యుండును. కొందఱు లాక్షణికులు తమకు సమ్మతము లయిన లక్షణముల కనుగుణముగా ప్రసిద్ధ ప్రాచీన కవుల కృతుల పేర స్వయము కల్పించిన పద్యముల నుదా హరించుట కలదు. ఇది యట్టిదియేని కాఁదగును.

సోమన యుత్తర హరివంశమును మాత్రమే రచించియుండెనేని దానికిఁ గృత్యవతరణికాదులను రచించి యుండఁడాయని యొక యాక్షేపము. ఎఱ్ఱన భారతారణ్య పర్వశేష పూరణమునకుఁ గృత్యవతరణిక రచింపలేదుగదా! అట్లే యీతడును రచించి యుండక పోవచ్చును. ఎఱ్ఱాప్రెగ్గడయు నీతఁడును సమకాలమువారును, సమీప దేశవాసులును గాన (ఎఱ్ఱన యద్దంకివాఁడు. సోమన గుత్తిదుర్గ ప్రాంతపుఁ బెంచుకలదిన్నెవాఁడు) కొంత పెద్దవాఁడును, ముందు భారత శేషమును బూరించినవాఁడును, నగునెఱ్ఱన హరివంశ రచనోపక్రమమును విని,యాతఁడు పూర్వహరివంశము రచించు చుండఁగా నీతఁ డుత్తరహరివంశమును బూరించి యుండవచ్చును. ఎఱ్ఱన యారణ్య పర్వశేషముంబోలె హరివంశమును దిక్కన రచనతోఁగలిపి హరిహరనాథాంకితముగానే రచించు నని యీతఁడిట్లు చేసి యుండవచ్చును. ఎఱ్ఱనకు రెడ్డిరాజుల యాశ్రయము హరివంశమును హరిహర నాథాంకి తముఁగావింప వీలు కల్పింపక పోవచ్చును. సోమననేలిన రాజు హరిహరుఁడగుట హరిహరనాథాంకితముగానే తత్పూరణమున కుత్సాహము గొల్పి యుండవచ్చును. ఇవియెల్ల నూహములే-ఎఱ్ఱాప్రెగ్గడ పద్యములకంటె మెఱుఁగుగా నుండగలవని, తద్భాయలతోఁ గొన్ని పద్యములు రచించినాఁ డనినేఁ దలఁతును. ఆయా పద్యముల నాయా ప్రకరణములలో జూపితిని.

నా ఎరుకలో....

-డా॥ వేటూరి సుందరమూర్తి

మా నాయనమ్మ పిఠాపాటివారి ఆడపడుచు. ఆవిడ వచ్చిన తరువాతనే మాఇల్లు వృద్ధి కావడంమొదలైందిట. అందుచేతనే పిఠాపాటివారి సంబంధం అచ్చి వచ్చిందని మానాయనగారికి తిరిగి పిఠాపాటివారి ఆడపడుచునే ఇచ్చి వివాహం చేశారని మా మేనత్త చెపుతూవుండేది. అదీగాకుండా మా అమ్మగారి సవతి అన్నగారైన పిఠాపాటి వెంకటరామశాస్త్రిగారూ, మా నాన్నగారూ సహాధ్యాయులు చిన్నతనంలో వీరిద్దరు కలిసి కవిత్వం గూడా కొంత చెప్పినట్టు వినికిడి. వెంకటరామశాస్త్రిగారు చిన్నతనంలోనే చనిపోయినారు. వారు మంచిప్రతిభావంతులని మానాయనగారు అనడం నేను విన్నాను. మానాయనగారు ఈసంబంధం చేసుకోవడానికి వారి ప్రౌఢ్యం గూడా కొంత కారణము.

నగారు మాత్రం ఆమెను అన్నివిధాల ఇష్టపడే గాఢంగా ప్రేమించి చేసుకున్నట్టు అనేవారు. అప్పటికే నాయనగారు ఉద్యోగరీత్యా మద్రాసు వచ్చేశారు. అప్పుడప్పుడు ఆయన ఒక విషయం అనడం నాకు గుర్తు. కాపరానికి వచ్చిన క్రొత్తలో మాఅమ్మగారిని ఒకసారి కొట్టడానికి చెయ్యెత్తగా ఆమె ''నన్ను పెళ్ళి చేసుకుని ఇంతదూరం తీసుకురావడం కొట్టడానికా?' అని అడిగిందట. అంతే ఆతర్వాత ఆమెను పల్లెత్తుమాట గూడా అనేవారు గారట. మాఅమ్మగారి మొదటి పురుడు పుట్టింట్లో(ఘంటసాల) పోయారు. అది అచ్చిరాలేదు. తర్వాత నేను, మాపెద్దక్కలిద్దర్లోని మాస్వంత ఇంట్లోనే పుట్టాము. ఆతర్వాత మాపెద్ద తమ్ముడు ఘంటసాలలోనే పుట్టాడు. తర్వాత వారంతా మద్రాసులోనే జన్మించారు. ఇవి ఎందుకు చెప్పానంటే మాఅమ్మగారు వివాహం అయిన తర్వాత నాయనగారిని విడిచి పుట్టింటికి వెళ్ళిన సమయాలు వేళ్ళమీద లెక్కించుకోవచ్చు.

మానాయనగారి వివాహం అయిన తరువాత మానసిక, శారీరక అస్వస్థతలకు గురి అయినారు. మాయింటిలోనివారు మొదట్లో ఆచీకాకులన్నిటికీ ఈవివాహమే కారణమని విమర్శించే వారని వినికి. మానాయ

మాఅమ్మగారు పరమసాధ్వి. ఆమె నాయనగారిని అనువర్తిస్తూ ఆయనకు, ఇతరులకు, ఇంటికి వచ్చిన వారికి సకల పరిచర్యలు చేస్తూవుండేది. అందరినీ ప్రేమతో చూచేది. ఇంట్లో వారంతా ఆమెతో చాలా చనువుగా వుండేవారు. ఎటువంటి క్లిష్ట సమయాల్లో నైనా ఆమె చాలా నిగ్రహంతో ప్రవర్తించేది అనేక సమయాల్లో కుటుంబ పరిస్థితులను చాలా చాక చక్యంతో నిర్వహిస్తూవుండేది. నా బుద్ధి తెలిసిన తరువాత అనేక సంవర్ఛాలు నా మట్టుకు నాకే తెలుసు. వాటిని ఇక్కడ వెల్లడి చేయడం అంత సమంజసంగా తోచక ప్రాయడం లేదు.

నా చిన్న తనంలో మా నాయనగారు కోస్తా జిల్లా లలో తాళపత్ర గ్రంథ సంపాదనార్థం పర్యటన చేశారు. మా అమ్మగారు గూడా ఆయనతోనే వుండేది. నాకు రెండేళ్ళ ప్రాయంలో బంక విరేచనా లతో బాధపడ్డానుట, అప్పుడు నన్ను మా తాతగారి దగ్గర విడిచిపెట్టారు. అప్పటికి మా పెద్ద చెల్లెలు పుట్టింది. తర్వాత నాకు 7,8 ఏళ్ళు వచ్చేదాక మా ఊళ్ళోనే వుండేవాడిని. నాకు 6,6 ఏళ్ళు వచ్చేటప్పటికే మా తాతగారు చనిపోయేరు. తర్వాత మా మేనత్త, నాయనమ్మల పోషణలో కొంత కాల మున్నాను. మా చినతాత బాలకృష్ణశాస్త్రిగారు నా ప్రాథమిక విద్యాభ్యాసం, మంచి చెడ్డలు చూస్తూ వుండే వారు.

1926 లో మా పెద తండ్రి వెంకట శివశాస్త్రి గారు, పిన తండ్రి చంద్రశేఖరశాస్త్రిగారు జగ్గయ్య పేటలో ఉండేవారు. ఆక్కడికి 6 మైళ్ళు దూరంలో వున్న ముక్త్యాలలో మా చివరి పిన తండ్రి శంకర శాస్త్రిగారు ఉండేవారు. నన్ను చదువు కోసం మా నాయనగారి కోరిక మీద జగ్గయ్యపేటకు మా మేనత్త గారు తీసుకువెళ్ళి విడిచిపెట్టారు. అక్కడ మా పెద తండ్రిగారింట్లో ఉండి చదువుకోవడం మొదలు పెట్టాను. వీలైనప్పుడు కొంతకాలం మా పెద్ద పిన తండ్రిగారింట్లో వుండేవాడిని. అప్పుడప్పుడు ముక్త్యాల గూడా వెళ్ళి వస్తూవుండేవాణ్ణి. 1927 కాంగ్రెస్‌కి మా పిన తండ్రుల కుటుంబాలతో నేనూ మద్రాసు వెళ్ళాను. ఆ తర్వాత 1928-30 మధ్య మద్రాసులోనే చదువు ప్రారంభమయింది. మా నాయనగారు మొట్టమొదటి సారిగానన్ను వారు తొలుత తెలుగు పండితుడుగాపనిచేసిన 'కెల్లెట్ హైస్కూలు'లో తీసుకు వెళ్ళి చేర్చారు. 5 వ క్లాసు, 1 ఫారం అక్కడ చదువుకొని, మళ్ళీ అప్పటికి గుడివాడ ట్రాన్స్‌ఫర్ అయిన మా పెద తండ్రిగారి వద్దకు వెళ్ళి II ఫారం చదువుకున్నాను. ఆ తర్వాత 1931 నుండి మద్రాసు వెళ్ళి మళ్ళీ కెల్లెట్ హైస్కూలులో చదువుకోవడం మొదలు పెట్టాను. అప్పటినుంచి మా నాయనగారు పోయేంతవరకు దాదాపు ఆయన దగ్గరే వుంటూ వచ్చాను. ఈ కాలంలో ఆయన సాహిత్య వ్యాసంగం నుంచి విరమించుకుని యోగసాధనలో అనేక అపూర్వ అనుభవాలను గడించారు. నాకు జ్ఞాపకమున్న కొన్ని టిని గురించి ఇక్కడ వివరిస్తాను.

మద్రాసులో మా నాయనగారి యోగ మిత్రులు చాలా మంది వుండేవారు. వారంతా మాష్టరుగారి జన్మనక్షత్రం 'ధనిష్ట'కి ప్రతి నెలా ప్రణతార్తి హర అయ్యంగార్ (వారిని 'తాతి' అని పిలిచేవారు) ఇంట్లో సాయంత్రం ప్రార్థనకు కలుసుకుంటూ వుండేవాళ్ళు. ఆ సమావేశాలకు మేమంతా గూడా వెళ్ళేవాళ్ళం. అక్కడ వారివారి యోగానుభవాలను గురించి ముచ్చ టించుకుంటూ వుండేవాళ్ళు. ఆ విధంగా మేము మద్రాసులో వున్నన్ని నాళ్ళు ప్రతినెలా ధనిష్టకి వారి ఇంట్లో కలుసుకోవడం పరిపాటి అయింది. నాకు బాగా గుర్తు 1928 లోనో 1929 లోనో మేము 15 నెం॥ వేంకట్రంగంపిళ్లె వీధి ఇంట్లో వుండగా మా అమ్మగారు ఎత్తుగావున్న బల్లమీద నుండి విస్తరాకులు తీసుకుంటూవుంటే వాటిమీద బరువు కోసం పెట్టిన తిరగలిరాయి క్రిందకి జారి ఆమె బొటన వ్రేలు చితికి పోయింది. ఆమె స్పృహతప్పి పడిపోయింది. వెం

టనే ప్రణతార్తి హర అయ్యంగారు ఇంటికి కబురు పంపి పిలిపించారు వార్ని. ఆమెకు కొంత సేపు ట్రీట్ చేసిన తర్వాత తేరుకున్నది. ఆతర్వాత ఆమెను దగ్గరలో వున్న కార్పరేషన్ ఆసుపత్రికి రిక్షాలో తీసుకు వెళ్ళారు. వారు ఏదో కట్టుకట్టారు. రోజూ కట్టు కోసం వెళ్ళవస్తూ వుండేది కొంతకాలం. దెబ్బకన్న వీళ్ళు కట్టే విధానం చాలా బాధగా వుండేదని అంటూ వుండేది. ఆది సద్దుమణిగిన తర్వాత గూడా చాలా కాలం వరకు ఆ బొటనవ్రేలు ఏ తాకిడికి ఓర్చేది కాదు. అది మొదటిసారిగా మా ఇంట్లో ప్రమాదం జరగడం మా నాయనగారు, తాతగారు, ట్రీట్‌చేయడం నాకు గుర్తు. ట్రీట్‌మెంటు అంటే యోగమార్గాన ఇతరుల శ్రేయస్సుని ఆరోగ్యాన్ని కాంక్షించి ప్రార్థన చెయ్యడం) తర్వాత మా పెద్ద చెల్లెలికి టైఫాయిడ్ వచ్చింది. దాదాపు నెలరోజులు పడకలో వున్నది. డా॥ నారాయణస్వామి రోజూ వచ్చి చూసి వెడుతూ వుండేవాడు. ఆ రోజుల్లో టైఫాయిడ్‌కి ఇదిమిత్థమని మందు ఏదీ వుండేది కాదు. ఆ 21 రోజులు గడిచి బయట పడాల్సిందే! రోజూ తాతగారు, నాయనగారు ట్రీట్‌చేస్తూ వుండేవారు. ఇవన్నీ వెంకటరంగం పిళ్ళె వీధి 115 నెం. ఇంట్లో వుండగా జరిగినవి. తర్వాత అదే వీధిలో 15 నెం. ఇంటికి మారాము. మా నాయనగారు ప్రతి సంవత్సరం మేలోను, డిసెంబరులోను కుంభకోణం వెళ్ళి వస్తూ వుండేవారు. వివిధ ప్రాంతాలనుండి యోగమిత్రులంతా కుంభకోణంలో సమావేశమై వారి వారి అనుభవాలను సమీక్షించుకొంటూ వుండేవారు. 1980 అక్టోబర్‌లో మా చిన్న తమ్ముడు ఈ ఇంట్లోనే పుట్టాడు. మా తాతగారు జన్మ తీసుకున్నట్టు మా నాయనగారి అనుభవంలో తెలిసిందట. ఈ విషయం అందరికి వెల్లడించి అప్పటినుంచి మా తాతగారి తద్దినాలు పెట్టడం మానేశారు. దీనిని గురించి అనేకమంది విమర్శించారు. కాని ఆయన విశ్వసించిం దానిని నిర్భయంగా ఆచరించేవారు. ఆయనకి గోచరించింది అవునా ? కాదా ? అనే దానికి ఆయన అంతరాత్మే సాక్షి. ఆ తర్వాత అదే వీధిలో 117 నెం ఇంటికి మారాము. ఈ ఇంట్లో వున్నప్పుడే అనేక విచిత్రములయిన యోగానుభవాలు మా నాయనగారికి కలగడం, ఇతరులకు ట్రీట్‌మెంటు చేయడం విరివిగా మొదలయింది.

ఒకనాడు సాయంత్రం 5 గం॥ వేళ మా నాయనగారు ఆఫీసు నుండి ఇంటికి తిరిగివచ్చారు. మేము న్నది మేడ మీద. రావడంతోనే కాళ్ళూ చేతులు కడుక్కుని కాఫీ తీసుకోవడానికి కూచున్నారు. వాకిట్లో ఎదో కలవరం మా పెద్ద తమ్ముడు అప్పటికి 7 ఏళ్ళ వాడనుకుంటాను. పిల్లలతో ఆడుకుంటూ వాకిట్లో వున్న బియ్యపు బస్తాల బండి వెనకాల వేళ్ళాడు తుండగా బండి వెనక్కి ఒరిగింది. ఆ బస్తాల క్రింద వాడు పడి నలిగిపోయాడు. ఇది చూచిన క్రింది ఇంట్లో వున్న నాయుడుగారు, వాడిని బస్తాల క్రింది నుంచి తప్పించి ఇంట్లోకి గోలపెడుతూ తీసుకు వచ్చారు. రొమ్ము ఎముకలు అప్పడానికి మళ్లే అమ్ముకు పోయాయి. ఊపిరి పీల్చడం గూడా కష్టంగా వున్నది. వెంటనే వాడిని పైకి తీసుకు వచ్చి ట్రీట్ చేయడం మొదలు పెట్టారు. ఈలోగా సాయంకాలం ప్రేయరుకి వచ్చే మిత్రులంతా చేరారు. ఆ తర్వాత కొన్ని గంటలు వాడు నిద్రపోయాడు. ఆ పరిస్థితి ఎముకలన్నీ నుగ్గయిపోయాయేమో! అని అనుమానించాల్సిన పరిస్థితి. ఏ ఒడుదుడుకులు లేకుండా మర్నాటికి మెల్లిగా తేరుకుని ఆడుకోవడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత ఏ చికాకులు లేకుండా కులాసాగా వున్నాడు.

ఒకరోజు సాయంత్రం నేను స్కూలు నుంచి ఇంటికి వచ్చాను. మా నాయనగారు ఆఫీసు నుండి తనతో కూడా మరొక వ్యక్తిని ఇంటికి తీసుకు వచ్చారు. ఆయన రొప్పుతున్నాడు. నీరసించి వున్నాడు. ఆయాసంతో కూర్చో లేడు, నుంచోలేడు. మా నాయనగారు సాధారణంగా కూర్చునే పడక

కుర్చీలో ఆయన్ని కూర్చో పెట్టారు. అప్పటికి కొన్ని రోజులనుండి ఆయనకు నిద్ర, ఆహారం లేదట. ఏమి తిన్నా అరగదు. డాక్టర్లు ఎక్కువ కాలం బతకడం కష్టం అన్నారట. ఉద్యోగం చేయడానికి శక్తి లేదు. రెండు రోజులు హాజరైతే మూడు రోజులు శెలవు. తర్వాత ఆయన పేరు T. N. రామచంద్రన్ అని తెలిసింది. రావడంతోనే ఏదో కాఫీ ఇచ్చి పడక కుర్చీలో కూర్చున్న వారికి ఆరోగ్యం కోసం ట్రీట్ చేయడం మొదలు పెట్టారు సాయంకాలం 6 గంట లైంది, ప్రార్థనకు మిత్రులందరూ వచ్చారు. పడక కుర్చీలో కూర్చున్న రామచంద్రన్‌కి నిద్ర పట్టింది ఆ రాత్రి మా ఇంట్లోనే భోజనం పడక. రాత్రి సుఖం గా నిద్రపోయారు. ఆ తర్వాత కొన్నాళ్ళపాటు మా ఇంట్లోనే మకాం. ఆరోగ్యం చక్కబడి ఆయన మళ్ళీ ఉద్యోగంలో చేరాడు రోజూ సాయత్రం ప్రార్థనకు తదాదిగా మద్రాసులో వున్నన్ని నాళ్ళు వస్తూ వుండేవాడు. ప్రార్థన సమయాల్లో ఆయనకు కలుగు అనుభవాలు బోలెడు ! తర్వాత ఆయన ఆరోగ్యవంతుడై ఉద్యోగంలో అభివృద్ధి చెంది చివ రకు జాయింట్ డైరెక్టరు ఆర్కియాలజీగా రిటైరై నాడు. ఈమధ్యనే ఆయన చనిపోయినట్టు తెలిసింది.

రోజూ ఇంటికి రావడం తోనే మా నాయన గారు వచ్చిన ఉత్తరాలు చూచి వెంటనే బదులు వ్రాయ వలసిన వాటికి బదులు వ్రాసి నా చేతికిచ్చి పోస్టు చేయ డానికి పంపించేవారు. ట్రిప్లికేన్ పోస్టాఫీసులో చివరి క్లియరెన్సు 6.15కి వుండేది. నేను పోస్టాఫీసుకి సరాసరి పరిగెత్తు కుంటూ వెళ్ళిపోస్టు చేస్తూ వుండే వాడిని. ఆసాయంత్రం మా పిన తండ్రిగారి వద్ద నుండి ఒక ఉత్తరం వచ్చింది. అందులో మాసన్ని హిత బంధువులలో ఒకరికి 'జలోదర'మని డాక్టర్లు ఏమీ లాభంలేదన్నారని, ఎక్కువ కాలం బతకడన్నా రని, మా నాయనగారికి వ్రాశారు. ఆయనను ఏదో విధంగా మద్రాసు తీసుకు రావలసిందిగా వెంటనే బదులు వ్రాశారు. ఆ తర్వాత వారం రోజులకి ఆయన మద్రాసు వస్తున్నట్టు ఉత్తరం వచ్చింది. నాయనగారు స్టేషన్‌కి వెళ్ళి ఆయనను ఇంటికి రిక్షాలో తీసుకు వచ్చారు, రిక్షాలో ప్రయాణం ఆయనకి యమయాతన అయింది. ఇంటికి రావడంతోనే మనిషిని చూస్తే ఒక పెద్దబానకు చేతులు కాళ్ళు పుడకలు లాగా అతికించి నట్టు మనిషి వున్నాడు. అప్పటికి ఆయనకు దాదాపు 80 సం॥రాలు వుండవుండవచ్చు. ఇంటికి రావటంతోనే మంచం వేసి మంచం మీద పడక ఏర్పాటు చేశాము. ఉదయం, సాయంత్రం, 2, 3, రోజులు నాయనగారు ట్రీట్ చేశారు. ఆకలి లేదు, ఆహారం తినే స్థితిలోలేడు. అటువంటివాడు శివరోజు రాత్రి అంతా అల్పాచమానా నికి లేస్తూనే తెల్లవారిందాకా కాలక్షేపం చేశాడు, నిద్ర లేదు తెల్లారెటప్పటికి కొంత తేరుకున్నాడు. మళ్ళీ సాయంకాలానికి కాళ్ళూ, చేతులు, మొఖం నీరు కమ్మ టం మొదలు పెట్టింది. రాత్రి అంతా అల్పాచమానం అవడం; ఇట్లా రెండు మూడు రోజులలో పొట్టలోని నీరంతా గుంజేసుకు పోయి పొట్ట తగ్గడం మొదలు పెట్టింది. దీనితో విపరీతమైన ఆకలి కావడం మొద లైంది. ఆహారం హితవుగా తినడం మొదలు పెట్టాడు. మెల్లిగా కొన్నాళ్ళకు తనంతటతానే బజారుకు వెళ్ళి కావలసిన కూరలు తెచ్చుకువి కోరి చేయించుకుని తినడం ఆరభించాడు. ఒక 40 రోజులకి మామూలు మనిషి అయినాడు. ఆతర్వాత ఒక 40 సంవత్సరాలు బతికాడు. రోజూ ప్రార్థనకు వచ్చేవారి కందరకు ఇది చాలా విద్దూరంగా కనపడేది. దీని వెనకగల పూర్వ జన్మ వృత్తాంతమేదో నాయనగారికి గోచరించినది. చెప్పారుగాని నాకు గుర్తులేదు. ట్రీట్మెంట్ వల్ల ఆయన ఆరోగ్యం చక్కబడడమన్న అంశం మాత్రమే నా మనస్సు మీద ముద్రగొన్నది.

మేము 117 నెం॥ ఇంటికుండి 4 నెం॥ ఇంటికి మారాము. T. N. రామచంద్రన్ ఆరోగ్యవంతుడైన తర్వాత ఆయన సోదరికి క్షయరోగమని డాక్టర్లు నిర్ణ యించారనీ, చాలా క్షీణదశలో వున్నదనీ తెలిసింది. అయన బావమరిది సోమదేశర్మ నాయనగారి వద్దకు

వచ్చి ట్రీట్ చేయవలసిందిగా అర్థించాడు. సోమదేవ శర్మగారు పూర్వాచార పరాయణుడు. వేదం బాగా చదువుకున్నవాడు. భార్య మంచంలో నుండి కదలలేని స్థితిలో వుండటంవల్ల నాయన గారు, తాతిగారు 45 రోజులు రోజూ వారింటికి వెళ్ళి ట్రీట్ చేసి వచ్చేవారు. ఈ కాలంతో ఆమె శరీరంలో విపరీతమైన యాక్షన్ జరిగేసిట. క్రమేణ ఆరోగ్యం మామూలు స్థితికి వచ్చి లేచి తిరగటం, ఇంటిపనులు చేసుకోవటం మొదలు పెట్టింది. తర్వాత ఆరోగ్యాభివృద్ధితోపాటు సంతానాభివృద్ధి కూడా కలిగింది. దంపతులు సుఖంగా వున్నారు.

114వ నెం. ఇంట్లో వుండగా తరుచుగా విస్సా అప్పారావు పంతులుగారు వస్తూ ట్రీట్‌మెంటుకు సంబంధించి జరిగే వింతలన్నీ ఆతి సూక్ష్మంగా గుర్తిస్తూ నోట్ చేసుకొంటూ వుండేవారు. ఒకనాడు అప్పారావుగారు నాయనగారితో మోచర్ల రామచంద్ర రావుగారు ఒకసారి మిమ్మల్ని చూడాలనుకుంటున్నారని చెప్పాడు. అప్పుడు వారికేదో అస్వస్థతగా వుండేది. సరే! రమ్మనండి అన్నారు. మర్నాడు అప్పారావుగారు వారిని వెంట పెట్టుకొని తీసుకు వచ్చారు. మొదట వారి ఆస్వస్థత ఏమిటో వివరించారు. నాయనగారు "అయ్యా మీరు బహు వ్యాపకులు. రోజూ ఉదయం, సాయంత్రం మా ఇంటికి ప్రార్థనకు రావటానికి వీలు వుంటుందో వుండదో! అందుకని మీరు మూడు రోజులు వరసగా ప్రార్థనకు రండి. ఈ మూడు రోజులలోనే మీ ఆరోగ్యం చక్కబడుతుంది" అని చెప్పారు. వారు సరే నన్నారు. కాని వారు మర్నాడు అనివార్య కారణాలవల్ల ప్రార్థనకు రాలేకపోయారు మూడవరోజు వచ్చి ఈ విషయం చెప్పారు. మళ్ళీ నాయనగారు "నేను మిమ్మల్ని మూడు రోజులు వరుసగా రమ్మన్నాను, రాలేక పోయారు. ఈ రోజు నుండి అయినా మరో మూడు రోజులు రండి"అని అన్నారు. ఈ మాట అని అంతా ప్రార్థనకు కూర్చున్నారు. ప్రార్థనానంతరం రామచంద్రావుగారితో "ప్రార్థనలో మీకు ఏమి జరిగింది? ఏమి ఏమి ఆలోచనలు వచ్చాయి?" అని అడిగారు. వారు బదులు చెపుతూ "నాకు కాలేజీ రోజులలో జరిగిన వృత్తాంతం జ్ఞాపకం వచ్చిం"దని చెప్పారు. అది ఏమిటంటే- ఆ రోజుల్లో కాలేజీలో వారి తెలుగు పండితులు శలవు మీద వారి వూరు వెళుతుండగా త్రోవలో దొంగలు తన్ని వారి వద్ద వున్నదంతా లాక్కొన్నారట వారు తిరిగి కాలేజీకి రావడంతో కుర్రాళ్ళందరు దీనిని గురించే అనుకున్నారుట — ఈ వృత్తాంతం జ్ఞాపకం వచ్చిందని చెప్పారు. వెంటనే నాయనగారు "అయ్యా నేను ఒక తెలుగు పండితుడిని. అంతరాంతరాలలో నా మీద కూడా ఇటువంటి అభిప్రాయమే మీలో పని చేస్తున్నది. నా వల్ల మీకు ఏ విధంగా ఉపకృతి జరుగుతుంది?" అని అన్నారు. ఆ తర్వాత ఆయన మళ్ళీ రాలేదు.

మేము 4వ నెం॥ ఇంటికి వచ్చింతరువాత ట్రీట్‌మెంటు క్రొత్తపెచ్చుగా వుండేది. ఇదివరలో ఒక్కొక్కరికి విడివిడిగా ట్రీట్ చేస్తూ వుండేవారు. ఇప్పుడు సామూహికంగా ప్రార్థన వేళ అందరికి ట్రీట్‌మెంట్ జరపడం ప్రారంభమైంది. C.V.V. దివ్యానుగ్రహము ఒక్కసారి Thought ఇవ్వడంతోనే అందరిలోనూ పనిచెయ్యాలనే సంకల్పం మీద ఈచికిత్స జరుగుతూ ఉండేది. అలా ట్రీట్‌మెంటు గోరి వచ్చేవారి పూర్వజన్మ వృత్తాంతాలు T N.రామచంద్రన్ ప్రభృతులకు 'పినామినా'రూపంలో ప్రార్థన సమయములలో గోచరిస్తూ వుండేవి. అవి వారు వివరించి చెపుతూ వుండేవారు. వారివారి బాధలకు నాయనగారు పరిష్కారం సూచిస్తూ వుండేవారు. తదభిముఖంగా వారి వైఖరులు మారితే సర్దుకు పోతూ వుండేది. ఆలా మారనివారు యథాపూర్వం బాధలనుభవిస్తూనే వుండేవారు. అటువంటి ఒకటి రెండు సంఘటనలు ఇక్కడ వివరిస్తాను, ఒక రిటైరైన డిప్యూటి ఎకౌంటెంట్

జమీందార్ గారి కుమార్తె సంగతి చాలా వింత అయినది. మొదటి ఇద్దరు భార్యలు చనిపోగా సచ్చిదానందం గారు మూడవసారి మరల వివాహం చేసుకున్నారు. రెండవ భార్యకు ఒక కూతురు. రెండవ భార్య చనిపోతూ "నా నగలన్నీ నా కూతురికే పెట్టం"డని చెప్పి చనిపోయింది. ఆ తర్వాత వివాహం చేసుకుని రెండవ భార్య కోరికకు విరుద్ధంగా ఆమె నగలన్నీ మూడవభార్యకు పెట్టారు. కూతురునిబంధరులో మ.శి. గారికుమారుడు మ. సీ. గారి కిచ్చి వివాహంచేశారు. వివాహమైన కొంత కాలానికే ఆమెకు ఫిట్సు రావటం మొదలైందిట. అన్ని వైద్యాలు చేయించి చివరకు ఇక్కడకు తీసుకువచ్చారు. కొన్నాళ్ళు ట్రీట్‌మెంట్ చేసినా ఏమీ లాభం కనపడలేదు. ఆమె ప్రార్థనలో కూర్చోని "ఆదిగో అక్కడ భూమిలో చూడండి, బంగారపు ముక్క వున్నది" అనేది. పై మన్ను తీసి చూస్తే అక్కడ ఆ బంగారపు ముక్క వుండేది. ఇట్లా రెండు మూడు రోజులు జరిగింది. తర్వాత ఒక రోజు అర్ధరాత్రి నాయనగారికి ఈ క్రింది విధంగా గోచరించింది— ఈ అమ్మాయి తల్లి సూక్ష్మ శరీరంతో ఈమెను వేధిస్తున్నట్టు, దీనికి కారణం తండ్రి ఆమె బంగారు నగలన్నీ మార్చి ప్రస్తుతపు భార్య పెట్టుకోవడము అని తెలియచ్చింది ఇది తెలియడంతోనే ఆ అమ్మాయి తండ్రిని పిలిపించి ఈ వివరమంతా తెలిపి దీని యాథార్థ్యాన్ని గురించి తెలియజేయమన్నారు. ఆయన ముఖంలో నెత్తురు చుక్క లేదు. ఈ విషయం ఎవరికీ తెలియదు గదా అని ఆయన ధీమా. చేసిన తప్పు ఒప్పుకోవడము మనస్సు సంకోచిస్తోంది. ఈయన ఒప్పుకున్నా భార్య ఒప్పుకోదాయె. ఆ సందిగ్ధావస్థలో వారు నిస్సహాయ స్థితిలో పడ్డారు. ఆ అమ్మాయి అస్వస్థత ఏదో తాత్కాలికంగా తగ్గినా పూర్తిగా నయం కాలేదు.

మరో సంఘటన; తిరుపతి దేవస్థానంలో ఉద్యోగిగా ఉన్న ఓ పెద్ద మనిషిని గురించి. ఆయన శరీర అస్వస్థత తొలగించుకోవడానికి మద్రాసు వచ్చారు. ఎవరో చెప్పగా నాయనగారి వద్దకు ట్రీట్‌మెంట్‌కోసం వచ్చారు. ప్రార్థనలో కూర్చోగానే శరీరంలో విపరీతమైన సంచలనం ప్రారంభమయ్యేది. మధ్యలో గొర్రెల కాపరికి మల్లే కూతలు వేస్తూ ఏవేవో మాట్లాడటం మొదలుపెట్టేవాడు. "మీకొక గొర్రె కావలసివస్తే ఇస్తా నన్ను విడిచి పెట్టం"డంటూ ఉండేవాడు. ఈయన గురించిన పూర్వజన్మ వృత్తాంతం T N.R. నకు గోచరించింది. "అతను పూర్వజన్మలో 'గొంపల్లె' అన్న ఊళ్ళో ఒక 'కాపు' అని. ఇతను ఒక గొర్రెలకాపరిని తగాదాల్లో చంపాడని. తదనంతరం ఈ జన్మలో ఆ గొల్ల దెయ్యం పట్టి బాధిస్తోందనిను. ఈ వృత్తాంతాన్ని ఆ పెద్ద మనిషికి వివరించి దాని పరిష్కార మార్గమేదో సూచించారు. దానితో ఆయన బాధలు తగ్గినాయి. తర్వాత సుఖంగా ఇంటికి వెళ్ళి తన పని చూసుకుంటూ వచ్చాడు.

(సశేషము)

C.V.V

Namaskaram

వె ఆ వ వలదు. నె మ్మదితో, కుదురు కొని - సా యంకాల ము 6½ కు - త్రీ బ్మో ట్లు ను రిసీవు చేసికొ న వలెను. రే పు ఉదయము 7½ గం రి ½ లో గా - కూ ర - ప్రతి దినము, రెండు వేళల నిర్మల సిత్త్వము తో ప్రా ర్థి సు చేయ వలెను. మన సా ర మోక్షేమ మునకై నేను కో రు కో ర్కొ ఇది. నా మా ట అమోఘమై యు న ది, వి శుద్ధ మై యు న ది, అ నిమా ర్ల ను న మ్మ కే పో ర ని రా సి నా ను. స రి గా నై ట్లు న ను వి శ్వ సిం చి C.V.V అ ను గ్ర హా ల ను న మా ర్గ ము ల ర యు దు రు గా త ప్ర ని. C.V.V దివ్యానుగ్రహా ము ల ట్లు నె గ ది గా వ ర్తి ం చు కొ ం టూ ను న్నా ను. మీ ఆ రో గ్యా ల ను గా ం క్షి ం చు చు ఉ ం ట ా ం

(చల్లా సూర్యనారాయణశాస్త్రి గారికి ఒక సారి ఏక్సిడెంటు అయిందని తెలిసినపుడు వారి క్షేమారోగ్యాలను కోరి శాస్త్రిగారు వ్రాసిన లేఖయిది— సం॥)

వంశ ప్రశంస

శ్లో॥ విబుధవతంసక హార పరిష్కృతయా
జగతి వేటురి వంశ ఇతి స్తుతయా।
తదియ నామయుతకరణివ భూతి స్సహయమ్
విబుధవర్షి ప్రభాకర, వందితయా॥

శ్లో॥ తాతాబ్జిదవద్మమతకరం దరసాసు భూతాన్
తసాన్ ఇక్ష్మ జైరూ విబుధలతల్లజి తాత్మలిక్ష్మా॥
ఆసంధవనూర్తి సుమ్మోనేక్ష బియు త్వబిప్రుయే
వాణీపదాబిలలచ్ఛ కళా స్పేభి జ్ఞా॥

తే॥ తూనస్పృక్ష్మి జగలిట దల •
యూనిత వెల్ల క్రోయులనెల్ల మా స్సంబిగులనే.
ఆనందమూర్తి- యనుసం
ధాన, క్రోయుల యుగళ యుగాంతరాంబు వెలయు లనే.
తాబ్జిగం యూల లజ్ఞాణాస్త్రి

వేటూరి వారి వంశవృక్షము

అవనిగడ్డ తహశీలుదారువద్ద దాఖలు
20-7-1900



Copied from the original and noted on 17-2-1952 - వే॥శం॥ 24 జులై, 1900 తేదీ వేటూరి సుందరశాస్త్రిగారు వ్రాసిన దానికిది నకలు - వే॥శం॥ అరజా నరసింహంగారు మునసబు సర్టిఫై చేయడమైనది. 4-6-1907 కొడాలి రామబ్రహ్మం కులకర్ణి వ్రాలు అని ఉన్నది.

దక్షిణాంధ్ర బాలకుడా!

-వేటూరి ప్రభాకరశాస్త్రి

[ఈ క్రింది పద్యములు 1927 మే 'దక్షిణ ఆంధ్ర పత్రిక' అనే ద్విభాషా పత్రికలో అచ్చుపడినవి. ఆనాడు ద్రవిడాంధ్రబాలకుని సంబోధించి ప్రభాకరు లొసగిన సందేశము నేడు స్వరాష్ట్రమునందలి ఆంధ్రుడును పాటింపవలసినట్లుగా ఉన్నది. —సం॥]

గీ. తెల్గువాఁడవునాయనా! తెల్గువారు
చోళపాండ్య దేశమ్ముల నేలినారు;
మూఁడువందల యేండ్లకు ముందు, ద్రవిడ
రాజ్యమది యాంధ్రనాయక రాజ్యమ సుమి.

గీ. నాఁడువిచ్చేసి రా తెల్గునాటనుండి
కవులు వేశ్యలు పండితుల్ గాయకులును
క్షత్రియులు కోమటులు మంత్రి సత్తములును
రాతు లుద్యోగు లెల్ల తెఱఁగులవారు.

గీ. పెక్కురున్నారు మీయిండ్ల పేళ్లవారు
ఆంధ్రదేశమ్మునందిప్పు డందునందు
జ్ఞాతులేసుమి మీకు నిశ్చయముగాను
రక్తసంబంధముండె వారలకు మీకు.

గీ. తెల్గువాఁడవునాయనా తెల్గువాఁడ!
వేమిలాభము, నీ వేర్మి పెచ్చులేక
సగ్గుచున్నది ద్రవిడ దేశంబునందు
కారణంబేమియో యెఱుఁగవు గదన్న!

గీ. తేట [illegible] తెల్గుభాష!
మఱచిపోపుచునున్నావు మాతృభాష!
తల్లి చల్లఁగలేకున్నఁ బిల్లలకును
క్షేమమబ్బదు, పరికింప వేమి తండ్రి!

గీ. ఆంధ్రభాష యమృత మాంధ్రాక్షరంబులు
ముద్దులొల్కు గుండ్ర ముత్తియములు
ఆంధ్రదేశ మాయు రారోగ్యవర్ధకం
బాంధ్రజాతి, నీతి నభిలషించు.

గీ. అఱవ దేశమ్మునందుఁ గాపురముచేయు
చుంటి వైనను నీకున్న యొంటి కీర్తి
నిల్పుకొనఁజూడు మా తండ్రి కోల్పడకుము
తెల్గుముద్రను నీయందు దిద్దుకొనుము.

పీ. అద్భుతమైన కావ్యము సుమ్ము తిక్కన
భారతమ్మది నీవు పఠనసేయు
మందారమకరంద మాధుర్యమున భాగ
వతమున్న దది నీవు వల్లె వేయు
మనుచరిత్రంబన్న ఘనకావ్యమున్నది
నెమ్మదిగా వాని నేర్చుకొనుము
వేమన్న పద్యముల్ వేనవేలున్నవి
స్వయముగా నీవవి చదువుకొనుము

ఆవ్వయార్ నీతివంటిది సువ్వె సుమతి
కందశతకము చానిని కంఠపాఠ
ముగ నొనర్పుము; దినదినమును ప్రగమముగ
నాంధ్రపత్రిక పఠియింపు మా కుమార !

వార్తలు - విశేషాలు

ప్రబంధ రత్నావళి

"మన ప్రాచీన సాహిత్యం కేవలం లేఖకుల వోపిక, శ్రద్ధమీద ఆధారపడి లిఖిత రూపంతోనే వుండవలసి రావడంచేత ఎన్నో గ్రంథాలు అంతరించిపోయాయి. ఎందరో రచయితలపేర్లే తెలియ కుండా పోయేయి. లక్షణ గ్రంథాలతో పూర్వ సాహిత్యంనుంచి ఉదాహరించిన సందర్భాలలో ఏ ఒకటి రెండు పద్యాలతోనో అనేక కావ్యాల పేర్లూ, ఎందరో రచయితల పేర్లూమనకు తెలుస్తు న్నాయి. ఆవిధంగా లభ్యమయిన పద్యాలను పెదపాటి జగన్నాధకవి "ప్రబంధ రత్నాకరము" పేరుతో సంకలించేడు. ఆది సమగ్ర రూపంతో దొరకలేదు. పేరుగాని, తుది మొదలుగాని లేని మరొక సంకలనం 'ఉదాహరణ పద్యములు' పేరుతో ఆంధ్రసాహిత్య పరిషత్తు భాండాగారంలో దొరికింది.

ఈ రెండు సంకలనములలోని పద్యములను గుచ్చి ఎత్తి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈ ప్రబంధ రత్నావళిని సమకూర్చారు. 1918లో మొదటిసారి ముద్రించబడింది రమారమి మరో 60 ఏళ్ళకు రెండో ముద్రణ వచ్చింది. చక్కని ముద్రణ, గెటప్‌లతో బైండ్ పుస్తకం. వెల: 15/– రూపాయలు."

నీ తి ని ధి

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు అనువదించగా 1926లో ఆంధ్ర గ్రంథమాలా కుసుమంగా వెలువడిన ఈ గ్రంథం ఇప్పుడు శ్రీ ప్రభాకర సంపూర్ణ గ్రంథావళి ప్రథమ కుసుమంగా ప్రచు రించబడింది.

టిబెట్ రాజధాని లాసాలో టిబెట్‌భాషలో దొరికిన ఈ "నీతి ధి" చైనీయ భాషలోకి, అందునుంచి 1749 ప్రాంతాలలో ఆంగ్ల భాషలోకి అనువదించబడింది. దీనిని ఎవరో బ్రాహ్మణుడు సంస్కృతభాషలో వ్రాసి వుంటాడనీ, దీని మాతృక అలగ్జాండరుకు పూర్వం నాటిదై వుంటుందనీ ఇంకా ఆటువంటివే అనేక ఊహలున్నాయి ... సుందరమైన గెటప్‌తో 'నీతినిధి' వెలువ 18 రూపాయలు.

'అవంతి'

ఆంధ్రప్రభ. దిన పత్రిక 10-12-82

నీతినిధి

ఈ నీతి నిధికి మూలమైన సంస్కృత గ్రంథమేదో భారతదేశం నుంచి వేలసంవత్సరాల క్రిందటే చీనా దేశానికి చేరుకొని, చీనీ భాషలో అనువాదం పొందింది. ఆ భాషలోనుంచి అంగ్లం లోకి భావ సాంకర్యంతో పరివర్తితమై కొన్ని వందలసార్లు ముద్రితమయింది. ఆంగ్లంనుండి అనేక

పాశ్చాత్య భాషలలోనికి అనూదితమై అనేకముద్రణలు పొంది ప్రపంచ ప్రఖ్యాతి బడసినమహత్తర గ్రంథమిది. మన తెలుగులో ముద్రితం కావడం ఇది రెండవసారి మాత్రమే.

ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు ఆనేది ఒకటి ఏర్పడి పుణ్యము కట్టుకోవడంవల్లనే ఈ తరంవారి చేతికి ఈ నిధినిధి అందుతున్నది. దీన్నిబట్టి శ్రీ ప్రభాకరశాస్త్రిగారి రచనలన్నీ మళ్ళీ ముద్రితమవుతాయని ఆశించవచ్చు.

నైతిక ప్రమాణాలు దిగజారి, సమాజంలో క్రమశిక్షణ లోపించిన ఈ రోజుల్లో నీతినిధి వంటి ఉత్తమ గ్రంథాలు దేశానికి ఎంతైనా అవసరం. మానవ జీవిత నిబంధనలు తెలిపే ఈ గ్రంథం అందరికి అవశ్య పఠనీయమని వేరే చెప్పనక్కరలేదు. గ్రంథాలయాలలోనే కాక ప్రతి ఇంట ఉండదగిన అత్యుత్తమ గ్రంథమిది.

-ఉత్పల

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
2-3-1983

మణి మంజరి

శ్రీ ప్రభాకర పరిశోధక మండలి. హైదరాబాదు.

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి వాఙ్మయ సేవనూ, యోగాభ్యాస పద్ధతులనూ పరిశోధించే షాణ్మాసిక పత్రిక మణిమంజరి.

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గొప్ప పండితులు. వారు తమ జీవితాన్ని తెలుగు సాహిత్య సమున్నతికి ధారపోసేరు.

వారి ఈ కృషి తెలుగువాడు మరవ లేడు మరవబూడదు. వారి వాఙ్మయాన్ని పరిశోధించి సేకరించడం ఈవేళ నిజంగా చాల కష్టసాధ్యమైనది వారి కథలు, వ్యాసాలు, పీఠికలు, ఉపన్యాసాలు, ఇతర రేతరాలు ఎప్పటివో, ఏయే పత్రికలనుంచో, మిత్రులనుంచో సేకరించాలి. ఆ మహోద్యమానికి అంకితం అయి శ్రీ ప్రభాకర పరిశోధక మండలి ఏర్పడడం అభినందనీయం. వారు తమ కృషిని తెలుగువారికి అందించేందుకు సాధనంగా 'మణి మంజరి' ని వెలువరిస్తుండడం ప్రశంసించతగివుంది.

—ఆవంతి

ఆంధ్రప్రభ. దిన పత్రిక 28-12-82

వేటూరి ప్రభాకరశాస్త్రి స్మారక ట్రస్టు ప్రారంభోత్సం

న్యూఢిల్లీ, నవంబర్ 28. కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ యన్.బి.పి. పట్టాభి రామారావు నేడు వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్, ట్రస్టుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ ట్రస్టు వేటూరి ప్రభాకరశాస్త్రి జ్ఞాపకార్థం తెలుగు భాషా సాహిత్యాల్లో పరిశోధనలను ప్రోత్సహిస్తుంది. పరిశోధనా పత్రికను ప్రచురిస్తుంది. లైబ్రరీని, మ్యూజియంను నెలకొల్పుతోంది. వేటూరి

ప్రభాకరశాస్త్రి అముద్రిత రచనలను ప్రచురిస్తారని భావిస్తున్నారు. శ్రీ పట్టాభి రామారావు ఈ ట్రస్టు మొదటి ప్రచురణ 'నీతినిధి'ని నేడు విడుదల చేశారు. తెలుగు సాహితి తెలుగు సారస్వత సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

-ఈనాడు

29-11-1982.

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు ప్రారంభోత్సవం

నీతినిధి ఆవిష్కరణం

గత నవంబరు 23వ తేదీ కొత్తఢిల్లీలో వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు ప్రారంభోత్సవం రమ్యంగా జరిగింది. ఢిల్లీ మహానగరంలోని ప్రముఖ ఆంధ్ర సంస్థలైన తెలుగు సాహితి, తెలుగు సారస్వత సమాఖ్యల సమష్టి ఆధ్వర్యంలో సాగిన యీ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ గెస్ట్‌హవుస్‌లో ఏర్పాటైంది. నగరంలోని ప్రముఖులు పలువురు సభకు విచ్చేశారు. ఆంధ్ర సారస్వత సమాఖ్య అధ్యక్షులు గౌ॥ చెలికాని అన్నారావుగారు సభకు అధ్యక్షత వహించారు. కేంద్ర ఆర్థికమంత్రి మాన్యశ్రీ యస్.బి.పి. పట్టాభి రామారావుగారు ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రస్టును ప్రారంభించి, ట్రస్టు వారి ప్రథమప్రచురణ "నీతి నిధి"ని ఆవిష్కరించారు. ఆ సందర్భంలో శ్రీ పట్టాభి రామారావుగారు తమ గురువర్యులైన ప్రభాకరశాస్త్రిగారి పాఠప్రవచన రీతి నుగ్గడిస్తూ ఆయన పాండిత్యాన్ని, పరిశోధన పాటవాన్ని, బహు ముఖీనమైన ప్రజ్ఞావిశేషాన్ని మానవత్వ ప్రపూర్ణమైన హృదయాన్ని స్నేహశీలాన్ని కొనియాడేరు.

సభాధ్యక్షులు డా॥ అన్నారావుగారు ప్రభాకరులను సంస్మరించుకోగలగడం తమ భాగ్య విశేషంగా పేర్కొన్నారు. తిరుపతి దేవస్థానం శాస్త్రిగారిని మానవల్లి వారిని వాఙ్మయారాధన కెన్నుకొని ధన్యమైనదన్నారు. తాళ్ళపాక వారి వాఙ్మయరాశిని ప్రకటించి ప్రచారానికి తేవడంలోనూ అన్నమాచార్యోత్సవాలను సరికొత్తగా ఆరంభించి నిర్వహింపజేయడంలోనూ ప్రభాకరులపూర్వుని బహుధా శ్లాఘించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపనకుద్దేశించినపుడు వేటూరి వారుండగా తెలుగుశాఖ కేమిలోటు అని పాలకవర్గం తలపోసిందని, కానీ వారి అకాల అస్తమయంవల్ల అది ఊహగానే మిగిలిపోయిందని అన్నారు. తాము తిరుపతికి తిరిగివెళ్ళిన తర్వాత ఏ మ్యూజియం స్థాపనకోసం ఆయన అసువులు కోల్పోయినారో అద్దానికొక రూపకల్పన వారి పేరుమీదుగానే దేవస్థానంచేత చేయించే యత్నంచేయగలమన్నారు.

నాటి సభలో ఆవిష్కృతమైన "నీతినిధి" గ్రంథాన్ని గూర్చిప్రసంగిస్తూ డా॥ ఇలపావులూరి పాండురంగారావుగారు ధర్మార్థ కామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాల సాధనకు నీతినిధి ఉత్తమ సాధనమన్నారు. ''Economy of human life'' అని ఆంగ్లమూలానికున్న నామంకూడా పురుషార్థసూచకమే. అనీ అన్నారు. నీతినిధి అందరికీ అందుబాటులో ఉండవలసిన ఉత్తమ గ్రంథమని

పేర్కొన్నారు. తదుపరి ఆచార్య చాగంటి సుబ్బారావుగారు ప్రసంగిస్తూ నీతినిధికి పరమమూల మైన రచన సంస్కృతంలోకౌటిల్యుడు వ్రాసినదై ఉండవచ్చుననీ గ్రంథంలో వున్న ఆకరాలను బట్టి తత్కర్త "డాండమిస్" అనే నామాంతరంగల [illegible] పరిశీలించడం తగుననీ అన్నారు. నైతికంగానూ, విద్యావిషయకంగానూ ఆ గ్రంథానికున్న ప్రాముఖ్యాన్ని బట్టి ఆది ఆధునిక భారతీయ భాషలన్నిటిలోకి అనువదింపబడి అన్ని స్థాయిల్లోను ఉచితరీతిని పాఠ్యం కావలెనన్నారు.

పిదప ప్రముఖ రచయిత డా॥ వేమరాజు భానుమూర్తిగారు ప్రభాకరశాస్త్రిగారి మహనీయ మైన వ్యక్తిత్వాన్ని స్మరిస్తూ తామెరిగిన సంఘటనలను వర్ణిస్తూ ఆయన యోగసిద్ధిని పడసి ఆ సిద్ధి వల్ల తోటి మానవుల ఆర్తిని తొలగించడానికి పాటుపడిన ధన్యజీవి అనీ, మూర్తీభవించిన దయా మూర్తి అనీ ప్రస్తుతించారు.

నాడు ఆరంభింపబడిన ట్రస్టు పక్షాన డా॥ వేమూరి ఆనందమూర్తిగారు ట్రస్టు ఆదర్శాలను వివరించారు.

సారస్వత సమాఖ్య తరపున డా॥ ఆంజనేయులుగారు స్వాగతం పలుకగా తెలుగుసాహితి పక్షాన శ్రీ చక్రంగారు ధన్యవాదాలర్పించారు. ఉత్తేజకరంగా సాగిన ఆనాటి సభా కార్యక్రమాన్ని ప్రెస్వారు ఉచితరీతిని సమీక్షించారు. సమాచార శాఖవారు చిత్రీకరించారు.

-ఒక విదేశీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌరగ్రంథాలయశాఖ
సంచాలకుల ప్రొసీడింగులు-హైదరాబాదు-12,
ఆర్. సి. నెం. 2-ఇ 1/82 తేదీ 21—7—1982.

విషయము : పౌరగ్రంథాలయములు - 'మణిమంజరి' అను ఆర్థ సంవత్సర పత్రికను కొనుగోలు చేయుటకు ఆదేశించడమైనది.

Proceedings of the Director of School Education; A.P. Hyderabad :
R. C. No. 1672/S4/82 Dated 28-7-1982.

Sub : Commendation of journal "Manimanjari" for library use in the High School and Govt. Training colleges in the state-Regarding.

DECLARATION FORM

1.	Title of the journal	:	MANIMANJARI
2.	Publication	:	Half-yearly (February and August)
3.	Publisher's Name	:	Veturi Anandamurthy
4.	Nationality	:	Indian
5.	Address	:	6/2RT (New) Vijayanagar Colony, Hyderabad - 500 457
6.	Place of Publication	:	" "
7.	Printer's name and address	:	As at Col : No. 3 and 5 noted above
8.	Printing Press	:	DAKSHIN BHARAT PRESS, Khairatabad, Hyderabad-500 004,
9.	Status of the Journal	:	Owned by Individual ; Veturi Anandamurthy.

Paper used for the printing of this book was made available by the Government of India at Concessional rate.

manimanjari

Volume 3 - No. 1. February 1983
JAYANTI ISSUE

A bi-lingual Bi - Annual
Literary Yoga Research Journal

General Editor:

Dr. VETURI ANANDAMURTHY

Editorial Advisory Body

SRI TIRUMALA RAMACHANDRA
SRI KOTTA RAMAKOTAIAH
Dr. P. SESHAGIRI RAO
SRI V. ANJANEYULU
Dr. V. SUNDARA MURTHY
SRI V. GURU PRASAD
Dr. VISSA RAMACHANDRA RAO
SRI RAVI RAMA MURTHY

VETURI PRABHAKARA SASTRI MEMORIAL TRUST
'SRINIVAS' 6/2RT (New)
Vijayanagar Colony,
HYDERABAD - 500 457.
Andhra Pradesh



CONTENTS

1.	The Yoga School of Kumbakonam	1	P. Narasimham
2.	A New Sanskrit-Work of Krishnadevaraya	8	V. Prabhakara Sastri
3.	Veturi Prabhakara Sastri-Memorial Trust	11	
4.	Goda, an eminent Tamil Poetess	14	Dr. V. Anandamurthy
5.	Introduction to Tiruppavai	17	V. Prabhakara Sastri
6.	The great spiritual Revival	20	Henry Thomas Hamblin
7.	Pragna Prabhakaran	22	V. Prabhakara Sastri
8.	Songs of Annamayya	27	
9.	News and Views	30	

The Yoga School of KumbaKonam

[We are publishing an article titled The YOGA SCHOOL OF KUMBA-KONAM keeping in view of strong pleas from a section of our readership to puplish articles conected with YOGA LINE of Master C.V.V.

Though we could not Identify the writer of this article, we are convinced that the writer could be the Late prof. Potaraju Narasimham of Presidency College Ed.]

The purpose of this essay is to give a brief account of Master C.V.V. and the School of Yoga founded by him. It will not be out of place to refer briefly to Kaka Bhujandar Nadi and the Dhruva Nadi before giving a sketch of the Yoga School and its revered founder. These are two of the several Nadi grandhas in astrology which deal with predictions and life readings of human beings. It is not proposed to enter into the accuracy or otherwise of these predictions, etc., here.

The Kaka Bhujandar Nadi

The date of the original Kaka Nadi is not known but is stated to be about the beginning of Kali yuga or about 3,000 B.C. The nadi now extant (which is a copy only) was copied from the original in Kali 1,000, i.e., 2,102 B C. It is in the form of a dialogue in Tamil verses between Kaka Bhujandar and the eigth Vasishta. From this it can be inferred that Bhujander had been the instructor of seven Vasishtas prior to the Vasishta of this nadi.

The genesis of the nadi is described in the document itself. Once upon a time Bhujander attempted to see Brahman. Even after having crossed the seven traditional planes, (Maha Paranirvanic, etc) he could not achieve his object having encountered with an adamantine wall on his way which impeded his further progress. Bhujandar sorely disappointed, gave way to lamentation. As if in response to his piteous cries, there arose a sound from behind this wall from which he understood that the time was not yet ripe for him to see Brahman, that he would get his opportunity when the origin is born in man form in the Kudanthai Kshetra Kumbakonam) after the lapse of 27 Chatur yugas, and in the first yuga of Kali of the 28th chatur yuga. Bhujander then goes on to say that the Brahman will

be born in a spot to the East of the Kamakotipeetam adjacent to Bhagavad Ghattam on the banks of Kahar nadi (the Cauvery). He then gives in detail the planetary positions under which the Lord would be born. With the help of these details it is now possible to infer that the founder of the Yoga School at Kumbakonam should have been the incarnation referred to by Kakar.

The copy of this Nadi that is extant in our Presidency is written in Tamil verse. It deals with horoscopes as its other sister nadis. But the remarkable feature that is peculiar to this nadi is that it gives such details of the horoscope readings that it is impossible for an ordinary astrologer to foretell, viz., the name of the place of birth, the accurate time of birth, the name of the native, description of the profession, etc., with great precision. But the purpose of this nadi seems mainly to unravel the the mysteries of this New Yoga. The horoscopes so for scrutinised relating to the members of the School of Yoga reveal the greatness of this nadi. The depth of the knowledge of the author is remarkable. It is all-sided and superhuman. This nadi though mainly written in Tamil, indulges in the use of various words relating to other languages like Canarese, Telugu, Hindustani and a large number of English words. And what is more, a number of the verses are composed with the names of the several courses of yoga which Master distributed for proctice to tee mediums. The courses are given mostly in words (sounds) of English and a few in Sanskrit. The critical reader may wonder as to how an ancient nadi like this could contain pure English words of a post Chaucerian character. This may throw a doubt on the genuineness of the work. But the facts are there to judge. This nadi reveals to us the greatness of the Master to some extent. He is discribed as the very Brahman Himself — the Creator of the Universe.

The Dhruva Nadi

In the other nadi — the Dhruva nadi- the Master's horoscope is described in very eloquent terms. The author of this nadi is Satyacharya who flourished about 500 A. D. He is referred to in the Brihathjathaka by Varahamihira. The latter lived around 600 A. D.

Master C. V. V. was born on the 4th day of August 1868 at Kumbakonam in the District of Tanjore. Who could have foreseen that this little child was a Mahatma of Brahmasam— the Virat— who took birth in the physical for the establishment of a New Line of Evolution in Creation? He was born in a Niyogi Brahmin family of Saivite persuasion. The birth took place in his father's house in a town with a river flowing on either side of it, studded with many temples and consisting of a popular of defferent casts and creeds. He was a yogi in his previous life. He is equal to a Virat. He will obtain the knowledge of Brahma Loka throuh

his second wife. The native will practice an unheard of yoga. It is Briktha yoga, that he attains and practises in conformity with the current times. The planets rule according to his bidding. His amsam is that of Brahma. He is a Mahatma. He is an equal to Brahmavatar. He transforms those as his equals who bow to him in obeisance. He conquers death and old age by his yoga. He reigns over Brahma Loka.

The Kakar nadi, on the other hand describes the native as the very Brahma of the New Evolution. It refers to the advent of the Halley's Comet in 5,011 of Kali Yuga. This is the time when the revered Master C.V.V. started his Yoga School on 29th May 1910 at Kumbakonam in his 42nd year. The Yoga is called Brikta Rahitha Tharaka Raja Yogam. The yoga courses were distributed for practice to the initiated members of the school during the span of the next 12 years until 31 January 1922. There were 16 General Calls by Master during which the members— called the mediums — used to gather for the purpose of receiving instruction and courses for practice. The General Calls were usually held at Kumbakonam in the premises of the Yoga school. Master himself spent some time in 1917 with his mediums at Madras. A total number of 752 mediums were initiated by Master during the span of these 18 years. The mediums initiated up to the end of 31st January 1922 from the beginning fo the school were grouped together into the Olidere [illegible]. The admissions were finally closed after 31st January 1922. Three members were however initiated by Master subsequently and they were grouped as the Master's Link. It was ordered by Master to practise the last course, viz. OLIDERE-11 Name— prescribed by him until further advice. On 12th May 1922 Master has dissolved Himself into the elements bidding Ether 'to work out' the rest of His Glorious Plan. The further advice and the time of His Returning can be revealed to us by Him alone. The Kakar nadi refers to this event in its verses. The nadi states that the planets have no influence over this native after his 54th Year.

There are some hints directly given out by Master to enable us to determine the time for the fruition of the Yoga after His disappearance It has been told that there will be a change in the Moon There will be an appearance of a Comet before the advent of Master. The comet will appear near Neptune and this will be the time for the gatheting of the mediums. As an evidence of the coming comet, there will irradiate from the Kundalini of the mediums, the Jyothi of Master. His form will be seen by the mediums along with the comet The face of the Earth changes on account of frequent earthquakes before the fulfilment of the Line. The shaking will be so much and so frequent that the Earth will increase in its mass and as a

[illegible] there will be an elongation in the duration of the day from 24 to 30 hours. And this will produce dislocation of the planets and a rearrangement of the whole cosmic order. The inclination of the axis of the Earth will also undergo change. New lands will appear in the ocean-beds.

It is also said that there will be a perception of Light and a 'memory flash' followed by sound before the completion of Master's work. And until then it tells the mediums to remain silent. The earth will be self-luminous and there will be two Moons to the Earth—the present Moon and Venus. These changes are said to happen at the commencement of the direct working of the Line.

There are references to the Theosophical Society founded by Col. Olcott and Madam Blavatsky in 1873 at Newyork. There are also references to Mrs. Annie Besant and Mr. Leadbeater. It is said that the members of the T. S. will join the Yoga School to get the benefits of this yoga. There are also references to Suddha Dharma Mandalam of N. India and the Order of the Star.

The [illegible] of the school have been explained by Kaka Bhujandar with reference to music symbols, ragams of Indian music, science of drumming, games of cards and other things.

Master appears after breaking the present silence as he was before. It is said he will make his appearance to his disciples at the dead of night on a certain day which he alone would reveal. It is punningly stated by the author who interrogates :— "Dost Thou appear in the dead of night, because Thou thinkest that the world is full of sinners and that they should not see Thee ?".

Regarding the time, manner and sequence of development, Master has given us some illustrations :—

Just as a hen knows the time for pecking at the shell of the egg to let out the developed chicken inside which is ready to come out, so Master knows the time to give the hint to his mediums about the moment of completion.

Another illustration given by him is that of the manufacturing of a watch in a factory. The necessary wheels, pinions, screws, etc., of a watch are made in different spots of the factory (in our case—the body); they are assembled together by the mechanic; the mainspring is wound and it is only when the final shake is given the motion begins and the conception of a working mechanism—as a watch—comes to us

There is a third illustration regarding the sequence of development which Master referred to—viz., the case of an Electric Installation for lighting purposes. The electric plant is installed for generating electricity. Posts are planted and connected with wires and bulbs are fitted. A main switch is fixed to connect the flow of energy with the wires and bulbs. When the switch is put on the

energy flows on rapidly through the wires and illuminates the different bulbs in quick succession. No doubt there is some interval between the lighting up of one bulb and another. But the process is so quick that it may be taken that all the bulbs were illuminated simultaneously, the difference of interval being very negligeble. So is the development of mediums at the time of completion.

The ideal of the Line is to make the people on this planet live in peace, with plenty, without want, disease, decay and death in Eternity in an immortal embodied state. It is to attain a state of 'Jivan Mukta' quite independent of the cosmic laws that govern all Life at present. The New Yoga is to usher in a Pure Merry Life bereft of all pain and misery. And the prophecy in the Corinthians "The last enemy that shall be destroyed is Death", will come to pass.

Like all other yogas, this yoga is also based on the rousing or kindling of "Kundalini". It recognises the seven abstract planes of Mahaparanirvanic, Paranirvanic, etc., but with this difference. The knowledge is not obtained here in the Samadhic state. It is obtained in the physical conscious state. The knowledge of the seven planes ia unified and made to act in one plane – say the eighth plane- an absolute physical plane of consciousness. Whereas the old yogas had not attached much importance to the eternal keep-up of the physical body, this yoga places it in the foremost of its principles. The body will be one self-created by the medium (yogi) by dint of practice of the yoga and therefore independent of ordinary creative factors and elements. A continuity or bridge will be established between the supra-cosmic states and the physical cosmic state. There is thus no room for delusion of any kind of phenomenon or abstractivism.

This yoga is not based on any ancient texts like the Upanishads, the Bhagavathgita, etc. It is unique and unparallelled in its conception. The existing knowledge shows us certain clear cut ways and means which have not been able to take man out of the vicious cricle of births and deaths with all the attendent want, pain, misery, disease, etc.. of life on this Earth.

"The old order changeth giving
place to new,
Lest one good custom should
corrupt the world."

The world is ever-changing. There is nothing like a constant factor except perhaps in mathematics. The Law of Nature is dynamic. The in-flow of energy into the cosmos from the supercosmic fields is perpetually though imperceptably effecting a change in the nature of things. Evolution is dynamic and not static.

The current philosophical truths which our ancient texts teach us, require to be carefully analysed and reassessed.

The categories — Immortality, Mukti, Existence, Karma, Nirvana, etc., have to be revalued. Thus according to this school 'Immortality' means the conquest of death 'here' and not a belief in not being born after death. The goal is not one of stopping 'births' or 'rebirths'. The foundation of any pragmatic philosophy should be on the factual world of experience. In the practical metaphysics of life, the conquest of disease, decay and death, want, misery, poverty, etc., should be included and an active attempt should be made to eliminate them from the aspect of all embodied life. The mere promise of a future heaven after death has become stale enough to give the necessary urge to life of man to live on in spite of pleasure and all the allurements of life here.

To realise Brahman would mean to attain Immortality in our sense of the term. It should be applied to things mortal. There is no meaning in applying it to things already immortal in their nature. What is mortal should be transformed into immortal. Man should acquire the knowledge of the Self— the immortal principle— in him. Death shold not be viewed as a permanent accident of all embodied life.

Mukti is freedom from re-births. The attainment of freedom from re-birth is a state which we cannot verify with our limited knowledge. We have a disembodied (non-physical) state after death. The continued state of embodied existence only is knowable and verifiable. A mukta, therefore must be an embodied (physical) jivan mukta. It is a type of embodied life which is yet to come into existence. The prevailing ideas of a jivan mukta are in the abstract only (existing in idea merely).

Karma is commonly understood as the result of an action in the past life or birth. This presupposes a life before the present birth or rather a life after death. When the first life began to function or karma was acquired, it is futile to attempt to determine. If it has no beginning, it has also no end.

"Life and existence" should be understood as a unity and as not two separate categories. They are one concrete fact. It is this fact that has to be established by aiming at physical immortality. The immortality should be self-evolved and not dependent on external factors. This is real "Independency"— a state of existence which is unlimited by the cosmic laws governing life on this planet. It includes a self-creative power with self-direction and control. It is only such a state of embodied existence that can be called independent in any sense of the term. And such existence alone can be said to be the full expression of life capable of exhibiting all the qualities and potentialities of life and functioning as a complete unit by itself. This is the full efflorescence of life.

Again the values of attachment, renunciation, repression, etc., should

be reassessed in the light of the above theory. Neither repression of senses nor absolute self-control are commendable. The desires are best controlled after full enjoyment. Else to suppress the desire by whatever means leads only to the lurking of the appetite though latently, and when the control is lost leads to disaster. Good and bad qualities are not absolute As heat and cold are the manifestations of the same energy though differently appellated, there is a dual aspect to every category.

Maya ordinarily means 'avidya' or illusion. Spirit and Matter are two aspects of Reality. Knowledge of these two aspects of Reality enables us to understand the unity in the diversity of things, in this Universe. To obtain this knowledge is to know Brahman Himself — the absolute cause of all creation. And this knowledge has to be obtained by direct method and means in the physical plane of consciousness.

Purusha and Prakriti : Purusha is positive, male factor and Prakrti is negative, femalefactor of the creation. The goal should be to attain a state of conscious union by each positive and negative factor— male and female. The state of Ardhanariswara— Siva with His Sakti united— is the ideal. The goal of Evolution points to the realisation of this ideal in the concrete Realm of Reality. It is then the Life-Everlasting of the Kingdom of Heaven could be established on Earth.

M.C.V.V. NAMASKARAM.

A New Sanskrit work of Krishnadevaraya

—V. PRABAKARA SASTRI

Collected and annotated by

—M. PRABHAKARA RAO

[The Late V. Prabhakara Sastri, a well known scholar and researcher in the Telugu field concerned has contributed many a new fact for the study of the Telugu language and literature. In this research paper Sastriji has drawn the attention of the scholars to a new Sanskrit work, Viz., Sakalakathasara Samgraha of Srikrisnadevaraya, an hitherto unknown work for his contemporaries and supplied extracts from the above work.

This english paper it may be recalled was first published in the journal of Oriental Research, Madras, an official organ of the Mahamahopadhyaya late Kuppuswami Sastri Research Institute, Vol. XIII, July-September, 1939 PP. 194-96.

The true translation of the paper in Telugu had appeared in the BHARATI, October 1939, PP. 393-94 under the title "Krisnadevarayulu-Sakala-Kathasarasangrahamu."

Again in Bharati, November, 1939, PP. 535-37 under the caption "Avilvi" Sastriji gave some more information regarging the, Sakalakathasarasamgraha and added another three new slokas at the begining to the extract which he had given earlier.

Moreover, in 1925 itself Sastrii published a paper entitled, "Srikrisnadevarayala Vidya Goshtulu" in the Bharathi, April 1925 PP. 68-69, in which the pages 68-69 speak of the Prapancadarpana" mentioned in the first para of the article.

The readers are requested to see the above references for clarification.

—M. P. Rao.

★ ★

Krisnadevaraya states in his Amuktamalyada that he composed some works in Sanskrit' viz , Madalasacarita, Jnanacintamani, Sakalakathasarasangraha, Satyavadhuprinana and Rasamanjari. Some verses from the Rasamanjari and Satyavadhuprinana are cited in the Sanskrit anthological work called the Prapancadapana 1, in which, however, these

works are attributed not to Krsnaraya himself, but to his poet laureate Allasani Peddana. It may, however, be noted that, like other anthologies, this Prapancadarpana[1] also reflects cosiderable confusion regarding the authorship of works cited in it.

शेषक्ष्माधरनायकस्य कृपया
सप्तार्णवीमध्यगां
रञ्जन् गामिह कृष्णराय-
नृपतिर्जेयात्सहस्रं समाः।

